ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం fb.com/vaartha
PUBLISHED FROM VISAKHAPATNAM, VIJAYAWADA, HYDERABAD, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM, SRIKAKULAM
25-2-2023 శనివారం సంపుటి : 29 సంచిక : 25, పేజీలు : 10+6 వెల : 6.50

అనకాపల్లి జిల్లాలో ఘోర ప్రమాదం, ఇద్దరు మృతి
స్థానిక కోటాలో ఎమ్మెల్సీగా సానిపల్లి మంగమ్మ ఏకగ్రీవం
2లో

# కొత్త గవర్నర్ నజీర్ బాధ్యతల స్వీకారం


శుక్రవారం ఆంధ్రప్రదేశ్ నూతన గవర్నర్‌గా ప్రమాణ స్వీకారం చేస్తున్న జస్టిస్ అబ్దుల్ నజీర్

**విజయవాడ,ఫిబ్రవరి24,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ నూతన గవర్నర్‌గా జస్టిస్ అబ్దుల్ నజీర్ ప్రమాణ స్వీకారం చేసారు. రాజ్‌భవన్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక వేదికపై జస్టిస్ అబ్దుల్ నజీర్‌తో హైకోర్టు చీఫ్ జస్టిస్ ప్రశాంత్‌కుమార్ మిశ్రా ప్రమాణం చేయించారు. రాజ్యాంగబద్ధంగా లభించిన విధుల నిర్వహణను అంకితభావంతో నిర్వహిస్తామని గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ ప్రమాణం చేసారు. జస్టిస్ అబ్దుల్ నజీర్ ప్రమాణం చేసిన వెంటనే ఆయనకు సీఎం జగన్ పుష్పగుచ్ఛాన్ని అందించి, అభినందించారు. గవర్నర్ ఆయనకు ఆలింగనం చేసుకుని కృతజ్ఞతలు తెలిపారు. హైకోర్టు చీఫ్ జస్టిస్ ప్రశాంత్‌కుమార్ మిశ్రా, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కె ఎస్ జవహర్‌రెడ్డి, గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్‌కు వరుసగా పుష్పగుచ్ఛాలను అందించి అభినందించారు. అంతకు ముందు కార్యక్రమ ఆరంభంలో గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ నియామకాన్ని వెల్లడిస్తూ రాష్ట్రపతి ద్రౌపది ముర్ము జారీ చేసిన ఉత్తర్వులను ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కెఎస్ జవహర్‌రెడ్డి చదివి ఆయనతో జస్టిస్ ప్రశాంత్‌కుమార్ మిశ్రా ప్రమాణ స్వీకారం చేయిస్తారని వెల్లడించారు. గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ ప్రమాణ స్వీకారం అనంతరం రాష్ట్రమంత్రులందరిని సీఎం జగన్ వరుసగా గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్‌కు పరిచయం చేయించారు. తరువాత వారందరితో గవర్నర్ జస్టిస్ అబ్దుల్‌నజీర్ గ్రూప్‌ఫోటో దిగారు. ఈ కార్యక్రమం అనంతరం మంత్రులు, ప్రజాప్రతినిధులు, ఇతర డిగ్నిటరీస్‌తోజరిగిన హైటీలో గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్, సీఎం జగన్ తదితరులు పాల్గొన్నారు. గవర్నర్ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి విపక్షనేత చంద్రబాబు, శాస నమండలి చైర్మన్ మోషేన్ రాజు తదితరులు హాజరయ్యారు. గతంలో సుప్రీం కోర్టులో న్యాయమూర్తిగా పనిచేసిన గవర్నర్ జస్టిస్ అబ్దుల్‌నజీర్ అయోధ్య, త్రిపుల్ తలాక్ తీర్పుల్లో కీలకంగా ≫2

# ఇక 'కట్'లు లేని విద్యుత్

## రాష్ట్రవ్యాప్తంగా 100 విద్యుత్ సబ్‌స్టేషన్ల నిర్మాణం
## తాజాగా 1.06లక్షల వ్యవసాయ కనెక్షన్లు
## 2.18లక్షల పైగా పేదల ఇళ్లకు విద్యుత్ కనెక్షన్లు
## సమీక్షలో ముఖ్యమంత్రి జగన్



**విజయవాడ,ఫిబ్రవరి24.ప్రభాతవార్తప్రతినిధి:** వేసవిలో కరెంటు కోతలు లేకుండా ముందస్తు కార్యచరణ చేపట్టాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి అధికారులను ఆదేశించారు. విద్యుత్తు డిమాండ్‌ను అనుసరించి ఎండకాలంలో వినియోగదారులకు ప్రయోజనం కల్పించే దిశలో జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు రాష్ట్రంలో వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్తును అందించాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 100 విద్యుత్తు సబ్‌స్టేషన్ల నిర్మాణం పూర్తవు తున్నట్లు తెలిపారు. మార్చినెలాఖరు నాటికి ఇవి వినియోగంలోకి వచ్చే విధంగా అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. రాష్ట్రంలో ఇప్పటికి కొత్తగా రైతులకు వ్యవసాయానికి విద్యుత్తు అవసరాలకోసం 1.06లక్షల కనెక్షన్లు ఈ ఆర్థిక సంవత్సరంలో ఇప్పటికి అధికారులందించిన వివరాల మేరకు అందించామన్నారు. మార్చినెలాఖరు నాటికి మరో 20వేల వ్యవసాయవిద్యుత్తు కనెక్షన్లు అందిస్తామన్నారు. రాష్ట్రంలో విద్యుత్తు రంగంపై సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి శుక్రవారం తన కార్యాలయంలో అధికారులతో ఉన్నతస్థాయి సమీక్షను నిర్వహించారు. వేసవిలో విద్యుత్తు డిమాండ్, రైతులకు విద్యుత్తు కనెక్షన్లు, నాణ్యమైన విద్యుత్తు అందించడం తదితరంశాలపై ఈ సమావేశంలో సీఎం జగన్ క్షుణంగా సమీక్షించారు. ఫిబ్రవరి(ఈనెల) రెండవవారం నుంచే విద్యుత్తు డిమాండ్ పెరిగిందని అధికారులు సమావేశంలో సీఎం జగన్‌కు వివరించారు. మార్చి, ఏప్రిల్ నెలలో సగటున రోజుకు 240 మిలియన్ యూనిట్లు, ఏప్రిల్‌లో 250 మిలియన్ యూనిట్లు ఉంటుందని అంచనా వేసామన్నారు. ఇప్పటికే పవర్ ఎక్స్ఛేంజ్‌లో ముందస్తుగా విద్యుత్తును బుక్ చేసుకున్నామని అధికారులకు సీఎం జగన్‌కు వివరించగా ఇది మంచి నిర్ణమని ఆయన అన్నారు. అయితే ఇందుకు అనుగుణంగా కార్యాచరణ విఫలంకాకూడదని సీఎం ≫2

# విద్యుత్ ఉద్యోగుల పిఆర్సీపై ఇన్‌హౌస్ కమిటీ

## గత ఏప్రిల్ నుంచి అమలుకు మంత్రి పెద్దిరెడ్డి హామీ



**విజయవాడ,ఫిబ్రవరి24,ప్రభాతవార్తప్రతినిధి:** విద్యుత్తు సిబ్బందికి వేతన సవరణ కమిషన్(పీ ఆర్సీ) ఇన్‌హౌస్ కమిటీ ఏర్పాటు చేయడానికి ఇంధన శాఖా మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అంగీకరించారు. విద్యుత్తు ఉద్యోగుల ఐక్యకార్యచరణ సమితి(జెఏసీ) నాయకులు ఈ విషయాన్ని మీడియాకు వెల్లడించారు. విద్యుత్తు ఉద్యోగుల సమస్యలను మంత్రి పెద్దిరెడ్డి దృష్టికి తీసుకుని వెళ్ళినట్లు తెలిపారు. రెండు ప్రధాన డిమాండ్లను తక్షణం పరిష్కరించాలని కోరామన్నారు. పీఆర్సీ అధ్యయనానికి గతంలో ప్రభుత్వం మాజీ ఐఏఎస్ అధికారి మన్మోహన్‌సింగ్ నేతృత్వంలో కమిటీని ప్రభుత్వంఏర్పాటు చేసింది. జీతాల పెంపు 45శాతం ఉండాలని విద్యుత్తు జేఏసీ తరపున కమిటీకి వినతి పత్రాన్నిచ్చినట్లు జెఏసీ నాయకులు వివరిం చారు. 2018 పీఆర్సీలో జీతాల పెంపు 25శాతంగా ఉందన్నారు. గత ఏడాది ఏప్రిల్ నుంచి పీఆర్సీ వర్తింపచేస్తామని మంత్రి తమకు హామీ ఇచ్చినట్లు జెఏసీ నాయకులు వివరించారు. కాంట్రాక్టు వర్కర్లు రెగ్యులరైజేషన్ ≫2


శుక్రవారం ఏలూరు నగరంలోని చొదిమెళ్ళలో జరిగిన సభలో ప్రసంగిస్తున్న చంద్రబాబునాయుడు

# వివేకా హత్యకు రూ.40 కోట్ల సుపారీ!

## కుట్ర బట్టబయలు చేసిన సిబిఐ: ఏలూరులో మాజీ సిఎం చంద్రబాబు

**ప్రభాతవార్త-ఏలూరు:** మాజీ మంత్రి వివేకానంద రెడ్డి హత్యను సిబిఐ బట్టబయలు చేసి వైకాపా కుట్రలకు పుల్‌స్టాప్ పెట్టిందని టిడిపి అధినేత నారా చంద్రబాబునాయుడు అన్నారు. రాష్ట్రంలో ఒక చరిత్ర సృష్టించడానికి ఏలూరులో సమావేశం నాంది పలుకుతుందని చెప్పారు. శుక్రవారం ఏలూరు నగరంలోని చొదిమెళ్ళ ప్రాంతం పరిధిలోని 16వ నెంబర్ జాతీయ రహదారిలో ఏర్పాటు చేసిన జోన్-2 సమీక్షా సమావేశానికి చంద్రబాబు ముఖ్యఅతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ ≫2

# అందరూ పోలీసు బాధితులే!

## అధికారంలోకి వస్తే ఆటోడ్రైవర్లకు ప్రత్యేక బోర్డు: లోకేష్



**తిరుపతి,ఫిబ్రవరి 24ప్రభాతవార్తప్రతినిధి:** ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌రెడ్డి పాలనలో ఆటోడ్రైవర్లు, పోలీసులు కూడా బాధితులేనని, వారికి ఇవ్వాల్సిన సరెండర్‌లీవులు, మెడికల్ బిల్లులు ఇవ్వడంలేదని తెలుగుదేశంపార్టీ యువ నేత, జాతీయ ప్రధాన కార్యదర్శి నారాలోకేష్ ఎద్దేవాచేశారు. ఆటోడ్రైవర్లకు సొంత ఆటోలులేవని వాహనమిత్ర ఇవ్వడం లేదని, ఇదో రకం మోసమని విరుచుకుపడ్డారు. పెట్రోల్, డీజిల్ ధరలు జగన్‌పాలనలో అత్యధికమని, దీంతో ఆటోడ్రైవర్లు ఇబ్బందులు పడుతున్నారని, చాలీచాలనివాటికి చలాన్ల పేరుతో ట్రాఫిక్‌పోలీసులు ఆటోడ్రైవర్లను వేధిస్తున్నారని లోకేష్ విమర్శించారు. తెలుగుదేశంపార్టీ అధికారంలోకి వచ్చిన మూడునెలల్లోపే ఆటో డ్రైవర్ల అందరికీ సంక్షేమ పథకాలు అమలు చేస్తానని హామీ ≫2




E-book today at www.marutisuzuki.com or visit your nearest Maruti Suzuki dealership | All Maruti Suzuki vehicles now available under CSD & CPC | For bulk orders, mail at: soupayan.kar@maruti.co.in

**AUTHORISED DEALERS: NORTH ANDHRA: VARUN:** (SIRIPURAM) CALL: 8912599999, (GAJUWAKA) CALL: 8912599999, (MURALINAGAR) CALL: 8912599999, (SRIKAKULAM) CALL: 8912599999, (RAJAHMUNDRY) CALL: 9985444777. **S.B. MOTORS:** (RAJAHMUNDRY) CALL: 0883-2442410. **SATTI BABU:** (KAKINADA) CALL: 0883-2442410. **JAYABHERI:** (KRANTHI NAGAR) CALL: 7093915512, (VIZIANAGARAM) CALL: 8912505000. **E-OUTLETS: VARUN:** (PENDURTHY) CALL: 8912599999, (RAJAM) CALL: 8912599999. **JAYABHERI:** (NARSIPATNAM) CALL: 8912505000, (ANAKAPALLE) CALL: 8912505000, (MADHURWADA) CALL: 8912505000. **SATTI BABU:** (TUNI) CALL: 0883-2442410. **S. B. MOTORS:** (AMALAPURAM) CALL: 0883- 2442410.

*Offer includes consumer offer, retail support, exchange bonus and ISL/ Corporate offer (wherever applicable) on select models/variants. *Terms and conditions apply. Terms and conditions apply. Creative Visualization. The terms and conditions are subject to change without any prior notice. All offers are brought to you by Maruti Suzuki dealers only. Offers may vary from variant to variant. All offers shown are valid for limited period & for limited stock only. **Fuel efficiency as certified by test agency under Rule 115 of CMVR 1989. For details on functioning of safety features, including air bag, kindly refer to the Owner's Manual. For more details, please contact your nearest ARENA dealership. Accessories and features shown in the pictures may not be a part of the standard equipment and may vary according to the variant. Black glass on the mirror is due to lightening effect. Colors shown may vary from actual body colors due to printing on paper. Images used are for illustration purposes only. Maruti Suzuki India Limited reserves the right to discontinue offers without notice. Above offers are valid till 28th February 2023.



శుక్రవారం మధ్యప్రదేశ్‌లోని శారదాశక్తిపీఠంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న కేంద్రహోంమంత్రి అమిత్‌షా

# వివేకా హత్యకు రూ.40 కోట్ల సుపారీ!

≫ తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలే బలం, ఆస్థి అన్నారు. గత 40 ఏళ్ళుగా టిడిపి పార్టీ జెండా మోసి పార్టీని గెలిపించింది కార్యకర్తలు మాత్రమేనని చెప్పారు. కార్యకర్తలు అనుకుంటే పార్టీ గెలుస్తుందని ఆ శక్తి మీకు మాత్రమే వుందన్నారు. అయితే కొన్ని కారణాల వల్ల తాను దృష్టి పెట్టకపోతున్న సమయంలో, కార్య కర్తలు శ్రద్ధ పెట్టలేకపోతున్న సమయంలో పార్టీ ఓడిపోతుందని, లేదంటే టిడిపిని ఓడించడం ఎవరి తరం కాదన్నారు. సిఎం వైఎస్. జగన్మోహనరెడ్డి బాబాయ్ వివేకానందరెడ్డి గుండెపోటుతో మృతి చెందారని చెప్పా రని అయితే అది హత్యేనని సిబిఐ నిజాలు వెలుగులోకి తీసుకువస్తుందని విమర్శించారు. అయితే సిబిఐ దర్యాప్తులో గూగుల్ టేక్ ఔట్‌లో వివేకా హత్య జరిగిన ఆ రాత్రి అవినాష్ రెడ్డి ఇంట్లో ఎవరెవరు వున్నారో గుర్తించిందని చెప్పారు. వివేకాను హత్యచేసి 2 లీటర్ల రక్తం ఎక్కడపడితే అక్కడ పడి వున్నాగాని గుండెపోటు వల్ల రక్తంకక్కుకుని మృతి చెందారని వివేకా హత్యను గుండెపోటుగా మార్చారని విమర్శించారు. వివేకా మృతితో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమంతా సిఎం జగన్ సానుభూతి సంపాదించారని విమర్శించారు. తండ్రి వివేక మృతిని జీర్ణించుకోలేని కుమార్తె సునిత ఎట్టి పరిస్థితుల్లో పోస్టుమార్టం చేయాలని పట్టుబట్టడంతో పాటు తన తండ్రి మృతిపై విచారణ జరగాలని పట్టుబట్టి సుప్రీంకోర్టు ద్వారా తెలంగాణ రాష్ట్రంలో సిబిఐ విచారణ జరిగేందుకు కృషిచేసిన కారణంగా వాస్తవాలు వెలుగు చూశాయన్నారు. ఒక ప్రక్క వివేకా హత్యపై సిబిఐ విచారణ జరుగుతుంటే ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి సిబిఐ విచారణ తప్పని చెబుతున్నారని విమర్శించారు. గూగుల్ టేక్ఔట్‌లో వివేకా హత్యకు ముందు అందరూ కలవడం, ఎవరెవరు ఎప్పుడు కలిశారు, అవినాష్ రెడ్డిఇంట్లో సమావేశం కావడం, ఫోన్ నెంబర్లు వచ్చాయని, హత్య అనంతరం లోటస్‌పాండ్‌కు ఫోన్ చేయడం అంతా సిబిఐ దర్యాప్తులో తేటతెల్లం అయ్యిందన్నారు. వివేకా హత్యకు రూ.40 కోట్లు సుపారి ఇచ్చారని ఆరోపించారు. షర్మిళకు ఎంపి ఇవ్వమని చెప్పినందుకే వివేక హత్యకు కుట్ర చేశారని ఆరోపించారు. రాష్ట్రంలో ఎన్నికలు ఎప్పుడు పెట్టినా 100శాతం గెలిచేది టిడిపి పార్టీయేనన్నారు. వైకాపా చేపట్టిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం పూర్తిగా విఫలమైందని, ఒంగోలులో టిడిపి నిర్వహించిన మహానాడుకు ఎన్ని ఆటంకాలు కలిగించినా విజయవంతమైందన్నారు. ఇటీవల అనపర్తి వెళ్ళకుండా రోడ్డుకు అడ్డుగా వాహనాలు నిలుపుదల చేసి అనేక ఇబ్బందులకు గురిచేశారని, అయినప్పటికీ కార్యకర్తల మనో సంకల్పంతో అనపర్తిలో భారీ సభనిర్వహించామని, ఆ సభ అందరిలో స్ఫూర్తి రగిలిం చిందని చెప్పారు. రాష్ట్రాన్ని కాపాడుకోవడానికి ప్రతీ ఒక్కరూ అప్రమత్తంగా వుండి ముందుకు సాగాలని అందుకోసం తెలుగుదేశం పార్టీని తమ సంపూర్ణ మద్దతు ఇస్తే రాష్ట్రాన్ని సుభిక్షం చేస్తామన్నారు. టిడిపి కార్యక్రమాలను అడ్డుకునేందుకు కందుకూరు తొక్కిసలాటను అడ్డం పెట్టుకుని జీఓ 1 తీసుకువచ్చారన్నారు. అదే విధంగా విజయవంతమైన జగ్గంపేట, పెద్దాపురం సభల్లో వచ్చిన స్పందన చూసి అనపర్తి సభను అడ్డుకున్నారని విమర్శించారు. ప్రజాస్వామ్యం కోసం పోరాడే తమపై కేసులు పెడితే భయపడే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. పేదల కోసం అమలు చేస్తున్న రేషన్ బియ్యం కాకినాడపోర్టు ద్వారా విదేశాలకు ఎగుమతి అవుతుందని, ఇందుకు వైకాపా నేతలే వెన్ను దన్నుగా వుంటున్నారని విమర్శించారు. దేశంలో ఎవ్వరూ ఇవ్వని సంక్షేమ పథకాలు ప్రజలకు ఇచ్చిన ఏకైక పార్టీ తెలుగుదేశం మాత్రమేనని, సంక్షేమ కార్యక్రమాలకు అమలుకు చిరునామాగా టిడిపి పార్టీ చరిత్రలో నిలిచిపోయిందన్నారు. కాగా సుమారు 2.30 గంటల పాటు నిర్విరామంగా చంద్రబాబు ప్రసంగించారు. ఈ సమావేశంలో టిడిపినాయకులు నిమ్మకాయల చినరా జప్ప, అయ్యన్నపాత్రుడు, కెఎస్.జవహర్, నిమ్మల రామానాయుడు, సీతారామలక్ష్మి, గన్ని వీరాంజనేయులు, చింతమనేని ప్రభాకర్, బడేటి రాధాకృష్ణయ్య, ఘంటా మురళి, కొక్కిరగడ్డ జయరాజు, ఇతర నాయకులు, అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇక 'కట్'లు లేని విద్యుత్

≫ జగన్ అధికారులకు ఆదేశించారు. వేసవిలో విద్యుత్ కొరత ఉండకూడదన్నారు. గత ప్రభుత్వ విధానాలు కారణంగా తీవ్ర రుణభారంతో, బకాయిల్లో నిండిన డిస్కంలను గట్టెంచే మార్గాలపై ప్రస్తుత ప్రధానంగా ఆలోచన చేయాల్సి వుందన్నారు. నాణ్యమైన విద్యుత్తును తక్కువ ధరకు అమ్మతామంటూ ఎవరైనా ముందుకు వస్తే ,వారితో ఒప్పందాలు కుదుర్చుకోవాలన్నారు.దీని వలన డిస్కంలపై భారం తగ్గుతుందన్నారు.రాష్ట్రం వెలుపల విద్యుత్తు అమ్మకాల కోసం ఇన్వెస్ట్మెంట్ కోసం ఎక్స్ పోర్ట్ పాలసీని రూపొందించాలన్నారు.గత ప్రభుత్వంలో కుదుర్చుకున్న అధికధరల మాదిరిగా కాకుండా రీజనబుల్ ఖరీదుకు ఎవ్వరు అమ్మినా విద్యుత్తును కొనుగోలు చేయాలన్నారు. విద్యుత్తును అమ్మేందుకు ముందుకు వస్తున్న సంస్థలను ప్రోత్సహించాలన్నారు.విద్యుత్తురంగంలో అవినీతి చోటు చేసుకుంటుందనే అభియోగాలను ఆయా అధికార వర్గాలు సీరియస్‌గా తీసుకోవాలన్నారు. విద్యుత్తు రంగానికి సంబంధించిన ప్రతి విషయంలోను పారదర్శకత అవసరమన్నారు.ఈ విషయంలో అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలన్నారు.డిస్కమ్‌లకు చెల్లించాల్సిన బకాయిల విషయంలో అధికార యంత్రాంగం మరింత శ్రద్ధ తీసుకోవాలన్నారు.విద్యుత్తు వినియోగదారులపై ఏ మాత్రం భారంలేకుండా ప్రణాళికలను రూపొందించాలన్నారు.ఆంధ్రప్రదేశ్ గ్రీన్ ఎనర్జీ కార్పోరేషన్ లిమిటెడ్‌ను ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు.రాష్ట్రంలో ఎపి జెన్‌కో సంస్థకు అనుబంధంగా ఈ కార్పోరేషన్ ఏర్పడిందన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వ ప్రస్తుత రైతులకు పగటిపూట తొమ్మిదిగంటల పాటు ఉచిత విద్యుత్తును అందిస్తున్నందున రాష్ట్ర ప్రభుత్వంపై ఏటా రూ.10వేల కోట్ల భారం పడుతున్నట్లు జగన్ వివరించారు.ఏటా వ్యవసాయ అవసరాల నిమిత్తం ఉపయోగాలలో వున్న పంపుసెట్లకు తోడుగా సుమారు 50వేల పంపు సెట్లు ఏర్పాటు అవుతున్నట్లు అధికారులు సమాచారం ద్వారా ప్రభుత్వం గుర్తించిందన్నారు.దీని వలన ఏటా వ్యవసాయ అవసరాల కోసమే 45వేల మిలియను యూనిట్ల విద్యుత్తు డిమాండ్ ఉంటుందన్నారు.ఈ పరిస్థితుల్లో రానున్న రోజుల్లో ఈ డిమాండ్ ఇంకా ఎక్కువ అయ్యే అవకాశాలున్నాయన్నారు. అందుకు అనుగుణంగా రాబోయే రోజుల్లో రైతాంగ అవసరాలకు,ఆక్వారైతులకు నిరంతరం రాయితీపై నాణ్యమైన విద్యుత్తును అందించాల్సిన అవసరముందన్నారు.ఈ పరిస్థితులకు ప్రత్యామ్నాయంగా ఆంధ్రప్రదేశ్ గ్రీన్ ఎనర్జీ కార్పోరేషన్ లిమిటెడ్‌ను ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు.ప్రభుత్వం ప్రత్యామ్నాయ విద్యుత్తు ఉత్పత్తి ఏర్పాటుల్లో భాగంగా 10వేల మెగావాట్ల సోలార్ విద్యుత్తు ప్రాజెక్టను నెలకొల్పుతుందన్నారు.ప్రభుత్వం ఏర్పాటు చేయాలనుకున్న 10వేల మెగావాట్ల సౌర విద్యుత్తు ప్లాంటుపై అధికారులు దృష్టి పెట్టాలన్నారు. ఈ ప్లాంటు సామర్థ్యాన్ని కాలక్రమంలో విస్తరించడానికి వీలుగా ప్రణాళికను రూపొందించాలన్నారు. రాష్ట్రంలో విద్యుత్తు సమస్యలు తలెత్తకుండా ఎప్పటికప్పుడు అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. వ్యవసాయరంగానికి ప్రభుత్వం వాగ్దానం చేసినట్లు పగటిపూట పెరుగుతున్న విద్యుత్తు అవసరాలకు అనుగుణంగా ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషించాలని ముఖ్యమంత్రి జగన్ మార్గదర్శనం చేసారు.సమావేశంలో ట్రాన్స్‌కో,జెన్‌కో అధికార పరిస్థితులపై అధికారులు ముఖ్యమంత్రి పలు అంశాలను వివరించారు. రాష్ట్ర వ్యాప్తంగా రైతు పెట్టుకునే వ్యవసాయ విద్యుత్తు కనెక్షన్లపై కీలక నిర్ణయాన్ని సీఎం జగన్ తీసుకున్నారు.ఏ నెలలో దరఖాస్తు చేసుకుంటే అదే నెలలో విద్యుత్తు కనెక్షన్ మంజూరు చేయాలన్నారు.పేదలందరికి ఇళ్లు పథకం కింద నిర్మాణాలు పూర్తి చేసుకుంటున్న వారికి వెంటనే కనెక్షన్ల మంజూరు చేస్తున్నామని వెల్లడి చేసారు.ఇళ్లు పూర్తవుతున్న కొద్దీ,వాటికి కనెక్షన్లను శరవేగంగా ఇస్తున్నామన్నారు.ఈ సమీక్షా సమావేశానికి విద్యుత్తు,అటవీ పర్యావరణ,మైన్స్ అండ్ జియాలజీశాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, సీఎస్ డాక్టర్ కెఎస్ జవహర్‌రెడ్డి, ఇంధనశాఖ స్పెషల్ సీఎస్ కెఎస్ జవహర్‌రెడ్డి, ఇంధనశాఖ స్పెషల్ సీఎస్ కె.విజయానంద్, పరిశ్రమలు శాఖ స్పెషల్ సీఎస్ కరికాల వలవెన్, ట్రాన్స్‌కో జెఎండీలు పృథ్వీతేజ్,మల్లారెడ్డి, సీపీడీ సీఎల్ సీఎండీ పద్మాజనార్ధనరెడ్డి, ఎన్ఆర్ ఈడీసీఏపీ ఎండీ ఎస్.రమణారెడ్డి ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు.

# ఇన్‌హౌస్ కమిటీ

≫ సమస్యను కుడా మంత్రి దృష్టికి తీసుకుని వెళ్ళా మన్నారు.ఈ అంశంపై కేబినెట్ సబ్‌కమిటీ పరిశీలనలో ఉందన్నారు.దీనిపై నివేదిక వచ్చిన తరువాత నిర్ణయం తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చినట్లు జెపీసీ నాయకులు వెల్లడించారు.



శుక్రవారం ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం నూతన గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్‌ను అభినందిస్తున్న సీఎం జగన్

# కొత్త గవర్నర్ నజీర్ బాధ్యతల స్వీకారం

≫ వ్యవహరించారు. ఆయన స్వస్థలం కర్ణాటక రాష్ట్రం. 10983లో లా డిగ్రీని తీసుకున్న అనంతరం ఆయన న్యాయవాద వృత్తిలో ప్రవేశించారు. 2003 నుంచి 2017 వరకు కర్ణాటక హైకోర్టు అదనపు న్యాయమూర్తిగా, న్యాయమూర్తిగా పనిచేసారు. 2017లో సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా ఆయన పదోన్నతిని పొందారు. సుప్రీం కోర్టు న్యాయమూర్తిగా పదవి విరమణ చేసిన కొంత కాలం తరువాత ఆయనను రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఏపీ గవర్నర్‌గా నియమించారు.



## గవర్నర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన విజయసాయిరెడ్డి

**విశాఖపట్నం, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ నూతన గవర్నర్ అబ్దుల్ నజీర్ దంపతులను శుక్రవారం ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా వైఎస్ఆర్సీ పార్లమెంటరీపార్టీ నేత, రాజ్యసభ సభ్యులు వి. విజయసాయిరెడ్డికలిశారు. అనంతరం ఆయనకు పుష్పగుచ్ఛంను ఇచ్చి శాలువాతోను ఘనంగా సత్కరించారు.

# ఎమ్మెల్సీగా సానిపల్లి మంగమ్మ ఏకగ్రీవం

## టిడిపి అభ్యర్థి నామినేషన్ తిరస్కరణ

**అనంతపురం, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త బ్యూరో :** స్థానిక సంస్థల కోటాలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరుపున ఎమ్మెల్సీగా హిందూపురం మాజీ ఎంపి దివంగత సానిపల్లి గంగాధర్‌సతీమణి సానిపల్లి మంగమ్మ ఏకగ్రీవం అయ్యారు. మంగమ్మ ఏకగ్రీవం కావడం పట్ల వైసీపీలో, ముఖ్యంగా పెనుకొండ ప్రాంతంలో హర్షం వ్యక్తం అవుతోంది. టిడిపి అభ్యర్థిగా నామినేషన్ వేసిన వేలూరి రంగయ్య నామినేషన్ శుక్రవారం స్క్రూటినీలో తిరస్కరణకు గురికావడంతో మంగమ్మ ఏకగ్రీవం అయింది. వివరాల్లోకి వెళితే.. బిసిల్లో బలమైన సామాజిక వర్గం వాల్మీకి బోయ కులానికి చెందిన మంగమ్మను ఉమ్మడి అనంతపురం జిల్లా పెనుకొండ నియోజకవర్గం నుంచి పార్టీ అధిష్టానం ఎంపిక చేసింది. ఉమ్మడి అనంతపురం జిల్లాతోపాటు కర్నూలుజిల్లాలో వాల్మీకులు బలమైన ఓటు బ్యాంకు కలిగి ఉన్నారు. భవిష్యత్తులో వాల్మీకివర్గాన్ని తమవైపుఏకు తిప్పుకునేందుకు వైఎస్ఆర్ పార్టీ అధిష్టానం ముందుచూపుతో మంగమ్మను ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఎంపిక చేసినట్లు రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. ఎమ్మెల్సీగా ఎంపికైన మంగమ్మ భర్త దివంగత ఎంపి సానిపల్లి గంగాధర్ పెనుకొండ నియోజకవర్గంలోని గుట్టూరు సింగిల్ విండో అధ్యక్షునిగా రాజకీయ అరంగేట్రం చేశారు. 1989లో జరిగిన



హిందూపురం పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరుపున ఎస్.గంగాధర్ పోటీచేసి టిడిపి అభ్యర్థి ఎస్.రామచంద్రారెడ్డిపై విజయం సాధించారు. అనంతరం పార్లమెంట్ రద్దు కావడంతో 1991లో తిరిగి అదే రామచంద్రారెడ్డిపై మరో మారు విజయం సాధించారు. 1996లో జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో టిడిపి అభ్యర్థి కె.రామచంద్రారెడ్డి చేతుల్లో గంగాధర్ ఓటమి పాలయ్యారు. ఆ తర్వాత 1998లో కె.రామచంద్రారెడ్డిపై మరోమారు విజయం సాధించి 2వేల వరకు ఎంపిగా కొనసాగారు, 2006లో అనారోగ్యంతో గంగాధర్ కన్ను మూశారు. వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ ఆవిర్భావం నుంచి మాజీ ఎంపి గంగాధర్ భార్య మం గమ్మ, వారి కుటుంబం ఆ పార్టీలో చురుకుగా పని చేస్తున్నారు. 2012 నుంచి 2014వరకు వైసిపి పెనుకొండ నియోజకవర్గ కోఆర్డినేటర్ మంగమ్మ పనిచేసి పార్టీకి సేవలు అందించింది. ఈ నేపథ్యంలో పార్టీ అధిష్టానం సానిపల్లి మం గమ్మను ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఎంపిక చేయడం, ఎన్నికలో మంగమ్మ ఏకగ్రీవం కావటంతో ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలతోపాటు వాల్మీకుల్లో హర్షం వ్యక్తం అవుతోంది.

# అందరూ పోలీసు బాధితులే!

≫ ఇచ్చారు. ఆటోడ్రైవర్లకు ప్రత్యేక బోర్డు ఏర్పాటుచేసి, సబ్సిడీతో ఎలక్ట్రిక్ ఆటోలు ఇప్పించే బాధ్యత తాను తీసుకుంటానని భరోసానిచ్చారు. యువగళం పాదయాత్రలో భాగంగా శుక్రవారం ఉదయం తిరుపతి నియోజకవర్గంలోని తిరుపతి నగరంలో ఓ ఆస్పత్రి సమీపంలో లోకేష్ విడిది చేశారు. ఈ ప్రాంగణంలో ఉదయం వెయ్యిమంది యువతతో ,ఆటోడ్రైవర్లతో ఉత్సాహంగా యువనేత సెల్ఫీలు దిగారు. అనంతరం భారీ గా తరలివచ్చిన ఆటోడ్రైవర్లతో ముఖాముఖిలో లోకేష్ మాట్లాడుతూ ఆటోడ్రైవర్లు ఎదుర్కొంటున్న సమస్యలు విన్న తాను మీ సంక్షేమం బాధ్యత తాను తీసుకుంటానని, టిడిపి ప్రభుత్వం వచ్చిన వెంటనే ఆటోడ్రైవర్లకు ప్రత్యేక బోర్డు ఏర్పాటుచేస్తానన్నారు. ఈ సందర్భంగా అధికసంఖ్యలో హాజరైన ఆటోడ్రైవర్లు రోజువారీగా తమకెదురవుతున్న అన్ని సమస్యలు, ఇబ్బందులను లోకేష్‌కు వివరించారు. తిరుపతిలో 100మంది మహిళ ఆటోడ్రైవర్లుఉన్నామని, మహిళ ఆటోడ్రైవర్లకు ప్రత్యేక ఆటోస్టాండ్‌లేదని, అనేక ఇబ్బం దులు పడుతున్నామన్నారు. ఉన్నతచదువులు చదివి ఉద్యోగాలురాక ఆటోలు నడుపుకుంటున్నామని పలువురు కన్నీటిపర్యంతమాయ్యరు. లైఫ్‌ట్యాక్స్, గ్రీన్‌ట్యాక్స్, ఇన్సూరెన్స్ అన్నీ వైసిపి ప్రభుత్వం పెంచేసిందని, కరెంట్ బిల్లు ఎక్కువ వచ్చిందని వాహనమిత్ర కట్‌చేశారని లోకేష్ దృష్టికి ఆటోడ్రైవర్లు సమస్యలు తీసుకెళ్ళారు.

**మాట ఇచ్చాడంటే నిలుపుకున్న లోకేష్:** యువగళం పాదయాత్రలో భాగంగా వారం రోజుల క్రిందట నగరి నియోజకవర్గంలో లోకేష్ పాదయాత్రలో కొందరు తెలుగుమహిళలు చీర, గాజులు పండ్లు తీసుకుని మంత్రి ఆర్‌కె రోజాకు అందించడానికి ఆటోలో ఆమె ఇంటికెళ్ళారు. తెలుగుమహిళలు వెళ్ళిన సందర్భంలో హమీద్ బాషా అనే ఆటోని పోలీసులు సీజ్‌చేశారు. నగరికి చెందిన ఇతను ఆటోపోవడంతో జీవనోపాధి కోల్పోయానని లోకేష్‌వద్ద ఆవేదన వ్యక్తం చేశాడు. ఆ రోజే ఇతనిని ఓదార్చిన యువనేత కొత్త ఆటో కొనిస్తానని, జీవనం సాగించుకోమని ఆత్మస్థైర్యం ఇచ్చారు. చెప్పిన మాటతో శుక్రవారం ఉదయం తిరుపతిలో ఆటోడ్రైవర్ల ముఖాముఖిలో హమీద్‌బాషాకు కొత్త ఆటోను, ఆటో తాళాలను అందజేశాడు.

# ఆర్టీసీ బస్సును ఢీకొట్టిన లారీ

## పెనుగొల్లు ధర్మవరం వద్ద ఘోర ప్రమాదం

## ఇద్దరు ప్రయాణీకులు మృతి, 26మందికి గాయాలు

**నక్కపల్లి /ఎస్.రాయవరం, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త :** అనకాపల్లి జిల్లా ఎస్.రాయవరం మండలం పెనుగొల్లు ధర్మవరం వద్ద శుక్రవారం ఉదయం ఘోర ప్రమాదం చోటు చేసుకుంది. కొద్ది క్షణాల్లో కొంతమంది వారి గ్రామాలకు బస్సు దిగి వెళ్లిపోతారనుకున్న సమయంలో కనురెప్పపాటులో ప్రమాదం చోటు చేసుకుని జాతీయ రహదారంతా ఆర్తనాదాలతో నిండిపోయింది. ధర్మవరం జాతీయ రహదారిపై ఆర్టీసీ (పల్లె వెలుగు బస్సు)ను వెనుక నుంచి అదుపు తప్పి ఢీకొట్టిన ప్రమాదంలో ఇరువురు ప్రయాణీకులు మృతి చెందగా, 26 మంది గాయపడ్డారు. వారిలో పదిమందికి తీవ్రగాయాలయ్యాయని పోలీసులు తెలిపారు. అనకాపల్లి నుంచి పాయకరావుపేటకు వచ్చే ఏపీ 31 ఏజెడ్ 535 నెంబరు గల ఆర్టీసీ పల్లె వెలుగు బస్సులో ఎస్.రాయవరం మండలం గుడివాడ పోలవరం గ్రామానికి చెందిన డ్రైవర్ ఇ.రమణి, కండక్టర్ కె.లక్ష్మి (అనకాపల్లికి) చెందిన వీరిరువురు 48మంది ప్రయాణీకులతో బయలు దేరారు. ఆ బస్సులో నక్కపల్లి మండలం వెదుళ్లపాలెం గ్రామానికి చెందిన కొఠాని నాగమణి, వెదుళ్ల మంగ, అనకాపల్లికి చెందిన రామోజీ రాజులమ్మ, ఆనంద్, విశాఖపట్నంకి చెందిన ఎం.సత్యనారాయణ, ఎస్.రాయవరం మండలం పెదగుమ్మలూరుకి చెందిన యేజర్ల నారాయణ (60), నక్కపల్లి మండలం వెదుళ్లపాలెంకి చెందిన గొల్లపల్లి నాగరత్నం, బస్సు ప్రక్కనే రోడ్డు ప్రక్కనే ఉన్న ఆటో డ్రైవర్ ధర్మవరంకి చెందిన గొర్ల్ల కృష్ణ, తుని మండలం సూరవరంకి చెందిన పి.రాజాబాబు, విశాఖపట్నంకి చెందిన పి.శేషు, యలమంచిలికి చెందిన కె.నాగరత్నం, వెంకటాపురం గ్రామానికి చెందిన మళ్లా నాగరాజు, విజయనగరం జిల్లా పూసపాటి రేగకు చెందిన హెటిరో ఉద్యోగి నరేష్, యలమంచలి టీకాలపాలెంకు చెందిన బండి అప్పారావు, అప్పలనర్స, విశాఖపట్నం ఇసుకతోటకు దగ్గరలో అంబేద్కర్ బొమ్మ ప్రాంతానికి చెందిన పెయింటర్ మడపల్ల పరసయ్య, పశ్చిమగోదావరి జిల్లా చలాబీ నాగరాజులు ఆయాయా ప్రాంతాల్లో దిగేందుకు అనకాపల్లి యలమంచిలి ప్రాంతాల్లో ఎక్కారు. ఈ పల్లె వెలుగు బస్సు ధర్మవరం వద్దకు వచ్చే సరికి బస్సులో ఉన్న కొంతమంది ప్రయాణీకులను దింపేందుకు డ్రైవర్ రమణ రోడ్డు క్రింది భాగంలో నిలిపివేశారు. ఆ సమయంలో అనకాపల్లి నుంచి రాజమండ్రి వైపు వచ్చే లారీ ఒక్కసారిగా అదుపు తప్పి బస్సు వెనుక భాగాన్ని బలంగా ఢీకొట్టింది. అంతే డ్రైవర్ రమణ ప్రమాదాన్ని గమనించి ప్రయాణీకులను కాపాడే ప్రయత్నంలో చాకచక్యంగా వ్యవహరించి బస్సు బోల్తా కొట్టకుండా జాగ్రత్తలు తీసుకున్నాడు. బలంగా బస్సును ఢీకొట్టడంతో వెనుకనే కూర్చున్నవారు, కిటికీల వైపు కూర్చున్న వారు, మధ్యలో నిలిచి ఉన్నవారు ఒకరిపై ఒకరు పడిపోవడం, బస్సు రాడ్లకు హఠాత్తుగా తగలడంతో తలకు, కాళ్లకు, శరీర భాగాలకు బలమైన గాయాలయ్యాయి.

## వారం - వర్జ్యం

25-2-2023 శనివారం
శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం
ఫాల్గుణ మాసం, శుక్ల పక్షం, కార్తి శతభిషం
షష్ఠి తె.04-42; అశ్విని ఉ.07-59
వర్జ్యం సా.05-39 ల 07-15
రా.కా.ఉ.9-00-10.30 వ
యమగండం మ.1-30 ల 3-00 వ
దుర్ముహూర్తం ఉ.6-00 ల 7-36 వ

## వార్తాఫలం

**మేషం:** ముఖ్యమైన పనుల్లో ప్రతికూలతలు. ఆర్థికంగా బాగుంటుంది.

**వృషభం:** ధన లాభాలుంటాయి. పనులు సకాలంలో పూర్తవుతాయి.

**మిథునం:** వృత్తి రంగాల్లో వున్నవారికి ఖర్చులధికం. సమస్యలుంటాయి.

**కర్కాటకం:** సామాన్య ధన లాభం. వృత్తి వ్యాపారులకు బాగుంటుంది.

**సింహం:** సంతోషంగా గడుస్తుంది. వృత్తి రంగాల్లో వున్నవారికి బాగుంటుంది.

**కన్య:** రుణాలు తీర్చడంలో ఇబ్బందులు ఎదురవుతాయి. కలహాలకు అవకాశం.

**తుల:** మానసిక శ్రమకు లోనవుతారు. సామాన్య ధన లాభాలుంటాయి.

**వృశ్చికం:** శుభ కార్యాలకు హాజరవుతారు. ప్రయత్నం ఫలిస్తుంది.

**ధనుస్సు:** శుభ కార్య ప్రయత్నం ఫలిస్తుంది. ముఖ్యమైన పనులు పూర్తి చేస్తారు.

**మకరం:** కోర్టు వ్యవహారాలు సానుకూలం. ముఖ్యమైన సమస్యలు పరిష్కారం.

**కుంభం:** బ్యాంకు రుణాలు లభిస్తాయి. సమస్యలుంటాయి.

**మీనం:** రుణాలు వసూలవుతాయి. జాయింటు వ్యవహారాలు పరిష్కారం.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

### SINGAM KUIL ORANGE FRIDAY
DrawDate on:24/02/23

DAY - SINGAM SERIES Dr No:175
1st Prize Rs.100000/- 365462
2nd Prize Rs.7000/- 63971
3rd Prize Rs.3500/-
15900 34986 55231 60013 61801
79459 86181 90613 94493 96708
4th Prize Rs.200/-
1522 2029 2927 4622 5083 5396 6753
7521 8043 8607
5th Prize Rs.100/-
0316 0865 1933 3212 3398 4038 5569
5639 7027 7305
6th Prize Rs.50/-
0279 1624 2868 4353 5361 7489 8940
0347 1646 2907 4392 5499 7552 9012
0596 1715 3133 4396 5507 7571 9103
0630 1753 3181 4540 5513 7634 9234
0713 1765 3214 4566 5899 8089 9258
0716 1804 3246 4751 6056 8156 9370
0908 1993 3386 4800 6557 8241 9606
0982 2078 3552 4837 6646 8334 9681
1041 2133 3561 4900 6774 8498 9835
1127 2294 3715 4930 6925 8548 9998
1280 2357 4030 4960 7055 8628
1292 2395 4288 4981 7062 8638
1349 2399 4324 5028 7169 8842
1442 2476 4325 5121 7209 8898
1474 2747 4333 5172 7485 8939

DAY - KUIL SERIES Dr No:175
1st Prize Rs.100000/- 782543
2nd Prize Rs.7000/- 48545
3rd Prize Rs.3500/-
03137 18441 38075 39131 49910
60624 66026 83795 95441 97689
4th Prize Rs.200/-
0241 0476 1052 1449 2356 3962 5835
6788 7759 8718
5th Prize Rs.100/-
1527 1794 2241 2294 3537 3621 5326
5752 6497 9217
6th Prize Rs.50/-
0035 1568 2682 3824 5615 7276 9251
0083 1632 2731 3966 6179 7645 9386
0124 1683 2934 3992 6256 7695 9403
0568 1711 2986 4289 6352 7885 9416
0623 1712 3055 4542 6534 7895 9661
0927 1731 3114 4739 6554 8014 9736
0996 2303 3120 4755 6642 8190 9760
1001 2349 3182 4792 6661 8318 9817
1036 2371 3312 4820 6704 8401 9845
1078 2406 3340 4927 6800 8552 9913
1081 2410 3428 5051 6821 8793
1151 2532 3511 5080 6924 8894
1167 2544 3591 5171 6950 8990
1354 2545 3695 5464 7025 9025
1368 2612 3728 5564 7193 9173

### ROSA DEAR GOLD FRIDAY
DrawDate on:24/02/23

DAY - ROSA SERIES Dr No:175
1st Prize Rs.100000/- 457139
2nd Prize Rs.7000/- 82810
3rd Prize Rs.3500/-
07348 16988 25736 27971 42237
49668 67590 73911 77774 85225
4th Prize Rs.200/-
1847 2531 3036 3449 3743 4541 5932
8943 9142 9826
5th Prize Rs.100/-
0754 1035 1265 1299 4129 4929 5949
7195 8695 8732
6th Prize Rs.50/-
0034 1396 3705 5623 7169 8322 8999
0051 1635 3730 5797 7212 8425 9017
0179 1724 3765 5978 7411 8453 9156
0319 1816 4114 6006 7435 8486 9225
0445 2059 4254 6077 7448 8496 9355
0451 2087 4494 6083 7459 8557 9573
0480 2089 4499 6165 7506 8636 9691
0612 2128 4575 6277 7754 8652 9815
0717 2172 4648 6350 7759 8702 9926
0764 2435 4673 6369 7867 8746 9989
0929 2515 4994 6478 7944 8753
1094 2705 5176 6639 7977 8758
1112 2716 5184 6794 8044 8845
1138 3416 5361 7076 8110 8866
1385 3583 5405 7112 8303 8870

DAY - DEAR SERIES Dr No:175
1st Prize Rs.100000/- 236381
2nd Prize Rs.7000/- 56169
3rd Prize Rs.3500/-
17283 29350 39129 56750 59279
80704 82732 85429 88026 93200
4th Prize Rs.200/-
2126 2353 2951 5611 5779 5974 6501
7064 7697 8291
5th Prize Rs.100/-
2358 2409 3784 4055 7286 8094 8881
9820 9905 9927
6th Prize Rs.50/-
0177 1449 2551 5075 6710 7989 9361
0201 1458 2905 5166 6924 8009 9419
0363 1541 3264 5176 7024 8131 9493
0370 1573 3357 5197 7094 8237 9531
0409 1721 3629 5526 7154 8271 9590
0578 1823 3630 5560 7185 8272 9607
0600 1862 4195 5794 7233 8279 9752
0621 2084 4221 5824 7322 8453 9883
0741 2142 4247 5993 7348 8584 9888
0761 2269 4306 6142 7431 8716 9940
0973 2321 4365 6277 7747 8786
0994 2345 4382 6409 7753 8813
1166 2441 4711 6460 7786 8902
1362 2505 4878 6479 7828 8966
1399 2506 4931 6701 7956 8976

### THANGAM VAIRAM CHARM FRIDAY
DrawDate on:24/02/23

DAY - THANGAM SERIES Dr No:175
1st Prize Rs.100000/- 419728
2nd Prize Rs.7000/- 00246
3rd Prize Rs.3500/-
02147 22665 28887 40860 45513
69484 70866 73821 80342 86689
4th Prize Rs.200/-
1945 2395 3280 4354 4942 6756 7109
7360 7705 8777
5th Prize Rs.100/-
0277 0507 0812 1656 1698 3411 4683
6197 7744 9834
6th Prize Rs.50/-
0056 1279 3058 5234 6598 7893 8859
0060 1384 3119 5518 6810 7984 9086
0091 1707 3123 5542 6820 8025 9158
0165 1783 3240 5557 6933 8032 9235
0234 1786 3327 5577 6966 8176 9295
0298 1822 3755 5658 6968 8180 9338
0389 1854 4345 5671 6982 8304 9474
0436 2069 4492 5720 7076 8321 9601
0541 2104 4745 5935 7117 8454 9850
0614 2435 5026 6001 7396 8591 9991
0844 2476 5041 6035 7399 8592
0855 2488 5137 6268 7455 8661
1137 2892 5191 6339 7586 8726
1235 2900 5214 6366 7613 8779
1271 3010 5227 6426 7754 8849

DAY - VAIRAM SERIES Dr No:34
1st Prize Rs.50000/- 521374
2nd Prize Rs.7000/- 71384
3rd Prize Rs.3500/-
11214 19567 28773 43188 62925
71297 80350 84813 88494 98021
4th Prize Rs.200/-
0250 0254 2728 2894 2989 4568 4910
5758 6879 7114
5th Prize Rs.100/-
0748 1271 2168 3194 3322 3952 5494
6337 9191 9557
6th Prize Rs.50/-
0120 1646 3530 4487 5432 7398 8988
0225 2031 3537 4521 5658 7678 9002
0332 2038 3712 4563 5775 7873 9022
0439 2045 3756 4582 5977 7973 9260
0477 2355 3933 4650 6084 8063 9280
0491 2533 4030 4750 6321 8092 9477
0572 2540 4064 4757 6545 8104 9670
0725 2586 4213 4786 6551 8246 9715
0830 2654 4250 4822 6734 8368 9830
0837 2698 4271 4832 6836 8479 9948
0860 2801 4296 4853 7244 8524
0873 3046 4358 5088 7317 8530
1079 3059 4387 5205 7353 8591
1235 3107 4391 5283 7363 8963
1236 3330 4416 5343 7387 8986

### NALLANERAM MANI CHARM FRIDAY
DrawDate on:24/02/23

DAY - NALLANERAM SERIES Dr No:175
1st Prize Rs.50000/- 678607
2nd Prize Rs.7000/- 70110
3rd Prize Rs.3500/-
00512 26243 28199 30145 30914
32621 70563 75953 82621 91931
4th Prize Rs.200/-
1899 2768 2940 3863 4331 6425 6868
8829 8910 9927
5th Prize Rs.100/-
1260 2004 2483 3178 4034 4672 5424
6730 7857 8399
6th Prize Rs.50/-
0101 1596 3242 4526 6004 7562 9373
0112 2003 3381 4558 6047 7701 9523
0243 2060 3506 4660 6094 7756 9544
0549 2151 3786 4723 6311 7949 9581
0666 2271 3844 4764 6826 8057 9686
0718 2368 3856 4783 6893 8078 9718
0805 2387 3917 4943 6897 8390 9738
0944 2571 3993 4970 7025 8448 9787
0957 2598 4024 5103 7039 8781 9817
1069 2670 4063 5365 7105 9112 9848
1073 2819 4263 5466 7239 9219
1108 3063 4405 5478 7245 9286
1131 3076 4496 5590 7466 9289
1405 3135 4521 5812 7492 9311
1407 3230 4524 5867 7499 9365

DAY - MANI SERIES Dr No:34
1st Prize Rs.50000/- 541114
2nd Prize Rs.7000/- 20000
3rd Prize Rs.3500/-
03395 20906 27291 38700 63658
64128 65044 68088 79636 88921
4th Prize Rs.200/-
1492 3006 3498 4801 5072 6365 6667
7490 7718 8742
5th Prize Rs.100/-
0085 0281 0289 0961 2431 2938 5595
5975 6232 6834
6th Prize Rs.50/-
0068 1653 2799 4209 5573 6822 8778
0078 1740 3018 4327 5705 7232 8812
0408 1756 3052 4406 5757 7238 8861
0434 1835 3065 4462 5806 7270 8953
0458 1952 3118 4491 5917 7324 9093
0517 2031 3219 4842 5944 7359 9309
0749 2118 3470 4979 6030 7459 9391
0803 2134 3574 4988 6036 7834 9463
0862 2189 3625 5012 6121 8092 9661
1175 2279 3685 5054 6125 8118 9994
1343 2358 3722 5091 6143 8221
1367 2490 3820 5206 6318 8468
1444 2553 4006 5311 6358 8544
1604 2713 4053 5377 6441 8618
1649 2785 4130 5539 6627 8680

### KUMARAN VISHNU STORM FRIDAY
DrawDate on:24/02/23

DAY - KUMARAN SERIES Dr No:175
1st Prize Rs.50000/- 423701
2nd Prize Rs.7000/- 77945
3rd Prize Rs.3500/-
16842 30893 44365 49694 58396
61685 63352 64498 82903 94032
4th Prize Rs.200/-
0041 0940 1389 3011 3126 3772 3850
5563 7946 8211
5th Prize Rs.100/-
0514 1630 1766 2491 2750 2977 3176
5182 5622 5828
6th Prize Rs.50/-
0119 1295 3029 4531 6112 7579 8821
0145 1354 3055 4675 6193 7657 8829
0192 1408 3139 4838 6372 7792 8897
0201 1659 3164 5089 6393 7831 9040
0260 1704 3174 5132 6470 7859 9412
0268 1892 3217 5157 6530 7969 9419
0279 2187 3376 5174 6547 8034 9643
0372 2250 3421 5233 6622 8282 9745
0374 2276 3425 5469 6651 8481 9871
0650 2567 3651 5583 6665 8495 9965
0875 2797 3857 5773 6982 8512
0891 2851 4161 5829 6992 8592
1117 2874 4176 5830 7139 8596
1244 2884 4316 5914 7191 8804
1251 2934 4330 5990 7219 8814

DAY - VISHNU SERIES Dr No:175
1st Prize Rs.50000/- 147139
2nd Prize Rs.7000/- 67742
3rd Prize Rs.3500/-
00574 01764 23718 73293 74576
74610 79942 85997 93976 99910
4th Prize Rs.200/-
0359 0722 0774 1176 3350 5174 6164
7485 8461 9792
5th Prize Rs.100/-
1663 2728 2870 3434 3603 6063 6694
7702 9158 9466
6th Prize Rs.50/-
0005 1215 3256 4904 6185 7433 8883
0037 1307 3408 4906 6221 7460 8960
0089 1414 3479 4947 6360 7648 9011
0098 1416 3497 5045 6473 7684 9226
0119 1421 3548 5219 6695 7900 9372
0128 1682 3556 5227 6699 8072 9376
0275 2334 4063 5240 6803 8176 9527
0555 2337 4095 5348 6842 8209 9676
0587 2403 4141 5538 6967 8224 9677
0650 2448 4312 5682 6988 8317 9687
0667 2453 4506 5694 7010 8633
0745 2534 4517 5725 7020 8712
0904 2769 4678 5866 7101 8726
1073 2856 4717 5888 7344 8819
1091 3047 4763 6073 7351 8851

### SWARNALAXMI LION DIAMOND FRIDAY
DrawDate on:24/02/23

SWARNALAXMI SERIES Dr No:175
1st Prize Rs.50000/- 913720
2nd Prize Rs.7000/- 46847
3rd Prize Rs.3500/-
13446 24233 35331 35729 46156
57768 68349 79424 81809 92501
4th Prize Rs.200/-
1085 1179 2061 2076 2107 3253 3459
6671 8210 8441
5th Prize Rs.100/-
1404 2815 4010 4625 4697 6117 8596
8685 9607 9701
6th Prize Rs.50/-
0069 1304 2483 4325 6155 7902 9083
0241 1364 2487 4374 6208 8020 9114
0255 1366 2548 4503 6416 8116 9178
0333 1411 2559 4520 6475 8123 9223
0342 1495 2705 4623 6580 8124 9304
0522 1507 2897 4978 6585 8126 9451
0642 1719 2931 5100 6796 8186 9509
0702 1845 3644 5453 6798 8276 9522
0797 1870 3806 5497 7051 8354 9866
0825 1972 3841 5611 7054 8723 9997
0875 1978 3901 5760 7508 8779
0931 2009 4068 5820 7692 8784
1206 2123 4069 5838 7806 9067
1264 2175 4071 5877 7852 9076
1286 2261 4193 5996 7879 9079

DAY - LION SERIES Dr No:34
1st Prize Rs.50000/- 523445
2nd Prize Rs.7000/- 34963
3rd Prize Rs.3500/-
12741 23160 23775 34355 45857
56439 67306 78545 89289 91253
4th Prize Rs.200/-
0694 0892 2627 3918 3929 4265 4433
6387 9315 9544
5th Prize Rs.100/-
0885 1066 1491 2871 3203 4483 4841
5512 5685 6716
6th Prize Rs.50/-
0001 1321 3273 4641 5792 7318 8688
0009 1421 3741 4735 5849 7351 8826
0351 1523 3763 4890 6028 7423 8921
0404 1691 3788 4901 6282 7653 9205
0462 1734 3828 4955 6306 7711 9247
0517 2253 3874 4972 6345 7737 9361
0570 2374 3989 5040 6531 7750 9504
0571 2423 4017 5326 6723 7902 9546
0690 2539 4054 5334 6787 8000 9734
1043 2609 4280 5378 6840 8124 9739
1089 2667 4327 5422 6875 8224
1090 2708 4328 5470 6985 8410
1185 2994 4456 5551 6998 8413
1194 3181 4500 5701 7014 8446
1288 3231 4538 5746 7193 8605

25-02Pg3exHMNWJQE:Layout 1 2/25/23 12:17 AM Page 1



# వైకుంఠం కాంప్లెక్స్‌లలో భక్తుల బాధలు తెలిసేదెలా?

## కంపార్టుమెంట్‌లలో గంటల తరబడి నిరీక్షణతో అసహనం

## ఉచిత టెలిఫోన్‌లకు మంగళం!



**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** దేశంలోనేగాక విదేశాల్లో ఉన్న కోట్లాదిమంది హిందూ భక్తులు తమకు ఏదైనా చిన్న కష్టం వచ్చినా ఆపదకలిగిన వెంటనే శ్రీవేంకటేశ్వరస్వామికి మొక్కుకుంటారు. ఆ మొక్కులు తీర్చుకునేందుకు ఎన్నో వ్యయప్రయాసలకోర్చి, పలురకాలుగా తిరుమలకు వస్తున్న భక్తులకు వైకుంఠమ్ క్యూకాంప్లెక్స్ కంపార్టుమెంట్లలో గంటల తరబడి నిరీక్షణతో ఉన్న ఫలంగా ఏదేని అనారోగ్యానికి గురైనా, అత్యవసర పరిస్థితుల్లో వెంటనే బయటకు సమాచారం తెలిపేందుకు కూడా వీలులేని విధంగా కంపార్టుమెంట్లు తాళాలు వేసేస్తారు. ఉదయం వేళ కంపార్టుమెంట్‌లోనికి చేరుకున్న భక్తులను ఆరేడు గంటల కుపైగానే, వారాంతం, రద్దీ రోజుల్లో దాదాపు పది గంటలపైగా కూడా కూర్చోబెట్టేస్తుంటారు. భక్తులు అస్వాహనం చెందినా పట్టించుకునే వారే ఉండరనే ఆవేదన అధికశాతం మంది భక్తులు వ్యక్తం చేస్తున్నారు. సాధారణ సర్వదర్శనం కోసం వైకుంఠమ్ 2క్యూకాంప్లెక్స్‌లోనికి ప్రవేశించిన భక్తులు దాదాపు ఐదారుగంటల్లోపే ఆలయంలోనికి చేరుకుని ఇష్టదైవాన్ని దర్శించుకుని వెలుపలకు వచ్చేలా ఉండాలి. అయితే ఇక్కడ కంపార్టుమెంట్లలో ఉండే భక్తులకు ఎప్పుడు దర్శనంఅవుతుందో, ఎప్పుడు ఆలయం వెలుపలకు వస్తారనేది కూడా తెలియనీయడం లేదు. పైగా ఈ లోపు తమ బంధువులకు క్షేమసమాచారం తెలియజేయడానికి ఎటువంటి సమాచార వ్యవస్థ ఉండదు. దీంతో తమ వారు ఎక్కడ ఉన్నారు, ఎప్పుడు వస్తారనే సంబంధిత భక్తుల కుటుంబాల్లో ఆందోళన నెలకొంటోంది. పైగా భక్తులకు చెందిన చరవాణిలు (సెల్ ఫోన్)లు వంటి వస్తువులు వైకుంఠమ్‌లోకి నిషేధం. ఈ సమయంలో కొందరు భక్తులు వృద్ధులు, చంటి పిల్లలకు ఏదేని అత్యవసరమైనా కనీసం సమాచారం తెలియజేయడానికి అవకాశం లేదు. కొన్ని సందర్భాల్లో భక్తులు అనారోగ్యం పాలై చికిత్స అందుకోలేని ఇబ్బందులు ఎదురవుతున్నాయి. గుండెనొప్పి తదితర సమస్యలు వచ్చినా వెంటనే బయటకు రాలేని పరిస్థితి. ఇవన్నీ దృష్టిలో ఉంచుకుని పదిసంవత్సరాల క్రిందట అప్పటి టిటిడి ఇఒ డాక్టర్ దొండపాటి సాంబశివరావు హయాంలో వైకుంఠమ్ క్యూకాంప్లెక్స్‌లలో నిరీక్షించే భక్తులు దర్శనం సమయం తెలియక తమ కుటుంబసభ్యులతో మాట్లాడుకోవడానికి వీలుగా ఉచిత టెలిఫోన్(ల్యాండ్‌లైన్)ఏర్పాటు చేశారు.

**ఉచిత ఫోన్‌లకు మంగళం:** కంపార్టుమెంట్లలో ఏర్పాటు చేసిన ఉచిత టెలిఫోన్‌ల వినియోగం తొలుత భక్తులకు ఎంతో ఊరటకలిగించింది. సరాసరిరోజుకు 80వేల మందిపైగా భక్తులు ఏడుకొండలవాడిని దర్శించుకొంటుండగా ఇందులో 40వేలమంది భక్తులు సామాన్యభక్తులే ఉండటం విశేషం.వీరంతా ఆరేడు గంటలు నుంచి పన్నెండు గంటల వరకు కూడా కంపార్టుమెంట్లలోనే నిరీక్షించాల్సిన పరిస్థితి ఉంది. 2019వరకు కూడా ఉచిత టెలిఫోన్‌లు అందుబాటులో ఉండేవి. కరోనా వ్యాప్తి తరువాత వైకుంఠమ్ క్యూకాంప్లెక్స్-1,2 కంపార్టుమెంట్లలో ఉచిత టెలిఫోన్‌లు తొలగించేశారు. ఇప్పుడు ఈ టెలిఫోన్‌లు లేకపోవడంతో కంపార్టుమెంట్లలో నిరీక్షించే వేలాదిమంది భక్తులు సమాచారం తెలుసు కునేందుకు,బయటకు తెలిపే అవకాశం లేకపోతోంది. ఈ ఉచిత టెలిఫోన్ సౌకర్యాన్ని పునరుద్ధరించాలని పలువురు భక్తులు కోరుతున్నారు. సౌకర్యాలు కల్పనలో టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి కూడా సానుకూలంగా స్పందిస్తూ తగిన చర్యలు తీసుకుంటున్నారు.



## యోగశాస్త్ర విజ్ఞానాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలి

### వెలుగులోలేని తాళపత్రాలు స్కానింగ్ వేగవంతంచేయాలి: టిటిడి ఇఒ ధర్మారెడ్డి


**తిరుమల,ఫిబ్రవరి 24ప్రభాతవార్తప్రతినిధి:** యోగశాస్త్రాన్ని, అందులో దాగిఉన్న విజ్ఞానాన్ని పెద్దఎత్తున ప్రజల్లోకి తీసుకెళ్లేలా కార్యక్రమాలు రూపొందించాలని టిటిడి ఇఒ ఎవి ధర్మారెడ్డి అధికారులకు ఆదేశించారు. యోగా వల్ల కలిగే ఉపయోగాలు, దాని ప్రాముఖ్యతను వివరించేలా కార్యక్రమాలు రూపొందించాలన్నారు. ఇప్పటికీ వెలుగులోకి రాని తాళపత్రాలను స్కానింగ్ చేసే ప్రక్రియను ఎస్వీ వేదవిశ్వ విద్యాలయం వేగవంతం చేయాలన్నారు. టిటిడిలో రికార్డుల నిర్వహణకు సంబంధించిన ప్రాజెక్టు పనులు వేగవంతం చేయాలన్నారు. శుక్రవారం పద్మావతి విశ్రాంతి గృహంలో టిటిడి జెఇఒలు సదాభార్గవి, వీరబ్రహ్మం, సివిఎస్ఒ నరసింహకిశోర్, ఎస్వీబిసి సిఇఒ షణ్ముఖకుమార్, ఎఫ్ఎసిఎఒ బాలాజీతో కలిసి ఇఒ ధర్మారెడ్డి సమావేశమయ్యారు. ఎస్వీ వేదవిశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో తాళపత్రాల డిజిటైజ్ కార్యక్రమం నిర్వహించాలని ఆదేశించారు. ఎస్వీ గోశాలలో నెయ్యి తయారీ ప్లాంట్ భవనాలు, యంత్రాలఏర్పాటు సకాలంలో పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఎస్వీబిసి యూట్యూబ్‌లో ఆరోగ్యం, ఆహారం, విజ్ఞానం, జ్ఞానానికి సంబంధించిన అంశాలపై నిపుణులచేత ప్రత్యేక కార్యక్రమాలు ప్రసారం చేయాలన్నారు. తిరుపతి బర్డ్ ఆస్పత్రిలో స్మైల్‌ట్రైన్, కాక్లియర్ ఇంప్లాంట్ శస్త్రచికిత్సలను ప్రజలకు మరింత చేరువ చేయాలని ఇఒ ఆదేశించారు. శ్రవణం ప్రాజెక్టును ఇకపై బర్డ్ ద్వారా నిర్వహించడానికి చర్యలు తీసుకోవాలన్నారు.

# నన్ను ఎమ్మెల్సీగా గుర్తించడంలో తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి పాత్ర కీలకం: మంగమ్మ

## రాజకీయంగా గుర్తించిన ముఖ్యమంత్రికి రుణపడి ఉంటా

### స్థానిక సంస్థల ఎమ్మెల్సీ అభ్యర్థి సానెపల్లి మంగమ్మ

**అనంతపురం, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త బ్యూరో:** రాజకీయ నేపథ్యం ఉన్న కుటుంబానికి చెందిన తనను చాలా మంది అక్కా.. మీరు ఎందుకు బయటకు రాలేదని అడిగేవారు. తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి ద్వారా మళ్లీ నేను బయటకు వచ్చాను. ప్రకాష్‌రెడ్డి ఈ రోజు నన్ను ప్రజా సేవ చేసేందుకు రాజకీయంగా ముందుకు తీసుకొచ్చారు అని స్థానిక సంస్థల ఎమ్మెల్సీ అభ్యర్థి సానెపల్లి మంగమ్మ తెలిపారు. శుక్రవారం అనంతపురంలో ఆమె విలేకరులతో మాట్లాడారు. ఆర్థిక ఇబ్బందుల దృష్ట్యా ఉండటం అందరూ నిలవాలని జగన్‌మోహన్‌రెడ్డి ప్రత్యేకంగా తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డికి సూచించగా ఆయన నేనుంటానంటూ భరోసా ఇచ్చారు.



నాకున్న ఇబ్బందుల వల్ల పూర్తి స్థాయిలో తిరగలేకపోయా, మళ్లీ ఈ రోజు మా కుటుంబాన్ని గుర్తించి నకు ఎమ్మెల్సీగా అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ధన్యవాదాలు. నా మీద ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా పార్టీ కోసం శక్తి వంచన లేకుండా పని చేస్తాని మంగమ్మ తెలిపారు.

**దేశమంతా కీర్తింపబడుతున్న సిఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి : ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి :** ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సామాజిక న్యాయం మాటల్లో కాకుండా చేతల్లో చూపిస్తున్నారని ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ రోజు దేశమంతా ఆయనని కీర్తింపబడుతున్నారు. బిసిలు, ఎస్సీలు, ఎస్టీలు ముఖ్యమంత్రులుగా ఉన్న రాష్ట్రాల్లో కూడా లేని విధంగా ఎమ్మెల్సీల్లో దాదాపు 65 శాతం, మంత్రివర్గంలో 80 శాతానికి పైగా, స్థానిక సంస్థల్లో 70 శాతానికి పైగా బిసి, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు పదవులు కల్పిస్తూ చట్టసభల్లో వచ్చే అవకాశం కల్పించారు. బీసీలంటే బ్యాక్‌వర్డ్ క్లాసెస్ కాదు, బ్యాక్ బోన్ క్లాసెస్ అంటూ నిరూపించారని ఎమ్మెల్యే తెలిపారు. 18 ఎమ్మెల్సీ స్థానాల్లో 11 స్థానాలను బిసిలకు కేటాయించారు. అనంతపురం జిల్లా స్థానికసంస్థల అభ్యర్థిగా సానెవారి మంగమ్మకు అవకాశం కల్పించారు. జిల్లాలో రక్షక రాజ్యం సాగుతున్న కాలాల్లోనూ అనేక మంది సీనియర్ నాయకులు ఊళ్లు వదిలి వెళ్లడం, మరి కొందరు జైళ్లలో ఉండిన సందర్భాల్లోనూ పార్టీ బలహీన పడకుండా కార్యకర్తల్లో ధైర్యం నింపిన వ్యక్తి దివంగత ఎంపి గంగాధర్, ఆయన సేవలను గుర్తించి 2012-14 వరకు మంగమ్మను పెనుకొండ అసెంబ్లీ నియోజకవర్గ వైసిపి అబ్జర్వర్/కో ఆర్డినేటర్‌గా నియమించారు. ఎమ్మెల్సీ ప్రకాష్‌రెడ్డి తెలిపారు. వాల్మీకి కులానికి ప్రాధాన్యత ఇస్తూ ఈ రోజు మళ్లీ ఎమ్మెల్సీగా ఆమెకు అవకాశం కల్పించారు. ఇంతటి అవకాశం కల్పించిన వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి అనంతపురం జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. ఇందుకు సహకరించిన జిల్లా మంత్రి ఉషాశ్రీచరణ్, మాజీ మంత్రి శంకర్‌నారాయణ, ఎంపిలు, ఎమ్మెల్సీలు, ఇతర ఎమ్మెల్యేలు, నాయకులు, కార్యకర్తలందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు. సమావేశంలో పార్టీ జిల్లా అధ్యక్షులు పైలా నరసింహయ్య పాల్గొన్నారు.

# మార్చి 3నుంచి తిరుమలేశుని తెప్పోత్సవాలు

## ఆర్జితసేవలు రద్దు



**తిరుమల,ఫిబ్రవరి 24ప్రభాతవార్త ప్రతినిధి:** ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామి సాలకట్ల తెప్పోత్సవాలు మార్చి 3వతేదీ నుండి 7వతేదీ వరకు ఐదురోజులపాటు వేడుకగా నిర్వహించేందుకు తిరుమల తిరుపతి దేవస్థానం సిద్ధమవుతోంది. ఇందుకోసం వెంకన్న ఆలయానికి పక్కనే ఉన్న పవిత్ర స్వామివారి పుష్కరిణిలో ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రతిరోజు రాత్రి 7గంటల నుండి 8గంటల వరకు ఈ తెప్పోత్సవాలు జరుగుతాయి. ఐదు రోజులు జరిగే తెప్పోత్సవాల్లో తొలిరోజు మార్చి 3వతేదీ శుక్రవారం సాయంత్రం శ్రీసీతలక్ష్మణ ఆంజనేయసమేత శ్రీరామచంద్రమూర్తి అవతారంలో స్వామివారు తెప్పలపై మూడుచుట్లు విహరిస్తారు. రెండవరోజు 4వతేదీ రుక్మిణీసమేత శ్రీకృష్ణస్వామి అవతారంలో మూడుచుట్లు, మూడవరోజు మార్చి 5వతేదీ శ్రీదేవిభూదేవి సమేతంగా మలయప్పస్వామి మూడుచుట్లు పుష్కరిణిలో చుట్టి భక్తులను అనుగ్రహిస్తారు. నాల్గవరోజు మలయప్పస్వామి ఉభయదేవేరులతో కలసి ఐదుచుట్లు, ఐదవరోజు మార్చి 7వతేదీ మంగళవారం ఏడుచుట్లు తెప్పపై పుష్కరిణిలో విహరించి భక్తులను అనుగ్రహిస్తారు. ఈ సందర్భంగా ఐదురోజులు ఆలయంలో జరిగే ఆర్జితసేవల్లో 3,4 తేదీల్లో తోమాలసేవ, అర్చన, సహస్రదీపాలంకార సేవ, మార్చి 5,6తేదీల్లో తోమాలసేవ, అర్చన,ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకార సేవ,7వతేదీ ఆర్జితబ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకార సేవలు రద్దు చేసింది.



నామినేషన్లను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్, ఎన్నికల పరిశీలకులు ఎం.హరిజవహర్‌లాల్

# ముగిసిన ఎమ్మెల్సీ స్క్రూటినీ కార్యక్రమం

## 16 నామినేషన్ల తిరస్కరణ

**అనంతపురం, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త బ్యూరో:** కడప-అనంతపురం-కర్నూలు ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి పట్టభద్రుల, ఉపాధ్యాయ, అనంతపురం స్థానిక సంస్థల నియోజకవర్గ శాసనమండలి ఎమ్మెల్సీ స్థానాలకు సంబంధించి నామినేషన్ల స్క్రుటినీ కార్యక్రమం ముగిసినట్లు రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ కేతన్‌గార్గ్ తెలిపారు. స్థానిక కలెక్టరేట్‌లోని రెవెన్యూ భవన్‌లో శుక్రవారం ఉదయం నామినేషన్ల స్క్రుటినీ కార్యక్రమాన్ని చేపట్టారు. కడప-అనంతపురం-కర్నూలు జిల్లాల శాసన మండలి ఎన్నికల నిర్వహణకు సంబంధించి నియమించబడిన ఎన్నికల పరిశీలకులు ప్రవీణ్ ప్రకాష్ ఐఏఎస్ (స్థానిక సంస్థల నియోజకవర్గం), డా.పోలా భాస్కర్ (పట్టభద్రుల నియోజకవర్గం)లు హాజరయ్యారు. అనంతపురం స్థానిక సంస్థల నియోజకవర్గానికి సంబంధించి ఇద్దరు అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేయగా ఒకరి నామినేషన్ ఆమోదించి మరొకరి నామినేషన్ తిరస్కరించడం జరిగిందన్నారు. పట్టభద్రుల నియోజకవర్గంలో 63అభ్యర్థులకుగాను 51 నామినేషన్లను ఆమోదం పొందాయని, 12నామినేషన్లు తిరస్కరణకు గురయ్యాయన్నారు. ఉపాధ్యాయుల నియోజకవర్గంలో 17మంది అభ్యర్థులు నామినేషన్లు సమర్పించగా, 14నామినేషన్లు ఆమోదం పొందాయని మూడునామినేషన్లు తిరస్కరణకు గురయ్యాయన్నారు. నామినేషన్ల స్క్రూటినీ కార్యక్రమాన్ని కడప-అనంతపురం-కర్నూలు జిల్లాల ఉపాధ్యాయుల నియోజకవర్గ శాసనమండలిఎన్నికల నిర్వహణకు సంబంధించి నియమించబడిన ఎన్నికల పరిశీలకులు ఎం.హరిజవహర్‌లాల్ పరిశీలించారు.ఈకార్యక్రమంలో డిఆర్ఓ గాయత్రిదేవి,అనంతపురం ఆర్డిఓ మధుసూధన్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

# తెలుగురాష్ట్రాల మీదుగా తిరిగే పలు రైళ్లకు అదనపు బోగీలు

## యశ్వంతపూర్-హిందూపురం మధ్య ప్రత్యేక పాసింజర్

**గుంతకల్లు రైల్వే, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త:** ప్రస్తుత వేసవి సీజన్‌ను దృష్టిలో ఉంచుకుని, ఉభయ తెలుగు రాష్ట్రా మీదుగా తిరిగే పలు రైళ్లకు ప్రయాణికుల సౌకర్యార్థం రైల్వే శాఖ అదనపు సమశీతోష్ణపు సదుపాయం గల బోగీలను ఏర్పాటు చేసినట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. హజరత్ నిజాముద్దీన్ నుంచి యశ్వంతపూర్ వెళ్లే నెంబర్ 12650 కర్ణాటక సంపర్క్ క్రాంతి సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసుకు జులై 6 వరకు, యశ్వంతపూర్ నుంచి హజరత్ నిజాముద్దీన్ వెళ్లే నెంబర్ 12649 కర్ణాటక సంపర్క్ క్రాంతి సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైలుకు జులై 3 వరకు, వీటితోపాటు యశ్వంతపూర్ నుంచి హజరత్ నిజాముద్దీన్ వెళ్లే నెంబర్ 12629కర్ణాటక సంపర్క్ క్రాంతి సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైలుకు జులై 4 వరకు, హజరత్ నిజాముద్దీన్ నుంచి యశ్వంతపూర్‌కు వెళ్లే నెంబర్ 12630 కర్ణాటక సంపర్క్ క్రాంతి సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైలుకు జులై 07 వరకు అదనంగా మరో ఎసి2 టైర్ బోగీలను ఏర్పాటు చేస్తామన్నారు. అలాగే పాట్నా-బెంగుళూరు-పాట్నాల మధ్య తిరిగే నెంబర్ 22353/54 హంసఫర్ వీక్లీ సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులకు కూడా అదనంగా మరో రెండు ఎసి3 టైర్ బోగీలను ఏర్పాటు చేశామన్నారు.

**యశ్వంతపూర్-హిందూపురం మధ్య ప్రత్యేక రైళ్లు :** ప్రయాణికుల రద్దీ, డిమాండ్‌లను దృష్టిలో ఉంచుకుని, యవశ్వంతపూర్-హిందూపురం- యశ్వంతపూర్‌ల మధ్య ప్రతి రోజూ తిరిగే నెంబర్ 06517/18 అన్ రిజర్వ్ ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను వచ్చే మే 21 వరకు నడపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. యశ్వంతపూర్ నుంచి హిందూపురం వెళ్లే నెంబర్ 06517 అన్ రిజర్వ్ ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ ప్రతి రోజూ ఉదయం 5:45 గంటలకు యశ్వంతపూర్ నుంచి బయల్దేరి, యలహంక 6:03/05, దొడ్డబళ్లాపూర్ 06:19/20, గౌరిబిదనూరు 06:53/55, హిందూపురం 7:30 గంటలకు చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో మిందూపురం నుంచి యశ్వంతపూర్ వెళ్లే నెంబర్ 06518 డైలీ అన్ రిజర్వ ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు హిందూపురం నుంచి ప్రతిరోజూ సాయంత్రం 4:00 గంటలకు బయల్దేరి, గౌరిబిదనూరు 04:23/25, దొడ్డబళ్లాపూర్ 04:55/57, యలహంక 5:13/15 గంటలకు చేరుకుంటుంది. ఈ అన్ రిజర్వ్ ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైళ్లను మే 21 వరకు నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి.



# ఎన్నికల పరిశీలకులుగా హరి జవహర్‌లాల్

**అనంతపురం, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త బ్యూరో:** .స్థానిక కలెక్టరేట్‌లోని రెవెన్యూ భవన్‌లో నిర్వహించిన ఎమ్మెల్సీ ఎన్నికల నామినేషన్ పత్రాలపరిశీలన కార్యక్రమానికి ఎన్నికలపరిశీలకులు (ఉపాధ్యాయుల నియోజకవర్గం) హరిజవహర్‌లాల్ శుక్రవారం హాజరయ్యారు.సీనియర్ ఐఎఎస్ అధికారి హరిజవహర్‌లాల్ ఆహ్వానం పలికిన వారిలో జిల్లాకలెక్టర్ కేతన్‌గార్గ్, అసిస్టెంట్ కలెక్టర్ ప్రశాంత్‌కుమార్, ఆర్డిఓ మధుసూదన్ తదితరులున్నారు. హరిజవహర్‌లాల్ రాయలసీమజిల్లాలతో ప్రత్యేక అనుబంధం ఉంది.గతంలో ఆయన అనంతపురం జిల్లాలో ఆర్‌డిఓ తదితర పోస్టుల్లో పని చేశారు. శ్రీశైలం దేవస్థానం ఈఓగా పని చేసి మంచి పేరు తెచ్చుకున్నారు.

# వివేకా హత్య కేసులో జగన్ నోరు తెరవాలి

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రజాస్వామ్యాన్ని పాతిపెడుతున్నారు

### పోలవరానికి నిధులివ్వకుండా అప్పర్ భద్రకు నిధులు కేటాయించడం దారుణం: సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ



శుక్రవారం కర్నూలులో పోరుబాట గోడపత్రికను ఆవిష్కరిస్తున్న రామకృష్ణ

**కర్నూలు బ్యూరో,ఫిబ్రవరి 24,ప్రభాతవార్త:** తన చిన్నాయన హత్యపై ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఇప్పటికైనా నోరు తెరవాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ అన్నారు. సొంత బాబాయ్ అయినటువంటి వివేక హత్య జరిగి 3సం॥ల9నెలలైనా జగన్ ముఖ్యమంత్రిగా ఉండి కూడా ఎందుకు ఇంతవరకు నిందితులను అరెస్టు చేయలేదని ఆయన ప్రశ్నించారు. వివేకా నందరెడ్డిని చంపింది ఎవరని పులివెందులలో ఎవరిని అడిగినా చెబుతున్నారని జగన్‌మోహన్‌రెడ్డి ఇప్పటికైనా నోరుతెరచి వాస్తవాలను ప్రజలకు తెలియజేసి క్షమాపణ కోరాలని రామకృష్ణ అన్నారు. కర్నూలులోని ఆర్ భవన్‌లో శుక్రవారం జరిగిన సమావేశంలో మహా ధర్నా గోడపత్రికలను రామకృష్ణ విడుదల చేశారు. అనంతరం ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ పేదలకు న్యాయం చేయాలని కోరుతూ విజయవాడలో మార్చి 2న మహాధర్నా నిర్వహిస్తున్నామన్నారు. స్థానిక సంస్థలు,ఉపాధ్యాయ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైసిపి ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని పాతిపెడుతుందని విమర్శించారు. అలాగే గ్రామీణ ప్రాంతాలలో 3సెంట్లు,పట్టణ ప్రాంతాలలో 2సెంట్ల స్థలం పేదలకు కేటాయించాలని డిమాండ్ చేశామని అయితే జగనన్న కాలనీ పేరుతో ఇచ్చిన సెంటున్నర స్థలంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రభుత్వం ఇండ్ల నిర్మాణంకు అందించే మొత్తం సరిపోక పేదలు అప్పుల పాలవుతున్నారని కాబట్టి ఇంటి నిర్మాణంకు రూ.5లక్షలు కేటాయించాలని కోరారు. వైసిపి ప్రభుత్వం మూడున్నరేళ్ల పాలనలో కేవలం ఐదు ఇండ్లు మాత్రమే పూర్తి చేసినట్లు ఇటీవల కేంద్రప్రభుత్వం పార్లమెంట్ సాక్షిగా ప్రకటించిందన్నారు. ఇసుక,ఇనుము,సిమెంటు ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని కనుక అవన్నీ ప్రజలకు ఉచితంగా ఇవ్వాలని డిమాండ్ చేశారు. టిడ్కో గృహాలకు మౌలిక వసతులు కల్పించి లబ్దిదారులకు పంపిణీ చేయాలని డిమాండ్ చేస్తుంటే ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోవడం లేదని ఆరోపించారు. మంగళగిరిలో తప్ప ఎక్కడ కూడా టిడ్కో గృహాలు పంపిణీ చేయలేదన్నారు. కర్నూలు పట్టణంలోనే సుమారు 10వేల టిడ్కో గృహాలు ఉన్నాయని ఇలా రాష్ట్రవ్యాప్తంగా 35లక్షల టిడ్కో గృహాలు నిరుపయోగంగా ఉన్నాయన్నారు. ప్రభుత్వంపై అనేక మార్లు ఒత్తిడి చేసినా,ఆందోళనలు చేసినా దిగిరాకపోవడంతో మార్చి 2న విజయవాడలో మహాధర్నా నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. గ్రాడ్యుయేట్,ఉపాధ్యాయ,స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లో గతంలో ఎన్నడూ లేని విధంగా రాష్ట్ర ప్రభుత్వం దౌర్జన్యాలు చేస్తూ ఇతరులు ఎవరూ నామినేషన్లు వేయకుండ అడ్డుకుంటుందన్నారు. రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం ప్రజాస్వామ్యంను ఖూనీ చేస్తుందన్నారు. అనంతపురంలో టిడిపి అభ్యర్థి మారువేషంలో వెళ్లి నామినేషన్ వేసే పరిస్థితి నెలకొనడం దుర్మార్గమన్నారు. టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూడా ప్రభుత్వం దిగజారి పని చేస్తుందని,ఆర్జేడి,డిఈఓ లా ద్వారా గిఫ్ట్‌లు పంపిణీ చేస్తూ ఉపాధ్యాయులను మభ్యపెట్టి ఓట్లు దండుకునేందుకు ప్రయత్నిస్తుందన్నారు. ఆర్ జెడి ప్రతాప్‌రెడ్డి దిగజారి పనిచేస్తున్నారని,వైస్ చాన్స్‌లర్ ప్రసాద్‌రెడ్డి ప్రభుత్వానికి తొత్తుగా వ్యవహరిస్తూ మంద పార్టీలను ఇస్తూ ఓటర్లను ఆకర్షించేపనిలో ఉన్నారని వీరు విద్యావంతులా..బజారు మనుషులా అని రామకృష్ణ ఘాటుగా ప్రశ్నించారు. ప్రజాస్వామ్యంలో అన్ని పార్టీలు ఉండాలని తాను ఒక్కడినే ఉండాలని జగన్‌మోహన్‌రెడ్డి అనుకోవడం అవివేకమన్నారు. ప్రజాస్వామ్యంకు విరుద్దంగా ఎవరు వ్యవహరించినా మాడి మసైపోతారని హెచ్చరించారు.జాతీయ ప్రాజెక్టు పోలవరం 2020డిసెంబరుకు పూర్తి చేస్తామని అప్పటి జలవనరులశాఖ మంత్రి చెబితే నేటి జలవనరులశాఖ మంత్రిమాత్రం ఎప్పుడు పూర్తి అవుతుందో చెప్పలేమనడం హాస్యాస్పదమన్నారు. కేంద్రప్రభుత్వం పోలవరంకు నిధులు ఇవ్వకుండ కర్ణాటకలో ఉన్న అప్పర్‌భద్రకునిధులు కేటాయించడం దుర్మార్గమన్నారు. ఈ సమావేశంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,సహాయ కార్యదర్శులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైఎస్సార్సీ నేతల అరాచకాలు

## అభ్యర్థులను బలపరిచారని కడప, కర్నూల్లో ఏడుగురిని పోలీసులు కిడ్నాప్ చేయడం దుర్మార్గం: అచ్చెన్నాయుడు




**మంగళగిరి, ఫిబ్రవరి 24,ప్రభాతవార్త :** ఎమ్మెల్సీ ఎన్నికల్లో అధికార వైసీపీ అడ్డదారులు తొక్కుతొందని, పోలీసులను అడ్డుపెట్టుకొని అరాచకాలు సృష్టిస్తున్నారు. పోటీలో ఉన్న స్థానిక సంస్థల అభ్యర్థులపై బెదిరింపులకు పాల్పడటం వైసీపీ రాజకీయ దిగజారుడుతనానికి నిదర్శనమని టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు కింజారపు అచ్చె న్నాయుడు విమర్శించారు. అభ్యర్థులను బలపరిచిన వారిని పోలీసులే మాయం చేయడం ఒక్క జగన్ పాలనలోనే చూస్తున్నామని ఎద్దేవ చేశారు.ఎమ్మెల్సీ అభ్యర్థు లను బలపరిచినందుకు కడపలో ముగ్గురు,డోన్‌లో నలుగుర్ని కిడ్నాప్ చేసి వేదిం పులకు గురిచేస్తున్నారన్నారు.కర్నూలుజిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ అభ్యర్థి శ్రీని వాస్ యాదవ్ అభ్యర్థిత్వాన్ని ప్రతిపాదించిన బోన్ చెరువుపల్లి ఎంపిటీసీ ఆలా శేఖర్, బేతంచర్ల కౌన్సిలర్లు పూజారి రామాంజనేయులు,నంధ్యాల మధు, గోపాల్‌లను పోలీసులు వేధించడం అప్రజాస్వామికం అన్నారు.గురువారం అర్ధరాత్రి వారిని స్టేష న్‌కు తీసుకెళ్ళి ఇంతవరకు వారి ఆచూకీ తెలియకపోవడంతో కుటుంబసభ్యులు ఆందోళనకు గురవుతున్నారని అన్నారు. కిడ్నాప్‌కు పాల్పడ్డ వైసీపీ నేతలు, వారికి సహకరించిన పోలీసులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాజ్యాంగబద్దంగా ఎన్నికలు జరిగేలా ఎలక్షన్ కమిషన్ చర్యలు తీసుకోవాలని కిం జరపు అచ్చెన్నాయుడు కోరారు.

# సాంస్కృతిక కార్యక్రమాలకు ప్రాధాన్యత




**శ్రీకాళహస్తి,ఫిబ్రవరి 24 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహిస్తున్న మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో సాంస్కృతిక కార్యక్రమాలకు అత్యధిక ప్రాధాన్యత కల్పిస్తున్నారు. ప్రతి ఏడాది నిర్వహించే బ్రహ్మోత్సవాలు ఏ ఏడాదికా ఏడాది కొత్త దనంతో కార్యక్రమాలను రూపకల్పన చేస్తూ ధార్మిక కార్యక్రమాలతో పాటు మన సంప్రదాయ, సంస్కృతిని తెలియజేయు కళలకు ప్రాధాన్యత ఇస్తున్నారు. ప్రతి ఏటా కనీసం 200 మంది కళాకారులకు తమ ప్రతిభా పాటవాలను తెలియజేసుకునే అవకాశం కల్పిస్తున్నారు.ఈ నేపథ్యంలో ఈ ఏడాది కూడా ఎన్నో సంప్రదాయ కళలకు,కళాకారులకు గుర్తింపు ఇచ్చారు. రోజు రోజుకు పాశ్చాత్యమోజుల మన యువత మన సంప్రదాయాలను విస్మరిస్తున్నారు.ఈ తరుణంలో మన సంప్రదాయ కళలకు అవకాశం కల్పిస్తున్నారు. యువతలో ధార్మికతను పెంపొందించుటకు, ఆధ్యాత్మిక చింతనను కల్పించుటకు ప్రాధాన్యత ఇస్తున్నారు.ఈ నేపథ్యంలో ఈ ఏడాది ఈ వేదిక మీద ప్రముఖులైన ప్రవచనకర్తల ప్రసంగాలను ఏర్పాటు చేసారు. పుణ్యక్షేత్రం ప్రాశస్త్యంను పండిత పామరులకు తెలిసే విధంగా ఇక్కడ ప్రవచన కర్తల తమ ప్రసంగాలను అందించారు.భగవద్గీత గాన ప్రవచన ప్రచారకర్త బ్రహ్మశ్రీ ఎల్‌వి గంగాధర్ శాస్త్రి, బ్రహ్మశ్రీ మేడసాని ప్రవచనాలు,శుకబ్రహ్మాశ్రమ పీఠాధిపతి విద్యాస్వరూపానందగిరి స్వామి,గుంటూరు నంబూద్రి ఆశ్రమం పీఠాధిపతి చంద్రకాళిమాతచే ప్రవచనాలు, సహస్ర అవధాని బ్రహ్మశ్రీ మాడుగుల నాగఫణి శర్మ ప్రవచనాలు,బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావుచే అనుగ్రహ భాషణం,స్వరూపానందగిరి స్వామి ప్రవచనాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి.అలాగే యువ కళాకారులకు కూడా వేదిక మీద అవకాశం కల్పించారు. సినీసంగీత కళాకారులు యువ కళాకా రులకు భక్తి రంజని పేరుతో ఇక్కడ అవకాశం కల్పించారు. అంతేకాక భరత నాట్యంలో ప్రవేశం చేసే చిన్నారి కళాకారులకు ఇక్కడ అవకాశం కల్పించారు. అంతేకాక రంగస్థలకళాకారులకు ప్రతి రోజూ రెండు నాటకాలకు అవకాశం కల్పించి కనుమరుగౌతున్న రంగస్థల కళకు ఊతం ఇవ్వటమే కాకుండా కళాకారులకు ప్రోత్సాహాన్ని నిచ్చారు.

# వాయులింగేశ్వరుని దర్శనంతో సర్వం ప్రశాంతమయం: శుకబ్రహ్మాశ్రమ ఉత్తరాధికారి



**శ్రీకాళహస్తి,ఫిబ్రవరి 24 ప్రభాతవార్త:** పంచభూత లింగాల్లో వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసి భక్తుల కోర్కెలను తీర్చుతున్నాడని ఇలాంటి దివ్యక్షేత్రం దేశంలో మరొకటి లేదని శ్రీ శుకబ్రహ్మాశ్రమ ఉత్తరాధికారి స్వరూపానందగిరి స్వామి అన్నారు. ఇక్కడి దివ్యక్షేత్రంలో జరుగుతున్న మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ధూర్జటి కళాప్రాంగణంలో ఏర్పాటుచేసిన ధార్మిక కార్యక్రమంలో భాగంగా ప్రదానవక్తగా స్వరూపానందగిరి స్వామి వచ్చారు. దక్షిణ కైలాంగా ప్రఖ్యాతిచెందిన ఈ దివ్యక్షేత్రంలో కాలుమోపితేనే మోక్షమని పురాణాలు చెబుతున్నాయి. ఇక్కడ వెలసిన స్వయంభువు వాయులింగేశ్వరుడు భక్తితో మొకరిల్లి ఎవరు ఏమి కోరినా ప్రసాదించే దేవుడు. ఈ దివ్యక్షేత్రంలో ప్రతీది ఒక ప్రత్యేకమే అన్నారు.

# నా కుమారుడు తప్పు చేయలేదని భావిస్తున్నా: ఎంపి మాగుంట స్పష్టీకరణ



**ప్రభాతవార్తప్రతినిధి, ఒంగోలు:** ఢిల్లీ లిక్కర్ వ్యాపార లావాదేవీలకు సం బంధించి తన కుమారుడు తప్పు చేయలేదని భావిస్తున్నానని పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులరెడ్డి అన్నారు.స్థానికంగా తన కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ పెదనాన్నకు చెడ్డపేరు తీసుకురానని తన కుమారుడు చెప్పాడని, మాగుంట కుటుంబానికి అండగా నిలిచిన ప్రజలకు ధన్యవాదాలు తెలియజేస్తున్నానన్నారు. కేసు కోర్టు పరిధిలో ఉన్నందున ఎటువంటి వ్యాఖ్యలు చేయలేనని,భగవంతుని అనుగ్రహంతో తమకు న్యాయం జరుగుతుందని విశ్వసిస్తున్నామన్నారు. ఏడు దశాబ్దాలుగా వ్యాపార రంగంలో ఉన్నామని, పది రాష్ట్రాలలో తమ వ్యాపారాలు సజావుగా సాగుతున్నాయని, సుబ్బరామన్న స్ఫూర్తితో ప్రజాసేవలో ఉన్నామని, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగానే సాగుతామన్నారు. రాష్ట్రంలో కూడా ఏ తప్పుచేయలేదన్నారు. నా కుమారుడు రాఘవరెడ్డిని కోర్టులో కలిసినప్పుడు, నాన్న పెదనాన్న సుబ్బరామిరెడ్డి పేరు ఎప్పుడూ అప్రతిష్టపాలు చేయనని, మీకు తలవంపులు వచ్చే పనికూడా చేయనని నాకుమారుడు తెలిపాడన్నారు. అందుకే నాకు నా కుమారుడిపై నమ్మకం ఉందన్నారు. దీంతో నేను ధైర్యంగా ఉన్నా, జిల్లా ప్రజలు, నాయకులు నాకు ధైర్యం చెబుతూ భరోసా ఇవ్వడం పట్ల నాకు గర్వంగా ఉందన్నారు. నేను రాజకీయాల్లోకి వచ్చి 32 సంవత్సరాలని, సుబ్బ రామరెడ్డి నాకు రాజకీయ జీవితం ప్రసాదించిన తర్వాత, ఎటువంటి తప్పుడు రాజకీయాల్లో కూడా చేయకుండా సజావుగా సాగిపోతున్న కుటుంబం మాగుంట కుటుంబమన్నారు. త్వరతగతిన ఈ సమస్యలన్నీ తీరిపోయేలా భగవంతుడ్ని ప్రార్థించాలని మాగుంట జిల్లా ప్రజలను కోరారు.

**మాగుంట కుటుంబానికి అండగా నిలుస్తాం: మాజీమంత్రి బాలినేని స్పష్టీకరణ**



రాజకీయ కారణాలతోనే మాగుంట రాఘవరెడ్డి కేసులు ఎదుర్కొంటున్నాడని భావిస్తున్నామని, మాగుంట కుటుంబానికి ప్రజల పక్షాన అండగా నిలుస్తామని శాసన సభ్యులు బాలినేని శ్రీనివాసరెడ్డి అన్నారు. స్థానికంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ సుబ్బరామన్న ఆదర్శాలతో మాగుంట కుటుంబం ప్రజా సేవకు అంకితమైందని, కరోనా కష్టకాలంలో రాఘవరెడ్డి ముందుండి నిలిచి ప్రజలను ఆదుకున్నారన్నారు.పార్టీలకు అతీతంగా ప్రజలు మాగుంట కుటుంబాన్ని అభిమానిస్తారని, ప్రజల దీవెనతో రాఘవరెడ్డి కేసు నుండి బయట పడతాడని విశ్వసిస్తున్నామన్నారు.రాజకీయ కారణాలతో పెట్టిన కేసులను ముఖ్యమంత్రి ఎదుర్కొన్న తీరు కళ్ళారా చూశామని,అదే రీతిన రాఘవరెడ్డికి న్యాయం జరిగి ఉజ్వల రాజకీయ భవిష్యత్ ఉండాలని ఆకాంక్షిస్తున్నామన్నారు.

# పంట మార్పిడి ద్వారా అనేక ఉపయోగాలు

## హార్టికల్చర్ డిప్యూటీ డైరెక్టర్ బివి.సుబ్బారావు

**శింగనమల, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త:** శింగనమల శ్రీరంగరాయల చెరువు కింద ఉన్న ఆయకట్టు రైతులు పంట మార్పిడి ద్వారా అనేక ఉపయోగాలు పొంద వచ్చని హార్టికల్చర్ డిడి బివి.సుబ్బారావుపేర్కొన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని చెరువు ఆయకట్టు కింద ఉన్న గ్రామాల రైతులకు ఆంధ్రప్రదేశ్ సమీకృత సాగునీటి పథకం బృందం సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రామనికి ముఖ్య అతిథులుగా హార్టికల్చర్ డిప్యూటీ డైరెక్టర్ బివి సుబ్బారావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన ఉద్యానశాఖ ద్వారా అందుతున్న పథకాల గురించి, సూక్ష్మసేద్యం ఆవస్యకత గురించి వివరించారు.

VIJAYAWADA MUNICIPAL CORPORATION
'E' Procurement Notice No.58/VMC/CDB/2022-23, Dt: 24-02-2023
1 Housing GGMP Works (31 works) Est. Rs.510.81 Lakhs (3 Days)
2 Roads, repairs, steps, hall, silt, wall, Greenery, Art installation (53 works) Est.1033.79 Lakhs (7 Days)
3 Art installation, G1, Greenery (17 works), Est. Rs.970.71 Lakhs (7 Days)
4 Roads, Building, drain, repairs, steps, culverts, water supply, UGD, Wall, water canon misting system (60 works) Est. Rs.1360.76 Lakhs (14 Days)
Download/Receipt of tenders for S.L.No.1 25.02.2023 to 28.02.2023
Download/Receipt of tenders for S.L.No.2 28.02.2023 to 07.03.2023
Download/Receipt of tenders for S.L.No.3 01.03.2023 to 09.03.2023
Download/Receipt of tenders for S.L.No.4 01.03.2023 to 15.03.2023
All rights are reserved to the Commissioner to Cancel or Reject the tenders without assigning any reasons there of
Further details and any corrigendum can be seen @www.tender.apeprocurement.gov.in
Sd/- For COMMISSIONER

వార్త


మనస్సు నిశ్చలంగా ఉన్నవానికి విరోధులే ఉండరు.
-లా ఎస్ట్రేంజ్

-కబీర్

# విషసంస్కృతుల వలయంలో యువజనం!


ఆటపాటల్లో వైద్యవిద్యతోపాటు సాంకేతికంగా అన్నిరంగాల్లోనూ దేశయువత ఎంతో కీర్తిప్రతిష్టలు సంపాదించి దేశాన్ని అగ్రస్థానంలో ఉంచుతున్నదని ఒకపక్క సంతోషిస్తుంటే మరొకపక్క అనైతిక కార్యక్రమాలకు దేశాన్ని అడ్డాగా మారుస్తున్నారని ఆవేదన వ్యక్తం అవు తున్నది. ఇటీవల కాలంలో దేశంలో వివిధరాష్ట్రాల్లో బయటపడుతున్న మాదకద్రవ్యాల విక్రయాలు, వ్యభిచార రాకెట్‌లు దేశ ప్రతిష్టను మంటగలుపుతున్నాయి. అందులోనూ ఈ అనైతిక కార్యక్రమాల్లో విద్యావంతులైన యువతీయువకులు పాలుపంచుకోవడం ఆందోళనకరంగా ఉంది. మాదకద్రవ్యాలు రవాణా చేస్తూ ఇంజినీరింగ్ విద్యార్థులే పట్టుబడుతున్న సంఘటనలు కలవరపరుస్తున్నాయి. వ్యభిచారం కంటే తీవ్రమైన మాదకద్రవ్యాల వ్యాపారం దేశంలో అనేక రాష్ట్రాల్లో చాపకిందనీరులా విస్తరిస్తున్నది. ఐదేళ్లక్రితం వరకు 270 జిల్లాలకే పరిమితమైన ఈ మాదకద్రవ్యాల వ్యాపారం ఇప్పుడు 450 జిల్లాలకుపైగా చేరుకున్నట్లు అధికార లెక్కలే వెల్లడిస్తున్నాయి. ఇకపోతే గంజాయిసాగు తెలుగురాష్ట్రాల్లో అంతకంతకు పెరిగిపోతున్నది.మొత్తం దేశానికేకాక ఇతర దేశాలకు కూడా ఎగుమతులు చేస్తున్నట్టు సమాచారం. గతంలో కొకైన్, బ్రౌన్ షుగర్ వంటి మాదకద్రవ్యాల వినియోగం పరిమితంగా ఉండేది.ఎక్కడో మారుమూల ప్రాంతాల్లో సందుగొందుల్లో ఎంతో రహస్యంగా ఈ వ్యాపారం జరిగేది. మాదకద్రవ్యాలు విక్రయించేవారు కానీ, వినియోగించేవారు కానీ పోలీసులంటే హడలెత్తి పోయేవారు. పట్టుబడితే జైళ్లల్లోనే మగ్గిపోవాల్సిందిగా భయపడేవారు. రానురాను పోలీసులంటే భయభక్తులు సన్నగిల్లడం, చట్టంలో ఉన్న లొసుగులతో తప్పించు కోవడం సులభమనే భావన పెరిగిపోవడంతో క్రమేణా ఒక వ్యూహం ప్రకారం వాడకందార్లను పెంచుకొని వ్యాపారాన్ని లాభసాటిగా మార్చుకుంటున్నారు. ఇక మాదకద్రవ్యాల విషయంలో కనీసం నియంత్రించేందుకు ప్రయత్నాలు చేస్తున్నట్టు కన్పించినా మద్యాన్ని మాత్రం పెంచిపోషిస్తున్నారు. సమాజం ఏమైనా, ప్రజల ఆరోగ్యం ఏమైనా తనకేమిటన్నట్లు ఆదాయమే లక్ష్యంగా దిగజారి పోయారు. మద్యంవ్యాపారుల మధ్యపోటీపెట్టి రుసుం పెంచుకుంటున్నారు. కొన్ని రాష్ట్రాలకు మద్యం ఆదా యమే ప్రధానవనరుగా ఎదిగిపోయింది. కొందరు మద్యం వ్యాపారులు నక్షత్రహోటళ్లు, క్లబ్‌లు, పబ్ యజమానులు వినియోగదారులను ఆకర్షించేందుకు రకరకాల పద్ధతులు అవలంబిస్తున్నారు.అందులో భాగంగా ఎక్కువ కిక్ ఇచ్చేందుకు మద్యంలో, సిగరెట్లలో మాదకద్రవ్యాలను నింపి అందిస్తున్నారు. దీనికితోడు ఫామ్‌హౌస్‌ల పేరుతో రకరకాల అనైతిక కార్యక్రమాలకు పాల్పడుతున్నారు. ఢిల్లీ, ముంబయి తదితర నగరాల నుండేకాక రష్యా, ఉజ్బికిస్థాన్ తదితర దేశాల నుండి అందమైన యువతులను తీసుకువచ్చి నాట్యం పేరుతో అర్థనగ్నంగా చిందులు వేయిస్తున్నారు. మాదకద్రవ్యాల మత్తులో యువతీయువకులు వారు ఏం చేస్తున్నారో వారికే తెలియకుండాపోతున్నది. గతవారంలో కూడా ఫామ్‌హౌస్ మీద దాడిచేసి పోలీసులు కొందరు యువతీయువకులను అదుపులోకి తీసుకున్నారు.కొందరు మధ్యతరగతికి చెందిన యువకులు ఈ పబ్‌లకు మత్తులకు అలవాటుపడి డబ్బులేక దొంగతనాలవైపు కూడా మొగ్గుచూపుతున్నారు. ఇంజినీరింగ్, పోస్టుగ్రాడ్యుయేట్ చదువుకున్న కొందరు విద్యార్థులు దొంగతనాల్లో పట్టుబడిన సందర్భాలు కూడా ఉన్నాయి. ఈ పబ్‌లకు వెళ్లడం నక్షత్ర హోటళ్లలో జరిగే కార్యక్రమాల్లో పాల్గొనడం ఒక స్టేటస్ సింబల్‌గా మారిపోయింది. అదే నాగరికత అని భావించి అందులో మునిగి తేలుతున్నారు. పండగలకు, పబ్బాలకు ప్రత్యేక కార్యక్రమాల పేరుతో క్లబ్బుల్లో, పబ్బుల్లో నృత్యాల పేరుతో చేసే వెకిలిచేష్టల విష సంస్కృతికి పరాకాష్ఠగా చెప్పొచ్చు. ఈ ఆనందకేళిలో విహరిస్తూ వాహనాలు నడుపుతూప్రాణాలు తీసిన సంఘటనలేకాదు తమ ప్రాణాలుపోగొట్టుకుంటున్న సందర్భాలు కూడాఉన్నాయి.అదే మన గొప్ప సంస్కృతిగా భావించే దురదృష్టపు రోజులు దాపురించాయి. నగరాల్లోనే కాదు పట్టణాలు దాటుకొని జిల్లా, మండల కేంద్రాలకు కూడా ఈ పాశ్చాత్య సంస్కృతి ప్రభావం క్రమేణీ విస్తరిస్తున్నది. గ్రామీణ జనజీవన స్రవంతిలో విలీనమై భాసిల్లుతున్న మన సంస్కృతి సంప్రదాయాలు క్రమేపీ బెల్ట్‌షాపుల ఆవిర్భావంతో ప్రవేశించిన పాశ్చాత్య నాగరికత వెల్లువలో కొట్టుకుపోతున్నాయి. ఒకనాడు మనం చేసుకునే ప్రతి పండగల్లోనూ, అడుగులోనూ మన సంస్కృతినాగరికత విశిష్టతా పరిమళాలు గుబాళిస్తుండేవి. మన కదలికలోనూ, మాటల్లోనూ సభ్యతాసంస్కారాలు వినయగౌరవభావాలు తొణికిసలాడుతుండేవి. వాటి స్థానంలో ఇప్పుడు డిస్కో, కేబరీ, క్లబ్ డ్యాన్సులు ప్రత్యక్షమవుతున్నాయి. ఇందులో మాదకద్రవ్యాలు చోటు చేసుకోవడంతో యువత బలైపోతున్నది. ఈ క్లబ్‌లను, పబ్‌లను పాలకులే పెంచిపోషిస్తున్నారని చెప్పొచ్చు. ఆదాయం పెరుగుతుండవచ్చునేమోకానీ జరుగుతున్న అనర్థాలు అన్నీఇన్నీకావు. సమాజంపై విపరీత ధోరణులు చూపున్న ఈ విషసంస్కృతికి చరమగీతం పాడేందుకు రాజకీయాలకు అతీతంగా పాలకులే నడుం బిగించాలి. క్లబ్బుల్లో అంగాంగప్రదర్శనలు, ఈ మత్తు వినియోగం తదితర అనైతిక వ్యాపారాలపై ఉక్కుపాదం మోపాలి. మాదకద్రవ్యాల వ్యాపారంలో భాగస్వాములైన వారిలో పాత్రధారులనేకాకుండా వెనుక ఉన్న సూత్రధారులను కూడా బయటపెట్టాలి. ఎంతటి పెద్దవారు ఇందులో భాగస్వాములైనా తిరుగులేని సాక్ష్యాలతో కోర్టు ముందు నిలబెట్టి శిక్షలు వేయిస్తేనే ఈ విషసంస్కృతులకు కొంతమేరకైనా అడ్డుకట్టవేయగలుగుతాం.

ఎలా పొందాలో తెలుసుకుంటే అనంతమైన శక్తి మనిషి అందుబాటులో ఉంది.



ఆడమ్స్ బెక్

పాలు విరిగితే ఎంత చిలికినా వెన్నరాదు. అలానే మనసు విరిగిన మిత్రులతో ప్రేమ జనించదు.



రహీమ్ ఖాన్

# అదుపు తప్పిన ర్యాగింగ్.. అడ్రసు లేని చట్టం

**తెలుగు రాష్ట్రాల్లో చట్టమైతే చేశారుకానీ దాన్ని త్రికరణశుద్ధిగా అమలుచేసే చిత్తశుద్ధి ప్రభుత్వానికి లోపిస్తున్నది. సంఘటనలు వెలుగు చూస్తున్నప్పుడు వారం, పదిరోజుల పాటు హడావుడి చేయడం, హెచ్చరికలు చేయడం, ఆ తర్వాత మరిచిపోవడం పరిపాటిగా మారిపోయింది. అన్నింటికంటే ముఖ్యంగా ర్యాగింగ్ చేసేటప్పుడు సాధారణ ప్రత్యక్ష సాక్షులుఉండే అవకాశంలేదు. ఒకవేళ ఉన్నా వారు కోర్టుకు వచ్చి సాక్ష్యాలు చెప్పడానికి ఇష్టపడరు.అందుకే కోర్టులో రుజువుకాదనే ధైర్యంతో కొందరు ఇలా వ్యవహరిస్తున్నారు.నిర్దిష్టమైన, పటిష్టమైన చర్యలు తీసుకోగలిగితే ర్యాగింగ్ భూతాన్ని పారద్రోలగలుగుతాం. ఆ రకమైన దృఢసంకల్పం లోపించినప్పుడు ఈ చట్టాలు,చర్చలు అన్ని నిష్ప్రయోజనమే.పాలకుల ఉదాసీనతకు, చేతకానితనానికి ఇలా అమాయక విద్యార్థులు బలైపోతూ ఉంటారు.**

**దామెర్ల సాయిబాబ**

ర్యాగింగ్‌ని నిరోధించడానికి చట్టాలు చేసి కఠిన చర్యలు తీసుకుంటున్నామని పాలక పెద్దలు చేస్తున్న ప్రకటనలు కాగితాలకే పరిమితమైపోతున్నాయి. ఈ విషసంస్కృతి విశ్వవిద్యాలయాలు, ప్రొఫెషనల్ కాలేజీలు దాటి ఇంటర్మీడియేట్ స్థాయిలోకి కూడా చేరుకుంటున్నది. కొత్తగా అడుగుపెట్టిన వారికి బెరకు, భయం,జంకు పోగొట్టేందుకు చేపట్టిన పరిచయవినోద కార్యక్రమం కేవలం కొందరి విద్యార్థుల కారణంగా ప్రాణాంతక వికృతకేళిగా మారిపోయింది. ఎన్నో వ్యయప్రయాసలకు ఓర్చి సెకండరీ విద్యను పూర్తి చేసుకొని ఉజ్వల భవిష్యత్తును ఊహించుకుంటూ కాలేజీ అడుగుపెట్టే విద్యార్థులు ర్యాగింగ్ పేరుతో ఎదురయ్యే అవమానాలు భరించలేక కొందరు తమలో తాము కుమిలిపోతుండగా, మరికొందరు అర్థాంతరంగా ప్రాణత్యాగాలు చేస్తున్నారు. అశ్లీల సాహిత్యం, నీలిచిత్రాలు, మత్తుపదార్థాలు, ఇతర బలహీనతలు ఈసంస్కృతిని మరింత రెచ్చగొడుతున్నాయి. పాశ్చాత్య సంస్కృతి విషవలయంలో చిక్కుకొని ఆలోచనారహితంగా వీరు చేస్తున్న ర్యాగింగ్ అనండి, లేక వేధింపులు అనండి సున్నిత మనస్కులు తట్టుకోలేకపోతున్నారు. తాజాగా వరంగల్‌లో కాకతీయ మెడికల్ కాలేజీలో ర్యాగింగ్, వేధింపులతో పోస్టు గ్రాడ్యుయేట్ విద్యార్థి ప్రీతి ఆత్మహత్యకు ప్రయత్నించడం చర్చకు తెరలేపింది. తన సీనియర్ వేధింపులకు గురి చేస్తున్నాడని బుధవారం ఉదయం ఒక ఇంజెక్షన్ తీసుకొని ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. సీనియర్ విద్యార్థి వేధింపులే కారణమని ఆమె కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. ఈ సంఘటనపై నలుగురు సభ్యులతో కమిటీని వేసినట్లు తెలంగాణ రాష్ట్ర వైద్యవిద్యా సంచాలకులు డాక్టర్ రమేష్‌రెడ్డి వెల్లడించారు. ఆ నివేదిక వచ్చిన తర్వాత చర్యలు తీసుకుంటామని, అయితే ర్యాగింగ్ జరగలేదని ఆయన అంటున్నారు.ఆరోపణలకు గురైన సీనియర్ విద్యార్థిని శుక్రవారం అరెస్టు చేసినట్లు వరంగల్ పోలీసు కమిషనర్ రంగనాథ్ చెప్పారు.అవమానకరంగా మాట్లాడడం కూడా ర్యాగింగ్ కిందకు వస్తుందని వాట్సాప్‌లో చాటింగ్‌లు అన్నీ చూసిన తర్వాత నిర్ధారణకు వచ్చామని సిపి వెల్లడించారు. ర్యాగింగా, వేధింపులా ఏదైనా అంత ఉన్నత విద్యను అభ్యసిస్తున్న యువతి ప్రాణాలు తీసుకునే స్థాయికి చేరిందంటే పరిస్థితులను అర్థం చేసుకోవాలి.సాధారణంగా పీజీ స్థాయిలో ర్యాగింగ్ చేసే సంప్రదాయం లేదనే వాదన వాస్తవమే కావచ్చు. పీజీలో ర్యాగింగ్ లేక పోయినా వేధింపులకు మాత్రం కొరత ఉండదు.గతంలో కూడా ప్రధానంగా వైద్యవిద్యలో ఉన్నత స్థాయిలో వేధింపుల విషయంలో ఎన్నోసార్లు ఆరోపణలు వచ్చాయి. ప్రస్తుత సంఘటనలో బాధితురాలు తన సీనియర్ వేధిస్తున్నాడని తన తండ్రికి ఎప్పటికప్పుడు చెప్పుకొంటూనే ఉంది. ఒక దశలో తట్టుకోలేక ప్రిన్సిపాల్‌కు ఫిర్యాదు చేసింది. ఇద్దరిని పిలిపించి కౌన్సిలింగ్ చేసి,వేరు వేరు చోట డ్యూటీ వేసి ప్రిన్సిపాల్ పంపారట.ఆమెకు టెన్షన్ మరింతగా పెరిగిపోయిందని సమాచారం.ఆమె భవిష్యత్తుపై భయాందోళనకు గురైనట్టు చెప్తున్నారు. ప్రస్తుతం ఆమె నిమ్స్ ఆస్పత్రిలో మృత్యువుతో పోరాడుతున్నది. గతంలో వరంగల్‌లో ఇద్దరు ఇంజినీరింగ్ విద్యార్థులు ర్యాగింగ్‌కు తట్టుకోలేక ఆత్మహత్యలు చేసుకున్నారు. హైదరాబాద్ గాంధీ వైద్యశాలలో మరొక విద్యార్థి ఆత్మహత్య కూడా ఈ కోవకు చెందిందే. ర్యాగింగ్‌కు, వేధింపులకు వెరసికొందరు ఏకంగా విద్యాభ్యాసానికే స్వస్తి చెబుతున్నారు. అప్పట్లోనే దేశవ్యాప్తంగా ఈ ర్యాగింగ్ శృతిమించడంతో ఉన్నతస్థాయిలో చర్చలు జరిగాయి. దీనిని ఆపకపోతే ఉజ్వలభవిష్యత్ ఉన్న మరిన్ని ప్రాణాలుబలయ్యే ప్రమాదం ఉందని సర్వత్రా ఆందోళన వ్యక్తమైంది.ఈ దశలో కేంద్రం మానవ వనరుల అభివృద్ధి మంత్రిత్వశాఖ కల్పించుకొని ర్యాగింగ్ నిరోధానికి చర్యలు చేపట్టాల్సిందిగా వివిధ రాష్ట్రప్రభుత్వాలను, దేశంలోని విశ్వవిద్యాలయాలకు, ప్రొఫెషనల్ విద్యా సంస్థలకు లేఖలురాసింది.అప్పట్లోనే ఆరురాష్ట్రాలు ఈ విషసంస్కృతికి అడ్డుకట్ట వేసేందుకుచట్టాన్ని తీసుకువచ్చాయి. 1997లో అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సమగ్రమైన చట్టమే తీసుకువచ్చింది.శిక్షలు కూడా కఠినంగానే ఉన్నాయి.అయినా ఇది ఆగడంలేదు.ర్యాగింగ్ పేరుతో రాజేంద్రనగర్ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో తమతోటి విద్యార్థినిపై తొమ్మిది మంది సీనియర్లు పైశాచికంగా ప్రవర్తించిన తీరు ఇప్పటికీ విద్యార్థినీలోకం మరిచి

**ఒక్క మాట**

పోలేకపోతున్నది. ఉత్తర భారతదేశంలో కూడా ఈ రాక్షసక్రీడ అనేక ప్రొఫెషనల్ కాలేజీల్లో కొనసాగుతూనే ఉంది. ఇప్పుడు కళాశాలల ఆవరణలుదాటి బస్సుల్లో, రైళ్లల్లో, హోటళ్లలో తదితర పబ్లిక్ ప్రదేశాల్లో కూడా ప్రవేశిస్తున్నట్లు వార్తలు అందుతున్నాయి. ఈ వికృత చేష్టల పట్ల ప్రజల్లో అసహ్యం ఏర్పడుతున్నా అవేమీ పట్టించుకోవడం లేదు. ఇది ఎంతవరకు వెళ్లిందంటే తమ కాలేజీకి చెందిన జూనియర్ కాకపోయినా, ఏ కాలేజీలో చదువుతున్నా తమకు ర్యాగింగ్ చేసే హక్కు ఉన్నట్లుగా కొందరు యువకులు వ్యవహరిస్తున్నారు.గతంలో ఇంజినీరింగ్ కాలేజీలో మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థి కాలేజీకి వెళ్లివస్తుండగా ఇబ్రహీంబాగ్ వద్ద మరొక కాలే జీకి చెందిన విద్యార్థులు ఆపి ర్యాగింగ్ చేయడంతో బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. నిందితుల్లో నలుగురిని పోలీసులు అరెస్టు చేసికేసులు పెట్టారు.ర్యాగింగ్ రోడ్ల మీదకు వచ్చిందన దానికి ఇదొక ఉదాహరణ మాత్రమే. ఇక ఈ జాడ్యం కొన్ని ప్రాం తాల్లో ఇంటర్మీడియేట్ విద్యార్థుల్లో కూడా ప్రవేశించింది. తూర్పుగోదావరి జిల్లా పెద్దాపురంలో ఇంటర్మీడియేట్ విద్యార్థిని ఈ ర్యాగింగ్ వేధింపులను భరించలేక, బయటకు చెప్పుకోలేక పురుగు మందులు తాగి ఆత్మహత్యాయత్నం చేస్తే ఆగమేఘాలపై ఆస్పత్రికి తరలించినా ఫలితం లేకపోయింది. ఇలా ఎన్ని ఆదేశాలు ఇచ్చినా,ఎంతటి కఠిన చర్యలు తీసుకుంటామని చెప్తున్నా ఇది ఆగడం లేదు.ప్రాణసమానంగా పెంచుకున్న తమ బిడ్డలు తమ కళ్లముందే చదువు, సంస్కారం ఉందనుకున్న కొందరి వింతపశువుల వికృత చేష్టలకు బలైపోతే ఆ గర్భశోకం వర్ణనాతీతం.రకరకాల మనస్తత్వంగల మనుషులుంటారు. కొందరు ఒంటరిగా ఉండడా నికి ఇష్టపడతారు. మరికొందరు నలుగురితో కలివిడిగా పోవాలను కుంటారు. అంతేకాదు ఎలాంటి అవమాన పరిస్థితులు ఎదురైనా ఎదుర్కొంటారు.కానీ సున్నిత హృదయులు ఏ చిన్న అవమా నాన్ని తట్టుకోలేరు. తల్లడిల్లిపోతారు. ఇవన్నీ ఆయా మనస్తత్వాల తోపాటు పెరిగిన వాతావరణాన్ని బట్టి కూడా ఉంటుంది.కొందరు సీనియర్ల వికృత చేష్టలకు విభిన్న రకాల్లో స్పందన ఉంటుంది. అందుకే ఒకరిని ర్యాగింగ్ చేశాం కదా అని అదేపద్ధతిలో మరొ కరిపై కూడా ర్యాగింగ్ ప్రయోగం చేయడంతో స్వాభిమానంతో ఆత్మహత్యలులాంటి చర్యలకు పాల్పడుతున్నారు. ఈ విషయం సీనియర్లు గ్రహించలేకపోతున్నారు. ఏదిఏమైనా యుక్తవయసులో ఉన్నసున్నిత మనస్తత్వంగల కొందరు యువతీయువకులు ఈ రాక్షసక్రీడను భరించలేకపోతున్నారనేది వాస్తవం. గతంలో తమిళ నాడులోని రాజముత్తయ్య మెడికల్ కాలేజీలో జరిగిన సంఘట నపై ఆ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న చర్యలు కొంత ఫలితాలను ఇచ్చాయనే చెప్పొచ్చు. మద్రాస్ యూనివర్సిటీ మాజీ వైస్‌ఛాన్స లర్ కుమారుడినే ర్యాగింగ్ చేస్తూ సీనియర్ విద్యార్థి ఏకంగా హత్యచేశాడు.ఈ కేసు పరిశీలిస్తే చిన్నవిషయమైనా పట్టుదలకు పోతే ఎలాంటి విపత్కర పరిణామాలకు దారి తీస్తుందో అవగత మవుతుంది. 1996 నవంబరు ఆరో తేదీన జాన్ డేవిడ్ అనే విద్యార్థి తన జూనియర్ అయిన వైస్‌ఛాన్సలర్ కుమారుడిని తన రూమ్‌కు తీసుకువెళ్లి ర్యాగింగ్‌లో భాగంగా తన రికార్డుబుక్ రాయమని ఆదేశించాడు. తాను వైస్‌ఛాన్సలర్ కుమారుడిని అయినందున తనను ఏమీచేయలేడనే ధైర్యంతో రికార్డు బుక్ రాసేందుకు నిరాకరించాడు.దీంతో తానుసీనియర్‌గా చెప్తున్నా ఆదేశాలను పాటించలేదనే పట్టుదల,అహం డేవిడ్‌లోపెరిగిఆగ్రహం అవధులు దాటి హత్యకు దారితీసింది. తిరుగులేని సాక్ష్యాలతో అక్కడిపోలీసు యంత్రాగం నిందితుడిని న్యాయస్థానం ముందు నిలబెట్టింది.గొప్ప వైద్యుడై పేరుప్రతిష్టలు సంపాదించి పెడతాడని ఆశలుపెంచుకున్న తల్లిదండ్రులను దృష్టిలోఉంచుకొని మరణశిక్షను వేయడం లేదని న్యాయమూర్తి వ్యాఖ్యానిస్తూ 28 సంవత్సరాల కఠిన కారాగారశిక్ష విధించారు.ఇది ఆనాడు తమిళనాడులో సంచలనం కలిగించడంతోపాటు విద్యార్థిలోకంలో భయాన్ని సృష్టించింది. ర్యాగింగులు తగ్గుముఖం పట్టాయి.తెలుగు రాష్ట్రాల్లో చట్టమైతే చేశారుకానీ దాన్ని త్రికరణశుద్ధిగా అమలుచేసే చిత్తశుద్ధి ప్రభుత్వానికి లోపిస్తున్నది. సంఘటనలు వెలుగు చూస్తున్నప్పుడు వారం, పదిరోజుల పాటు హడావుడి చేయడం, హెచ్చరికలు చేయడం, ఆ తర్వాత మరిచిపోవడం పరిపాటిగా మారిపోయింది.అన్నింటికంటే ముఖ్యంగా ర్యాగింగ్ చేసేటప్పుడు సాధారణప్రత్యక్ష సాక్షులుండే అవకాశం లేదు.ఒకవేళ ఉన్నా వారు కోర్టుకు వచ్చి సాక్ష్యాలు చెప్పడానికి ఇష్టపడరు. అందుకే కోర్టులో రుజువు కాదనే ధైర్యంతో కొందరు ఇలా వ్యవహరిస్తున్నారు.నిర్దిష్టమైన, పటిష్టమైన చర్యలు తీసుకో గలిగితే ర్యాగింగ్ భూతాన్ని పారద్రోలగలుగుతాం. ఆ రకమైన దృఢసంకల్పం లోపించినప్పుడు ఈ చట్టాలు,చర్చలు అన్ని నిష్ప్రయోజనమే. పాలకుల ఉదాసీనతకు, చేతకానితనానికి ఇలా అమాయక విద్యార్థులు బలైపోతూ ఉంటారు. ●

# పోలీసు, ఉద్యోగ వ్యవస్థలు మారితేనే అసలైన ప్రజాస్వామ్యం

**తిరుమలశెట్టి సాంబశివరావు**

మనకు స్వాతంత్ర్యం లభించి 75 సంవత్సరాలు గడిచినా ప్రజాస్వామ్యంలో అవసరమైన స్వతంత్ర భావాలు మన సమాజంలో ఇంకా ఏర్పడలేదు. ప్రజలేమో నాయకుడు తమ వాడైతే ఎన్ని తప్పుడు పనులు చేసినా గుడ్డిగా సమర్థించడం, ప్రజలు పూర్తి మెజార్టీ ఇచ్చారు గనుక ఏ పని చేయడానికి అయినా లైసెన్స్ ఇచ్చినట్లు అధికార పక్షం విర్రవీగటం,అధికారులేమో పాలక పార్టీకి వత్తాసు పలకడం, వారికి తెలియని సమాచారం కూడా అందించడం ఎక్కువైంది.ముఖ్యంగా సమాజంలో శాంతిభద్రతలు కాపాడవలసిన పోలీసుశాఖ నిర్వీర్యమైపోతుంది. తాజాగా గన్నవరంలో పోలీసులపై విధ్వంసకారుల దాడి. పిల్లి గుడ్డిదైతే ఎలుక ఎకసెక్కాలు ఆడిందన్న సామెతలా అక్కడ పోలీసులే నేరస్తులను బతిమాలటం,వారి చేతిలో రాళ్లదెబ్బలు తినే దుస్థితి ఎందుకు వచ్చింది? గన్నవరంలో ఆ రోజు ఉదయం నుండే పరిస్థితి ఉద్రిక్తంగా ఉన్న స్థితిలో టిడిపి ఆఫీసుపై దాడి సమాచారంతో, తగిన సిబ్బందితో వెళ్లి విధ్వంసాలు, దాడికి పాల్పడుతున్నవారు ఏ పార్టీ అయినా టియర్‌గ్యాస్, లాఠీచార్జ్ వంటి కఠిన చర్యలు తీసుకొని వుంటే ఇలా బరితెగించే సాహసం చేయరు. ఫ్రెండ్లీ పోలీసింగ్ అంటే నేరస్తులని ఫ్రెండ్స్‌లా బుజ్జగించడం కాదు, బాధితులకి, నిర్దోషులకి ఫ్రెండ్స్‌గా నిలవడం. వీడియో సాక్షిగా కనిపిస్తున్నా దోషులను అరెస్ట్ చేయకుండా బాధితులపైనే కేసులు పెట్టడం మరో జోకు. అత్తమీద కోపం దుత్తమీద చూపినట్లు పైవారి ఒత్తిడితో ప్రతిపక్ష నేతలు, అమాయకుల మీద



లాఠీలు ఝుళిపించడం కాదు. అసలు నేరస్తులపై చూపాలి. ఐఏఎస్, ఐపిఎస్ వంటి ఉన్నత విద్యలతో ప్రజలకి మార్గదర్శకంగా ఉండవలసిన వారు కులపిచ్చితోనో, ప్రమోషన్లకోసమో, మరో కారణంతోనో పదవిపోతే ఎందుకూ చెల్లని, ఏ అర్హతలేని పాలక పెద్దల అక్రమ చర్యలని సమర్థిస్తున్నందువల్లే. సైనికుల వలె, పోలీసులూ నిత్యం క్లిష్ట పరిస్థితులను ఎదుర్కొంటున్నా ప్రజల్లో తగిన గుర్తింపు లేదు. ఈ రాజకీయ నేతల వైభోగం ఐదు సంవత్సరాలే. అక్రమాలకి పాల్పడే వారి జాతకాలు ప్రభుత్వ యంత్రాంగం చేతిలోనే ఉంటాయి. పైగా పాలక పెద్దలు ఏదైనా అక్రమ చర్యలకు పాల్పడితే కట్టడి చేయడానికి న్యాయస్థానాలు ఉన్నాయి. మహా అయితే బదలీ చేస్తారు. పాముకి పాలు పోసినట్లు, రౌడీలు, నేరస్తులకు ఇలా ఊతమిస్తే భస్మాసుర హస్తంలా భవిష్యత్తులో సమాజానికి, వారికి వారి కుటుంబాల భద్రతకూ ముప్పేనని గ్రహించాలి. కనుక ఉద్యోగ సంఘాలు జీతభత్యాలే గాక, ఇటువంటి సమస్యలపై చర్చించుకొని ప్రభుత్వ పెద్దల అక్రమాలకు తమ పరిధిలో తోడ్పడకుంటే చాలు. అమెరికా, బ్రిటన్, యూరప్ వంటి ప్రజాస్వామ్య దేశాల్లో ప్రభుత్వ యంత్రాంగం స్వతంత్రంగా,ఎంతో బాధ్యతగా చట్టప్రకారం నడుచుకుంటుంది. అమెరికా అధ్యక్షుడికి ప్రపంచ పోలీసు అని పిలిచేటంత సర్వాధికారాలున్నాయి. అటువంటి అధ్యక్షుని కూతురికి కూడా ఒకసారి రోడ్డు రూల్స్ పాటించలేదని పోలీసులు జరిమానా విధించారట. అక్కడచట్టం ముందు అందరూ సమానమే. (రూల్ ఈజ్ ఫర్ ఆల్. ఇక్కడేమో రూల్స్ ఆర్ ఫర్ ఫూల్స్ అంటారు) కనుక ఇకనైనా ఉద్యోగ, పోలీసు వ్యవస్థలు చట్టప్రకారంగా, సక్రమంగా వ్యవహరిస్తేనే మనది నిజమైన ప్రజాస్వామ్య దేశంగా వర్ధిల్లుతుంది. ●

# ప్రజావాక్కు



## పెరుగుతున్న అసమానతలు

వరల్డ్ ఎకనామిక్ ఫోరం 2023లో విడుదల చేసిన సర్వైవల్ ఆఫ్ ఆది రిచెస్ట్ ది ఇండియా సప్లిమెంట్ అనబడే నివేదికలో మనదేశంలో నానాటికీ పెరుగుతున్న ఆర్థిక అసమానతలపై పలు ఆసక్తికర,ఆశ్చర్యకర విషయాలువెల్లడయ్యాయి. అత్యంత సంపన్నులు,కడుపేదలమధ్య పెరుగుతున్న అగాధాలతో ప్రపంచ జనాభాలో అధికశాతం ఆకలి చావుల అంచున నిలబడ్డారని తేల్చింది. 2021ఆర్థికసంవత్సరం అంతానికి భారతదేశంలోని ఒక శాతం సంపన్నుల వద్ద 40.5 శాతం సంపద మూలుగుతుండగా, 50 శాతం పేదల వద్ద మూడు శాతం సంపద మాత్రమే ఉందని తెలుస్తున్నది. దేశంలోని 10 శాతం అత్యధిక ధనవంతుల నుంచి జిఎస్టీ పన్ను కేవలం మూడు శాతం వసూలవుతుండగా, 50శాతం దిగువ వర్గాల బడుగుల నుంచి 64శాతం వసూలుఅవుతున్నట్లు సదరు నివేదిక వెల్లడించింది. దేశంలోఉన్న బిలియనీర్ల నుంచి 20 శాతం పన్నులు వసూలు చేయగలిగితే ఆ డబ్బుతో 50లక్షల పాఠశాల ఉపాధ్యాయులకు ఒక యేడాది వేతనాలు ఇవ్వవచ్చని అంచనా వేశారు.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

## సమగ్ర భూసర్వే ఎప్పుడు?

హైదరాబాద్ సంస్థానంలో నిజాం కాలంలో జరిగిన భూ సర్వే 80 సంవత్సరాలు దాటినప్పటికీ ఇంతవరకు నవీకరణకు నోచుకోకపోవడంతో అనేక భూ సమస్యలు తలెత్తుతున్నాయి. భూమి రికార్డులకు, క్షేత్రస్థాయిలో ఉన్న భూ పరిస్థితికి తేడాలు ఉండడంతో పంచాయతీలు, అన్నదమ్ముల మధ్య, కుటుంబ సభ్యుల మధ్యవివాదాలు తలెత్తి మొత్తంగా సామాజిక అశాంతి ప్రబలుతుంది.పోలీసుస్టేషన్‌లు, కలెక్టర్ గ్రీవెన్స్‌కు వచ్చే ఎన్నో ఆర్జీలుభూమిసమస్యలకు సంబంధించినవేకావడం గమనార్హం. ఇదే అదనుగా అనేక రౌడి మూకలు సంఘ విద్రోహశక్తులు చట్టాన్ని తమచేతుల్లోకి తీసుకొని చట్టవ్యతిరేక సెటిల్‌మెంట్‌లకు, భూదందాలకు పాల్పడుతున్నారు. ముఖ్యమంత్రి సమగ్ర సర్వే జరుపుతామని శాసనసభలో,బయటఎన్నోసార్లు ప్రకటించారు. కానీ ఇంతవరకు భూ సర్వే జరగనే లేదు.

-శాగ శ్రీనివాస్, చిన్న పెండ్యాల, జనగాం జిల్లా

## పశువులతో ప్రమాదం

కుక్కల దాడిలో పసిబాలుడు ప్రాణం కోల్పోవడంతో రాష్ట్ర హైకోర్టు జోక్యం చేసుకోవాల్సి వచ్చింది. అదే తరహాలో రాష్ట్రంలో పందులు గ్రామాలలో అపరిశుభ్రతను సృష్టిస్తున్నాయి. కోతులు కూడా రైతుల పంట పొలాలను నాశనం చేస్తున్నాయి. ఇలాంటి సమస్యలను స్థానికంగా అధికారులు వెంటనే పరిష్కరించాలి.

-ఈదునూరి వెంకటేశ్వర్లు, వరంగల్‌జిల్లా

## ఎడతెగని యుద్ధానికి యేడాది పూర్తి

ఉక్రెయిన్‌పై రష్యా సైనికచర్యగా మొదలైన తగాదా పూర్తిస్థాయి యుద్ధంగా రూపు సంతరించుకొని నేటికి అంటే మార్చి 24కి యేడాది పూర్తి చేసుకుంది. కనుచూపు మేరలో ఆగే సూచనలు కాదు కదా తగ్గే సూచనలు కూడా లేవు. ప్రపంచ ఆర్థిక స్థితికి అపారనష్టం కొనసాగుతోంది. ఉక్రెయిన్‌వెనుక అమెరికా, నాటో దేశాలు బహిరంగంగానే నిలుచున్నాయి.ఉక్రెయిన్ యుద్ధభూమిలోకి సాక్షాత్తూ అమెరికా అధ్యక్షుడే ప్రత్యక్షమై రష్యాకు వ్యతిరేకంగా తన పూర్తి మద్దతు తెలియచేశాడు. రష్యా ఒంటరిగా కనబడుతున్నా దాని వెనుకచైనా, ఇరాన్,ఉత్తర కొరియా తాము న్నామంటూ స్పష్టంగానే తెలియచేస్తున్నాయి. అటుతిరిగీ, ఇటు తిరిగీదెబ్బ మాత్రంప్రపంచ దేశాలన్నింటికీ గట్టిగానేతగులుతోంది. ముఖ్యంగా ఆహార పదార్థాలు, ఇంధనం రూపంలో కొరతనను భవిస్తున్నాయి. రష్యా చుట్టుపక్కలదేశాల్లో వ్యాపిస్తూ నాటో కూటమి ఆ దేశాన్ని అభద్రాభావంలోకి నెట్టింది.

-డా.డి.వి.జి. శంకరరావు, పార్వతీపురం

## బయో ఏషియా చక్కని వేదిక

ఫార్మా, లైఫ్‌సైన్స్ రంగాలలో భారత్ సాధిస్తున్న ప్రగతిని ప్రపంచదేశాలకు చాటేందుకు, ఔషధ రంగంలో పెట్టుబడులను ఆకర్షించేందుకు బయో ఏషియా సదస్సు చక్కటి వేదిక కానుంది. హైదరాబాద్ వేదికగా మూడు రోజులపాటు సాగనున్న ఈ సదస్సులో 50దేశాలనుంచి మూడువేల మందికిపైగా ప్రతినిధులు పాల్గొననున్నారు. కరోనా తర్వాతప్రపంచ దేశాలన్నీ ఫార్మా లైఫ్ సైన్సెస్ రంగాల్లో భారత ప్రాముఖ్యతను గుర్తించాయి. ప్రపంచ టీకా రంగానికి హైదరాబాద్ ఉత్పత్తి కేంద్రంగా మారిపోయింది. ఇక్కడ పెట్టుబడులను పెట్టేందుకు ఔషధ సంస్థలు ఆసక్తి కనపరుస్తున్నాయి. ఈ సదస్సుతో ఔషధ రంగం కొత్త ఊపుతో మరింత బలోపేతం కానుంది. ఔషధ రంగంలో ఉజ్వల భవిష్యత్తు ఉన్నందున ఎందరో విద్యార్థులు ఫార్మా విద్య అభ్యసించేందుకు ఆసక్తి కనపరుస్తున్నారు.

-చల్లా చంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

## బోర్లకు మీటర్ల బిగింపు

ఇప్పటికే కేంద్రప్రభుత్వం పెట్టినషరతులతోరాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ బోర్లకుమీటర్లు బిగించే ప్రయత్నం పట్ల రైతుల నుండి తీవ్ర వ్యతిరేకత ఎదురవుతున్నా ఈ ప్రక్రియలో ముందుకువెళ్తూనేఉంది. ఈప్రాజెక్టు విజయవంతం అయితే, వచ్చే రెండేళ్లలో రాష్ట్రమంతటా ఈ మీటర్ల బిగింపు ప్రక్రియ పూర్తవుతుందని, ఇంటి యజమానులకు చెప్పకుండా, వారి అనుమతి లేకుండా ఏకపక్షంగా నీటి మీటర్ల బిగింపు ప్రక్రియ పట్ల తీవ్ర స్థాయిలో వ్యతిరేకత ఎదురవుతుది.

-కె.నారాయణ, విజయవాడ

# చిన్నారుల బతుకులు కుక్కలు చింపిన విస్తరేనా?



పూసాల సత్యనారాయణ

ఇందు గలడు అందు లేడని సందేహం వలదు ఎందెందు వెతికినా అందందే గలడు' సుమీ' జర భద్రం బిడ్డో! అన్న చందంగా ఉంది భాగ్యనరంలో రోడ్లపై విచ్చలవిడిగా విహరించే వీధి కుక్కలు మూకుమ్మడిగా విజృంభించి చిన్నారులపై పడి విచక్షణారహితంగా పిక్కలు తీస్తుంటే వారు చేసే ఆర్తనాదాలు అరణ్యరోదనలే అయ్యాయి. హృదయ విదారక దృశ్యాలు సోషల్ మీడియాలో చెక్కర్లు కొట్టడం అందరికీ ఆందోళన కలిగించింది. విశాఖ పట్నంలో ఒకఇంటి ముందు ఉన్న ఒకటిన్నర సంవత్సరం శిశువును వీధి కుక్కలు మూకుమ్మడిగా దాడి చేసి ముఖం నుండి కాలి గోటి వరకు దాదాపు రెండు వందల యాభై గాట్లతో బీభత్సం సృష్టించాయి. శరీరాన్ని ముక్కలు ముక్కలుగా కొరడంతో చిన్నారి పొట్ట నుంచి పేగులు కూడా బయట పడ్డాయి. ఇలా పసి ప్రాణాలను బలి తీసుకుంటున్న వీధి కుక్కల నివారణ చర్యలు తీసుకున్న దాఖలాలు ఉంటే ఒట్టు. రెండు తెలుగు రాష్ట్రాల్లో విషాదకరమైన సంఘటనలు చోటు చేసుకున్నాయి. ఎవరు ఏమిచ్చినా ఓదార్పు మాటలు చెప్పినా ప్రాణాలు తిరిగి రావు కదా! తల్లిదండ్రుల గర్భశోకాన్ని కూడా తీర్చలేవు. వైద్యశాఖ గణాంకాల ప్రకారం రాష్ట్రంలో గత యేడాది జనవరి నుండి నవంబరు వరకు 1,68,367 మంది కుక్కకాటుకు గురయ్యారని తెలుస్తుంది. కేవలం హైదరాబాద్ నగరంలో 6.5 లక్షల కుక్కలు ఉన్నాయి. అవి రోజుకు సుమారు 400 మందిని కాటు వేస్తున్నాట్లు తెలుస్తుంది. అలాంటి బాధితులు యాంటీ రేబిస్ సూదిమందు కోసం వస్తున్నారంటే పరిస్థితి ఎంత తీవ్రంగా ఉందో గమనించాలి. ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ప్రివెంటివ్ మెడిసిన్ (ఐపిఎం) గణాంకాల ద్వారా తెలుస్తుంది. మొత్తం మీద అత్యధిక కుక్కకాటు కేసులు హైదరాబాద్‌లోనే 17,361 నమోదు కాగా, వాటిలో పెంపుడు కుక్కల కాటు కారణంగా 29 శాతం మంది గాయపడుతున్నారు.ఇంతలా జరుగుతుంటే మునిసిపాలిటీ సంబంధిత సిబ్బంది, అధికారులు తమాషా చూస్తున్నారా? గ్రామ పంచాయతీ పరిధిలో కుక్కల నుండి రక్షణ కల్పించిన చర్యలు మచ్చుకైనా కానరావు. 71 శాతం మంది వీధికుక్కల కాటుతో బాధపడుతుంటే అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు ఎందుకు ఉంటున్నారు? పరిపాలన యంత్రాంగం అవినీతి మత్తులో తేలి



యాడుతూ ఉందా! ఎందుకు చలనం లేదు? పై ఉన్నతాధికారుల పర్యవేక్షణ ఎక్కడా? ఎంకి పెళ్లి సుబ్బిచావు కొచ్చినట్లు కుక్కలను పట్టుకున్నవాళ్లు జంతుప్రియులు ఇచ్చిన డబ్బులకు ఆశపడి పక్కగల్లీలో ఒదిలిపెడుతున్నట్లు వార్తలు మార్మోగుతున్నాయి. ఇది సిబ్బంది చేసేనిర్వాకం. జంతువులను ప్రేమించే వారు తోటి మానవుడు ఆపదలో ఉన్నప్పుడు ఆదుకుంటే మానవత్వం పరిమళించదా! అదే ప్రేమ అనాథలపై చూపితే మానవీయ విలువలు చిగురులు తొడుగునా! నడిరోడ్డుపై మనుష లను వెంటాడి నరుకుతుంటే రక్తం వరదలై పారుతుంటే రక్షించే బదులు వీడియో తీస్తారా! ఇది మనుషులు చేసే పనేనా! ఇంకెప్పుడు మారేది మనిషి? వీధి కుక్కల సంఖ్య గణనీయంగా తగ్గిస్తే భారీ ఎత్తున మందులు సమకూర్చే అవసరం ఏముంది? కుక్క కాటుతో వచ్చే రేబిస్ వ్యాధితో సంభవిస్తున్న మరణాలు అధికశాతంగా భారత దేశంలోనే ఉన్నాయని పాలకులకు తెలియదా! ప్రపంచ ఆరోగ్య సంస్థ ఎన్నోసార్లు హెచ్చరించినప్పటికీ వ్యాధి నిరోధక టీకాలను అందుబాటులోకి తెచ్చారా? అదీ లేదు. తెలంగాణలోనే 25 లక్షల వరకు వీధి కుక్కలు ఉండవచ్చునని అంచనా వేస్తున్నారు. ఒక్క హైదరాబాద్‌లోనే ఐదు లక్షల 75వేల వరకు ఉన్నట్లు మున్సిపల్ అధికారులు చెప్పడమే సరిపోయింది. వీటిని నియంత్రించేందుకు స్టెరిలైజేషన్ కార్యక్రమం చేస్తున్నట్లు రికార్డులు చెప్తున్నా అదివాస్తవానికి ఎంతోదూరం. కుక్కల పునరుత్పత్తి ప్రక్రియకు కళ్లెం వేయడానికి స్టెరిలైజేషన్ కార్యక్రమానికి ఈ ఐదేళ్లలో కోట్లాది రూపాయలు ఖర్చుపెట్టినప్పటికినీ బూడిదలో పోసిన పన్నీరే ఎందుకు అయింది! మందుల కొనుగోలులో అవినీతి చోటు చేసుకొని బాధితులకు అందుబాటులోకి రావడం లేదు. ప్రసార మాధ్యమాలలో కుక్కల బెడద సంచలనం సృష్టించినప్పుడు మాత్రమే అధికారులు హడావుడి హంగామా చేస్తారు. ఆ తర్వాత ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉంటుంది. ఇదీ మన సర్కారీ తీరు. మున్సిపాలిటీలు పంచాయతీలు త్రికరణశుద్ధిగా పనిచేస్తే వీధి కుక్కల బెడద ఉండేనా! అవినీతి, లంచగొండితనం, స్వార్థం, దురాశ ప్రభుత్వ ఉద్యోగులలో కరడుగట్టి ఉన్నది అది సోషల్ మీడియా ద్వారా ప్రజలందరూ వీక్షించుతూనే ఉన్నారు. అంకితభావం నిజాయితీ పాలకుల మాటల్లో తప్ప ప్రభుత్వ చేతల్లో మాత్రం అగుపడదు. ఎన్ని చట్టాలు ఉన్నా అమలు చేయకుంటే అన్నీ సున్నా. ఒక దిక్కు ప్రభుత్వసంక్షేమ పథకాలు పత్తాలేకుండాపోతుంటే సందట్లో సడేమియాలా ఈవీధి కుక్కల బౌభౌలు ఒకటి. మనుషుల పుట్టుక కన్న మా సంఖ్యనే ఎక్కువని రోడ్లపై సైనికుల్లా పరేడ్ చేస్తూ రుజువు చేస్తున్నాయి. కరోనాను తరిమి కొట్టిన ప్రభుత్వం కుక్కల బెడద నుండి ప్రజలను రక్షించలేదా? పాలకులు ఈ సమస్యపై దృష్టి పెట్టి ఛాలెంజ్‌గా తీసుకొని కుక్కలు చేసే ఆగడాల నుండి ప్రజలకు రక్షణ కల్పిస్తారని ఆశిద్దాం. ●

**ఎడిట్ పేజీకి..**

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

### విశాఖ పోర్టులో పర్యటించిన కేంద్ర వాణిజ్య పరిశ్రమల ప్రత్యేక కార్యదర్శి సుమిత దవ్రా



7లో

### ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ఉత్తరాంధ్ర ఎమ్మెల్సీ అభ్యర్థి వేపాడ చిరంజీవిరావుతో సమావేశం



7లో

### జగన్ పాలనలో దేశంలో ఎక్కడా లేని విధంగా బిసిలకు పెద్దపీట

**భీమిలి నియోజకవర్గం ఎమ్మెల్యే ముత్తంశెట్టి**



విశాఖపట్నం, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పాలనలో బిసిలకు పాలన యంత్రాంగంలో బిసిలకు పెద్దపీట వేసినందుకు గానూ భీమిలి నియోజకవర్గం ఎమ్మెల్యే మాజీ మంత్రి మిగతా 7లో

# మేయర్ సేవలు భేష్

**అంటున్న విశాఖ వాసులు - అందరి అంచనాలు మించి.. నగర అభివృద్ధే ఆమె లక్ష్యంగా పరిపాలన- అలుపెరగని నాయకురాలుగా నగర ప్రథమ పౌరురాలు గొలగాని హరివెంకటకుమారి శ్రీనివాస్**





ఆరిలోవ, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త

దివంగతనేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ఆశయాలతో ప్రజలకు మెరుగైన సేవలు అందించాలనే ఆలోచనతో పార్టీలో కార్యకర్త స్థాయి నుంచి వార్డు అధ్యక్షునిగా ఎదిగి ఆరిలోవ ప్రాంతప్రజలకు అన్ని విధాల సాయం చేస్తూ.. పేద ప్రజలకు కష్టం వచ్చిందంటే మిగతా 11లో

# ప్రగతి పథంలో ఆంధ్ర విశ్వవిద్యాలయం

**- ఉత్తరాంధ్ర విద్యా కుసుమం... - కోస్తా జిల్లాలకు తలమానికం... - విదేశీ విద్యార్థులకు నెలవు..**





విశాఖపట్నం (ప్రభాతవార్త)

ఉత్తరాంధ్రాకే కాక మొత్తం కోస్తా జిల్లాలకు తలమానికంగా నిలిచిన విద్యా కుసుమం ఆంధ్ర విశ్వవిద్యాలయం. గత కొంతకాలంగా అంత ర్జాతీయ విశ్వవిద్యాలయాలతో ప్రత్యేక ఎంఓయూలు చేసుకుంటూ విదేశీ విద్యార్థులను విశేషంగా ఆకర్షిస్తోంది. ప్రారంభం మిగతా 11లో

## ఏపీ గవర్నర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన విజయసాయిరెడ్డి



విశాఖపట్నం, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ నూతన గవర్నర్ అబ్దుల్ నజీర్ దంపతులను శుక్రవారం ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా వైఎస్ఆర్సీ పార్లమెంటరీ పార్టీ నేత, రాజ్యసభ సభ్యులు వి.విజయసాయిరెడ్డి కలిశారు. అనంతరం ఆయనకు పుష్పగుచ్ఛంను ఇచ్చి శాలువాతోను ఘనంగా సత్కరించారు.



## వైసీపీ ఎమ్మెల్సీ అభ్యర్థికి మద్దతుగా ప్రచారం నిర్వహించిన ఆడారి





విశాఖపట్నం, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త

ఉత్తరాంధ్ర పట్టభద్రుల వైఎస్ఆర్సీపీ ఎమ్మెల్సీ అభ్యర్థికి మద్దతుగా గడప గడపకు ప్రచారం పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త అడారి ఆనంద్‌కుమార్ నిర్వహించారు. శుక్రవారం రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు గొల్ల కంచరపాలెం 56వ వార్డు నందు ఉత్తరాంధ్ర పట్టభద్రులను కలిసి మార్చి 13న జరగబోవు మిగతా7లో

## ఎమ్మెల్సీ అభ్యర్థి సీతంరాజు సుధాకర్‌కు మద్దతుగా పార్కుల్లో ప్రచారం



విశాఖపట్నం, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త

ఉత్తరాం ధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా శుక్రవారం 50వ వార్డు స్కేటింగ్ పార్క్ వాకర్స్ పార్క్‌లో 51వ వార్డు ఈస్ట్ పార్క్‌లో ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి సీతంరాజు సుధాకర్‌తో కలిసి విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త రాష్ట్ర నెడ్‌క్యాప్ చైర్మన్ కె కె రాజు ప్రచారం నిర్వహించారు. మార్చి 13న



జరగనున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ బలపరచిన సీతంరాజు సుధాకర్‌కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ కటుమూరి సతీస్, కార్పొరేటర్లు వి ప్రసాద్, రెయ్యి వెంకటరమణ, సీనియర్ నాయకురాలు పేడాడ రమణికుమారి, డైరెక్టర్ పైడి శ్రీను సచివాలయం కన్వీనర్లు, కృష్టారావు మాస్టర్, అమర్‌రెడ్డి, 50, 51 వార్డు సీనియర్ నాయకులు మహిళలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## యోగా ద్వారా మహిళలకు ఆరోగ్యం, వెల్నెస్ అంశంపై వర్క్‌షాప్

**విశాఖపట్నం స్టీల్‌ప్లాంట్ నిర్వహణ**





విశాఖపట్నం, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త

రాబోయే అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా విప్స్ రినిల్‌తో కలిసి రినిల్ హెచ్ఆర్‌డి విభాగం శుక్రవారం రినిల్ లెర్నింగ్ అండ్ డెవలప్‌మెంట్ సెంటర్‌లో యోగ ద్వారా మహిళలకు ఆరోగ్యం వెల్నెస్ అనే అంశంపై వర్క్‌షాప్‌ను నిర్వహించింది. ప్రముఖ అంతర్జాతీయ యోగా గురు ఎంఎస్ మాన్సీ గులాతి, ఫేష్ యోగా సమకాలీన భావనలలో తన నైపుణ్యానికి అంతర్జాతీయంగా ప్రసిద్ధి చెందిన ఆమె ఈ వర్క్‌షాప్‌కు గౌరవ అతిథిగా, ఫాకల్టీగా విచ్చేశారు. ఈ వర్క్‌షాప్ నిర్వహించడంలో రినిల్ ప్రథమ మహిళ విస్టీల్ మహిళా సమితి అధ్యక్షురాలు నుపుర్‌భట్ చొరవ ప్రధాన కారణం ఎన్ భాను జీఎం, లెర్నింగ్ అండ్ డెవలప్‌మెంట్ సెంటర్ ప్రెసిడెంట్ విస్టీల్ మహిళా సమితికి గౌరవ అతిథికి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మాన్సీ గులాతి మాట్లాడుతూ దైనందిన జీవితంలో యోగాకు ఉన్న ప్రాధాన్యతను వివరించారు. ఆమె అనేక యోగా భంగిమలు వర్క్‌షాప్‌లో పాల్గొన్న వారందరినీ నిమగ్నం చేస్తూ ప్రదర్శించారు. ముఖ్యంగా గ్లోయింగ్ స్కిన్ కోసం యోగా మిగతా 7లో

## ఘనంగా ప్రింటర్స్ డే వేడుకలు

**ముఖ్యఅతిథిగా విశాఖ నగర మేయర్ గొలగాని**



విశాఖపట్నం, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త

లయన్స్ క్లబ్, రామ్‌నగర్ నందు ది చాంబర్స్ ఆఫ్ మాస్టర్ ప్రింటర్స్ అసోసియేషన ఆధ్వర్యంలో ఏర్పాటుచేసినటువంటి ప్రింటర్స్ డే వేడుకలకు నగర మేయర్ గొలగాని హరివెంకటకుమారి, ముఖ్యఅతిథులుగా పాల్గొని జోహన్నాస్ గూటెన్ బర్గ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ ముద్రణ క్రీస్తు శకం 220కి ముందు మూడు రంగుల్లో క్లాత్తపై ముద్రించేవారికి కాల క్రమేనా ఏడవ శతాబ్ధాం నాటికి చైనాలో ఇది బాగా విస్తరించిందని తొమ్మిదో శతాబ్ధం నాటికి కాగితంపై మద్రించడం జరిగిందని తెలిపారు. ఈ ప్రింటర్స్ డే సందర్భంగా ప్రపంచవ్యాప్తంగా ప్రింటర్స్ అండ్ అసోసియేషన్ సభ్యులు ఐక్యమత ్యంతో సంఘీభావాన్ని ప్రదర్శించవలసిన అవసరం ఉందని, వారి స్థితిస్థాపకతతో మిగతా 7లో

# పెనుగొల్లు ధర్మవరం వద్ద ఘోర ప్రమాదం

**- ఆర్టీసీ బస్సును ఢీకొట్టిన లారీ- ఇద్దరు ప్రయాణీకులు మృతి- 26మందికి గాయాలు - పది మందికి తీవ్ర గాయాలు- ఆర్తనాదాలతో నిండిన 50 పడకల ఆసుపత్రి - సహాకరించిన హెటిరో - అప్రమత్తమైన వైద్యులు : దగ్గర్నుండి వైద్యం అందించేటట్టు ప్రయత్నించి ఎమ్మెల్యే బాబూరావు**

నక్కపల్లి /ఎస్.రాయవరం, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లా ఎస్.రాయవరం మండలం పెనుగొల్లు ధర్మవరం వద్ద శుక్రవారం ఉదయం ఘోర ప్రమాదం చోటు చేసుకుంది. కొద్ది క్షణాల్లో కొంత మంది వారి గ్రామాలకు బస్సు దిగి వెళ్లిపోతారనుకున్న సమయంలో కనురెప్పపాటులో ప్రమాదం చోటు చేసుకుని జాతీయ రహదారంతా ఆర్తనాదాలతో నిండిపోయింది. ఒక్కసారిగా అటు ధర్మవరం గ్రామంలో ఉన్న ప్రజలు రహదారిపైకి పరుగులు తీశారు. ఏమి జరిగింది... ఎలా జరిగింది... అంటూ ఆందోళనకు గురయ్యారు... గాయపడిన వారిని రక్షించే ప్రయత్నంలో పోలీసులు, స్థానికులు పరుగులు పెట్టారు. వివరాలిలా ఉన్నాయి. ధర్మవరం జాతీయ రహదారిపై ఆర్టీసీ (పల్లె వెలుగు బస్సు)ను వెనుక నుంచి అదుపు తప్పి ఢీకొట్టిన ప్రమాదంలో ఇరువురు ప్రయాణీకులు మృతి చెందగా, 26 మంది గాయపడ్డారు. వారిలో పదిమందికి తీవ్రగాయాలయ్యాయని పోలీసులు తెలిపారు. అనకాపల్లి నుంచి మిగతా 7లో



## ప్రణాళికా విభాగపు స్పందనలో 15 ఫిర్యాదులు



విశాఖపట్నం, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త

మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ పరిధిలో ఎనిమిది జోన్లలో ఉన్న పట్టణ ప్రణాళిక విభాగంపై స్పందన కార్యక్రమంలో అధికంగా ఫిర్యాదులు వస్తున్న దృష్ట్యా కమిషనర్ పి.రాజాబాబు ఆదేశాల మేరకు ప్రతి శుక్రవారం ప్రత్యేకంగా స్పందన కార్యక్రమం నిర్వహించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా శుక్రవారం జివిఎంసి ప్రధాన కార్యాలయంలో పట్టణ ప్రణాళిక అధికారి బి.సురేష్‌కుమార్ ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా పట్టణ ప్రణాళిక అధికారి మాట్లాడుతూ మిగతా7లో

## ప్రేమించిన యువకుడు మోసం చేయడంతో యువతి ఆత్మహత్య



**- సంఘటనా స్థలంలో దొరికిన సూసైడ్ నోట్**

**- కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్న పోలీసులు**

వార్త12లో



## పాయకరావుపేట మెయిన్‌రోడ్డుపై దొడ్డిదారిలో అక్రమ షాపింగ్ బిల్డింగ్ నిర్మాణాలు

**- వుడాపర్మిషన్ లేకుండానే జిప్లస్3 జిప్లస్4 భవనాల నిర్మాణాలు - పంచాయితీ ఇచ్చిన జిప్లస్2 ప్లాన్‌తో అక్రమ నిర్మాణాలు- కాసులకు కక్కుర్తిపడి మౌనవ్రతం చేస్తున్న పంచాయితీ అధికారులు**

పాయకరావుపేట, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త

కాసులకు కక్కుర్తిపడి పాయకరావుపేట మెయిన్‌రోడ్డుపై నిర్మిస్తున్న అక్రమ నిర్మాణాలపైచర్యలు తీసుకోకుండా పంచాయితీ అధికారులు మౌనవ్రతం పాటిస్తున్నారు. మెయిన్ రోడ్డుకు దూరంగా ఎక్కడో మారుమూలన జరుగుతున్న అక్రమ నిర్మాణాలుకావు. ఇవినిత్యం తిరిగే మెయిన్‌రోడ్‌కు ఇరువైపులా ఈ అక్రమ షాపింగ్ అలాగే ఇంటి నిర్మాణాలు జోరుగాజరుగుతున్నాయి. కొంతమంది నిభందనల ప్రకారం పంచాయితీ ఇచ్చిన అనుమతితో బిల్డింగ్ నిర్మాణాలు చేపడుతున్నారు. బిల్డింగ్ నిర్మాణంలో దాదాపు నూటికి 90శాతం మంది సెట్‌బ్యాక్‌లు సెల్లార్‌లులేకుండానే నిర్మాణాలు జరుపుతున్నారు. ఇలాంటి నిర్మాణాలు కూడా నిభందనల ప్రకారం నిర్మించకూడదు. పంచాయితీ అధికారి చేతివాటం వల్ల సెట్‌బ్యాక్ సెల్లార్లు లేకుండానిర్మాణాలు జరిగిపోతున్నాయి. ఇదిలా ఉండగా పాయకరావుపేట మెయిన్‌రోడ్‌పై గత15 ఏళ్ళనుంచి ఉడా అనుమతి లేకుండా జిప్లస్3, జిప్లస్4 నిర్మాణాలు జరిగి పోతున్నాయి. పాతనిర్మాణాలన అప్పటి పంచాయితీ మిగతా 7లో



# చింతూరు సిహెచ్‌సిలో వైద్యాధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్షా సమావేశం

**- ఆసుపత్రిలో విభాగాలన్నీ తనిఖీ**

**- 50 రోజుల్లో మౌళిక సౌకర్యాలు కల్పించేలా చర్యలు**





చింతూరు ఫిబ్రవరి 24 ప్రభాతవార్త

చింతూరు ప్రభుత్వాసుపత్రిలో శుక్రవారం జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్ వైద్యాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించటానికి అవసరమైన మౌళిక సదుపాయల కల్పనకు చర్యలు తీసుకోని 50 రోజుల్లో సౌకర్యాలు కల్పించేలా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. ఆసుపత్రిలో అన్ని విభాగాలను ఆయన తనిఖీ చేసి అక్కడి సౌకర్యాలను అడిగితెలుసుకున్నారు. ఈ సందర్భంగా గ్రామ స్ధాయిలో గర్బిణిలు, బాలింతలు, చిన్న పిల్లలు, పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థిని, విద్యార్థులకు రక్తహీనత రాకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు.రక్త హినత నిర్మూలనకు క్షేత్రస్ధాయిలో పనిచేస్తున్న అంగన్‌వాడి,ఆశా వర్కర్లకు ప్రత్యేక శిక్షణ ఇప్పించటానికి చర్యలు తీసుకుంటున్నామని, మండల స్ధాయి అధికారుల సహకారంతో బ్లడ్ డొనేషన్ క్యాంప్‌లు ఏర్పాటు చేయాలని సూచించారు. చింతూరు ఆసుపత్రిలో బ్లడ్ స్టోరేజ్ సెంటర్‌ను త్వరలో బ్లడ్ బ్యాంక్‌గా మార్చటానికి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపుతామని,ముఖ్యంగా గర్బిణి స్త్రీల నిపుణులకు అవసరమైన పరికరాలు సమకూరుస్తామని,ఈ ప్రాంతంలో ఎక్కువ ప్రమాదాలు జరిగిన కేసులు ఆసుపత్రికి వస్తున్నాయని, ఎముకల డాక్టర్‌కు అవసరమైన ఎక్స్ రే ప్లాంట్ రిపేరు,ఫ్రాక్చర్ టేబుల్ ,సి-ఆర్మ్ సిస్టమ్ కోసం రూ॥15 లక్షల మంజూరు చేస్తున్నట్టు తెలిపారు. ఇ.యన్.టి డాక్టర్లకు కావలసిన పోర్టబుల్ ఎండోస్కోప్‌ను వెంటనే కొని ఇవ్వాలని డిప్యూటి డియంఅండ్‌హెచ్ఓ పుల్లయ్యను ఆదేశించారు. అత్యాధునిక 3బెడ్లు, మిని మస్.యన్.సిలో విద్యుత్ మరమత్తులు, చిన్న పిల్లల మందుల కొనుగోలు చేయాలని ఆదేశించారు. గ్రామ స్ధాయిలో మెడికల్ క్యాంపుల ఏర్పాటు చేయాలని సూచించారు. ఆసుపత్రిలో అవసరమైన బయోకెమికల్ ఎనలైజర్ కోసం ప్రయత్నం, ఆసుపత్రిలో వచ్చే రోగులకు సరిపడా సౌకర్యాలు కల్పించటం కోసం వెయిటింగ్ హాల్,కిచెన్ షెడ్,అదనపు గదుల నిర్మాణానికి చర్యలు తీసుకోనున్నారు. గతంలో లాగ పేషట్లను భద్రాచలం తరలించకుండా ఇక్కడి ఆసుపత్రిలోనే మెరుగైన సౌకర్యాలు కల్పిస్తున్నామని,కావలసిన స్పెషల్ డాక్టర్లు అందరు అందుబాటులో ఉన్నారని, అన్ని మౌళిక సౌకర్యాలు కల్పిస్తున్నామని, ప్రజలు వాటిని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు. ఈ సమీక్షా సమావేశంలో డిప్యూటి డియంఅండ్‌హెచ్ఓ డాక్టర్ పుల్లయ్య,గైనిక్ డాక్టర్ శశికళ,స్పెషల్ డాక్టర్లు పాల్గోన్నారు.

# సిపిఎం ఆధ్వర్యంలో ఐటిడిఏ ముట్టడి

**పోలవరం పరిహారం ఆర్ అండ్ ఆర్ ఇవ్వాలని డిమాండ్**



చింతూరు ఫిబ్రవరి 24 ప్రభాతవార్త

పోలవరం పరిహారం-ఆర్ అండ్ ఆర్ ప్యాకేజి ఇవ్వాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం సిపిఎం ఆధ్వర్యంలో ఐటిడిఏను ముట్టడించారు. 41.15 కాంటూరు లెక్కల్లో చేర్చిన గ్రామాల జబితా విడుదల చేయాలని, వేసవిలో అన్ని గ్రామాల్లో మంచినీటి ఎద్దడి లేకుండా చూడాలని,గతంలో వచ్చిన వరదలకు పూర్తిగా నష్టపోయిన వారికి డబ్బులు రాని వారికి సర్వే చేపట్టి పరిహారం ఇవ్వాలని తునికాకు ప్రూనింగ్ పనులు తక్షణం చేపట్టాలని, కార్మికులకు రావలసిన బోనస్ డబ్బులు ఇవ్వాలని, నాలుగు మండలాల్లో నిలిచిపోయిన రోడ్ల నిర్మాణాన్ని ప్రారంభించాలని, బిల్లులు చెల్లించాలని డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని జిల్లా కలెక్టర్‌కు సమర్పించారు. స్పందించిన కలెక్టర్ తగిన విధంగా న్యాయం జరిగేలా చూస్తామని హామి ఇచ్చారు. ఈ కార్యక్రమములో సిపిఎం జిల్లా కార్యదర్శి బొప్పిన కిరణ్,కుంజా సీతారామయ్య,పూనెం సత్యనారాయణ,పల్లపు వెంకట్,మేకల నాగ్యేరరావు,సీసం సురేష్,పాయం సీతారామయ్య,ఐ.వెంకటేశ్వర్లు,కొమరం పెంటయ్య,కారం లక్ష్మి,నాయకులు, కార్యకర్తలు పాల్గోన్నారు.

# మొదటి ప్రాధాన్యతా ఓటువేసి సీతంరాజును గెలిపిద్దాం



ఎస్‌రాయవరం, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త

రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో అధికారపార్టీ అభ్యర్థిగా బరిలో దిగిన సీతంరాజు సుధాకర్‌కు మొదటిప్రా ధాన్యతా ఓటువేసి గెలిపించుకుందామని ఎమ్మెల్యే గొల్లబాబూరావు సూచించారు. శుక్రవారం ఉదయం కొర్రుప్రోలు గ్రామంలో ఎమ్మెల్సీ ఓటర్లను కలిసి ఓట్లను అభ్యర్ధించారు. మొదటిప్రా ధాన్యతా ఓటు వేయడం ద్వారా మంచి అభ్యర్ధిని ఎన్నుకోవచ్చునని తద్వారా పట్టబద్రుల సమస్యల పరిష్కారానికి మరింత మార్గంసుగమం అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఇంచార్జి సర్పంచ్ కొరపాటిగోపాలం, కోఆపరేటివ్‌బ్యాంకు అధ్యక్షుడు చేకూరి శ్రీరామచంద్రరాజు, పార్టీసీనియర్ నాయకులు నూకి నాయుడు, శిరం నరసింహ మూర్తి తదితరులు పాల్గోన్నారు.

# జిల్లాస్థాయి పోటీల్లో ప్రథమ స్థానంలో నిలిచిన ఆరోగ్యకర గ్రామం ప్రాజెక్టు



నక్కపల్లి, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త

గతరెండు రోజులుగా అనకాపల్లిలో నిర్వహించిన జిల్లాస్థాయి వైజ్ఞానిక ప్రదర్శన 2023పోటీలలో నక్కపల్లి మండలానికి చెందిన గొడిచెర్ల జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాలకు చెందినవిద్యార్థులు తయారుచేసిన పరిశుభ్రత ఆరోగ్యకరగ్రామం అనేప్రాజెక్టు జిల్లాస్థాయి పోటీలలో ప్రథమస్థానంలో నిలిచి ఈనెల 27, 28వ తేదీలలో విజయవాడలో జరగబోయే రాష్ట్రస్థాయిపోటీలలో అర్హతసాధించిన సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎన్ఆర్ప్రతాఅలాగే ఉపాధ్యాయ బృందం విద్యార్థులను సైన్సు ఉపాధ్యాయులు అభినందించారు.

# ప్రమాద బాధితులకు మెరుగైన వైద్యం అందించాలి

నక్కపల్లి, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త


ధర్మవరంలో బస్సులారీప్రమాదంలో గాయపడిన బాధితులకు మెరుగైన వైద్యం అందించి ఆదుకోవాలని సిపిఎం జిల్లాకార్యదర్శి వర్గసభ్యులు ఎంఅప్పలరాజు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. శుక్రవారం ఉదయం 11-45 గంటల సమయంలో ధర్మవరం జాతీయ రహదారి జంక్షన్‌పైఉన్నలో ప్రయాణికులు బస్సు దించడానికి ఎక్కించుకోడానికి ఆగిన సమయంలోవెనుకనుండి లారీఢీకొట్టడం జరిగింది. ఈ సమయంలో బస్సుడ్రైవర్ చాకచక్యంగా వ్యవహరించి బస్సును జాతీయ రహదారి పక్కన ఉన్న లోయలోనికి బస్సును దించాడు.బస్సులో ఉన్న ఒకవ్యక్తి మృతి చెందాడు. 28మందికి పైగా ప్రయాణికులు తీవ్రంగా గాయపడ్డారు.వెంటనే పోలీసులు స్థానికులు బాధితులను నక్కపల్లిప్రభుత్వ ఆసుపత్రికి వైద్యం నిమిత్తంతరలించారు. ఈవిషయం తెలుసుకున్న సిపిఎంజిల్లాకార్యదర్శివర్గసభ్యులు ఎంఅప్పలరాజునక్కపల్లి ప్రభుత్వఆసుపత్రికి వెళ్ళి క్షతగాత్రులను పరామర్శించారు. మెరుగైన వైద్యంఅందించాలని డాక్టర్లను కోరారు. ఆర్టీసీబస్సుచాకచక్యంగా వ్యవహరించడం వలన భారీప్రమాదం తప్పిందన్నారు. లారీడ్రైవర్ నిర్లక్ష్యమే ఈ ప్రమాదానికి కారణమని అతనిపైచట్టపరంగా చర్యలు తీసుకోవాలని కోరారు. క్షతగాత్రులను ప్రభుత్వం అన్నివిధాలుగాఆదుకోవాలని కోరారు.

# ఉచిత మెగా వైద్యశిబిరం

నక్కపల్లి, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త

ఈనెల 26వ తేదీ ఆదివారం డాక్టర్ బిబిఆర్ ప్రజావైద్యశాల డాక్టర్ బంగారయ్య ఆధ్వర్యంలోఅడ్డురోడ్ దేవలమార్కెట్ విశాఖహైరిసార్టకేంద్రం ఎదురుగా ఉచితమెగా వైద్యశిబిరం నిర్వహించనున్నట్టుసంస్థ నిర్వాహకులు తెలియజేశారు. అన్నిరకాల వ్యాధులను ఉచితంగా పరీక్షించి మందులుకూడా ఉచితంగా ఇవ్వనున్నట్టు తెలిపారు. అనుభవజ్ఞులైన వైద్యుల పర్యవేక్షణ ఉంటుందన్నారు.ఈ మధ్యకాలంలో 30నుండి 40ఏళ్ళలోపు గల యువకులు ఎక్కువగా గుండెసంబంధిత వ్యాధులకుగురవ్వడం జరుగుతుందన్నారు. ఇటువంటి, ఈసీజీవంటి పరీక్షలు ఉచితంగా ఉంటాయన్నారు.ఈ అవకాశం అవసరమైనవారు తప్పక వినియోగించుకోవాల్సిందిగా తెలియజేశారు.

# జిల్లా ఎస్సీసెల్ అధ్యక్షురాలిగా ఎఎల్‌పురం సర్పంచ్ లోచల సుజాత నియామకం



గొలుగొండ ఫిబ్రవరి 24, ప్రభాతవార్త

ఎఎల్‌పురం సర్పంచ్ లోచల సుజాతను అనకాపల్లి జిల్లా వైఎస్ఆర్‌సిపి ఎస్సీ సెల్ అధ్యక్షురాలుగా నియమిస్తు ఉత్తర్వులు జారీచేసినట్లు తెలిపారు. ఈ మేరకు ఆమె విలేఖర్లతో మాట్లాడుతూ ఎఎల్‌పురం సర్పంచ్‌గా ఉన్న తనను గొలుగొండ మండల మహిళావిభాగ అధ్యక్షురాలుగా ఇప్పటికే బాధ్యతలు నిర్వహిస్తున్నానని తెలియజేశారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తనకు మరో అరుదైన అవకాశం కల్పించి జిల్లా ఎస్సీసెల్ అధ్యక్షురాలుగా నియమించడం తనకు ఆనందం కల్గిందని సంతోషం వ్యక్తంచేసారు. నా పై నమ్మకం ఉంచి కీలక పదవిలో కూర్చోబెట్టినందుకు స్థానిక సీనియర్ నాయకులను సమన్వయ పరుచుకొని పార్టీ అభివృద్ధికి ఎస్సీ సెల్‌బలోపేతానికి కృషిచేస్తానని చెప్పారు. ఇంతటి చక్కని జిల్లా పదవిని నాకు ఇచ్చినందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి,మాడు జిల్లా సమన్వయకర్త వైవి సుబ్బారెడ్డి,ప్రభుత్వ విప్,జిల్లా పార్టీ అధ్యక్షులు కరణం ధర్మశ్రీకి అలాగే స్థానిక ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకరగణేష్ నిత్యం తనను ప్రోత్సహిస్తు అరుదైన అవకాశం కల్పించి మార్కెట్ కమిటీ చైర్మన్ చిటికెల భాస్కరనాయుడుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసారు.

# ఎస్సీ హాస్టల్ విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ



గొలుగొండ ఫిబ్రవరి 24, ప్రభాతవార్త

జోగంపేట ఎస్సీ హస్టల్‌లో పదో తరగతి చదువుతున్న విధ్యార్థులకు వార్డెన్ అప్పారావు స్టడీమెటీరియల్ అందించారు. గురువారం రాత్రి విధ్యార్థులకు అన్ని సబ్జెక్టులకు కలిపిఉన్న అల్‌ఇన్ వన్ గైడులను విధ్యార్థులకు పంపినీ చేసారు. రాబోవు పబ్లిక్ పరిక్షల్లో విధ్యార్ధులు అన్ని సబ్జెక్టుల్లో పూర్తిగా చదువు కోనేందకు వీలుగా ఈ అల్‌ఇన్‌వన్ ఉపయెగంగా ఉంటుదన్నారు. అలాగే విధ్యార్ధులు మంచి ఫలితాలు సాదించాలని అందరూ ఎగ్రేడ్‌ను చేరుకోవాలని లక్ష్యంగా సిద్దంగా ఉండాలన్నారు. ఈ మెటీరియల్‌ను నర్సీపట్నం ఎఎస్‌డబ్ల్యూ యం శ్యామల,హెచ్‌డబ్ల్యూఓ ఎం అప్పారావు,పూర్వ విద్యార్ధి బి సత్యనారాయణ,బి నానాజీ,గణేష్ సమకూర్చి విధ్యార్ధులకు అందించడం అభినందనీయం అన్నారు. విద్యార్దులు పట్టుదలగా చదివి పరిక్షల్లో మంచి మార్కులు సాదించాలన్నారు.

# చంద్రబాబుకు రాజధానిపై ప్రేమ కాదు రియల్ ఎస్టేట్ కోసమే : ఎమ్మెల్యే




రాజవొమ్మంగి, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త

మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకి అమరావతి రాజధానిపై ప్రేమ రియల్ ఎస్టేట్ వ్యాపారం కోసమో అని అల్లూరి జిల్లా రంపచోడ వరం ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి ఆరోపించారు. శుక్రవారం రాజవొమ్మంగి మండలం దూసరపాము, అమీనాబాద్ గ్రామాల్లో మండల వైసిపి కన్వీనర్ శింగిరెడ్డి రామకృష్ణ అద్యక్షతన మానమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం జరిగింది. మండలంలో గల 16 సచివాలయాల పరిధిలో నూతనంగా వైసిపి పార్టీ ఎంపిక చేసి సచివాలయాల కన్వీనర్లు, గృహసారథులు 613 మందితో సమీక్షా సమావేశం జరిగింది. దూసరపాములో పాత్రికేయులు సమావేశంలో మాట్లాడుతూ ఈప్రభుత్వ పాలనను ప్రజలు బ్రహ్మారథం పట్టడం చూసి ఓర్వలేక చంద్రబాబును ముఖ్యమంత్రిని చేయాలనే ఆతృతతో కొన్ని పచ్చ మీడియా ప్రభుత్వంపై విషప్రచారం చేయడాన్ని ప్రజలు నమ్మే స్థితిలో లేరని ధనలక్ష్మి అన్నారు. ఇటీవల ఎమ్మెల్సీ స్ధానాల కేటాయింపులో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అన్ని వర్గాలకు సమన్యాయంతో ఎంపిక చేయడంపై తట్టుకోలేక అల్లర్లను సృష్టించి రాద్ధాంతం చేస్తున్నారన్నారు. రాబోయే కాలంలో ప్రతిపక్ష హోదా కూడా దక్కలేనిస్థితిలో టిడిపి పార్టీ ఉందని ఆరోపించారు. అనంతరం మండల సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు మండల కన్వీనర్‌గా సర్పంచ్ కొంగర మురళీకృష్ణను మండల వైసిపి కన్వీనర్ శింగిరెడ్డి రామకృష్ణ ప్రకటించారు. గృహసారథులే ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధులని ఎమ్మెల్యే అన్నారు. ఓపత్రిక ప్రతులను ఎమ్మెల్యే, పార్టీ శ్రేణులు దగ్ధం చేసారు. ఈకార్యక్రమంలో యంపిపి గోము వెంకటలక్ష్మి, దాట్ల వెంకటేష్‌రాజు, వైస్‌యంపిపిలు సప్పా సత్యచంద్రరాణి, జుర్రా రాజేశ్వరి, సర్పంచులు మిరియాల గణిలక్ష్మి, సవిరాల చంద్రుడు, భీమిరెడ్డి సుబ్బలక్ష్మి, బూసరి సత్యనారాయణ, దాసరి నాగేశ్వరరావు, కించు వెంకటలక్ష్మి, చీడి శివ, తొంటా ఆదిరాజు, ఆగూరి సుబ్బలక్ష్మి, కె.కాంతం, యంపిటిసిలు కనిగిరి గంగాదుర్గ, సుంద్రు లోవలక్ష్మి, కానెం అచ్చియ్యమ్మ, మండల ఇన్‌చార్జి మద్ధాల వీర్రాజు పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధులే గృహసారథులు : ఎమ్మెల్యే ధనలక్ష్మి






రాజవొమ్మంగి, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త

ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధులే గృహసారధులు అని రంపచోడవరం ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి అన్నారు. శుక్రవారం అల్లూరి జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలం దూసరపాము, అమీనాబాద్ గ్రామాల్లో 16 సచివాలయాల పరిధిలో గల 19 పంచాయతీల్లో నూతనంగా ఎంపికైన సచివాలయ కన్వీనర్లు, గృహసారథులుతో సమీక్షా సమావేశం మండల వైసిపి కన్వీనర్ శింగిరెడ్డి రామకృష్ణ అద్యక్షతన జరిగింది. దూసరపాములో జరిగిన సమావేశంలో రామకృష్ణ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో సమస్యల పరిష్కారం కోసం మండల కేంద్రానికి వెళ్ళవలసి వచ్చేదని నేడు గ్రామసచివాలయ వ్యవస్థ ద్వారా ప్రజలవద్దకే సేవలు అందుబాటులోకి వచ్చాయన్నారు. యంపిపి వెంకటలక్ష్మి మాట్లాడుతూ ప్రతీ ఇంటా సంక్షేమ పథకాలను అందించిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి దక్కుతుందన్నారు. పంచాయతీలు, యంపిటిసిలు, రెండుసార్లు నియోజకవర్గంలో వైసిపి అధికారంలోకి రావడానికి అనంత సత్యఉదయ్ బాస్కర్ కృషి అని వైసిపి జిల్లా కార్యదర్శి దాట్ల వెంకటేష్‌రాజు అన్నారు. కొండపోడు హక్కు పత్రాలు ఈప్రభుత్వంలో ఇవ్వడం జరిగిందని సర్పంచ్ చీడి శివ అన్నారు. మండలంలో గల సచివాలయ కన్వీనర్లు, గృహసారధులకు మండల కన్వీనర్‌గా జెడ్డంగి సర్పంచ్ కొంగర మురళీకృష్ణను పార్టీ అధిష్టానం ఎంపిక చేసినట్లు రామకృష్ణ ప్రకటించారు. ఎమ్మెల్సీ అనంతబాబు, ఎమ్మెల్యే ధనలక్ష్మి, రామకృష్ణ, వెంకటేష్‌రాజు పార్టీ శ్రేణులు మురళీకృష్ణ కృతజ్ఞతలు తెలిపారు. గృహసారధులు ఇంటింటా వెళ్ళి ప్రభుత్వం అందించిన పథకాలను వివరిస్తూ వారి అభిప్రాయాలను నమోదు చేయాలని, గత ప్రభుత్వంలో చేసిన పనులు, ఈప్రభుత్వంలో జరిగిన అభివృద్ధిని వివరించాలని ఎమ్మెల్యే అన్నారు. గృహసారధులకు కిట్లును ఎమ్మెల్యే, ప్రజాప్రతినిధులు పంపిణీ చేసారు. ప్రభుత్వంపై అసత్య ప్రచారం చేస్తుందంటూ ఓపత్రిక ప్రతులను ఎమ్మెల్యే, పార్టీ శ్రేణులు దగ్ధం చేసారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ధనలక్ష్మి, శింగిరెడ్డి రామకృష్ణ, యంపిపి గోము వెంకటలక్ష్మి, వైస్ యంపిపి సప్పా సత్యచంద్రరాణి, జుర్రా రాజేశ్వరి, యంపిటిసిలు కనిగిరి గంగాదుర్గ, సుంద్రు లోవలక్ష్మి, కానెం అచ్చియ్యమ్మ, సర్పంచులు కొంగర మురళీకృష్ణ, చీడి శివ, కించు వెంకటలక్ష్మి, మిరియాల గణిలక్ష్మి, సవిరాల చంద్రుడు, ఆగూరి సుబ్బలక్ష్మి, బూసరి సత్యనారాయణ, భీమిరెడ్డి సుబ్బలక్ష్మి, తొంటా ఆదిరాజు, కూంట్రు కాంతం, దాసరి నాగేశ్వరరావు, అడ్డతీగల జెడ్‌పిటిసి మద్ధాల వీర్రాజు, వైసిపి నేతలు బొడ్డు వెంకటరమణ, చీడిపల్లి అప్పారావు, చీడిపల్లి శాంతకుమారి, చింతలపూడి వెంకటరమణ, అధికారి సత్యనారాయణ, మంతెన ముసలయ్య, కనిగిరి రాజబాబు, దొంగర శ్రీను, తోట దుర్గాప్రసాద్, శింగిరెడ్డి రవి, కనిగిరి దుర్గాప్రసాద్, జుర్రా జాన్‌బాబు, చేదులూరి అర్జుబాబు, కొప్పు రామకృష్ణ, కూంట్రు అర్జున్, రుంజా మరియ్యమ్మ, పాత గొలుసుల రమేష్‌బాబు, బారీ ఎత్తున పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# మానవత్వం పరిమళించిన వేళ..

**అగ్ని బాధితులకు సాయమందించిన పలు సంఘాలు, దాతలు**







కొయ్యూరు, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త

రాజకీయాలకు అతీతంగా, ఎటువంటి స్వార్ధప్రయోజనాలను ఆశించకుండా కేవలం మానవత్వంతోనూ సేవాగుణంతోనూ దాతలు ముందుకొచ్చి అగ్నిబాధిత కుటుంబాలకు వివిధ రూపాలలో సాయమందించడం నిజంగా శుభపరిణామమే. మండలంలోని అంతాడపంచాయితీ, తాటిమానుపాలెంలో ఈనెల 22న బుధవారం జరిగిన ఒకఅగ్నిప్రమాదంలో గ్రామంలోని నాలుగుపూరిళ్లు పూర్తిగా అగ్నికి ఆహుతై అందులో నివసిస్తున్న ఏడు కుటుంబాలవారు కట్టుబట్టలతో మిగిలిన విషయం తెలిసిందే. ఇది తెలుసుకున్న కొంతమంది గురువారం గ్రామానికివెళ్లి దాతలకు సాయమందించగా, శుక్రవారం మరింతమంది దాతలు ముందుకొచి బాధితులకు సాయమందించారు. ఆర్ట్‌ఆఫ్‌లివింగ్ సంస్థ, లోకుల గాంధీట్రస్టు, అల్లూరి యువగిరిజన సంఘం, హెల్పింగ్ హ్యాండ్స్,మేముఉన్నాముటీం, సిపిఐ ఎంపిటిసి ఇరువాడసత్యవాణి, అల్లూరి గిరిజనసేవాసంఘం తదితరులు వివిధ రూపాల్లో బాధితకుటుంబాలకు సాయమందించారు. ఆర్ట్‌ఆఫ్‌లివింగ్ సంస్థప్రతినిధి జలుమూరి వెంకటగిరిబాబు, భాగ్యలక్ష్మి(ఫారెస్ట్‌సెక్షన్‌ఆఫీసర్) దంపతులు,కుటుంబసభ్యులు బాధితులకు వంటసామాగ్రి అందించారు. అల్లూరి యువగిరిజనసేవాసంఘం, హెల్పింగ్‌హ్యాండ్స్ ప్రతినిధులు హెచ్‌డబ్ల్యూఓ టి.మల్లేసు, సంఘసభ్యులు ఏడు బాధిత కుటుంబాలకు బట్టలు, ఒక్కోకుటుంబానికి 20 కిలోల రైస్‌బ్యాగు, ఇతర నిత్యావసరసరుకులు అందించగా, లోకులగాంధీట్రస్టు ద్వారా ప్రతినిధులు మఠంమురళికృష్ణ బియ్యం, కూరగాయలు, నిత్యావసరసరుకులు అందించారు. రావణాపల్లి ఎంపిటిసి ఇరువాడసత్యవేణి, సిపిఐ మండలకార్యదర్శి ఇరువాడదేముడు బాధితులకు ఆర్ధికసాయంతోపాటు నిత్యావసరసరుకులు అందించారు. అల్లూరి సీతారామరాజు గిరిజనసేవాసంఘం ప్రతినిధులు శ్యామలవరలక్ష్మి, మాకాడబూర్గులయ్య తదితరులు బాధితులకు తమకుతోచిన సాయంఅందించారు. అలాగే మేము ఉన్నాము టీంగౌరవచైర్మన్ ఎంవివిప్రసాద్, అలాగేటీం అధ్యక్షులు అనిశెట్టిచిరంజీవి శనివారం తాటిమానుపాలెంవెళ్లి బాధితులకు ఆర్ధికంగా సాయమందించేందుకు సమాయత్తమవుతున్నారు. వేర్వేరుగా సాగిన ఈ సాయపంపిణీ కార్యక్రమాల్లో అంతాడసర్పంచ్ సుర్లచంద్రరావు, సిపిఐనేత ఉల్లిసత్యనారాయణ, బిజెపినేతలు రేమెలచంద్రరావు, అర్జున్‌రెడ్డి, టిడిపిమండలనేత కురుజు శ్రీనుబాబు, గోకిరి యువసైన్యంసభ్యులు, మర్రివాడ మాజీ సర్పంచ్ మాదలచిన్నారావు, మాజీసర్పంచ్ పాంగినాగరాజు, గ్రామపెద్దలు కోదారమణ, కిముడుదారమ్మ పాల్గొన్నారు. తమకు జరిగిన విపత్తుపై దాతలు వెల్లువగా వచ్చి సాయమందించడంపై బాధితకుటుంబీకులు ఆనందభాష్పాలు విడుస్తున్నారు.

# పాఠశాలపై మమకారం.. పూర్వవిద్యార్ధి 'కల'సాకారం

**కొయ్యూరు ప్రభుత్వోన్నత పాఠశాలలో 'అల్లూరి' విగ్రహావిష్కరణ**



కొయ్యూరు, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త

తనకు పాఠశాల ఉన్నత విద్యను అందించిన పాఠశాలపై మమకారంతో ఆ పాఠశాలకు ఏదోఒకరూపంలో సాయం చేయాలని తపించిన ఓ పూర్వవిద్యార్థి ఎట్టకేలకు పాఠశాలలో విప్లవ వీరుడు అల్లూరిసీతారామరాజు విగ్రహాన్ని ఏర్పాటుచేసిన అరుదైన సంఘటనిది. వివరాలిలా ఉన్నాయి. ప్రస్తుతం విశాఖపట్నం స్టీల్‌ప్లాంట్ ఉద్యోగిగా ఉన్న పాలపర్తి సత్యానందం కొయ్యూరు ప్రభుత్వోన్నత పాఠశాల పూర్వపు విద్యార్థి, తనకు విద్యను అందించిన పాఠశాలపై మమకారం చంపుకోలేక పలుమార్లు పాఠశాలకు వచ్చి తనివితీర చూసివెళ్లే పాలపర్తి సత్యానందం, ఆ పాఠశాలకు ఏదోఒక రూపంలో సాయంచేయాలన్న నిశ్చయంతో విగ్రహదాత లక్కాకులబాబ్జీ సహకారంతో శుక్రవారం పాఠశాల ఆవరణలో అల్లూరి విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సంధర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థులు జీవితంలో ఎంత ఉన్నతశిఖరాలను అధిరోహించినాసరే తనకు విద్యాబుద్దులు అందించిన పాఠశాలను మరవరాదన్నారు. చేతనైతే పాఠశాలకు ఏదోరూపంలో సాయమందించడానికి ప్రయత్నించాలన్నారు. అలాగే విప్లవవీరుడు అల్లూరిసీతారామరాజు జీవితచరిత్రను విద్యార్థులు తెలుసుకోవాల్సిన ఆవశ్యకతెంతైనా ఉందన్నారు. కార్యక్రమంలో కొయ్యూరు సర్పంచ్ మాకాడబాలరాజు, హెచ్‌ఎం రామారావు, మాజీఎంపిటిసి శివరామరాజు, విగ్రహదాత లక్కాకులబాబ్జీ, అల్లూరిగి రిజనసేవాసంఘం అధ్యక్షురాలు శ్యామలవరలక్ష్మి, మాకాడబూర్గులయ్య, గొలిసింగిసత్యనారాయణ, తోటదొరబాబు, పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

# రైతులకు అండగా సొసైటీలు : సూరకాసుల





నక్కపల్లి, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త

రైతులకు అండగా వేంపాడు పిఏసిఎస్ పనిచేస్తుందని, రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం కూడా రైతులకు ప్రభుత్వం ఎన్నడూ అందుబాటులో ఉండాలని ఆ లక్ష్యంతోనే ముందుకు పోతుందని మండలంలోని వేంపాడు పిఏసిఎస్ అధ్యక్షురాలు సూరకాసుల రామలక్ష్మి అన్నారు. సొసైటీ పరిధిలో ఉన్న రైతులకు పాత రైతు రుణాలను రీ షెడ్యూల్ చేసి నూతన రుణాలు మంజూరు చేసే కార్యక్రమంలో భాగంగా అర్హతలు కలిగిన రైతుల జాబితాను సిద్ధం చేశారు. ఆ మేరకు శుక్రవారం అమలాపురం గ్రామానికి చెందిన రాకాతి జగ్గారావు, అనే రైతుకు 5లక్షల రుణాన్ని కార్యదర్శి సత్యనారాయణ ఆధ్వర్యంలో అధ్యక్షురాలు రామలక్ష్మి చేతుల మీదుగా అందజేశారు. రామలక్ష్మి మాట్లాడుతూ పిఏసిఎస్ వేంపాడు ద్వారా ధాన్యం కొనుగోలు చేపట్టడం జరిగిందని ఎవరైతే ధాన్యం ఇచ్చారో ఆ రైతులకు సకాలంలో వారి ఖాతాల్లో సొమ్ము జమ చేయడం జరిగిందన్నారు. వేంపాడు సొసైటీ రైతులందరి సహకారంతో భవిష్యత్తులో లాభాల బాటలోకి తీసుకొచ్చేందుకు కృషి చేస్తానని రామలక్ష్మి ఈ సందర్భంగా తెలిపారు. ఎల్లవేళలా రైతులకు అందుబాటులో ఉంటూ సేవలందిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు లొడగల సత్యనారాయణ, అందామ్మ, రైతులు వంకాకృష్ణ, జివి రమణ, వి.బాబ్జీ, ఆర్.బాబూరావు, ఆర్.ఈశ్వరరావులు ఉన్నారు.

# ఘనంగా నూకాలమ్మ ఆలయ ప్రతిష్ట



నక్కపల్లి, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త

మండలంలోని ఉపమాక శివారు సీనయ్యపాలెం, గ్రామంలో శుక్రవారం నూకాలమ్మ ఆలయ ప్రతిష్ట కార్యక్రమం వేదమంత్రాల నడుమ ఘనంగా నిర్వహించారు. శ్రీపాద ప్రసాదాచార్యుల వేదమంత్రాల నడుమ ఈ పూజా కార్యక్రమాలను నిర్వహించగా చుట్టు ప్రక్కల గ్రామాల ప్రజలు ఈ ఆలయ ప్రతిష్టతలో పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో వందలాది మంది భక్తులు హాజరై ప్రసాదాలు స్వీకరించారు.

# నాగన్న దొరకి ఘననివాళి



నక్కపల్లి, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త

కార్మిక నాయకుడు, స్వర్గీయ కొప్పిశెట్టి నాగన్న దొర 5వ వర్థంతి కార్యక్రమాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా నాగన్న దొర చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళ్లు అర్పించారు. కార్మికుల సమస్యలపై రాజీ పడని నాగన్న దొర ఆశయాలకోసం ప్రతీ ఒక్కరూ పని చేసినప్పుడే ఆయన ఆత్మకు శాంతి చేకూరుతుందని మండల టీడీపీ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ అన్నాడు. నాగన్న దొర వర్థంతి సందర్భంగా కుమారుడు కొప్పిశెట్టి వీరబాబు ఆధ్వర్యంలో హాకీ క్రీడాకారులకు పాలు, గ్రుడ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు అల్లాడరాము, మాజీ సర్పంచ్ మీసాల బాబులు, అడ్డూరు లోవరాజు, కోసూరి శ్రీను, దేవవరపు అచ్చయ్య, రాజారావు, బలిరెడ్డి సత్యవతి హాకీ క్లబ్ ప్రధాన కార్యదర్శి కొల్నాటి తాతాజీ, కుటుంబసభ్యులు ఉన్నారు.

# విజయవంతమైన ఉచిత వైద్యశిబిరం



మాడుగుల, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త

మాడుగుల మండలం జంపిన గ్రామంలో శుక్రవారం నిర్వహించిన ఉచిత వైద్యశిబిరం విజయవంతమైంది. కింతలి గాదిరాయి వాసవి క్లబ్ ఆధ్వర్యంలో జంపిన శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి ఆలయ ప్రాంగణంలో ఈ శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో విశాఖకు చెందిన అను ఇన్స్టిట్యూట్ ఆఫ్ న్యూరో కార్డియాక్ సైన్స్ ఆసుపత్రి వైద్యులు డాక్టర్ భవాని శంకర్ డాక్టర్ స్టాలిన్ డాక్టర్ సుకుమార్ వర్మ ఆధ్వర్యంలో రోగులను పరీక్షించి మందులను అందజేశారు. అవసరమైన వారికి ఈసీజీతో పాటు రక్తపోటు చక్కెర వ్యాధి పరీక్షలు నిర్వహించారు. సుమారు వంద మంది రోగులు పాల్గొని వైద్యసేవలు పొందారు. ఈ కార్య క్రమంలో స్థానిక ఎస్పైకి దామోదర్ నాయుడు ముఖ్యఅతిథిగా హాజరై నిర్వాహకులను అభినందించారు. క్లబ్ తరపున ఎస్పైని సత్కరించారు. ఆసుపత్రి సిబ్బంది కుమారి మాధవి క్యాంప్ కో-ఆర్డనేటర్ ఎన్.దేముడుతో పాటు వాసవి క్లబ్ అధ్యక్షులు మేడిశెట్టి అర్జునరావు, అనపగడ్డి అప్పారావు చిన్నయలు, పుట్టా కొండారావు క్యాబినెట్ కార్యదర్శి ఎస్.మధు, జోన్ చైర్మన్ శ్రీనాథ్ కన్నయ్యశెట్టి పుట్ట మురళీ, ఆలయ కమిటీ చైర్మన్ పుట్ట మోహనరావు, జిల్లా ఇన్‌చార్జి పుట్టా మిల్లికార్జునరావు, నాచు బుల్లిబాబు బత్తుల సత్యారావు, రావల సతీష్, పుట్ట ప్రకాష్, ఎం.రమేష్, పుట్టా సంతోష్, మాడుగుల వనిత క్లబ్ అధ్యక్షురాలు పుట్టా మాధవి తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర బీసీ కార్పొరేషన్ చైర్మన్లు, డైరెక్టర్ల సమావేశం



విశాఖపట్నం, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త

విశాఖపట్నం, మద్దిలపాలెం, కృష్ణ కాలేజ్, పార్టీ కార్యాలయంలో జిల్లా నూతన అనుబంధ విభాగ అధ్యక్షులు, పున: నియమకం అయిన రాష్ట్ర బీసీ కార్పొరేషన్ చైర్మన్లు, రాష్ట్ర బీసీ కార్పొరేషన్ డైరెక్టర్లతో సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా పార్టీ అధ్యక్షులు పంచకర్ల రమేష్‌బాబు ముఖ్యఅతిథిగా పాల్గొని ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి మంచి నాయకులను అందించారు. రాబోయే 2024 ఎన్నికల్లో పార్టీని విజయవంతం దిశగా తీసుకువెళ్లి పార్టీని మరింత బలోపేతం చేసే దిశగా, అంకిత భావంతో పనిచేయాలని కోరారు. ఉత్తరాంధ్ర పట్టుభద్రుల శాసనమండలి ఎన్నికలు పోటీ చేస్తున్న సీతా రామరాజు సుధాకర్‌ని అత్యధిక మెజార్టీతో గెలిపించడానికి కృషి చేయాలని చెప్పారు. అనంతరం నూతనంగా నియమించబడ్డ అనుబంధ విభాగాల అధ్యక్షులకు రాష్ట్ర బీసీ కార్పొరేషన్ చైర్మన్‌లకు డైరెక్టర్‌లకు అభినందన సన్మానం జరిగింది. రాష్ట్ర కార్పోరేషన్ చైర్మన్లు కోలా గురువులు, పిల్లా సుజాత, పిల్లి సుజాత, బొడ్డు అప్పలకొండమ్మ, కాంతిమహంతి అనూషా పట్నాయక్, జిల్లా అనుబంధ విభాగాల అధ్యక్షులు అల్లా శివగణేష్, అదాల కృపా జ్యోతి, మోకర అప్పల నాయుడు ఏ అన్నమయ్య, బోని శివరామ కృష్ణ, పెంద్ర అప్పన్న, నమ్మి లక్ష్మణ్ రావు, కలిదండి బద్రినాథ్, వానపల్లి ఈశ్వర్‌రావు, బయవరపు రాధ, వంకాయల మారుతి ప్రసాద్, ఎజ్జల ప్రేమ బాబు, కోరాడ అప్పల స్వామి నాయుడు, చిక్కా సత్య నారాయణ, బోండా ఉమామహేశ్వరరావు, లెంక రాంబాబు, అబిడేపల్లి రవిబాబు, దొడ్డి రామనాథ, కార్పోరేషన్ డైరెక్టర్లు కాంతిమహంతి చంద్రమౌళి, కళ్ల గౌరి, బడితబోయిన రాములపాడు, పందిరి నారాయణమ్మ, బాలిడే పద్మావతి, పెర్ల విజయ్‌చందర్, డా.బాలగాని భరత లక్ష్మి, పీలా జోషీలా, బయానా మీనాక్షి, బోరా సుభాషిణి, మద్దుల ఛాయాదేవి, పోతుమహంతి నాగమణి, కాంట్రెడ్డి రమణ పాత్రుడు, బుగత లికిత, రొట్టా మోహన్‌బాబు, బత్తిన పుష్పలత, కనకాల ఈశ్వరరావు, వెంపటాపు నూకరాజు, పైడి శ్రీనివాసరావు, పొట్నూరు మాధవి, నిడుమోలి రవికుమార్, దాడి త్రివేణి, హరి అనురాధ, కొణతాల వెంకట నరసింహారావు, షేక్ నాగు నిషా బేగం (మున్ని), గుర్రం రాజేష్ కుమార్, చిత్రాడ కనక సూర్య పద్మావతి, గుజ్జరి లలిత, పరాంకుసం ప్రమీల, అందిబోయిన లక్ష్మి, సంపంగి పార్వతి వీరికి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బి.సి కమీషన్ సభ్యులు పక్కి దివాకర్, పార్టీ ముఖ్య నాయకులు రవి రెడ్డి, అల్లంపల్లి రాజుబాబు తదితర పాల్గొన్నారు.

## వైసిపి క్రిస్టియన్ మైనారిటీ సెల్ జిల్లా అధ్యక్షులుగా విజయ్ కుమార్

అరకులోయ ఫిబ్రవరి 24 ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా క్రిస్టియన్ మైనారిటీల సెల్ అల్లూరి జిల్లా అధ్యక్షుడిగా అరకు నియోజకవర్గం వర్గం అరకులోయ మండల కేంద్రానికి చెందిన బిషప్ డా.మొస్య విజయ్ కుమార్ డానియల్ మోడీని నియమిస్తూ వైసిపి పార్టీ కార్యాలయం ఉత్తర్వులు జారిచేసింది. దీంతో శుక్రవారం పలువురు క్రైస్తవ సంఘ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా విజయ్ కుమార్ మాట్లాడుతూ తనను నమ్మి పదవి ఇచ్చినందుకు ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డికి, అల్లూరి జిల్లా ఇంచార్జీ, పాడేరు శాశనసభ్యురాలు కె.భాగ్యలక్ష్మికి, ఈ పదవి రావడానికి విశేషంగా కృషి చేసిన అరకు శాశనసభ్యులు చెట్టి ఫాల్గుణకు కృత్జ్ఞతలు తెలిపారు. తనపై పెట్టుకున్న నమ్మకాన్ని తప్పక పార్టీ విధివిధానాలను అనుసరించి పార్టీ భాలోపేతానికి క్రైస్తవ మైనారిటీల పక్షంగా కృషి చేస్తానని ఆయన తెలిపారు.

## ఎస్ఎఫ్ఐ విద్య వైజ్ఞానిక శిక్షణ తరగతులు ప్రారంభం

### ముఖ్యఅతిథిగా ఎస్ఎఫ్ఐ కేంద్ర కమిటి సభ్యురాలు సిహెచ్ పావని

అరకులోయ ఫిబ్రవరి 24 ప్రభాతవార్త



అరకులోయలో శుక్రవారం ఎస్ఎఫ్ఐ విద్యా వైజ్ఞానిక శిక్షణ తరగతులు ప్రారంభమయ్యాయి. మూడు రోజులపాటు జరిగే ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ కేంద్ర కమిటీ సభ్యురాలు సిహెచ్ పావని ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. నూతన ఎడ్యుకేషన్ పాలసీలో భాగంగా గిరిజన ప్రాంతంలో గిరిజన విద్యార్థులకు అందని ద్రాక్షల మారిందన్నారు. పాఠశాల విలీనం పేరుతో అల్లూరి సీతారామరాజు జిల్లాలో 87 పాఠశాలలు మూసివేయాలన్న రాష్ట్ర ప్రభుత్వ ఆలోచన చాలా దుర్మార్గమన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విద్యను ఒక వ్యాపార సరుకుగా మార్చి పేద విద్యార్థులకు ఉన్నతమైన చదువు అందనీయకుండా ప్రణాళిక బద్ధంగా కార్పొరేట్ శక్తుల విద్యా వ్యాపారం మరింత జోరుగా సాగనివ్వడానికి పరోక్షంగా ప్రోత్సహిస్తూ ప్రభుత్వ పాఠశాలు నిర్వీర్యం చేస్తుందన్నారు. నూతన ఎడ్యుకేషన్ పాలసీలో భాగంగా కేంద్ర ప్రభుత్వం మూడు నమ్మకాలను పెంచి పోషించడానికి మహాభారతం వంటి కథలను పుస్తకంలో లిఖించారన్నారు. సమాజాభివృద్ధికి శాస్త్రీయ విద్యా విధానం సైన్స్ అభివృద్ధి చేయకుండా బిజెపి ఆర్ఎస్ఎస్ శక్తులు అడ్డుకుంటున్నాయని చెప్పారు. ఉచిత నిర్భంధ విద్య అందించవలసిన ప్రభుత్వాలు తమ బాధ్యత నుండి తప్పించుకోవడానికి రకరకాల పేరుతో ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య అందించకుండా నిర్లక్ష్యం చేస్తుందన్నారు. అల్లూరి జిల్లా అరకులోయ మహిళా డిగ్రీ కళాశాలలో కనీస సిబ్బంది లేకుండా కేవలం ఒక ప్రిన్సిపల్‌తో కళాశాల ప్రారంభం నుండి ఈరోజు వరకు కళాశాల నిర్వహణ జరగడం అనేది బాధాకరమైన విషయం అన్నారు. ఆశ్రమ పాఠశాలలో విద్యార్థినుల మరణాలు రోజురోజుకు పెరుగుతున్నాయని, రోజురోజుకి గిరిజన విద్యార్థినులకు రక్తహీనత పెరుగుతుందని పేర్కొన్నారు. గతంలో ప్రతి ఒక్క విద్యార్థికి కాస్మోటిక్ చార్జీలు ఉండేవని అయితే జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం వచ్చిన తర్వాత అమ్మ ఒడి పేరుతో ఒక కుటుంబానికి ఒక విద్యార్థికి మాత్రమే చెల్లిస్తుందన్నారు. ఇటువంటి పరిస్థితుల్లో పేద విద్యార్థులు ప్రతి ఒక్కరూ విద్యని అభ్యసించే అవకాశం కోల్పోతున్నారని వాపోయారు. ఉన్నత విద్య వ్యవస్థలో బిల్డింగ్ ఫీజు యూనివర్సిటీ ఫీజు ఇతర ఇతర ఫీజులతో విపరీతంగా పేద విద్యార్థులకు దోపిడి జరుగుతుందని గిరిజన ప్రాంతంలో భాష వాలంటీర్ల వ్యవస్థ ప్రభుత్వం రద్దు చేసిందని గిరిజన ప్రాంతంలో మాతృభాష బోధించకుండా విద్యా వ్యవస్థ ముందుకు సాగే అవకాశాలు చాలా తక్కువ అన్నారు. గిరిజన ప్రాంతంలో అందరికీ ఉచిత విద్య ప్రాథమిక విద్యతో పాటు ఉన్నత స్థాయి విద్య కోసం నూతన విద్యా విధానానికి వ్యతిరేకంగా పోరాడి మన హక్కులు సాధించుకోవాలని అన్నారు. ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు జీవన్ జిల్లా సహాయ కార్యదర్శి జి.చిన్నారావు జి.కార్తీక్ అరకులోయ ఎస్ఎఫ్ఐ బాలికల కన్వీనర్ ఎస్.గంగమ్మ, మండల నాయకురాలు పుష్ప ఎస్ఎఫ్ఐ అరకు వేలి మండల అధ్యక్షులు కె.సిమోన్ ఎస్ఎఫ్ఐ కార్యదర్శి పి.నరేంద్ర గిరిజన సంఘం మండల కార్యదర్శి పి రామన్న విద్యార్థులు పాల్గొన్నారు.

## కార్యకర్తల శ్రేయస్సే జనసేనాని పవన్ కళ్యాణ్ లక్ష్యం

### జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్‌చార్జి సూర్యచంద్ర

నర్సీపట్నం ఫిబ్రవరి 24ప్రభాతవార్త



కార్యకర్తల శ్రేయస్సే జన సేనాని పవన్ కళ్యాణ్ లక్ష్యమని జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్‌చార్జ్ రాజాన వీరసూర్య చంద్ర అన్నారు. శుక్రవారం ఆయన నర్సీపట్నంలో విలేకర్లతో మాట్లాడుతూ కార్యకర్తల యోగక్షేమాలు కాంక్షించి జనసేన అధినేత పవన్ కళ్యాణ్ మహా సంకల్పం చేపట్టారన్నారు. దేశంలో ఏ రాజకీయ పార్టీ చేయని పని జనసేన పార్టీ ద్వారా చేసి చూపిస్తుందన్నారు. పార్టీ బలోపేతానికి ప్రాణాలు పణంగా పెట్టి కృషి చేసే కార్యకర్తలకు ఆకస్మిక మరణం జరిగినా, ఏదైనా ప్రమాదం జరిగినా వారి కుటుంబాలకు ఇన్సూరెన్స్ అందించి భరోసా కల్పిస్తున్నారన్నారు. జనసేన పార్టీలక సభ్యత్వ నమోదు కార్యక్రమానికి పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ కోటి రూపాయలు విరాళాన్ని అందజేయడం జరిగిందన్నారు. పార్టీ క్రియాశీలక సభ్యత్వ నమోదు, వారికి ప్రమాద బీమా చేయించే నిమిత్తం గత రెండు సంవత్సరాలుగా ఏటా రూ.కోటి చొప్పున విరాళాన్ని అందజేశారని మూడో ఏటా తనవంతుగా కోటి విరాళాన్ని అందించారన్నారు. ఎంతో ఆశయం, త్రికరణ శుద్ధితో పనిచేసే కార్యకర్తలే జనసేన బలం అని పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారన్నారు. జనసేన పార్టీ కార్యకర్తల కోసం అహర్నిశలు కష్టపడి ఆలోచించి వారి బాగోగులు చూసే జనసేన పార్టీ అధినేతను పవన్ కళ్యాణ్‌కు కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. నర్సీపట్నం నియోజకవర్గంలో క్రియాశీల సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చురుగ్గా చేపడుతున్నామన్నారు. ఫిబ్రవరి 28వ తేదీ వరకు ఈ కార్యక్రమం కొనసాగుతుందన్నారు. సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని వేగవంతంగా పూర్తి చేయాలని జనసైనికులకు సూచించారు. ఈ కార్యక్రమంలో నర్సీపట్నం టౌన్ అధ్యక్షులు అద్దేపల్లి గణేష్, నర్సీపట్నం నాయకులు కొత్తకోట రామశేఖర్, మారిశెట్టి రాజా, నాతవరం మండల యువత అధ్యక్షులు మురళీ, గొలుగొండ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు బోయిన చిరంజీవి, వీసం వెంకటేష్, పరవాద లోవరాజు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి పోటీలకు చెస్ క్రీడాకారుల ఎంపిక

నర్సీపట్నం ఫిబ్రవరి 24 ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లా చెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నర్సీపట్నం నలంద స్కూల్ సౌజన్యంతో ఈనెల 26వ తేదీ ఆదివారం అండర్ 15 బాలబాలికలకు చెస్ పోటీలు నర్సీపట్నం నలంద ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో నిర్వహించనున్నారు. ఉదయం తొమ్మిది గంటలకు ఈ పోటీ ప్రారంభమవుతాయన్నారు. ఈ టోర్నమెంట్‌లో పాల్గొనే చెస్ క్రీడా కారులందరూ వారి పేర్లు అధ్యక్షులు ఎం.వెంకటేశ్వరరావు, కార్యదర్శులు శ్రీనివాసరావుకి ఫోన్ చేసి ముందుగా నమోదు చేసుకోవాలని కోరారు. అనకాపల్లి జిల్లా చెస్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు పూడా రాము, కోశాధికారి బి.విశ్వాస్, జాయింట్ సెక్రెటరీ గురుమూర్తి, డా.శశిధర్‌లు పాల్గొంటారని తెలిపారు. ఈ పోటీలలో పాల్గొన్న వారికి మాత్రమే రాష్ట్ర స్థాయిలో జరిగే పోటీలలో పాల్గొనే అర్హత ఉంటుందని వారు పేర్కొన్నారు. మరిన్ని వివరాలకు పైన నెంబర్లను సంప్రదించి వారి పేర్లను నమోదు చేసుకోవాలని సూచించారు.

## పోటీలలో గెలుపొందిన బాలబాలికలకు డిప్యూటీ సీఎం ప్రశంస

మాడుగుల, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త



స్టేట్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ 66వ సెపక్ తక్రా ఛాంపియన్ షిప్ పోటీలు ఇటీవల అనంతపురం జిల్లాలో జరిగాయి. ఆ పోటీలలో దేవరాపల్లిలోని పెదనందిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 8 మంది బాలబాలికలు అండర్ 14, 17లో పాల్గొని ప్రతిభ కనబర్చారు. ఈ సందర్భంగా శుక్రవారం తారువలోని ఉపముఖ్యమంత్రి క్యాంప్ కార్యాలయం బూడి ముత్యాలనాయుడుని కలుసుగా బాల బాలి కలకు అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు, వైద్యన్ అప్పలనాయుడు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రజలందరినీ చల్లగా చూడు స్వామీ

చోడవరం ఫిబ్రవరి 24 ప్రభాతవార్త



రాష్ట్ర ప్రజలందరికీ చల్లగా చూడాలని రోలుగుంట మండలం అడ్డసరం గ్రామంలో శ్రీ కోదండ రామ సీతలక్ష్మణ సమేత ఆలయ ప్రతిష్ఠాపన కార్యక్రమంలో శాసనసభ్యులు జిల్లా వైఎస్ఆర్సీపీ అధ్యక్షులు ప్రభుత్వవిప్ కరణం ధర్మశ్రీ సీతారాములను కోరుకున్నారు. శుక్రవారం సాయంత్రం జరిగిన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆయన్ను ఆలయ కమిటీ సభ్యులు స్వాగతం పలికారు. లోక కల్యాణం కోసం నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ధర్మశ్రీ మాట్లాడుతూ భక్తి శ్రద్ధలతో వైభవోపేతంగా ఇటువంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించడం హర్షణీయమన్నారు. ప్రజలందరూ సుఖ సంతోషాలతో జీవించాలని ఆయన ఆకాంక్షించారు. భక్తుల సహకారంతో ఇటువంటి కార్యక్రమాలు విజయవంతం చేయడం ఆనందదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైఎస్ఆర్సీపీ ముఖ్య నాయకులు భక్తులు విచ్చేసి స్వామివారి అన్న ప్రసాదాలు స్వీకరించారు.

## వనితా క్లబ్ ఆధ్వర్యంలో ప్రసాద వితరణ

మాడుగుల ఫిబ్రవరి 24 ప్రభాతవార్త



మాడుగుల మండలం కేజే పురం గ్రామం లో శుక్రవారం నిర్వహించిన శ్రీ సంతోషి మాత తీర్థ మహో త్సవంలో మాడుగుల వనిత క్లబ్ ఆధ్వర్యంలో భక్తులకు ప్రసాద వితరణ చేపట్టారు. కేజే పురంతో పాటు చుట్టుపక్కల గ్రామానికి చెందిన అనేక మంది భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో వనితా క్లబ్ అధ్యక్షురాలు పుట్టా మాధవి, కోశాధికారి పి.పద్మ, మాజీ అధ్యక్షురాలు జేలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు. కాగా అమ్మవారి తీర్థ మహోత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా సామూహిక కుంకుమ పూజలు ప్రత్యేక పూజలు అమ్మవారి నిర్వహించారు. అలాగే మహిళలకు ముగ్గురు పోటీలు, సైకిల్ పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఈ ఉత్సవం జరిగింది.

## గవర్నర్‌ను మర్యాదపూర్వకంగా గెలిచిన డిప్యూటీ సీఎం

మాడుగుల, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త



రాష్ట్ర నూతన గవర్నర్ అబ్దుల్ నజీర్ను రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. రాజ్ భవన్‌లో ఏపీ గవర్నర్‌గా జస్టిస్ అబ్దుల్ నజీర్‌తో రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయూర్తి జస్టిస్ ప్రశాం త్ కుమార్ మిశ్రా ప్రమాణ స్వీకారం చేయించిన తర్వాత రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి దంపతులు, ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు గవర్నర్ గౌరవార్థం ఏర్పాటు చేసిన విందులో సహచర మంత్రులతో కలిసి పాల్గొనీ గవర్నర్ తో ముచ్చటించారు.

## ఘనంగా మరిడిమాంబ విగ్రహా ప్రతిష్ఠ

మాడుగుల ఫిబ్రవరి 24 ప్రభాతవార్త



మాడుగుల నియోజకవర్గ పరిధిలో గాక దేవరాపల్లి మండలం సీతమ్మ పేట గ్రామంలో శుక్రవారం శ్రీ మరిడిమాంబ అమ్మవారి ఆలయ విగ్రహా ప్రతిష్ఠ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో మాడుగుల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు పైలా ప్రసాదరావు పాల్గొని అమ్మవారికి పూజలు నిర్వహించి, అమ్మవారి చల్లని దీవెనలు గ్రామస్తులపై ఉండాలని ఆకాంక్షించారు. ఈ ఆలయ నిర్మాణం కొరకు రూ.25 వేలను విరాళంగా అందించిన పైలా సేవలను గ్రామ పెద్దలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కర్రి పుష్ప, వైస్ సర్పంచ్ జెక్కన సింహాచలమ్మ, టిడిపి నాయకులు కర్రి నాయుడు, పరవాడ రవి, కర్రి శ్రీను, ఆదిరెడ్డి నాయుడు, కర్రి యెర్నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## గోవాడలో యువతికి డెంగ్యూ జ్వరం

### అప్రమత్తమైన వైద్య, పంచాయితీ సిబ్బంది

చోడవరం, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త



చోడవరం మండలం గోవాడ గ్రామంలో ఒక యువతికి డెంగ్యూ జ్వరం సోకింది. దీంతో పంచాయితీ వైద్య సిబ్బంది అప్రమత్తమయ్యారు. వివరాల్లోకి వెళితే గ్రామానికి చెందిన యల్లంకి రేవతి(20)కి గత రెండు రోజులుగా తీవ్ర జ్వరం, వంటి నొప్పులు రావడంతో బుధవారం విశాఖపట్నం కెజీహెచ్‌లో రక్త పరీక్షలు చేయించారు. గురువారం వచ్చిన ఫలితాల్లో డెంగ్యూ జ్వరం ఉన్నట్లు నిర్ధారణ కావడంతో వైద్య సిబ్బంది కె.జగన్నాధరావు, మలేరియా అధికారి మురళీధర్, కె.రత్నం, పంచాయితీ కార్యదర్శి అప్పారావు, ఏఎన్ఎం పద్మ, వరలక్ష్మీ, ఆశా కార్యకర్తలు లోవలక్ష్మీ, గున్నేశ్వరి, వెంకటలక్ష్మిలు రోగి నివాసానికి చేరుకుని ఇతర కుటుంబ సభ్యులకు పరీక్షలు నిర్వహించారు. అనంతరం పరిసర ప్రాంతాల్లో బ్లీచింగ్, ఫినాయిల్ చల్లించి తగు జాగ్రత్తలు వివరించారు.

## ప్రణాళికా విభాగపు స్పందనలో 15 ఫిర్యాదులు

5వపేజీ తరువాయి

పట్టణ ప్రణాళిక విభాగం స్పందన కార్యక్రమంలో ఒకటవ జోన్ 2, మూడవ జోన్ 3, నాలుగవ జోన్ 5, ఐదవ జోన్ 3, ఆరవ జోన్ 1, ఏడవ జోన్ 1, మొత్తం 15 ఫిర్యాదులు అందినట్లు తెలిపారు. జివిఎంసి పరిధిలో ఎలాంటి అనధికార నిర్మాణాలు, నిబంధనలు ఉల్లంఘించి భవనాలు నిర్మించినా, భవన నిర్మాణ వ్యర్థాలు వేస్తే టోల్ ఫ్రీ నెంబర్ 1800 4250 0009 లేదా ప్రత్యేక వాట్సాప్ నెంబర్ 8187897569కు ప్రతిరోజు నేరుగా ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. ప్రతి శుక్రవారం నిర్వహించే స్పందనలోని ఫిర్యాదులను దిగువ స్థాయి సిబ్బంది నుంచి పై అధికారి వరకు వివరణ అడిగి ఫిర్యాదులు పరిష్కారం అయ్యేవిధంగా చూస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సిటీ ప్లానర్లు సంధ్య రత్నకుమార్, నరేంద్ర నాథ్‌రెడ్డి, కె.పద్మజ, ఎసిపిలు, టిపిఒ, టిపిఎస్‌లు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రింటర్స్ డే వేడుకలు

5వపేజీ తరువాయి

పాటు ఆర్థికంగా వుంచుకోవాలసిన అవసరం ఉందన్నారు. నేడు ముద్రణకు అనేక మెరుగుతు తుద్దడం జరిగిందని నూతన సాంకేతికతో ఎంతో ఆకర్షణీయమైన విభిన్నమైన రంగులతో ముద్రణ జరగుతుందని తెలిపారు. ఒకప్పటి ముద్రణకు ఇప్పటి ముద్రణకు ఎంతో వ్యత్యాసం ఉందని ఎప్పటికప్పుడు టెక్నాలజీని మెరుగుపరచుకొని ముందుకు పోవలసిన అవసరం ఉందని ఈ సందర్భంగా ప్రింటర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు రాజు ప్రధాన కార్యదర్శి రవీంధ్రబాబు, ఇతర అసోసియేషన్ సభ్యులు, వ్యాపారస్తులు తదితరులు పాల్గొన్నారు.

## జగన్ పాలనలో దేశంలో ఎక్కడా లేని విధంగా బిసిలకు పెద్దపీట

5వపేజీ తరువాయి

ముత్తంశెట్టి శ్రీనివాసరావు అన్నారు. అనంతరం ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో భాగంగా ముత్తంశెట్టి శ్రీనివాసరావు మాట్లాడుతూ పాదయాత్రలో వెనుకబడిన వర్గాలను చట్టసభల్లోకి తీసుకువస్తానంటూ వాగ్దానం ఇవ్వడమే కాకుండా నేడు వారిని తన పక్కనే కూర్చునే విధంగా చిత్తశుద్ధి దూరదృష్టితో చేసిన ఘనతదేశంలోనే ఎక్కడా లేని విధంగా జగన్‌మోహన్‌రెడ్డి కే దక్కిందన్నారు. ఒక్క శాసనమండలే కాకుండా స్థానిక సంస్థలు నామినేటెడ్ పదవుల్లో పార్టీ పదవుల్లో రాజ్యసభ మంత్రి మండలి వరకూ అన్నింటా బీసీలకు నియమించడం జరిగిందని రాజకీయ జీవితంలో 40సంవత్సరాలు అనుభవం అని చెప్పుకునే చంద్రబాబు నాయుడు హయాంలో బీసీలకు కేవలం ఓటు బ్యాంకు గానే చూసి అధికారం లోకి వచ్చిన వెంటనే 4బిసి నేతలకు రాజ్యసభకు ఎంపిక చేశారని బిసి అంటే బ్యాక వర్డ్ నిరూపించి సామాజిక బోన్ కాస్ట్ అని నిరూపించి సామాజిక న్యాయం ఒక్క ఆంధ్రప్రదేశ్ లోనే జరిగిందని సీఎం నిరూపించారని బీసీలు అంతా ఆయన వెంటనే ఉన్నారని అన్నారు.

## యోగా ద్వారా మహిళలకు ఆరోగ్యం, వెల్నెస్ అంశంపై వర్క్‌షాప్

5వపేజీ తరువాయి

డార్క్ సర్కిల్స్ కోసం ఫేస్ యోగా, మెటిమలు, పిగ్మెంటేషన్ ముఖ కండరాలను బలోపేతం చేయడానికి టోనింగ్ చేయడానికి ఫేస్ యోగా మొదలైన యోగా భంగిమలను ప్రాక్టిస్ చేయించారు. వర్క్‌షాప్‌కు రినిల్‌కి చెందిన 250మందికి పైగా మహిళా ఉద్యోగులు ఉత్సాహంగా హాజరయ్యారు. మహిళలకు చాలా స్ఫూర్తిదాయకమైన, ఉపయోగకరమైన యోగా పద్ధతులను నేర్పించినందుకు మాన్సీ గులాతికి ప్రెసిడెంట్ నూపుర్ ధన్యవాదాలు తెలిపారు. ఆమెకు ప్రశంసాపూర్వకంగా మెమెంటోను అందించారు. విప్స్ రినిల్ కోఆర్డినేటర్ కె స్మితా చంద్రావతి, వందన సమర్పణ చేశారు. ఈ వర్క్‌షాప్ సెసన్‌ను విస్టిల్ మహిళా సమితి కార్యదర్శి కంపీర్ చేశారు.

## ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ఉత్తరాంధ్ర ఎమ్మెల్సీ అభ్యర్థి వేపాడ చిరంజీవిరావుతో సమావేశం

విశాఖపట్నం, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త

మాజీ మంత్రి విశాఖ ఉత్తర నియోజకవర్గం శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు శుక్రవారం ఉత్తరాంధ్ర ఎమ్మెల్సీ అభ్యర్థి వేపాడ చిరంచీవిరావుతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గంటా శ్రీనివాసరావు మాట్లాడుతూ ఎమ్మెల్సీ అభ్యర్థి చిరంజీవిరావుని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ దువ్వారపు రామారావు, గీతం యూనివర్సిటీ చైర్మన్ శ్రీభరత్ విశాఖ ఉత్తర నియోజకవర్గం పరిశీలకులు రాజాన రమేష్, విశాఖ ఉత్తర నియోజకవర్గం ఇన్‌చార్జి విజయ్‌బాబు, రాష్ట్ర కమిటీసభ్యులు జిల్లా కమిటీ సభ్యులు, క్లస్టర్ ఇన్చార్జిలు యూనిట్ ఇన్చార్జిలు బూత్ ఇన్చార్జిలు వార్డు ప్రెసిడెంట్స్ సెక్రటరీలు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## పాయకరావుపేట మెయిన్‌రోడ్డుపై దొడ్డిదారిలో అక్రమ షాపింగ్ బిల్డింగ్ నిర్మాణాలు

5వపేజీ తరువాయి

అధికారులు కాసులకు కక్కుర్తిపడి పట్టించుకోలేదు. అదేవిధంగా ఇప్పుడకూడా అక్రమ నిర్మాణాలు ఎక్కడా ఆగలేదు. మెయిన్‌రోడ్‌పై ఇరువైపులా జిప్లస్3 మొదలుకుని జిప్లస్4 వరకూ అక్రమనిర్మాణాలు జోరుగా సాగుతున్నాయి. కేవలం పంచాయితీ అనుమతి జరుగుతున్న ఈఅక్రమనిర్మాణాలపై పంచాయితీ అధికారులు డబ్బులు దిగమ్రింగి చర్యలతీసుకునేందుకు ముందుకురావడంలేదు. ఒక అక్రమనిర్మాణదారుని ప్రభాతవార్త పంచాయిఅనుమతితో జిప్లస్2 మాత్రమే కట్టాలని జిప్లస్4కట్టారేమిటని అడుగగా ఎవరూ అడగలేదకట్టేసుకున్నాం అంటూ సమాధానం చెప్పారు. చిన్నచిన్న సమస్యలపై స్పందిస్తునకొంతమంది ప్రజాప్రతినిదులు ఈ భారీ ఎత్తున నిభందనలకు విరుద్ధంగా వెలుస్తున్న భవనావిషయంలో ఎందుకు పట్టించుకోవడంలేదంటూ ప్రశ్నించిన వారు లేకపోలేదు. ఈ అక్రమ నిర్మాణాలపై పంచాయితీ ఈవో చంద్రశేఖర్‌ను వివరణ కోరగా ఇవి తమహయాంలోఅనుమతులు ఇచ్చినవికావని అక్రమ నిర్మాణాలు చేస్తున్న వారిని ఎలా ఆపమంటారని సమాధానంచెప్తున్న విధానం చూస్తే పంచాయితీ అధికారులకు గట్టిగానే ముడుపులు అందాయన్న విషయంతేటతెల్లమవుతుంది. గతంలో ప్రభాతవార్త పలు అక్రమబిల్డింగ్ నిర్మాణాలపై వరుసకథనాలుప్రచురించిన విషయం తెలిసిందే. కేవలం వార్తలో ప్రచురించిన బిల్డింగ్‌పోటోలకు మాత్రవేనోటీసులు ఇచ్చి మిగిలిన అక్రమబిల్డింగ్ నిర్మాణాల విషయంలో కనీసం నోటీసులు కూడఇవ్వకుండా చోద్యంచూస్తున్నారు. అక్రమ నిర్మాణాలను పరిశీలించేందుకు వచ్చిన అధికారులు సైతపేపర్లో వచ్చిన పోటోలు ఆధారంగానే ఆబిల్డింగ్‌లకు నోటీసులు ఇస్తున్నారేతప్ప పేపర్లో వేయమరికొన్ని అక్రమనిర్మాణాలను పట్టించుకోవడంలేదు. పేపర్లో కేవలం ఇలాంటి అక్రమబిల్డింగ్‌ల చాలా ఉన్నాయంటూ ఉదాహరణకు ఒకపోటో మాత్రమే పెడతారు. అన్ని పోటోలు పెట్టేందు కకుదరదుకదా. ఇదిలా ఉండగా అక్రమనిర్మాణాలపై ఏదో ఒకపోటో వేస్తుంటే ఈ అక్రమ నిర్మాణదారులు కూడా ఈ వార్త రాసిన ప్రభాతవార్తపై పాయకరావుపేటలో ఇంకెక్కడజరగడం లేదా మా బిల్డింగ్‌పోటో పెట్టి ఎందుకు వార్త రాశారని ప్రశ్నించి కొంతమందిబెదిరింపులకు కూడా పాల్పడుతున్నారు. అలాంటి వారికి ఎన్నిచెప్పినా వారిలో మారురాకపోవడం విచారకరం. నిభదనలకు విరుద్ధంగా పాయకరావుపేట మెయిన్‌రోడ్‌పైజరుగుతున్న అక్రమ నిర్మాణాలపై పంచాయితీ ఉన్నతస్థాయి అధికారులు స్పందించి తక్షచర్యలు తీసుకోవాలని తద్వారా ఈ అక్రమ నిర్మాణాలకు అడ్డుకట్టవేసి బిల్డింగ్ నిర్మాణదారులచక్కని బిల్డింగ్ నిర్మాణాలు చేసుకునేవిధంగా పునాదులు వెయ్యాలని పలువురు కోరుతున్నారుఈ అక్రమ నిర్మాణాలు ఆపి వుడాప్లాన్ అప్రూవల్‌తో నూతనంగా నిర్మాణాలు చేపడితే వుడా కూడా నిభందనల ప్రకారం ఆదాయం వస్తుంది.

## విశాఖ పోర్టులో పర్యటించిన కేంద్ర వాణిజ్య పరిశ్రమల ప్రత్యేక కార్యదర్శి సుమిత దవ్రా

విశాఖపట్నం, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త

కేంద్ర వాణిజ్య పరిశ్రమల శాఖ, లాజిస్టిక్ విభాగం, ప్రత్యేక కార్యదర్శి సుమిత దవ్రా శుక్రవారం ఉదయం పోర్టును సందర్శించారు. ప్రత్యేక కార్యదర్శికి పోర్టు చైర్మన్ రామమోహనరావు సాదర ఆహ్వానం పలికారు. అనంతరం పోర్టులో జరుగుతున్న అభివృద్ధి పనులను చైర్మన్ ప్రత్యేక కార్యదర్శికి సుమిత దావ్రా వివరించారు. పోర్టులో మౌలిక వసతులు ఎగుమతి దిగుమతులు సరుకు నిర్వహణా సామర్థ్యం పోర్టులోని బెర్తుల ఆధునికరణ, యంత్రీకరణ వంటి అంశాలను చైర్మన్ రమామోహన్ వివరించారు. సిఎం గతి శక్తి కార్యక్రమంలో భాగంగా విశాఖపట్నణం పోర్టు ట్రస్టులో చేపట్టిన రైల్ రోడ్డు ప్రాజెక్టుల స్థితి, బెర్తులపై సరుకు తరలింపు మౌళిక వసతులు బహుముఖ సరుకు రవాణా పంపిణీ (లాజిస్టిక్)వంటి అంశాలపైన ప్రత్యేక కార్యదర్శి చర్చించారు. లాజిస్టిక్ డేటా బ్యాంక్ కింద చేపట్టిన కంటైనర్ టెర్నినల్ కార్యచరణ సామర్థ్యంపై చర్చించారు.

## వైసీపీ ఎమ్మెల్సీ అభ్యర్థికి మద్దతుగా ప్రచారం నిర్వహించిన ఆడారి

5వపేజీ తరువాయి

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో వైఎస్సార్‌సీపీ బలపరిచిన అభ్యర్థి సీతంరాజు సుధాకర్‌ను గెలిపించాలని వారికవి మొదటి ప్రాధాన్యత ఓటును వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట 56వ వార్డు పార్టీ అధ్యక్షులు ఆడారి శ్రీనివాసరావు, సర్వసిద్ధి సాయి లత, క్లస్టర్ ఇంచార్జ పల్ల ఎర్ని కుమార్, 56వ వార్డు సీనియర్ నాయకులు కాయుత రత్నాకర్, శ్రీరామ్ యాదవ్ సంఘ గ్రామ ప్రెసిడెంట్ నమ్మిశ్రీను, మజి సామ్యూల్ శ్రీకృష్ణ మందిరం కమిటీ సభ్యులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పెనుగొల్లు ధర్మవరం వద్ద ఘోర ప్రమాదం

5వపేజీ తరువాయి











పాయకరావుపేటకు వచ్చే ఏపీ 31 ఏజెడ్ 535 నెంబరు గల ఆర్టీసీ పల్లె వెలుగు బస్సులో ఎస్.రాయవరం మండలం గుడివాడ పోలవరం గ్రామానికి చెందిన డ్రైవర్ ఇ.రమణి, కండక్టర్ కె.లక్ష్మి (అనకాపలి ్లకి) చెందిన వీరిరువురు 48మంది ప్రయాణీకులతో బయలు దేరారు. ఆ బస్సులో నక్కపల్లి మండలం వెదుళ్లపాలెం గ్రామానికి చెందిన కొఠాని నాగమణి, వెదుళ్ల మంగ, అనకాపల్లికి చెందిన రామోజీ రాజులమ్మ, ఆనంద్, విశాఖపట్నంకి చెందిన ఎం.సత్యనారాయణ, ఎస్.రాయవరం మండలం పెదగుమ్మలూరుకి చెందిన యేజర్ల నారాయణ (60), నక్కపల్లి మండలం వెదుళ్లపాలెంకి చెందిన గొల్లపల్లి నాగరత్నం, బస్సు ప్రక్కనే రోడ్డు ప్రక్కనే ఉన్న ఆటో డ్రైవర్ ధర్మవరంకి చెందిన గొర్ల కృష్ణ, తుని మండలం సూరవరంకి చెందిన పి.రాజాబాబు, విశాఖపట్నంకి చెందిన పి.శేషు, యలమంచిలికి చెందిన కె.నాగరత్నం, వెంకటాపురం గ్రామానికి చెందిన మళ్లా నాగరాజు, విజయనగరం జిల్లా పూసపాటి రేగకు చెందిన హెటిరో ఉద్యోగి నరేష్, యలమంచలి టీకాలపాలెంకు చెందిన బండి అప్పారావు, అప్పలనర్స, విశాఖపట్నం ఇసుకతోటకు దగ్గరలో అంబేద్కర్ బొమ్మ ప్రాంతానికి చెందిన పెయింటర్ మడపల్ల పరసయ్య, పశ్చిమగోదావరి జిల్లా చలాబీ నాగరాజులు ఆయాయా ప్రాంతాల్లో దిగేందుకు అనకాపల్లి యలమంచిలి ప్రాంతాల్లో ఎక్కారు. ఈ పల్లె వెలుగు బస్సు ధర్మవరం వద్దకు వచ్చే సరికి బస్సులో ఉన్న కొంతమంది ప్రయాణీకులను దింపేందుకు డ్రైవర్ రమణ రోడ్డు క్రింది భాగంలో నిలిపివేశారు. అంతే ఒక ప్రక్క ప్రయాణీకులు దిగుతున్నారు. ఇతర ప్రాంతాలకు వెళ్లేందుకు కొంతమంది ఎక్కుతున్నారు. ఆ సమయంలో అనకాపల్లి నుంచి రాజమండ్రి వైపు వచ్చే లారీ ఒక్కసారిగా అదుపు తప్పి బస్సు వెనుక భాగాన్ని బలంగా ఢీకొట్టింది. అంతే డ్రైవర్ రమణ ప్రమాదాన్ని గమనించి ప్రయాణీకులను కాపాడే ప్రయత్నంలో చాకచక్యంగా వ్యవహరించి బస్సు బోల్తా కొట్టకుండా జాగ్రత్తలు తీసుకున్నాడు. బలంగా బస్సును ఢీకొట్టడంతో వెనుకనే కూర్చున్నవారు, కిటికీల వైపు కూర్చున్న వారు, మధ్యలో నిలిచి ఉన్నవారు ఒకరిపై ఒకరు పడిపోవడం, బస్సు రాడ్లకు హఠాత్తుగా తగలడంతో తలకు, కాళ్లకు, శరీర భాగాలకు బలమైన గాయాలయ్యాయి. ఇసుకతోట విశాఖకు చెందిన పరశయ్య బస్సులో చిక్కుకుని ఉండిపోవడంతో ఎస్ఐ ప్రసాదు బయటకు తీసుకుని రక్షించేందుకు మోసుకొని వెళుతుండగా మృతి చెందాడు. పెదగుమ్మలూరుకు చెందిన యేజర్ల నారాయణ రాజుకు బలమైన గాయాలు కావడం, నరేష్‌కు తలకు బలమైన గాయాలు అవడంతో ధర్మవరం ప్రాంతమంతా ఆర్తనాదాలతో క్షతగాత్రుల కేకలు పెట్టారు. విషయం తెలిసిన వెంటనే సంఘటనా స్థలానికి ఎమ్మెల్యే గొల్ల బాబూరావు, ఎస్ఐ ప్రసాదులు చేరుకుని పలు వాహనాల్లో నక్కపల్లి 50 పడకల ఆసుపత్రికి తరలించారు. గాయపడిన వారితో ఎమ్మెల్యే గొల్ల బాబూరావు ఆసుపత్రికి చేరుకుని వైద్యులు జనార్థన్, ఈశ్వర్ ప్రసాదు, వంశీకృష్ణ, మౌనిక, జయలక్ష్మి, శిరీషా, జమినారాయణలతో మెరుగైన వైద్యం కోసం మాట్లాడి ప్రాణాలను కాపాడాలని కోరారు. సంఘటన తెలుసుకున్న వెంటనే క్షతగాత్రుల కుటుంబసభ్యులు ఆసుపత్రికి చేరుకోవడంతో వారికి ఎమ్మెల్యే బాబూరావు ధైర్యం చెప్పి ఓదార్చారు. దగ్గరుండి వైద్య సేవలు అందేటట్టు మెరుగైన వైద్యం కోసం అంబులెన్స్ వాళ్లతో మాట్లాడి పంపించే ఏర్పాట్లు చేశారు. ఒకానొక పరిస్థితిలో హెటిరో యాజమాన్యం కుల్లయ్యరెడ్డి, సుబ్బారెడ్డిలతో మాట్లాడిన ఎమ్మెల్యే బాబూరావు వారి అంబులెన్స్‌లను రప్పించారు. తీవ్రంగా గాయపడిన వారిని విశాఖ, అనకాపల్లి ప్రైవేటు ఆసుపత్రులకు తరలించారు. బస్సును ఢీకొన్న సమయంలో రహదారి ప్రక్కనే ఉన్న ఆటోపైకి దూసుకుపోవడంతో డ్రైవర్ పెనుగొల్లుకి చెందిన జి.కృష్ణ కూడా తీవ్రంగా గాయపడ్డాడు. తీవ్రంగా గాయపడిన నారాయణరాజు విశాఖకు తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందాడు. బస్సు డ్రైవర్ రమణ చాకచక్యంగా వ్యవహరించి ఉండకపోతే పెద్ద ప్రమాదం చోటు చేసుకుని ఉండేదని అదే సమయంలో రహదారిపై ఎవ్వరూ లేకపోవడంతో అటు బస్సులో ఉన్న వారు, ఇటు బయటవారు బయటపడ్డారు. డ్రైవర్ రమణ ఫిర్యాదు మేరకు సిఐ నారాయణరావు ఆధ్వర్యంలో ఎస్ఐ ప్రసాదు కేసు నమోదు చేశారు.

### లారీ క్లీనర్‌కు గాయాలు

ఆర్టీసీ బస్సును ఢీకొట్టిన లారీ డ్రైవర్ పరారయ్యాడు. క్లీనర్ సుపయ్య ఉత్తర్ ప్రదేశ్ రాష్ట్రానికి చెందిన వాడు తీవ్రంగా గాయపడ్డాడు. డ్రైవర్ కోసం పోలీసులు గాలిస్తున్నారు.

### మెరుగైన వైద్యం అందించేటట్టు చూడండి... ఆర్టీసీ డిఎంకు ఎమ్మెల్యే ఆదేశాలు

ధర్మవరం వద్ద జరిగిన ఆర్టీసీ బస్సు ప్రమాదాన్ని తెలిసిన వెంటనే అనకాపల్లి డిపో మేనేజర్ ఎన్.సుజాత సిబ్బంది చేరుకుని గాయపడిన వారిని పరామర్శించి ధైర్యం చెప్పారు. అప్పటికే అక్కడ ఉన్న ఎమ్మెల్యే గొల్ల బాబూరావు డిఎం సుజాతతో మాట్లాడారు. దేవుడు దయ ఉండడం, డ్రైవర్ రమణ ధైర్యంగా వ్యవహరించడంతో పెద్ద ప్రమాదం నుంచి బయట పడ్డామని, ఏమైనా జరిగి ఉంటే నా నియోజకవర్గం కన్నీటిమయమై చాలా కుటుంబాలు అనాథులై పోయేవారని కన్నీటితో ఎమ్మెల్యే అన్నారు. మృతి చెందిన పరశయ్య, నారాయణరాజు కుటుంబాలకు ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు. గాయపడిని వారి పరిస్థితిని, మృతి చెందిన వారి కుటుంబాలకు ప్రభుత్వ పరంగా నా ్యయం జరిగేటట్టు సీఎం, జిల్లా మంత్రులు, జిల్లా కలెక్టర్‌తో మాట్లాడుతానని, ఆర్టీసీ పరంగా చేయూత నివ్వాలని ఎమ్మెల్యే కోరారు. సంఘటనా విషయం తెలిసిన వెంటనే నర్సీపట్నం డిఎస్పీ ప్రవీణ్‌కుమార్ ఆసుపత్రికి చేరుకుని ప్రమాద వివరాలు తెలుసుకున్నారు. పూర్తి స్థాయిలో దర్యాప్తు చేస్తామని, డ్రైవర్‌ను అదుపులోకి తీసుకుంటామని డిఎస్పీ తెలిపారు.

### వైద్యులకు, సిబ్బందికి అభినందనలు

ఆర్టీసీ బస్సు ప్రమాదంలో గాయపడిన వారిని రక్షించేందుకు నక్కపల్లి 50 పడకల ఆసుపత్రికి వచ్చిన వచ్చిన వారికి వైద్యసేవలు అందించే విషయంలోనే, ధైర్యం చెప్పిన సందర్భంను బట్టి వైద్యులను, సిబ్బందిని ఎమ్మెల్యే గొల్ల బాబూరావు, ఆర్టీసీ డీఎం సుజాత, స్థానికులు, కుటుంబ సభ్యులు అభినందించారు. వారు స్పందించిన తీరు పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు.

### స్పందించిన హెటిరో

ఆర్టీసీ ప్రమాదంలో గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించేందుకు ఎమ్మెల్యే గొల్ల బాబూరావు మాట చెప్పిన వెంటనే స్పందించిన హెటిరో యాజమాన్యం ప్రత్యేక అంబులెన్స్ రప్పించడం, విశాఖకు గాయపడిన వారిని తరలించడంలో భాగస్వాములైనందుకు కుల్లయ్యరెడ్డి, సుబ్బారెడ్డిలను అభినందించారు.

### మాజీ ఎమ్మెల్యే చెంగల పరామర్శ

ఆర్టీసీ బస్సు ప్రమాదంలో గాయపడి నక్కపల్లి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారిని విషయం తెలిసిన వెంటనే చేరుకున్న మాజీ ఎమ్మెల్యే చెంగల వెంకట్రావు శుక్రవారం మధ్యాహ్నం పరామర్శించారు. వైద్యులతో మాట్లాడారు. మృతుల కుటుంబాలకు ప్రగాడ సంతాపాన్ని వ్యక్తం చేశారు. వీరితో పాటు వెదుళ్లపాలెం సర్పంచ్ వెదుళ్ల రమణ, మాజీ సర్పంచ్ వెదుళ్ల పాపారావు, సీపీఎం జిల్లా నాయకులు ఎం.అప్పలరాజు, గుడివాడ సర్పంచ్ శ్రీను, కొరుప్రోలు సర్పంచ్, ధర్మవరం ఉపసర్పంచ్ అచ్యుత్‌లు పరామర్శించిన వారిలో ఉన్నారు.

# ఓసీ కాపులకు ధృవపత్రాల జారీ, జాతీయ రహదారి పరిహారం చెల్లింపులు రద్దు చేయాలి

### అధికారుల నిర్లక్ష్యంపై భారత రాష్ట్రపతి, సంబంధిత కేంద్ర ప్రభుత్వ అధికారులకు ఫిర్యాదు చేస్తాం -ఏపీ ఆదివాసి జాయింట్ యాక్షన్ కమిటి జిల్లా కన్వీనర్ రామారావు దొర డిమాండ్



పాడేరు,ఫిబ్రవరి24,ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా అరుకులోయ, డుంబ్రిగుడ, అనంతగిరి, కొయ్యూరు మండలలో ఎస్టీ కొండకాపు తెగలుగా చలామణి అవుతూ ఎస్టీ రిజర్వేషన్ ద్వారా విద్య, ఉద్యోగ, ఉపాధి, రాజకీయ, ఆర్థిక, సంక్షేమ పతకాలు అక్రమంగా పొందుతూ వచ్చిన ఓసీ కాపులకు ఎజేన్సిలో కుల ధృవపత్రాల జారీ, జాతీయ రహదారి నిర్వాసితులకు ప్రకటించిన పరిహారం చెల్లింపులు రద్దు చేయాలని ఏపీ ఆదివాసి జాయింట్ యాక్షన్ కమిటి జిల్లా కన్వినర్ రామారావు దొర డిమాండ్ చేశారు. శుక్రవారం పాడేరు ఐటిడిఏలో జరిగిన స్పందన కార్యక్రమంలో పాడేరు సబ్ కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన జెఎసి నాయకులు విలేకరులతో మాట్లాడుతూ ఓసీ కాపు కులాల వారు అక్రమంగా పొందిన 68 ఎస్టీ కొండ కాపు ధృవపత్రాలు 6 ఏప్రిల్ 2021న విశాఖపట్నం జిల్లా మేజిస్ట్రేట్ వారు చేసినప్పటికి ధృవపత్రాల జారి ఆగడం లేదని రామారావు దొర ఆవేదన వ్యక్తం చేశారు. మార్చి నెలలో ఢిల్లీ వెళ్లి అధికారుల నిర్లక్ష్యంపై భారత రాష్ట్రపతి, సంబంధిత కేంద్ర ప్రభుత్వ అధికారులకు పిర్యాదు చేస్తామని రామారావు దొర మీడియా ముందు హెచ్చరించారు. అసలు ఉమ్మడి విశాఖ జిల్లా గెజిట్‌లోనే కొండకాపు తెగ లేదని, 2021న విశాఖపట్నం జిల్లా రాజపత్రంలో ఎరుబంటి, కోరుకొండ, మండకుర్తి, వెన్నెల, నేయిగాపు మొదలైన ఇంటిపేర్లు ఎస్టిలో లేరని, వారు కాపు కులాలకు చెందిన వారని తేల్చి చెప్పిందని దొర అన్నారు. అయినప్పటికీ మండల స్థాయి రెవెన్యూ అధికారుల చేతి వాటంతో కాపులకు ఎస్టీ కొండకాపు సర్టిఫికెట్లు జారీ అవుతుందని, యండపల్లి నాయుడుబాబు సన్ ఆఫ్ ఉగాది నాయుడు, యండపల్లి లక్ష్మణ్ నాయుడు సన్ ఆఫ్ నాయుడుబాబు, యండపల్లి ప్రమీల వైఫ్ ఆఫ్ నాయుడుబాబులకు కుల ధృవపత్రాలు జారీకి మండల రెవెన్యూ యంత్రాంగం రంగం సిద్ధం చేసినట్టు ఆదివాసి జేఏసీ దృష్టికి వచిందని, ఈ విషయాన్నీ పాడేరు సబ్ కలెక్టర్ దృష్టికి తేచ్చామని జేఏసీ నాయకులుప మీడియాకు తెలిపారు. శ్రీకాకుళం, విజనగరం జిల్లాల నుండి వలస వచ్చిన కాపులు, దొంగ ఎస్టీ కొండకాపు సర్టిఫికేట్లతో వందలాది ఉద్యోగాలు కొల్లగొట్టారని, కోర్టు తీర్పు వచ్చిన తరువాత కూడా అధికారుల నిర్లక్ష్యం వలన సర్టిఫికేట్‌లు జారీ ఆగడం లేదని, అరుకులోయ మండలం లోతేరులో కర్రి ప్రభాకర్ రావు, కొయ్యూరు ఎంపిపి బడుగు రమేష్ బాబు ఇంకా అనేక మందిపై కేసులు వేసి ఉద్యమం ముందుకు నడిపిస్తున్న జేఏసీ పోరాటానికి ఆదివాసి నిరుద్యోగ యువత పెద్ద ఎత్తున భాగస్వాములు కావాలని రామారావు దొర పిలుపునిచారు. జిల్లా మేజిస్ట్రేట్ వారు ఇచ్చిన తీర్పును అనుసరించి షెడ్యూల్డ్ ప్రాంతంలో ధృవపత్రాల జారిని పూర్తిగా రద్దు చేసి ఇప్పటివరకు జారిచేసిన ఎస్టీ కొండకాపు ధృవపత్రాలతో ఉద్యోగాలు పొందిన వారిని ఉద్యోగాల నుండి తొలగించాలని డిమాండ్ చేశారు. ఇకపై దొంగ ఎస్టిలకు సహకరించే అధికారులపై సంబంధిదిత అధికారులకు ఫిర్యాదు చేయడంతో పాటు ఏసీబీ, విజిలెన్సు అధికారులకు కూడా ఫిర్యాదు చేస్తామని, మార్చిలో జరగనున్న ఢిల్లీ పర్యటనలో కేంద్ర స్థాయి అధికారులకు కూడా ఫిర్యాదు చేస్తామని మీడియా ద్వారా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జీఎస్‌యు జిల్లా అధ్యక్షులు సుమన్ బుడిదేలు పాల్గొన్నారు.

## 26న పాడేరులో కాంట్రాక్ట్ ఉద్యోగుల సమావేశం

పాడేరు, ఫిబ్రవరి24,ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు కేంద్రంలో నెల 26న ఆదివారం మధ్యాహ్నం రెండు గంటలకు పాడేరు సిఐటియు కార్యాలయం ముందు కాంట్రాక్టు ఉద్యోగుల సమావేశం మధ్యాహ్నం రెండు గంటలకు ఉంటుందని కావున హుకుంపేట పాడేరు జి.మాడుగుల మండలాల పరిధిలోని ప్రభుత్వంలోని వివిధ శాఖల్లో పని చేస్తున్న కాంటాక్ట్ ఉద్యోగులందరూ విధిగా హాజరు కావాలని అల్లూరి సీతా రామరాజు జిల్లా సిఐటియు జిల్లా కార్యవర్గ సభ్యులు శెట్టి నాగరాజు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కాంట్రాక్టు ఉద్యోగులపై ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు, ఇటీవల కాలంలో కాంట్రాక్టు ఉద్యోగుల మరణాలు, కాంట్రాక్టు ఉద్యోగుల రెగ్యులర్‌పై భవిష్యత్తు కార్యక్రమాలపై చర్చించుకోవాల్సి ఉంటుందని కావున హుకుంపేట జి.మాడుగుల పాడేరు మండలాలకు సంబంధించిన కాంటాక్ట్ ఉద్యోగులు విధిగా హాజరు అయ్యి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని శెట్టి నాగరాజు పత్రిక ముఖంగా విజ్ఞప్తి చేశారు.

## పోస్ట్ ఆఫీస్ ఏరియా తదితర ప్రాంతాల్లో నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

విశాఖపట్నం, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త

విద్యుత్ సరఫరాలో అంతరాయాలు తగ్గించే నిమిత్తం శనివారం 25న ఆశీలమెట్ట సెక్షన్ ఆఫీస్ పరిధిలో 11కెవి పి అండ్ టి కాలనీ ఫీడర్, ఎల్‌టి లైన్లు విద్యుత్ మరమ్మతులు చేయు నిమిత్తం, ఉదయం 9.30గం.ల నుండి సాయంత్రం 4.30గం. వరకు పి అండ్ టి కాలనీ ఏరియా, ఎన్ఎమ్‌సిహెచ్ స్కూల్ ఏరియా, పోస్ట్ ఆఫీస్ ఏరియా, సునీత నర్సింగ్ హెూమ్ ఏరియాల్లో విద్యుత్ సరఫరాకు అంత రాయం ఏర్పడుతుందని జోన్-1 ఈఈ జి.సత్యనారాయణ తెలిపారు.

## 3న కాఫీ బహిరంగ వేలం : జిల్లా కలక్టర్ సుమిత్ కుమార్

పాడేరు, ఫిబ్రవరి 24,ప్రభాతవార్త

ది విశాఖ చింతపల్లి ట్రైబల్ కాఫీ ప్రొడ్యూసర్స్ మాక్స్ ఆధ్వర్యంలో మార్చ్ 3న కాఫీ బహిరంగ వేలం వేయడం జరుగుతుందని, అల్లూరి సీతారామరాజు జిల్లా కలక్టరేట్ ఆవరణలో జరుగు ఈ వేలంలో ఆసక్తిదారులు పాల్గొని కాఫీని కొనుగోలు చేయవచ్చని జిల్లా కలక్టర్ సుమిత్ కుమార్ తెలిపారు. మాక్స్ అధీనంలో 135.25 మెట్రిక్ టన్నుల కాఫీ పార్చ్‌మెంట్, 17.60 మెట్రిక్ టన్నుల కాఫీ ఫ్లోట్ చెర్రీ స్టాక్ ఉన్నందున వాటిని కొనుగోలు చేయు ఆసక్తి కల వర్తకులు తిరిగి వాపసు చేయబడని ఎంట్రెన్స్ ఫీజు క్రింద రూ.5వేలు చెల్లించి వేలంలో పాల్గొనవచ్చని కలక్టర్ వివరించారు. వేలంలో పాల్గొనదలచినవారు చింతపల్లి పల్పింగ్ యూనిట్ వద్ద ఉన్న స్టాకును పరిశీలించుకోవచ్చన్నారు. అదేవిధంగా నియమ నిబంధనలు, సెక్యూరిటీ డిపాజిట్ మొదలగు ఇతర వివరాలకు 7569118491, 9440803572 నంబర్లలో సంప్రదించవచ్చని సూచించారు.

## త్రిబుల్ రైడింగ్, ఓవర్ స్పీడ్ డ్రైవింగ్ చేస్తున్న వారికి జరిమానా

పాడేరు, ఫిబ్రవరి24,ప్రభాతవార్త



అల్లూరి జిల్లా పాడేరు పట్టణంలో త్రిబుల్ రైడింగ్, ఓవర్ స్పీడ్ డ్రైవింగ్ చేస్తున్న 35 ద్విచక్ర వాహనాల చోదకులు జరిమానా విధించి వారికి అవగాహన కల్పించామని పాడేరు పోలీస్ సబ్ ఇన్‌స్పెక్టర్ రంజిత్ స్థానిక విలేకరులకు తెలియజేశారు. త్రిబుల్ రైడింగ్, ఓవర్ స్పీడ్ డ్రైవింగ్ వలన జరిగే ప్రమాదాలు, నష్టాలపై ప్రజల్లో చైతన్యం తీసుకు వస్తున్నామని ఎస్ఐ రంజిత్ తెలిపారు.



## స్పందనకు 85 ఫిర్యాదులు

పాడేరు ఫిబ్రవరి 24 ప్రభాతవార్త

సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థలో శుక్రవారం నిర్వహించిన స్పందనకు ఫిర్యాదులు వెల్లువెత్తాయి. ఐటిడిఏ రోణంకి గోపాలక్రిష్ణ జాయింట్ కలెక్టర్ జె.శివశ్రీనివాసు, సబ్ కలెక్టర్ వి.అభిషేక్ వివిధ మండలాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి 85 ఫిర్యాదులు స్వీకరించారు. రెవెన్యూ విభాగానికి భూ సమస్యలు పరిష్కరించాలని 16 ఫిర్యాదులను అర్జీదారులు సమర్పించారు. సామాజిక సమస్యలు, వ్యక్తిగత సమస్యలు, తాగునీటి సదుపా యాలు, రోడ్డు సౌకర్యాలు వంటి అంశాలపై 69 తొమ్మిది ఫిర్యాదులు అందాయి. వేసవిలో తాగునీటి సమస్యలు రాకుండా అధికారులు తగిన చర్యలు చేపట్టాలని పిఓ అదేశించారు.

**స్పందనలో స్వీకరించిన ఫిర్యాదులు**

9 చింతపల్లి మండలం పెదబరడ పంచాయితీ సిరిపురం గ్రామస్తులు బోయిన రమణమ్మ, బోయిన కొండమ్మ, కొగర్రు బాలయ్య తదితర పివిజిటిలు 2020లో తమ ఆధీనంలో ఉన్న అటవీ భూములపై సర్వే చేశారని, అటవీ హక్కు పత్రాలు మంజూరు చేయాలని, జి.కె.వీధి మండలం దేవరాపల్లి పంచాయితీ మెట్టగూడ గ్రామస్తులు జి.కామేశ్వరరావు, జి.రాజు, పి.రవి తదితరులు లక్కవరం నుండి మెట్టగూడ వరకు రోడ్డు నిర్మించాలని, గ్రామంలో తాగునీటి సదుపాయం కల్పించాలని, అరకు వ్యాలీ మండలం చినలబుడు పంచాయితీ మాలి సింగారం గ్రామస్తుడు మొస్య దాసు అరకు రైల్వే ఇంజనీరింగ్ ఆఫీసు ఎదురుగా ఉన్న ఐటిడిఏ దుకాణ సముదాయంలో దుకాణం కేటాయిస్తే రైతులకు ఉపయోగపడే విధంగా విత్తనాలు, పురుగుల మందులు, ఎరువులు షాపు పెడతానని వినతిపత్రంలో పేర్కొన్నారు. పెదబయలు మండలంకు చెందిన పొంగి ప్రసాదు పాడేరు నుండి విశాఖపట్నం రహదారిలో మోదకొండమ్మ అమ్మవారి పాదాలు నుండి గరికిబంద వరకు ఘాట్ రోడ్డులో రక్షణ గోడలు శిథిలమైపోయాయని రక్షణ గోడలు నిర్మించాలని, హుకుంపేట మండలం ములియాపుట్టు గ్రామంలో జల్‌జీవన్ మిషన్ నిధులు రూ.7లక్షలతో తాగునీటి పథకం నిర్మించారని తగిన నాణ్యతలు పాటించలేదని గ్రామస్తులు కె.రామస్వామి, ఎస్.గంగాధర్, ఆర్.బుజ్జిబాబు ఫిర్యాదు చేశారు. జి.కె. వీధి మండలం దేవరాపల్లి పంచాయితీ, జెర్రెల బంద బుగ్గలోవ గ్రామానికి ఈత రొబ్బలు గ్రామం నుండి మూడున్నర కిలోమీటర్ల రోడ్డు నిర్మించాలని గెమ్మిలి అశోక్, కె.బాబు వినతి పత్రం సమర్పించారు. ముంచింగిపుట్టు మండలం జర్రెల పంచాయితీ దాసంపుట్టు గ్రామం నుండి జర్రెలగామం వరకు మిషన్ కనెక్ట్ పాడేరులో రోడ్డు మంజూరు చేశారని పనులు ప్రారంభించాలని సర్పంచ్ నాయకం భాగవతి కోరారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమశాఖ ఉపసంచాలకులు ఐ.కొండల రావు, గిరిజన సంక్షేమ శాఖ ఇఇడి విఆర్ ఎం.రాజు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.జమాల్ భాషా, పంచాయితీ రాజ్ పిఐయు ఇఇ కె.లావణ్య కుమార్, డిఎల్‌పి ఓపి ఎస్ కుమార్, జిల్లా ఉద్యానవన అధికారి రమేష్ కుమార్‌రావు, ఐసిడిఎస్ పిడి సూర్యలక్ష్మి, రహదారులు భవనాల శాఖ ఇఇ బాలసుందర బాబు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత హెూమియోపతి వైద్య శిబిరం నేడు

యలమంచిలి, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త

దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో హెూమియోపతి వైద్య శిబిరాన్ని ప్రతి శనివారం నిర్వహిస్తున్నట్లు కార్య నిర్వాహక అధికారి టి.సాంబశివరావు తెలిపారు. యలమంచిలి పట్టణంలో లోకల్ సత్రం ఆధ్వర్యంలో గుర్రప్పసత్రం నందు ఉచిత హెూమియో వైద్య శిబిరం నిర్వహిస్తున్నామని ఈ అవకాశాన్ని యలమంచిలి ప్రజలందరూ వినియోగించవలసిందిగా కోరుచున్నారు.

# స్పందన ఫిర్యాదుల పరిష్కారానికి అధికారులు దృష్టి పెట్టండి

### ఐటిడిఏ పిఓ రోణంకి గోపాల క్రిష్ణ

పాడేరు ఫిబ్రవరి 24 ప్రభాతవార్త

స్పందన ఫిర్యాదుల పరిష్కారానికి అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని ఐటిడిఏ పిఓ రోణంకి గోపాలక్రిష్ణ స్పష్టం చేశారు. శుక్రవారం ఐటిడిఏ సమావేశ మందిరంలో స్పందన ఫిర్యాదుల స్వీకరణ ఆనంతరం అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్పందన ఫిర్యాదుల పరిష్కారానికి ప్రత్యేకంగా విచారణాధికారిని నియమించాలని సూచించారు. ఫిర్యాదులు తమ శాఖకు సంబంధించినదా కాదా అనేది ముందుగా పరిశీలించాలన్నారు. పారపాటున తమశాఖకు సంబంధించి ఫిర్యాదు కాకపోతే సంబంధిత శాఖకు పంపించాలని చెప్పారు. స్వీకరించిన ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించి క్షేత్ర స్థాయిలో తనిఖీ చేసి వివరాలు నమోదు చేయాలన్నారు. విద్యకు రాష్ట్ర ప్రభుత్వం అత్యధికంగా నిధులు మంజూరు చేస్తోందన్నారు. వైద్యసేవలపై గిరిజన గ్రామాల్లో అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. ప్రధాన మంత్రి అది ఆదర్శయోజన పథకంలో గిరిజన గ్రామాల అభివృద్ధికి అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని చెప్పారు. పివిటిజిల జీవితాల్లో గణనీయమైన మార్పులు రావాలన్నారు. ప్రస్తుతం జరుగుతున్న రీసర్వేపై రెవెన్యూ అధికారులు ప్రత్యేక శ్రద్ద కనబరవాలని పేర్కొన్నారు. అటవీ హక్కుపత్రాలు పొందిన లబ్ధిదారుల వివరాలను గిరిభూమి పోర్టల్‌లో సక్రమంగా నమోదు చేయాలని ఆదేశించారు. జిల్లా కలెక్టర్ పర్యవేక్షణతో కొత్తగా ఏడు బస్సులు మంజూరు అయ్యాయని చెప్పారు. కొత్త ఏర్పడిందని ప్రజల ఆకాంక్షలు పెరిగాయని ప్రజల ఆకాంక్షల మేరకు సేవలు అందించాలని అన్నారు. జాయింట్ కలెక్టర్ జె.శివశ్రీనివాసు, సబ్ కలెక్టర్ వి.అభిషేక్ వివిధశాఖల అధికారులు పాల్గొన్నారు.

# గృహసారథులే గ్రామాభివృద్ధికి వారథులు

### చింతపల్లి మండల గ్రామ సచివాలయ కన్వీనర్లు, గృహసారథుల శిక్షణలో పాడేరు ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి

చింతపల్లి ఫిబ్రవరి24 ప్రభాతవార్త



గృహ సారథులు, సచివాలయ కన్వీనర్లే గ్రామ అభివృద్ధికి వారథులని పాడేరు శాసనసభ్యులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి అన్నారు. శుక్రవారం మండలంలోని లోతుగెడ్డ జంక్షన్ గ్రామంలో జరిగిన జగనన్న మానమ్మకము కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈసందర్భంగా ఎమ్ఎల్ఎ మాట్లాడుతూ గృహసారథులు వైఎస్ఆర్సిపి ప్రభుత్వం పనితీరును అవగాహన చేసుకుని జగనన్న మా నమ్మకం కార్యక్రమాన్ని ఇంటింటికి వెళ్లి నిర్వహించాలని ఆమె తెలిపారు. చింతపల్లి మండల గ్రామ సచి వాలయ కన్వీనర్లు, గృహసారథుల శిక్షణ తరగతులు కూడా కార్యక్రమంలో నిర్వహించారు. జగన్ రూపొందించిన సంక్షేమ పథకాలను ప్రజలకు అందించడంలో వాలంటీర్లు నూరుశాతం సఫలీకృత మయ్యారని అన్నారు. నిబద్ధతతో విధులు నిర్వహించాలని గృహ సారథులకు సూచించారు. సంక్షేమం అవసరమైన వారికి పథకాలను వివరించి అవసరమైన వారికి అందించే విధంగా ముందుకు సాగాల న్నారు. వైఎస్ఆర్సిపి ప్రభుత్వం కుల, మత, పార్టీలకు అతీతంగా సంక్షేమాన్ని అందిస్తుందని ఈ విష యాన్ని ప్రజలకు అర్థమయ్యేలా తెలియజేయాల్సిన బాధ్యత గృహ సారథులదేనిని ఆమె చెప్పారు. నిబ ద్ధత, క్రమశిక్షణతో విధులు నిర్వహించిన గృహ సారథులకు భవిష్యత్తులో ఉన్నత స్థాయిని కల్పించేం దుకు ప్రణాళికలు సిద్ధం చేశారని వెల్లడించారు. వైఎస్ఆర్సిపి ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలపై ప్రజలకు పూర్తి అవగాహన కల్పించే కల్పించేందుకు తమ వంతు బాధ్యత నిర్వహించాలని పేర్కొన్నారు. 2024 ఎన్నికల్లో 175కి 175 స్థానాల్లోనూ మన వైఎస్ఆర్సిపి విజయం సాధించేందుకు పక్కా ప్రణాళిక తో ముందుకు సాగుతున్నామని చెప్పారు. విధి నిర్వహణలో శ్రమించిన వారికి సముచిత స్థానం కల్పించేందుకు ముఖ్యమంత్రి చర్యలు చేపట్టారన్నారు. సంక్షేమ పథకాలకు అర్హులైన ప్రతి కుటుంబం మూడు లక్షల నుంచి ఏడు లక్షలు వరకు లబ్ధి పొందారున్నారు. ఎన్నికల మేనిఫెస్టోను తూ.చ. తప్పకుండా అమలు చేసిన వైఎస్ఆర్సిపికి ఎదురు నిలబడే ప్రతిపక్షాలు లేవన్నారు. విధి నిర్వహణలో ఎదుర్కొనే ఇబ్బందులను తమ దృష్టికి తీసుకొస్తే పరిష్కరిస్తామని చెప్పారు. గ్రామాల ప్రజలకు కోట్లాది రూపాయలు వెచ్చించి అవసరమైన మౌళిక సదుపాయాలు కల్పించామన్నారు. వైఎస్ఆర్సిపి నియోజకవర్గంలో ప్రతి కుటుంబం ఆదరిస్తుందని గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ప్రజల స్వయంగా చెప్పడం సంతోషకరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మెడికల్ కౌన్సిల్ నెంబరు డాక్టరు నరసింగరావు జడ్పిటిసి పోతురాజు బాలయ్య పడాల్, ఎంపీపీ కోరాబు అనూషదేవి, సాగిన వెంగళరావు, గోపి నాయక్ శారద, స్థానిక సర్పంచ్ సమిడి గోపాల్, మాజీ సర్పంచ్ బోయిన సత్యనారాయణ, స్థానిక ఎంపీటీసీ లోవరాజు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మోరి రవి, సర్పంచ్ ఫోరం అధ్యక్షులు పుష్పలత, ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు బొబ్బిలి లక్ష్మణ్, మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు షేక్ నాగుర్‌బాబు, మండల కన్వీ నర్ కురసా తిరుపతి, రైతు విభాగం జిల్లా అధ్యక్షులు పుష్పరాజ్, అరకు పార్లమెంటరీ ప్రధాన కార్య దర్శి జల్లి సుధాకర్, పాంగి గుణబాబు, సర్పంచులు లలిత, వంతల మహేశ్వరి, పండన్న, ఎంపీటీసీలు పద్మ, మీనా కుమారి, జయలక్ష్మి, రూతు మోహన్ రావు, సూరిబాబు, నాగమణి, వైస్ సర్పంచ్ జి.రవి, సీనియర్ నాయకులు రఘునాథ్, బెన్నిబాబు, బాబూరావు, కో-ఆప్షన్ సభ్యులు నాజర్ వల్లి, జీకే వీధి మండల కన్వీనర్ పోతురాజు, కృష్ణమూర్తి, బొజ్జన్న దొర, అంగదరావు, రామారావు, కిట్లంగి రాంబాబు, కన్వీనర్లు, గృహసారథులు తదితరులు పాల్గొన్నారు.

## సెల్ టవర్ నిర్మాణం పనులు వేగవంతం చేయండి : మాజీ సర్పంచ్

జి.మాడుగుల, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త



జి.మాడుగుల మండలంలో బోయితిలి పంచాయితీ కేంద్రంలో సెల్‌టవర్ నిర్మాణం జరగకపోవడం వల్ల తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని మాజీ సర్పంచ్ తమర్భ రాంబాబు మాజీ ఎంపీటీసీ బ్రహ్మలింగం తెలిపారు. శుక్రవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ పంచాయితీలో గల మారుమూల గ్రామాలకు సైతం జియో, ఎయిర్‌టెల్ సెల్‌టవర్ నిర్మాణం శరవేగంగా జరిగి పలుచోట్ల సిగ్నల్ కూడా ఇవ్వడం జరిగిందని కానీ పంచాయితీ కేంద్రంలో సెల్ టవరు నిర్మాణంలో జాప్యం జరగడంతో బొయితిలి పంచాయితీ కేంద్రంలో సచివాలయంలో ఆన్‌లైన్లో పలు దరఖాస్తులు చేసుకోవడానికి సచివాలయ సిబ్బంది సైతం పక్క గ్రామానికి వెళ్లాల్సి వస్తుందని బోయతిలి గ్రామా నికి మూడు కిలోమీటర్ల దూరంలో ఉన్న పులుసు మామిడి గ్రామంలో జియో సేవలు అందుబాటులోకి వచ్చాయని అందువలన ఆ గ్రామానికి వెళ్లి ఆన్‌లైన్లో దరఖాస్తులు చేసుకుని పరిస్థితి ఏర్పడుతుందని ఇప్పటికైనా సంబంధిత అధికారులు జోక్యం చేసుకొని పంచాయితీ కేంద్రంలో సెల్ టవర్ నిర్మాణ పనులు జరిగేటట్టు చూడాలని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పీశా చట్టం అధ్యక్షుడు లక్ష్మణరావు, వార్డు మెంబర్ గంగరాజు, రాము తదితరులు పాల్గొన్నారు.

## తొమ్మిది ఎకరాల జీడితోట సాగు భూమిపై కన్నేసిన గిరిజనేతరుడు

### వంత పాడుతున్న అధికారులు


పాడేరు,ఫిబ్రవరి 24,ప్రభాతవార్త



ఐదవ షెడ్యూల్డ్ ప్రాంతంలో 1/70 భూబదాలయింపు నిషేధ చట్టాన్ని, మిగతా గిరిజన చట్టాల్ని అమలు చేయాలంటూ గిరిజనుల భూములకు రక్షణ కల్పించండంటూ గిరిజన ప్రాంతంలో ఉద్యమాలు జరుగుతున్నా గిరిజనేతరుల ఆగడాలు రోజురోజుకి పెరుగుతున్నాయని ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య జిల్లా సహా కార్యదర్శి కూడా రాధాకృష్ణ ఆరోపించారు. ఈ సందర్భంగా రాధాకృష్ణ మాట్లాడుతూ కొయ్యూరు మండలం గింజర్తి గ్రామంలో రొంపల సత్యనారాయణ, రొంపల నారాయణ రావుకు తాత ముత్తాతల నుండి సాగులో ఉన్నటువంటి పట్టా నెంబర్ 116, 115. సర్వేనెంబర్ 25బి, 25-1 గల తొమ్మిది ఎకరాల భూమి 2005 సంవత్సరం వరకు సాగు చేస్తూనే ఉన్నారు. అదే గ్రామానికి వలస వచ్చిన రాయుడు నాగేశ్వరరావు గిరిజన మహిళను పెళ్లి చేసుకొని అదే గ్రామంలో నివాసముంటూ ఈ తొమ్మిది ఎకరాల గిరిజనుల జీడితోట సాగు భూమిపై కన్ను పడింది. భూమికి సంబంధించి అన్ని ఆధారాలున్నప్పటికీ, రొంపల సత్యనారాయణ, వారి కుటుంబ సభ్యులకు భయభ్రాంతుల గురి చేసి భూమిని లాగేసుకొని పెత్తనం చెలయిస్తున్నాడు. ఈ విషయంపై మూడు సంవత్సరాలుగా ఐటిడిఏ అధికారులు, స్థానిక కొయ్యూరు మండల తహశీల్దారు చుట్టూ తిరుగుతున్నా అధికారులు చోద్యం చూస్తున్నారు తప్ప గిరిజనుల భూమి గిరిజనులకు అప్పజెప్పడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ, గిరిజనేతరుడికి వత్తాసు పలుకుతున్నారని, తమ భూమి తమకు ఇప్పించాలని తన తండ్రి రొంపల సత్యనారాయణ అధికారులకు అనేకమార్లు ప్రాధేయపడిన పట్టించుకోలేదని, తన తండ్రి ఇప్పుడు తిరగలేని, మాట్లాడలేని పరిస్థితిలో ఉన్నాడని, తమ సాగుభూమి తమకు ఇప్పించాలని సత్యనారాయణ కుమార్తెలుగా మేం కూడా అధికారుల చుట్టూ తిరిగి తిరిగి అలసి పోతున్నామని, కనీస స్పందన లేదని మా భూమి మాకు ఇప్పించాలని ఆంధ్ర ప్రదేశ్ గిరిజన సమాఖ్య నాయకులను కుటుంబ సభ్యులు కలవగా ఈ విషయంపై అధికారులు తక్షణమే విచారణ చేపట్టి గిరిజనుడు భూమి గిరిజనుడు అప్పజెప్పాలని లేనిపక్షంలో బాధితులతో ఆందోళన చేయడానికి సిద్ధంగా ఉన్నామని ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య జిల్లా సహా కార్యదర్శి కూడా రాధాకృష్ణ అధికారులను డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బాధితులు రొంపల పూర్ణమ్మ, రొంపల తలుపులమ్మ తదితరులు పాల్గొన్నారు.

## డ్రైవర్ చాకచక్యంతో తప్పిన ముప్పు

నక్కపల్లి, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త



అనకాపల్లి నుంచి పాయకరావుపేట వస్తున్న ఆర్టీసీ బస్సును ధర్మవరం హైవే జంక్షన్ వద్ద ఆగి ఉండగా వెనుక నుంచి వస్తున్న లారీ ఢీకొన్న సంఘటనలో డ్రైవర్ ఎంతో చాకచక్యంతో వ్యవహరించారని ఎమ్మెల్యే బాబూరావు అభిప్రాయపడ్డారు. శుక్రవారం ధర్మవరంలో జరిగిన రోడ్డు ప్రమాదానికి సంబంధించి నక్కపల్లి ఆసుపత్రిలో ఎమ్మెల్యే బాబూరావు స్థానిక విలేకరులతో మాట్లాడారు. అనకాపల్లికి చెందిన డ్రైవర్ ఈ.రమణ బస్సు హైవే పక్కన ఉన్న కాలువలో బోల్తా పడకుండా ఎంతో సంయమనం పాటించి ప్రయాణీకుల ప్రాణాలు కాపాడాడని అభినందించారు. అతనికి అవార్డు ఇచ్చేలా మాట్లాడుతానన్నారు. అనంతరం ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను ఎమ్మెల్యే బాబూరావు పరామర్శించి వారికి ధైర్యం చెప్పారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్య సేవలు అందించడం, ఇతర ఏర్పాట్లుపై జిల్లా కలెక్టర్, ఎస్పీతో ఎమ్మెల్యే బాబూరావు మాట్లాడారు.



## డ్రైడే -ఫ్రైడే కార్యక్రమం

పిఎం పాలెం, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త

డా.పి.జగదీశ్వరరావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి, విశాఖపట్నం వారు దొండపర్తి ప్రాంతంలో డ్రైడే -ఫ్రైడే కార్యక్రమంలో భాగంగా ప్రజలకు నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలని, మంచినీటిపై మూతలు సరిగా ఉంచుకోవాలని అవగాహన కల్పించారు. డెంగ్యూ నివా రణ పద్దతులు, మలేరియా నిర్మూలన పట్ల స్థానికులకు అవగాహన కల్పించారు. ఇంటి పరిసర ప్రాం తాలను శుభ్రంగా ఉంచుకోవాలని ఓపెన్ డ్రైనేజి శుభ్రంగా ఉంచుకోవాలని, స్థానిక ప్రజలు, ఆరోగ్య సిబ్బంది ప్రతీ శుక్రవారం డ్రైడే- ఫ్రైడే పాటించాలని అవగాహన కలుగచేశారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి వారు దొండపర్తి పట్టణ ఆరోగ్య కేంద్రంను సందర్శించి అన్ని జాతీయ ఆరోగ్య కార్యక్రమాల మీద వైద్యాధికారులు, ఆరోగ్య సిబ్బందితో సమీక్ష చేసి పలు సూచనలు చేశారు. ఎన్‌సిడి, సిడి సర్వే, హెచ్‌డబ్ల్యూసీ, పోర్టల్ అప్లోడింగ్, డా.వైఎస్సార్ ఆరోగ్యశ్రీ మొదలైన అంశాలపై పలు సూచనలు చేశారు. డా.ఎస్.రమారెడ్డి, డిపిఎంఓ-ఎన్‌హెచ్‌ఎం స్థానిక వైద్యులు, మహిళా ఆరోగ్య కార్యకర్తలు, నాగభూషణం, ఎంపిహెచ్‌ఈఓ ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, శానిటేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులను నియమించి విద్యార్థులకు నాణ్యమైన విద్యనందించండి

### కలెక్టర్ సుమిత్ కుమార్‌కు సిపిఎం నేతల వినతి

వి.ఆర్.పురం, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త



మండలంలోని వివిధ పాఠశాలల్లో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టుల్లో ఉపాధ్యాయులను నియమించి, విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని, జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్‌ను సిపిఎం నాయకులు కోరారు. శుకృవారం చింతూరు పర్యటనకు వచ్చిన జిల్లా కలెక్టర్‌ను వి.ఆర్.పురం ఎంపిపి కారం లక్ష్మి, రేఖపల్లి సర్పంచ్ పూనెం సరోజిని, ములకనపల్లి సర్పంచ్ సవలం మారయ్యలు సిపిఎం నాయకుల బృందంతో కలిసి, వి.ఆర్.పురం మండలంలోని సమస్యలను వివరించారు. ఎంపియుపిఎస్ శ్రీరామగిరి, ఎంపియుపిఎస్ చింతరేవుపల్లి, ఎంపియుపిఎస్ పెద్దమట్టపల్లితో పాటుగా, వివిధ పాఠశాలల్లో మొత్తం 45 ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నాయని వారు కలెక్టర్ దృష్టికి తీసుకొని వెళ్లారు. శిధిలావస్థలోని భవనాలు ఎప్పుడు కూలిపోతాయోనని వారు ఆందోళన వ్యక్తం చేశారు. అట్టి భవనాల స్థానంలో కొత్త భవనాలను మంజూరు చేయాలని వారు కలెక్టర్‌కు విజ్ఞప్తి చేశారు. సిపిఎం నాయకులు వివరించిన సమశ్యల పట్ల కలెక్టర్ సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రంపచోడవరం జిల్లా కార్యదర్శి బొప్పిన కిరణ్, జిల్లా నాయకులు పూనెం సత్యనారాయణ, సిపిఎం మండల కార్యాదర్శి సోయం చిన్నబాబు, ఆ పార్టీ మండల నాయకులు వడ్లాది రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపమాక ఉత్సవ ఏర్పాట్లపై సిఐ ఆరాలి



నక్కపల్లి, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త

వచ్చే నెల రెండో తేదీ నుంచి ప్రారంభం కానున్న ఉపమాక వేంకటేశ్వరస్వామి వార్షిక కళ్యాణోత్సవాలకు సంబంధించి ఆలయ అధికారులు చేపడుతున్న ఏర్పాట్లను శుక్రవారం సీఐ వి.నారాయణ రావు, ఎస్ఐ శిరీష పరిశీలించారు. ఆలయ సిబ్బందితో మాట్లాడారు. కొండపైకి వెళ్లే మెట్ల మార్గంలో రెయిలింగ్ మధ్య అక్కడక్కడా వున్న గ్యాపులున్నాయని గుర్తించారు. కొండపై వరకూ భక్తుల తొక్కిసలాట లేకుండా రెయిలింగ్ ఏర్పాటు చేయాలన్నారు. ఆలయంలో స్వామివారిని దర్శించుకునేటప్పుడు ప్రధాన రాజగోపురం పరిసరాల నుంచి పటిష్టమైన క్యూలైన్లు నిర్మించాలన్నారు. 3న స్వామివారి కళ్యాణోత్సవం జరుగుతుందని ఈ దృష్ట్యా నక్కపల్లి నుంచి ఉపమాక వరకూ వున్న రహదారిపై ఈవ్‌టీజింగ్, ఇతర సంఘటనలు జరగకుండా బందోబస్తు ఏర్పాటు చేయాలని ఎస్ఐ శిరీషకు సూచించారు. స్వామివారి పుష్కరిణిలో భక్తులు లోపలకి వెళ్లకుండా ఎటువంటి చర్యలు చేపడుతున్నారో తెలుసుకున్నారు. ఉత్సవాలకు ముందే పుష్కరిణిని అభివృద్ధి చేస్తే బాగుండేదన్నారు. ఆలయ ప్రాంగణంలో దుకాణాలేవీ లేకుండా చూడాలని ఆలయ సిబ్బందికి సూచించారు. ఇందులో సిబ్బంది రమణ, రాజు పాల్గొన్నారు.

## పెరిగిన ట్రాఫిక్‌ను నియంత్రించండి.. స్పందనలో ఎస్పీకి ఫిర్యాదు

నక్కపల్లి, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త



నక్కపల్లి ఆర్‌టిసి కాంప్లెక్స్, ఉపమాక సెంటర్ల వద్ద ప్రతిరోజు ట్రాఫిక్ ఎక్కువగా ఉంటుందని, రోడ్లు దాటాలంటే భయపడుతున్నారని తక్షణమే ప్రత్యేక సిబ్బంది ఏర్పాటు చేసి నియంత్రించాలని కోరుతూ జిల్లా ఎస్పీకి స్పందనలో కోరారు. జనసేన నాయకులు అల్లాడ రమణబాబు, ఆర్టిఏ మండల అధ్యక్షులు పోలినాటి వీరబాబులో కలసి విన్నవించుకున్నారు. ఈ మేరకు సంయుక్తంగా మాట్లాడుతూ ఈ రెండు ప్రధాన సెంటర్స్ వద్ద సాయంత్రం 4 గంటలు నుంచి విపరీతంగా ట్రాఫిక్ పెరిగిన కారణంగా రోడ్ దాటాలి అంటే ప్రయాణీకులు భయపడుతున్నారన్నారు. ఈ సెంటర్స్ కానిస్టేబుల్‌ను ఏర్పాటు చెయ్యవలసిందిగా ఎస్పీని కోరమని వారు తెలిపారు. ఇదిలా ఉండగా నక్కపల్లి కాలేజీ జంక్షన్ వద్ద బైక్‌పై పిల్లలు చాలా రాష్ డ్రైవ్ చెయ్యడం జరుగుతుందని దీన్ని నియంత్రించాలని ఆ ఫిర్యాదుల పేర్కొన్నామని చెప్పారు. నక్కపల్లి జాతీయ రహదారిపై ఎన్‌హెచ్-5 వారు పని చేసేటప్పుడు రెండు వైపులా ఒక్క రోడ్ మొత్తం బ్లాక్ చెయ్యడం జరుగుతుంది. దాని మీద కూడా చర్యలు తీసుకోవాలని కోరారు. తక్షణమే అనకాపల్లి జిల్లా ఎస్పీ స్పందించిన న్యాయం చేయాలని విన్నవించుకున్నారు.

## ప్రతీ రైతు ఈ కేవైసీ నమోదు చేసుకోవాలి



ఎస్.రాయవరం, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త

ఈ పంట వేసిన ప్రతి రైతు తప్పనిసరిగా ఈ నెల 28వ తేదీ లోగా ఈ కేవైసీ నమోదు చేసుకోవాలని యలమంచిలి సబ్‌డివిజన్ సహాయ సంచాలకులు రవిప్రకాష్ తెలిపారు. మండలంలోని లింగరాజుపాలెం గ్రామంలో పర్యటించిన ఆయన రైతు భరోసా కేంద్రం సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. సిబ్బంది క్షేత్రస్థాయిలో ప్రతి రైతుకు ఈ కేవైసీ నమోదు గురించి వివరించాలని, రైతులకు సిబ్బంది అందుబాటులో ఉండి తమ విధులు అందజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారిణి సౌజన్య, రైతు భరోసా కేంద్రం సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## కుంభ రవిబాబుకు గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీగా ఎంపిక చేయడం హర్షణీయం

### మార్కెట్ కమిటీ డైరెక్టర్ కిరసాని రామదాసు

ముంచంగిపుట్టు ఫిబ్రవరి 24 ప్రభాతవార్త

కుంభ రవిబాబుకు గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీగా ఎంపిక చేయడం హర్షణీయమని కిరసాని రామదాసు అన్నారు. శుక్రవారం ముంచంగిపుట్టు వచ్చిన ఆయన స్థానిక వైసిపి కార్యకర్తలతో సమావేశమై వారందరికీ స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ కుంభ రవిబాబుకు ఎమ్మెల్సీగా ఎంపిక చేయడం మంచి పరిణామం అని రవిబాబు పార్టీ కోసం ఎంతో శ్రమించారని మన్యంలో పార్టీ అభివృద్ధికి ఎంతగానో కృషి చేశారని ఆయన ఎప్పుడూ ఉన్నత పదవుల కోసం ఆశించకుండా పార్టీ బలోపేతానికి అహర్నిశలా కృషి చేశారని ఆయన కృషిని గుర్తించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆయనకు సముచిత స్థానం కల్పించారని అన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి బడుగు బలహీన వర్గాల కృషికి అహర్నిశల తపించే వ్యక్తి అని పార్టీ అభివృద్ధికి కృషి చేసే ప్రతి కార్యకర్తకు నాయకులకు వైసీపీ పార్టీలో ఎప్పుడు గుర్తింపు ఉంటుందని అందుకు నిదర్శనమే మన్యంలో వైసిపి పార్టీ బలోపేతానికి కృషిచేసిన కార్యకర్త స్థాయి నాయకులకు సముచిత స్థానం కల్పిస్తూ ఉన్నత పదవులను అందించిన ఘనత వైఎస్ జగన్మోహన్ రెడ్డికే చెల్లుతుందని ఆయన అన్నారు. అంతేకాకుండా వైసిపి ప్రభుత్వం హయంలో బడుగు బలహీన వర్గాలను గుర్తించి వారికి పలు సంక్షేమ పథకాలు అందిస్తూ వారి గుండెల్లో చిరస్థాయిగా జగన్మోహన్ రెడ్డి నిలిచిపోయారని ఆయన అన్నారు. 2024 ఎన్నికల్లో మరల ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డిని చూడాలని ప్రజలంతా కోరుకుంటున్నారని ఆయన అన్నారు. రానున్న ఎన్నికల్లో వైసిపి ప్రభుత్వం విజయటంకా మోగించేలా కార్యకర్తలు నిరంతర కృషి చేయాలని అది మనందరి బాధ్యత అని అందుకు ప్రజలు కూడా సహకరించి జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిగా చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు మండల వైసీపీ నాయకులు సోనియా తిరుపతిరావు, వెంగడ నాని బాబు, సన్యాసిరావు, పండా జగన్నాథంతో పాటు పలువురు వైసిపి కార్యకర్తలు పాల్గొన్నారు.



# ప్రజల ప్రాణ రక్షణే ముఖ్యం : ఎస్పీ



**పార్వతీపురం, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త :**
ప్రజల ప్రాణ రక్షణ ముఖ్యమని, రహదారి భద్రతా నియమ, నిబంధనలను అతిక్రమిస్తే ఉపేక్షించేది లేదని జిల్లా సూపరింటెంట్ ఆఫ్ పోలీస్ వి.విద్యాసాగర్ నాయుడు అన్నారు. శుక్రవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో రవాణాశాఖ, పోలీస్ శాఖ సంయుక్తంగా నిర్వహించిన ఆటో డ్రైవర్ల అవగాహన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆటో డ్రైవర్లు వాహనం లో పరిమితికి మించి ప్రయాణికులను తీసుకువెళ్లడం నేరమన్నారు. రెప్పపాటు అజాగ్రత్త నిండు ప్రాణాలను బలి తీసుకుంటున్నదని, ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్థానం చేర్చే బాధ్యత డ్రైవర్లదే అని అన్నారు. ప్రయాణికులతో పాటు కుటుంబ సభ్యుల జీవితం మీపై ఆధారపడి ఉందని గుర్తుంచుకోవాన్నారు. డ్రైవింగ్ లో నిష్ణాతులైనప్పటికీ ఆటోలో ముందు, వెనుక అధిక లోడ్ వేసి ప్రమాదాలకు గురవుతున్నారు అన్నారు. రహదారి భద్రత నియమ, నిబంధనలు అతిక్రమించిన వారిపై చాలానాలు విధించడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు. లైసెన్స్ లు తప్పనిసరిగా కలిగి ఉండాలని, లేని వారికి డ్రైవింగ్ మెగా మేళాలు నిర్వహిస్తామన్నారు. ప్రభుత్వం అందించే బీమా పథకాలపై అవగాహన కల్పించి ఇన్సూరెన్స్ వర్తించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. ప్రమాదాల నివారణకు ప్రత్యేకడ్రైవ్ నిర్వహిస్తామని తెలిపారు. ప్రజలకు అసౌకర్యం కలగకుండా ఆటలు నిలిపే స్థలాలను కేటాయిస్తామని అన్నారు. ఆటో డ్రైవర్లకు అకారణంగా ఇబ్బందులకు గురి చేస్తే తన దృష్టికి తీసుకురావచ్చునన్నారు. అదనపు పోలీస్ సూపరిండెంట్ డా. ఓ.దిలీప్ కిరణ్ మాట్లాడుతూ పట్టణ ప్రాంతాల్లోని అవసరమైన చోట్ల సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి కమాండ్ కంట్రోల్ వ్యవస్థ ద్వారా ప్రత్యేక నిఘా నిర్వహిస్తామని అన్నారు . జిల్లా రవాణాశాఖ అధికారి సి. మల్లికార్జున రెడ్డి మాట్లాడుతూ డ్రైవర్లు నిబంధనలకు లోబడి ప్రయాణికులను అనుమతించాలని, అతిక్రమించే వారిపై తనిఖీలు నిర్వహించి చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. డ్రైవర్లు యూనిఫాంను ధరించి బాధ్యతను ప్రతిక్షణం గుర్తించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్వతీపురం, పాలకొండ డీఎస్పీలు సీనియర్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు, సర్కిల్ ఇన్స్పెక్టర్లు, సబ్ ఇన్స్పెక్టర్లు, డ్రైవర్ల యూనియన్ నాయకులు, ఆటోడ్రైవర్లు, తదితరులు పాల్గొన్నారు.

# ఎఫ్‌పిఓను సందర్శించిన జాయింట్ కలెక్టర్



**బాడంగి, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త :**
రైతుల జట్టు ఎఫ్‌పిఓను జిల్లా జాయింట్ కలెక్టర్ మయూర అశోక్ సందర్శించారు. స్థానిక ఎత్తికాను సమీపన గల దీక్ష మహిళ వెల్ఫేర్ సొసైటీ నిర్వహిస్తున్న రైతుల జట్టు కార్యాలయంను శుక్రవారం జాయింట్ కలెక్టర్ మయూరి అశోక్ సందర్శించడం జరిగింది. ఎఫ్‌పిఓ క్షేత్రస్థాయిలో రైతుల జట్టు అక్షయ చేస్తున్న కార్యక్రమాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. రైతులు పండించినటువంటి పంటలకు గిట్టుబాటు ధరలు ఉండే విధంగా ఎఫ్ పిఓ లు కృషి చేయాలని ఆయన సూచించారు. ఆయనకు రైతుల వివరాలను స్థానిక దీక్ష మహిళా వెల్ఫేర్ సొసైటీ సీఈఓ శాంతి తెలియజేశారు. నాబార్డ్ డిడిఎం టి.నాగార్జున జెసికు ఎఫ్ఈఓల వివరాలను నాబార్డ్ సేవలను వివరించారు. రైతుల జట్టు అక్షయ ఎఫ్ పిఓలు రైతులకు పలు శాఖల ద్వారా సేవలను అందించడమే కాకుండా వారికి అనుకూలమైన సాంకేతిక సలహాలు ఏ సమయాల్లో తక్కువ పెట్టుబడితో పంటలను పండించి ఎక్కువ ధరకు అమ్ముకునే విధంగా ఎఫ్ఈఓ కృషి చేయాలని జాయింట్ కలెక్టర్ మయూరి అశోక్ పలు సూచనలు సలహాలను ఇస్తూ రైతులు ఎక్కువగా రాగులను పండించాలని వాటికి సరైన గిట్టుబాటు ధర ఇచ్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని ఆయన తెలిపారు. నాబార్డ్ డిడియం నాగార్జున మాట్లాడుతూ రైతులకు పండించి నటువంటి పంటలకు గిట్టుబాటు ధరలు ఉండే విధంగా చూసుకోవాలి ఎఫ్ఈఓలకు సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మార్వో, ఎంపీడీవో పలువురు అధికారులు దీక్ష మహిళా వెల్ఫేర్ సొసైటీ సిబ్బంది ధరణి ఎఫ్‌పిఓ సిబ్బంది, అక్షయ రైతుల జట్టు డైరెక్టర్లు రైతులు పాల్గొన్నారు. ఎఫ్‌పిఓ సందర్శన అనంతరం జెసి సంతృప్తి వ్యక్తం చేశారు.

# త్రిమూర్తుల ఆలయంలో ధ్వజస్తంభం ప్రతిష్టాపన

**– వేలాది సంఖ్యలో పాల్గొన్న భక్తులు – మూడు వేల మందికి అన్న సమారాధన**



**పాచిపెంట, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త :**
మండల కేంద్రమైన పాచిపెంట గ్రామంలో వెలసిన శ్రీ త్రిమూర్తులస్వామి ఆలయం వద్ద శుక్రవారం ఉదయం ధ్వజ స్తంభాన్ని ప్రతిష్టాపన చేయడం జరిగింది. ఈ ధ్వజస్తంభం ప్రతిష్ట కార్యక్రమాన్ని ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ పిన్నింటి ప్రసాద్‌బాబు ఆధ్వర్యంలో ప్రత్యేకమైన పూజలు నిర్వహించి మేళతాళాలతో స్వామివారిని ఆహ్వానించడం జరిగిందని తెలిపారు. ధ్వజస్తంభం ప్రతిష్టాపన కార్యక్రమంలో వేలాది సంఖ్యలో భక్తులు పాల్గొనడం జరిగింది. స్వామివారికి ప్రత్యేకమైన భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. అనంతరం శ్రీ త్రిమూర్తులస్వామి ఆలయం ఆవరణలో భారీ స్థాయిలో మూడువేల మంది భక్తులకు అన్న ప్రసాదాలు పంపిణీ చేశారు. అనంతరం అన్న సమారాధన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీశ్రీశ్రీ లక్ష్మీ గణపతి విగ్రహప్రతిష్ట









**శృంగవరపుకోట, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త :**
ఎస్.కోట దేవిబొమ్మ జంక్షన్ వద్ద ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు సతీమణి సుధారాజులు స్వయంగా నూతనంగా ఏర్పాటు చేసిన ఆలయంలో శ్రీశ్రీశ్రీ లక్ష్మీ గణపతి సహిత వల్లీదేవసేన సమేత సుబ్రహ్మణ్యస్వామి, రమాసత్యనారాయణ స్వామి వారి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం శుక్రవారం అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈవిగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో భాగంగా గురువారం నుంచి శుక్రవారం వరకు మూడు రోజులు పాటు పలు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. శుక్రవారం ఉదయం నిత్య అర్చన, విగ్రహయంత్రపూజ అనంతరం విగ్రహ ప్రతిష్ట, పూర్ణకళశ ప్రతిష్ట, గోపూజ, గోదర్శనం, దిష్టికుంభం, విగ్రహ కల వాహనం, పూర్ణహుతి, విగ్రహదర్శనం శ్రీ సత్యనారాయణ వ్రతం తదితర కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఆలయం వద్ద భారీ అన్నసమరాధన కార్యక్రమం నిర్వహించారు. అలాగే మూడు రోజులు పాటు జరిగిన పూజా కార్యక్రమాల్లో కళ్యాణకర్తలుగా ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు సతీమణి సుధారాజులు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో విశాఖ ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ, ఎమ్మెల్యే కడుబండి శ్రీనువాసరావు, ఎస్.కోట నియోజకవర్గ వైసీపీపార్టీ ఎన్నికల పరిశీలకులు, మాజీ ఎమ్మెల్యే తైనాల విజయ కుమార్, రాష్ట్ర వైసీపీపార్టీ కార్యదర్శి రొంగలి జగన్నాథంలు పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎస్.కోట మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ సోమేశ్వరరావు, జడ్పీటీసీ వెంకటలక్ష్మి, ఎస్.కోట సర్పంచ్ సంతోషికుమారి, పలువురు సర్పంచ్‌లు, డాక్టర్ సత్యశేఖర్, స్టోన్ క్రషర్ అధినేత వెంకటరావు, ఎంపీటీసీలు, మాజీ ఎంపీపీలు, వార్డు మెంబర్లు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర బడ్జెట్‌తో కార్మిక వర్గానికి అన్యాయం

**సాలూరు, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త :**
దేశంలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్ లో రైతు లకు, కార్మిక వర్గాలకు తీరని అన్యాయం జరిగేటట్టు కేటాయింపులు చేశారని సిపిఎం పార్టీ కమిటీ సభ్యులు ఎన్.వై.నాయుడు స్పష్టం చేశారు. శుక్రవారం ఉదయం ఆయన ఆధ్వర్యంలో పట్టణ తహశీల్దార్ కార్యాలయం ఎదురుగా కార్మికులు దర్నా చేసి నిరసన చేపట్టారు. అనంతరం నాయుడు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ సామాన్యులకు న్యాయం కంటే అన్యాయం చేసిందని గతం కంటే కోతలు విధించిందన్నారు. అలాగే 67 ఏళ్లలో 14 మంది ప్రధానులు చేసిన అప్పులు 53 లక్షల కోట్లయితే మోడీ ప్రభుత్వం ఏడేళ్ల పాలనలో 97 లక్షల కోట్లు అప్పు చేయడం ప్రజలను మోసం చేసిందన్నారు.. సిపిఎం పట్టణ కమిటీ సభ్యులు వెంకట్రావు, రవి, రాముడు పాల్గొన్నారు.

# వనం గుడిలో పైడిమారమ్మ విగ్రహ ప్రతిష్ఠ



**కురుపాం, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త :**
కురుపాం ప్రజల ఇలవేల్పు అయిన పైడిమారమ్మ విగ్రహ ప్రతిష్టను వనం గుడిలో శుక్రవారం ఘనంగా ప్రతిష్ట చేశారు. కురుపాంకు చెందిన కళింగ వైశ్య కార్పొ రేషన్ రాష్ట్ర డైరెక్టర్ కొత్తకోట వెంకట సురేష్ కుమార్ దంపతులంతా తానే తన సొంత నిధులతో నూతనంగా వనంగుడి, శ్రీ పైడిమారమ్మ తల్లి విగ్రహాన్ని నూతనంగా నిర్మాణం చేయంచి రెండు రోజులు పూజలు చేసి ప్రతిష్ట చేశారు. కురుపాం మేజర్ పంచాయతీకి చెందిన తొమ్మిది గ్రామాల ప్రజలకు పైడిమారమ్మ తల్లి చల్లగా చూడాలని గుడి, విగ్రహాన్ని నూతనంగా నిర్మించినట్లు సురేష్ కుమార్ అన్నారు. అనంతరం అన్నసంతర్పణ కార్యక్రమం పెద్ద ఎత్తున నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కురుపాం మండల కళింగవైశ్య సంఘము అధ్యక్షుడు కొత్తకోట రవేంద్రకుమార్ దంపతులు, గ్రామ పెద్దలు, పంచాయతీ ప్రజలు, కురుపాం చుట్టు ప్రక్కల గుమ్మలక్మిపురం, జియ్యమ్మవలస, కోమరాడ గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఓటర్స్ పరిశీలకులు పకడ్బందీగా పని చేయాలి



**గజపతినగరం, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త :**
ఎమ్మెల్సీ ఓటర్స్ పరిశీలకులు పకడ్బందీగా పని చేయాలని విజయనగరం ఎం.పి బెల్లాన చంద్రశేఖర్ అన్నారు. శుక్రవారం గజపతినగరంలోని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్సీ ఓటర్స్ పరిశీలకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ అభ్యర్థులు విజయమే లక్ష్యంగా పని చేయాలన్నారు. ఎమ్మెల్యే బొత్స అప్పలనర్సయ్య మాట్లాడుతూ కష్టించి పనిచేసే వారికి పార్టీ ఎప్పుడూ గుర్తింపు ఇస్తుందన్నారు. ప్రతి ఒక్కరూ కష్టపడి పని చేయాలన్నారు. సమావేశంలో ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ పెన్ను మత్స సురేష్‌బాబు, ఎఎంసి చైర్మన్ వేమలి ముత్యాలనాయుడు, ఎంపీపీలు బెల్లాన జ్ఞానదీపిక, గేదెల సింహాద్రప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

# తెలుగుదేశం పార్టీలో భారీ చేరికలు



**రాజాం, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త :**
మాజీ మంత్రి తెలుగుదేశం పార్టీ రాజాం నియోజకవర్గం ఇన్‌ఛార్జి కోండ్రు మురళీమోహన్ అధ్యక్షతన రాజాం పట్టణ తెలగావీధికి చెందిన వైసిపి పార్టీకి చెందిన నాయకుడు నంది సూర్య ప్రకాష్, బాలిశెట్టి వెంకట్రావు ఆధ్వర్యంలో 250 మంది కుటుంబ సభ్యులను తెలుగుదేశం పార్టీ కండువాలు వేసి ఆహ్వానించడం జరిగింది. అధికార పార్టీ వైఎస్ఆర్ నాలుగేళ్ల గడిచిన కనీసం రాజాం పట్టణం అభివృద్ధికి నోచుకోవడం లేదని వైసిపి నిరంకుశ పాలన వైకిరికి నిరసనగా తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నామని యువకులు, మహిళలు చెప్పారు. అనంతరం మురళీమోహన్ మాట్లాడుతూ రాష్ట్రంలో గతంలో ఎన్నడూ లేని విధంగా నిత్యావసర సరుకులు ధరలు పెరుగుదల, ఇసుక అక్రమ రవాణా, జై బ్రాండ్ కల్తీ మద్యం, అమ్మకాలు పూర్తిగా మహిళలకు రక్షణ కరువైందని ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసిపి ప్రభుత్వ పరిపాలనపై ప్రశ్నించే వారిపై కేసులు, దాడులు చేయిస్తున్నారని ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. నాలుగేళ్ల పాలనలో రాష్ట్రం కుంటుపడిందని 10 లక్షలు కోట్లు పైగా రాష్ట్రం అప్పుల్లో కూరుకుపోయిందని విలేకరుల సమావేశంలో చెప్పారు. నిరుద్యోగ యువత యువకులకు ప్రతి ఏడాది జనవరిలో జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని చెప్పి నేడు మాట తప్పి మడం తిప్పారన్నారు. రాబోయే రోజుల్లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చి తీరుతుందని కోండ్రు ఆశాభావం వ్యక్తం చేశారు. రాష్ట్రం పురోగతి జరగాలంటే వైసీపీ ప్రభుత్వాన్ని గద్దె దింపి, తెలుగుదేశం పార్టీ అధికారంలో రావాలని పార్టీ నాయకులకు దిశా,నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీకాకుళం జిల్లా ప్రధాన కార్యదర్శి పి. ఎం. జి బాబు, రాజాం టౌన్ తెదేపా కన్వీనర్ ఎస్. రమేష్ కుమార్, గురవాన నారాయణరావు, పట్టణ తెదేపా ఎస్సీ సెల్ అధ్యక్షుడు అంపోలు శ్రీను, నాగార్జున, కార్యకర్తలు, అభిమానులు, మహిళలు, యువకులు, పాల్గొన్నారు.

# విద్యార్థి దశలోనే అభివృద్ధికి బాటలు వేసుకోవాలి

**– ఎమ్మెల్యే జోగారావు**



**పార్వతీపురం రూరల్, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త :**
పార్వతీపురం నియోజకవర్గం కేంద్రంలో గల పిఎస్ఎం వాసవీ జూనియర్ కళాశాల రెండవ ఏడాది విద్యార్థుల వీడ్కోలు సమావేశానికి కళాశాల యాజమాన్యం ఆహ్వానం మేరకు ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే అలజంగి జోగారావు, మాజీ ఎమ్మెల్యే శోభా హైమావతి పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులను ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈనాటి వీడ్కోలు కార్యక్రమంలో పాల్గొన్న మీ విద్యార్థులంతా కూడా ఈ దశలోనే ఒక గొప్ప జీవిత ఆశయం ఏర్పరుచుకుని దానిని సాధించేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేసి తీరితే మీరు తప్పక అనుకున్న లక్ష్యాన్ని సాధించడం ద్వారా ఉన్నత జీవితం పొందగలుగతారని తెలిపారు. మీరు ఏర్పరుచుకున్న జీవిత లక్ష్యం ముందు ఏ ఒక్క సమస్య కూడా పెద్దది కాదని వాటన్నింటినీ ఎదుర్కొంటూ మీరు అనుకున్న లక్ష్యం సాధించే వరకు విశ్రమించకుండా శ్రమిస్తే తప్పక జీవితంలో ఉన్నతంగా నిలిచి ఎంతో మందికి ఆదర్శంగా నిలవడమే కాకుండా మీ తల్లిదండ్రులు ఆశయాలను నెరవేర్చి వారికి సమాజంలో గౌరవ ప్రతిష్టలను కలుగచేసినవారీగా మిగులుతారని తెలుపుతూ వారిలో స్ఫూర్తిని నింపడం జరిగింది. మరో ముఖ్య అతిథులుగా పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే శోభా హైమావతి మాట్లాడుతూ విద్యార్థి దశలో ఉన్న మీరంతా ఉన్నత లక్ష్యాలను ఏర్పరుచుకుని వాటిని సాధించేందుకు కృషి చేయాలని సూచించారు తన జీవితమే ఒక గొప్ప ఉదాహరణ అని తాను వెనుకబడిన ప్రాంతంలో పుట్టి చిన్నతనంలోనే పెళ్లి అయినప్పటికీ తాని తప్పక చదివి ఉన్నతి స్థితికి చేరుకోవాలనే లక్ష్యం ఏర్పరుచుకుని పీజీ వరకు చదివి అనుకోకుండా రాజకీయ రంగంలోకి వచ్చి రెండు పర్యాయాలు ఎమ్మెల్యేగా ప్రజలకు సేవలు అందించడం జరిగిందని కాబట్టి మీరు కూడా జీవితంలో లక్ష్యం ఏర్పరుచుకుని దానిని సాధించేందుకు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధినేత మణికుమార్, వైసీపీ నాయకులు బాచీ, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మిమ్స్‌లో ముగిసిన శిక్షణా కార్యక్రమం



**నెల్లిమర్ల, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త :**
మిమ్స్ మెడికల్ కళాశాలలో అనస్థీ షియా విభాగం ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు జరిగిన బేసిక్ లైఫ్ సపోర్ట్ శిక్షణా కార్యక్రమం శుక్రవారం ముగిసింది. ఈ శిక్షణా కార్యక్రమానికి 150 మంది జూని యర్ వైద్యులు హాజరై తర్ఫీదు పొందారు. ఈ కార్యక్రమాన్ని డీన్ డాక్టర్ లక్ష్మీకుమార్, ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ వెంకటేశ్వరరావు, అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ వేణుగోపాల్, మెడికల్ డైరెక్టర్ డాక్టర్ రఘురామ్ పర్యవేక్షించారు. డాక్టర్ చైతన్య పర్యవేక్షణలో శిక్షణ పొందిన విద్యార్థులందరికీ ఇండియన్ రిసస్కిటేషన్ కౌన్సిల్ ఫెడరేషన్ ధృవపత్రాలను అందజేశారు. నైపుణ్య బోధకులుగా వ్యవహరించిన అనస్థీషియా విభాగం ఫ్యాకల్టీని విభాగాధిపతి డాక్టర్ డివిజి శంకరరావు అభినందించారు.

# భూసర్వేను రైతన్నలు సద్వినియోగం చేసుకోవాలి



**గుర్ల, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త :**
జగనన్న భూ సర్వేను రైతన్నలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా పార్టీ ప్రధాని కార్యదర్శి కె.వి సూర్యనారాయణరాజు పిలుపు నిచ్చారు. ఈ మేరకు శుక్రవారం కెల్ల గ్రామంలో భూములు రీ సర్వే కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా పులిరాజు మట్లాడుతూ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన భూ సర్వేను రైతుల సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రైతులకు భూసమస్యలు లేకుండా చేయడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఏవైనా సమస్యలు ఉంటే స్థానిక పెద్దలతో సంప్రదింపులు జరుపుకుని పరిష్కరించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్, ఎంపీటీసీ సభ్యులు, గ్రామ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, సచివాలయం సిబ్బంది, మండల సర్వే శివ, రెవెన్యూ సిబ్బంది రైతులు తదితరులు పాల్గొన్నారు.

పార్వతీపురం మన్యం విజయనగరం
వార్త
25 Glorious years
శనివారం, 25 ఫిబ్రవరి 2023

# మత సామరస్యతలో.. ఖాదర్ బాబా దర్గా ముందంజ



**విజయనగరం, ఫిబ్రవరి 24 (ప్రభాత వార్త) :**
రాష్ట్రంలోని అన్ని దర్గా, దర్బార్‌లు కన్నా మత సామరస్యతను కాపాడుతూ సామాజిక, ఆధ్యాత్మిక సేవల్లో ఖాదర్ బాబా దర్గా, దర్బార్ ముందంజలో ఉందని ఏపీ వక్ఫ్ బోర్డు చైర్మన్ ఖాదర్ భాషా ప్రశంసిం చారు. విజయనగరం బాబామెట్ట ఖాదర్ బాబా దర్గా, దర్బార్ షరీఫ్‌ను ఆయన సందర్శించారు. ఖాదర్ బాబా దర్గా దర్బార్ షరీఫ్ ముతవల్లి(ధర్మకర్త) డాక్టర్ ఎండీ ఖలీలుల్లా షరీఫ్ షా తాజ్ ఖాదరీ ఆయనకి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా చైర్మన్ ఖాదర్ భాషా, ఖాదర్ బాబా దర్గాలో జరుగుతున్న సేవలను తెలుసుకుని సంతోషం వ్యక్తం చేశారు. అన్ని దానాలు కన్నా అన్న దానం గొప్పదని, 365 రోజులు ఖాదర్ బాబా దర్గా దర్బార్ షరీఫ్‌లో నిత్యన్నదానం జరగడం గొప్ప విశేషమని ప్రశంసించారు. దర్గాకు అనుబంధంగా ఉన్న ఏటికే వృద్ధాశ్రమం, టెర్రాకోట్‌ను సందర్శించిన ముతవల్లి ఖలీలుల్లా సేవలు ఆకట్టుకున్నాయన్నారు.

**వక్ఫ్ ఆస్తులను పరిరక్షించుకుంటాం:**

రాష్ట్రంలోని వక్ఫ్ భూములు, ఆస్తులను పరిరక్షించుకుంటామని రాష్ట్ర వక్ఫ్ బోర్డ్ చైర్మన్ ఖాదర్ భాష తెలిపారు. విజయనగరం ఖాదర్ బాబా దర్బార్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వక్ఫ్ బోర్డు చైర్మన్ ఖాదర్ భాషా మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 64 వేల ఎకరాల భూమి వక్ఫ్ బోర్డుకు ఉందని వెల్లడించారు. సుమారు 28 వేల ఎకరాల వక్ఫ్ భూములు ఏళ్ల తరబడి ఆక్రమణలో ఉన్నాయన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఆక్రమణలో ఉన్న వక్ఫ్ భూములను కాపాడుకుంటామని స్పష్టం చేశారు. టిడిపి ప్రభుత్వం హయాంలో నిబంధలనకు విరుద్ధంగా వక్ఫ్ భూములు లీజుకు ఇచ్చారని వివరించారు. ముస్లింల దర్గాలలోని మౌజాం, ఇమామ్‌లకు వేతనాలు పెంచిన చరిత్ర సీఎం జగన్మోహరెడ్డిదన్నారు. ఇచ్చిన మాట ప్రకారం హజ్ యాత్రికులకు తమ ప్రభుత్వం ఆర్థిక సాయం చేస్తోందన్నారు. వక్ఫ్ ఆస్తులను కాపాడి, ఆ నిధులను పేద ముస్లింల సంక్షేమంకి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు వక్ఫ్ బోర్డు డైరెక్టర్స్ సబ్నామ్ ఆఫ్రోజ్, వైసీపీ స్టేట్ మైనార్టీ జనరల్ సెక్రటరీ ఐహెచ్ ఫరూకీ, జీవీఎంసీ కార్పొరేటర్ (మద్రి పాలెం) బర్కత్ అలీ, విజయవాడ వక్ఫ్ బోర్డ్ సిబ్బంది దర్గాను సందర్శించారు. హజరత్ ఖాదర్ బాబా దర్గా దర్బార్ షరీఫ్ ధర్మకర్త డాక్టర్ ఖలీలుల్లా షరీఫ్ షా తాజ్ ఖాదరీ, హజరత్ దేంఖషా వలీ బాబా దర్గా ధర్మకర్త షేక్ బహదూర్, జామియా మసీదు అధ్యక్షుడు షేక్ రహీం, సిద్ధిఖ్ బాయ్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌కి పూర్వ వైభవం సిద్ధిస్తుంది : జమ్ము



**గరివిడి, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త :**
కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం సిద్ధిస్తుందని కాంగ్రెస్‌పార్టీ రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు జమ్ము ఆదినారాయణ అన్నారు. కేంద్రం, రాష్ట్రంలోనూ కాంగ్రెస్ పార్టీ విజయఢంకా మోగిస్తుందని ఆయన పేర్కొన్నారు. రాయపూర్‌లో జరిగే ప్లీనరీలో పాల్గొన్న ఆయన స్థానిక విలేకర్లతో మాట్లాడారు. గత ఎన్నికల్లో 52 పార్లమెంటు స్థానాలు సాధించిన కాంగ్రెస్ 2024 ఎన్నికల్లో ప్రభుత్వం ఏర్పాటుకి అవసరమైనన్ని పార్లమెంటు స్థానాలు సాధిస్తుందన్న ధీమాను ఆయన వ్యక్తం చేశారు. ప్రధానంగా సీ ఓటరు సర్వేలో 191 స్థానాలు వస్తాయని పేర్కొన్నట్లు ఆయన తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌కి కాంగ్రెస్ పార్టీతోనే ప్రత్యేక హోదా, రాష్ట్ర అభివృద్ధి సాధ్యమవుతుందని ఆయన పేర్కొన్నారు. రాష్ట్రంలో వైకాపా పరిస్థితి రోజురోజుకి దిగజారుతోందన్నారు. ఐప్యాక్ సర్వేలో ప్రస్తుత వైకాపా మంత్రుల్లో 20 మంది, మాజీ మంత్రుల్లో 11 మంది ఓడి పోతారని తేలిందని జమ్ము పేర్కొన్నారు. 2024 ఎన్నికల్లో కేంద్రం రాష్ట్రంలో కాంగ్రెస్ అధికార పగ్గాలు పడతాయని ఆదినారాయణ జోష్యం చెప్పారు.

# ఘనంగా గ్రామదేవత విగ్రహ్ ప్రతిష్ట



**రామభద్రపురం, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త :**
మండలంలోని మిర్తివలస గ్రామ దేవత కోటవారి ఇంటి దేవత మహో త్సవం శుక్రవారం ఉదయం 7.55 గంటలకు ప్రతిష్ట కార్యక్రమం జరిగింది. అనంతరం భోజన కార్యక్రమం గ్రామ పూజారి కోట రాంబాబు మిర్తివలస గ్రామ పెద్దలు ఆధ్వర్యంలో ఘనంగా ప్రతిష్ట కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్, జడ్పీటీసీ అప్పికొండ సరస్వతి, కోట ఆదినారాయణ, ఎం.రాంబాబు, పాచిపెంట తిరుపతి, పల్లేడ జగన్నాథంనాయుడు, కోట వెంకట రమణ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్యకు సత్కారం



**గజపతినగరం, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త :**
ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్యకు ఎమ్మెల్సీ పెనుమత్స సురేష్‌బాబు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్సీ సురేష్‌బాబు ఎమ్మెల్యే అప్పల నరసయ్యను కలిసి కృతజ్ఞతా పూర్వకంగా సత్కరించారు. తనకు రెండో పర్యాయం ఎమ్మెల్సీ పదవి దక్కేటట్లు చేయడంలో అప్పలనరసయ్య క్రియాశీలక పాత్ర పోషించారని ఆయన ఈ సందర్భంగా తెలిపారు.

# ఈనాడు దినపత్రిక ప్రతులు దగ్ధం



**గజపతినగరం, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త :**
ప్రముఖ దినపత్రిక ఈనాడు ప్రతుల ను ఎంపీ బెల్లాన చంద్రశేఖర్ ఎమ్మెల్యే బొత్స అప్పల నరసయ్య, ఎమ్మెల్సీ పెనుమత్స సురేష్‌బాబు ఆధ్వర్యంలో వైకాపా నాయకులు ,కార్యకర్తలు దగ్ధం చేశారు. శుక్రవారం స్థానిక వైకాపా పార్టీ కార్యాలయం ఆవరణంలో ఈ కార్యక్రమం చేపట్టారు. ఈనాడు దినపత్రిక తప్పుడు కథనాలు ప్రచురిస్తూ ప్రజలను పక్కదోవ పట్టిస్తుందని ఎంపీ బెల్లాన, ఎమ్మెల్యే బొత్స అప్పల నరసయ్య, ఎమ్మెల్సీ సురేష్ బాబు ఈ సందర్భంగా అన్నారు. తెదేపా నేత పట్టాభి పై దాడి విషయంలో ఈనాడు తప్పుడు వార్తలు ప్రచురించడం, ఆ తర్వాత తప్పేందని ఒప్పుకోవడం పత్రికా విలువలను దిగజార్చడమేనన్నారు. ఈనాడు పత్రిక ప్రతులను కాల్చివేస్తూ, ఆపత్రికకు వ్యతిరేకంగా నాయకులు, కార్యకర్తలు నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీలు జ్ఞాన దీపిక ,సింహాద్రి అప్పల నాయుడు, పీరు బండి హైమావతి, చల్లా చల్లమనాయుడు, జడ్పిటిసిలు గార తౌడు, రాపాక సూర్యప్రకాష్, రౌతు రాజేశ్వరి, వద్రి నరసింహమూర్తి ,ఏఎంసి చైర్మన్ వేమల ముత్యాల నాయుడు, పేరు బండి జైహింద్ కుమార్, నారాయణమూర్తి రాజు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## యల్లారమ్మ జాతరకు ముమ్మరంగా ఏర్పాట్లు



**జామి, ఫిబ్రవరి 24 (ప్రభాత వార్త) :** ఆది, సోమ, మంగళవారాల్లో జరగబోయే యల్లారమ్మ జాతరకు ముమ్మర ఏర్పాట్లు చేస్తున్నట్లు దేవాదాయ శాఖ అధికారి ప్రసాద్ రావు తెలిపారు. శుక్రవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ఉత్తరాంధ్రలో ప్రసిద్ధి గాంచిన యల్లారమ్మ జాతరకు ఈ ఏడాది సందర్శకుల తాకిడి పెరుగుతుందని, అందుకు తగ్గట్టు ఏర్పాట్లు చేస్తున్నట్లు వెల్లడించారు. పండుగ నిర్వహనకు సంబంధించిన ఖర్చంతా దేవాదాయ శాఖ నుంచి పెడుతున్నామన్నారు. బారికేడ్లు మొదలుకొని టెంట్లు, చలివేంద్రాలు, ప్రసాదాల ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఈ ఏడాది ఉచిత క్యూలైన్లు ఏర్పాటు చేశామన్నారు. పటిష్ట పోలీసు బందోబస్తు, ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేస్తున్నామన్నారు. జాతరకు వచ్చేభక్తులకు అసౌకర్యం జరగకుండా ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు.

## నేడు గ్రామీణ పోలీస్ స్టేషన్‌లో వాహనాలు వేలం



**– రూరల్ ఎస్ఐ ప్రయోగమూర్తి**

**సాలూరు, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త :** జిల్లా స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో ఆడిసనల్ సూపరింటెండెంట్ అఫ్ పోలీస్ ఆర్.సుధాకర్ ఆదేశాల మేరకు సాలూరు గ్రామీణ పోలీస్‌స్టేషన్‌లో పలు సారా కేసుల్లో పట్టుబడిన వాహనాలు వేలం నిర్వహిస్తున్నామని రూరల్ ఎస్ఐ ప్రయోగమూర్తి స్థానిక విలేకరులకు తెలిపారు. శుక్రవారం ఉదయం ఆయన తెలియజేసిన వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామీణ ప్రాంతాలలో పలు నాటుసారా కేసులలో సీజ్ చేసిన వాహనాలు గ్రామీణ పోలీస్ స్టేషన్ ఆవరణలలో వేలం జరుగుతుందన్నారు.అందులో నాలుగు చక్రాల వాహనం1, ఆటోలు, బైకులు 19 వేలం వేయడం వేస్తున్నామని ఆసక్తి గలవారు 10 గంటల సమయానికి స్టేషన్ వద్దకు రావాలని తెలియజేశారు.

## ధాన్యం కొనుగోలుపై సర్వసభ్య సమావేశంలో చర్చ




**వంగర, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త :** మండలంలో ధాన్యాన్ని రైతులు వద్ద నుండి కొనుగోలు సక్రమంగా జరగ లేదని, దీంతో రైతులు ఇబ్బందులు ఎదుర్కొన్నారని మండల ఉపాధ్యక్షుడు కిమిడి ఉమామహేశ్వరరావు, మరిశర్ల గంగారావులు, ఏవో ప్రభాకర్‌పై దుయ్యబట్టారు. శుక్రవారం ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిపీ సురేష్‌ముఖర్జీ అధ్యక్షన జరిగిన సమావేశంలో వీరు ఏవోపై మండిపడ్డారు. దీనికి ఏవో ప్రభాకర్ సమాధానమిస్తూ షెడ్యూల్ ఇచ్చిన వరకే మా పని అని వివరించారు. మరో వారంలో 400 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలుకు అనుమతి వస్తుందని ఆయన సమావేశంలో వెల్లడించారు. ఈ సమావేశంలో డాక్టర్ సిహెచ్ జ్యోతి మాట్లాడుతూ మండలంలో గల ప్రతీ గ్రామ సచివాలయం పరిధిలో గల ఎంఎల్‌హెచ్‌పిలు, ఏఎన్ఎంలు అందుబాటులో ఉంటారని, వారి సేవలను వినియోగించు కోవాలని, అక్కడ అవసరమైన మందులు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు తదితర వాటిని అందుబాటులో ఉంచామని, వీటిని వినియోగించుకోవాలని కోరారు. ఏపిఎం సంగన్నాయుడు సమావేశంలో మాట్లాడుతూ 87073 మందికి కూలి పని కల్పించాల్సి వున్నప్పటికీ,7582 మందికి పని కల్పించామన్నారు. పదోతరగతి పాసైన విద్యార్థినులకు కుట్టుశిక్షణలో, మండలంలో ఎం. సీతారాంపురంలో కుట్టుశిక్షణను ఇస్తున్నామని, దీనిని సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలియజేశారు. ఐసిడిఎస్ పీవో పూర్ణిమా మాట్లాడుతూ, మండలంలో నాలుగు బాల్యవివాహాలు వాటిని నిరోధించాలని సూచించారు. మండలంలో 40 గ్రామాల్లో గల రైతులకు గత ఆర్థిక సంవత్సరంలో 7.7 కోట్లరూపాయలు రుణాలు అందజేశామని డీసీసీబీ జనరల్ మేనేజర్ ఎస్.రమేష్ సమావేశంలో తెలియజేశారు. అయితే ఇందులో ఇంతవరకూ కేవలం 10 లక్షల రూపాయలు మాత్రమే వసూలు అయ్యిందని పేర్కొన్నారు. రానున్న మార్చి 31 లోపల రుణాలను చెల్లిస్తే, మళ్ళీ అదే రైతులు రుణాలు మంజూరు చేస్తామని ఆయన వివరించారు. మండలంలో గల 29 గ్రామపంచాయతీ పరిధిలో గల 38 గ్రామాల్లో రానున్నరోజుల్లో మంచినీటి కొరత లేకుండా చూడాలని ఎంపిపీ సురేష్ ముఖర్జీ సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీచేశారు. గ్రామపంచాయతీలో నిధులు కొరత తదితర సమస్యలు ఉంటే వెంటనే తన దృష్టికి తేవాలని ఆర్ డబ్ల్యూఎస్ ఏఇ సూర్యనారాయణను ఆయన కోరారు. అలాగే చేస్తానని ఆయన సభకు తెలియజేశారు. ఈ సమావేశంలో ఎంపిపీ సురేష్ ముఖర్జీ, జడ్పీటీసీ,ఎంపిటీసీ కరణం సుదర్శనరావు, మండల ఉపాధ్యక్షుడు కిమిడి ఉమామహేశ్వర రావు, రామినాయుడు, వివిధ గ్రామాల ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, ఎంపీడీఓ వి.శ్రీనివాసరావు, తహాశీల్దార్ ఐజాక్, డాక్టర్ సి.హెచ్.జ్యోతి, వివిద శాఖలకు సంబంధించిన ఇంజనీర్లు పాల్గొన్నారు.

## 'జగనాసుర రక్త చరిత్ర' పుస్తకం విడుదల



**గజపతినగరం, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త :** తెలుగుదేశం పార్టీ రూపొందించిన జగనాసుర రక్త చరిత్ర పుస్తకాన్ని మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గం టిడిపి ఇన్ ఛార్జి డాక్టర్ కె.అప్పలనాయుడు విడు దల చేశారు. మండల పార్టీ అధ్యక్షులు అట్టాడ లక్ష్మునాయుడు ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయంలో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో ఈ పుస్తకాన్ని విడుదల చేశారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్ మోహన్ రెడ్డి అక్రమాలు, అన్యాయాలు, రక్తచరిత్ర ప్రజలకు తెలియాలని ఈ పుస్తకాన్ని తమ పార్టీ రూపొందించి మార్కెట్లోకి విడుదల చేసింది అన్నారు. జగన్మోహన్ రెడ్డి లాంటి వ్యక్తి రాజకీయాల్లో ఉంటే చాలా ప్రమాదం అన్నారు. నియోజకవర్గంలో ఎమ్మెల్యే బొత్స అప్పల నర్సయ్య భూ బాగోతం హాట్ టాపిక్ గా మారిందన్నారు. తన లేఅవుట్‌కు రహదారి కోసం ఓ వ్యక్తి స్థలాన్ని కబ్జా చేయడం అన్యాయమన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు లంక బంగారు నాయుడు, వైకుంఠం ప్రదీప్ కుమార్, వేమలి చైతన్య బాబు, కోడి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## తోటపల్లి కాలువ లైనింగ్ పనులు తక్షణమే పూర్తి చేయండి



**వీరఘట్టం, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త :** తోటపల్లి పాత ఎడమ మరియు కుడి కాలువ లైనింగ్ పనులను తక్షణమే పూర్తి చేయాలని ఉత్తరాంధ్ర చీఫ్ ఇంజనీర్ ఎస్.సుగుణాకరరావు అధికారులను ఆదేశంచారు. శుక్రవారం జరుగుతున్న పనులను ఆయన స్వయంగా పరిశీలించిన సందర్భంగా మాట్లాడారు. రాబోయే ఖరీఫ్ సీజన్‌లోపు మొత్తం లైనింగ్‌పనులను త్వరగా పూర్తి చేయమని ఆదేశించారు. ఎడమ మరియు కుడి ప్రధాన కాలువ హెడ్ దగ్గర ప్రొటెక్షన్ వాల్స్‌ను తక్షణమే నిర్మించాలని ఆదేశించారు. బుడ్డిడి దగ్గర సైఫాన్ డ్రాయింగ్ మరియు డిజైన్‌ను తక్షణమే పంపించాలని సూచించారు. బ్రిడ్జిలను మరియు సూపర్ పాసేజులను త్వరగా నిర్మించాలని అన్నారు. ఎడమ, కుడి ప్రధాన కాలువల షట్టర్‌లను తక్షణమే రిపేర్ చేయవల్సిందిగా ఆదేశించారు. తోటపల్లి, బుడ్డిడి, ఎం.రాజపురం, కత్తులకవిటి, హుస్సేన్‌పురం దగ్గర జరుగుతున్న లైనింగ్ పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పర్యవేక్షక ఇంజనీర్ పి.సుధాకర్, ఉపకార్య నిర్వాహక ఇంజనీర్లు బి.శంకరరావు, డి.వి.రమణ, కాంట్రాక్టర్లు మోహన్‌బాబు, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థి గెలుపే లక్ష్యం



**– ఎమ్మెల్యే అలజంగి**

**పార్వతీపురం,ఫిబ్రవరి 24 ప్రభాతవార్త :** ఉత్తరాంధ్ర పట్టబద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలో వైసీపీ అభ్యర్థి గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పనిచేయాలని ఎమ్మెల్యే అలజంగి జోగారావు అన్నారు. మార్చి 13న జరగబోయే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సమాయత్తం కార్యక్రమం వైసీపీ శ్రేణులు శుక్రవారం స్థానిక ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో ఎమ్మెల్యే అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పార్టీ పరిశీలకురాలు శోభా హైమవతి పాల్గొన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆదేశానుసారం పార్టీ నిర్ణయించిన అభ్యర్థి సీతంరాజు సుధాకర్ ను అత్యధిక మెజార్టీ గెలిపించుకోవాల్సిన బాధ్యత మనపై ఉందని అన్నారు. అలాగే పార్టీ ఆదేశానుసారం ఇప్పటికే నియోజకవర్గ పరిధిలో గల తొమ్మిది పోలింగ్ స్టేషన్లో ఒక్కో పోలీస్ స్టేషన్ పది మంది పాయింట్ ఆఫ్ కాంటాక్ట్ కోసం సభ్యులను నియమించడం జరిగిందని మొత్తం 90 మంది అభ్యర్థులను నియమించడం జరిగిందని అన్నారు. ఈ అభ్యర్థులంతా కూడా వారి పరిధిలో గల ప్రతి గ్రామ, వార్డులో ఉన్న ప్రజాప్రతినిధులను, నాయకులను సమన్వయం చేసుకుని ప్రతీ ఓటర్‌ను ప్రత్యేకంగా కలిసి వారి మద్దతు కోరాలని సూచించారు. ఈ గెలుపు పార్టీకి ప్రతిష్టాత్మకమని, ఈ గెలుపు ద్వారా ఉత్తరాంధ్ర ప్రాంత అభివృద్ధికి మరియు పరిపాలన రాజధాని ఆశయానికి ప్రామాణికంగా భావించాలన్నారు. మన యాస భాషను వక్రీకరించి చిన్నచూపు చూసే వారందరికీ కూడా ఈ గెలుపు ఒక గుణపాఠంగా చూపాలని ద్వారా మన ప్రాంతాన్ని మరింత అభివృద్ధి చేసుకోవడంలో మన ఎమ్మెల్సీ అభ్యర్థి గెలుపు ఎంతో కీలకంగా కానుందని కేడర్కు ఎమ్మెల్యే దిశ నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పరిశీలకులు సోబా హైమావతి మాట్లాడుతూ మన అభ్యర్థి సౌమ్యులు, మంచి వ్యక్తి సీతంరాజు సుధాకర్ పేరుకి ఎదురుగా 1 అంకెతో మొదటి ప్రాధాన్యత ఓటు వేసి ఆయన విజయంలో మనమందరం భాగస్వాములం కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ సలహాల చైర్మన్ మున్సిపల్ చైర్‌పర్సన్, వైస్ చైర్మన్లు ఐజగుణేశ్వరరావు, మూడు మండలాల జడ్పీటీసీ సభ్యులు ఎంపీపీ, వైస్ ఎంపీపీలు సదా జగన్నాధరావు, పూడి శంకరరావు, ఎఎంసి ఛైర్‌ర్సన్, వైస్ చైర్మన్ వి.శంకరరావు, మండల, పట్టణ పార్టీ అధ్యక్షులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆధునిక వైద్యసేవలే మాలక్ష్యం- ఎన్‌ఆర్ క్వీన్స్



**బొబ్బిలి (ప్రభాత వార్త)** : ప్రజలకు వైద్యసేవలు అందుబాటులో ఉంచాలని జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు అన్నారు. బొబ్బిలి ఆర్టీసీ కాంప్లెక్స్ సమీపంలో క్వీన్స్ ఎన్ఆర్ఐ ఆస్పత్రిని శుక్రవారం మజ్జి శ్రీనివాసరావు, ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పలనాయుడు, మున్సిపల్ చైర్మన్ సావు మురళీ కృష్ణ ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ కార్పొరేట్ స్థాయి ఆసుపత్రిని బొబ్బిలిలో ప్రారంభించడం వల్ల ఈ ప్రాంత ప్రజలకు ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. ఎమ్మెల్యే శంబంగి, మున్సిపల్ చైర్మన్ సావు మురళికృష్ణ మాట్లాడుతూ ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని కోరారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు బొబ్బిలిలో ఆసుపత్రిలల్ ఏర్పాటు చేసినట్లు ఆసుపత్రి చైర్మన్ సిహెచ్ విజయలక్ష్మి అన్నారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

### కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ తీర్మానంపై

## తహాశీల్దార్ కార్యాలయం వద్ద సీపీఎం ర్యాలీ




**పాచిపెంట, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త :** కేంద్ర ప్రభుత్వం బిజెపి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ రైతాంగానికి కార్మికులకు బడ్జెట్ తీర్మానంపై వ్యతిరేకంగా పాచిపెంట మండల కేంద్రంలో సీపీఎం ర్యాలీ నిర్వహించి తహశీల్దార్ కార్యాలయం వద్ద నిరసన వ్యక్తం చేశారు. అనంతరం మండల రెవెన్యూ సీనియర్ అసిస్టెంట్ ఉదయ్‌కుమార్ రెవిన్యూ ఇన్స్పెక్టర్ పి.రామచంద్రరావుకి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీపీఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కోరాడ ఈశ్వరరావు సీపీఎం నాయకులు మంచాల శ్రీనివాసరావు సూకూరు అప్పలస్వామి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యుడు సుర్రు రామారావు, సిఐటియు నాయకులు చింత పోలిరాజులు మాట్లాడుతూ కార్పొరేట్ సంస్థలు అంబానీ ఆదానీ లాంటి వ్యక్తులకు ప్రయోజనాలు తప్ప ఈ బడ్జెట్ ఎవరికి ఉపయోగం లేదని ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం కార్మికులకి రైతాంగానికి మేలు చేసే విధానాలు తీసుకురావాలని వారు డిమాండ్ చేశారు. ఈ బడ్జెట్‌కి వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా పోరాటాలు చేసినప్పటికీ ప్రభుత్వంలో చలనం లేదని, జాతీయ ఉద్యమ స్ఫూర్తితో పోరాడి సాధించినటువంటి చట్టాల్ని హక్కుల్ని కార్మిక చట్టాల్ని తుంగలో తొక్కే విధానాలను చేయడం దుర్మార్గమని అన్నారు. ఇప్పటికైనా ఉపాధి హామీని నిర్వీర్యం చేసే కుట్ర ఈ బడ్జెట్‌లో ఉందని, 30 వేల కోట్లు ఉపాధి హామీకి, ఉపయోగం లేదని, రైతాంగానికి కేటాయింపులు లేవని తెలిపారు. గిరిజన ప్రాంత అభివృద్ధి కోసం 1000 కోట్లు కేటాయింపులు చేయాలని కోరారు. ప్రత్యేక హోదా విభజన హామీ అమలు ప్రత్యేక శ్రద్ధ వహించాలని వారు డిమాండ్ చేశారు.

## ఘనంగా ముగిసిన షిరిడీసాయి ఆలయ ప్రతిష్ట



**రేగిడి, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త :** మండల కొమిరి గ్రామంలో గత మూడు రోజులుగా కొనసాగిన శ్రీవిద్యా గణపతి జ్ఞాన సరస్వతి సహిత షిరిడీ సాయి ఆలయ ప్రతిష్ట శుక్రవారంతో ఘనంగా ముగిసింది. ఈ మేరకు ఖండ్యాం గ్రామానికి చెందిన శ్రీవిద్యో పాసకులు, సహస్ర చండీ మహాయజ్ఞ బిరుదాంకితులు బ్రహ్మశ్రీ అంపోలు రుద్రకోటేశ్వరశర్మ, రామశర్మ, గ్రామ పురోహితులు నరసింహ మూర్తి శర్మ, సత్యప్రకాష్ శర్మలు స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ శ్రీవిద్య గణపతి జ్ఞాన సరస్వతి సహిత షిరిడీసాయి ఆలయ ప్రతిష్ట బుధవారంతో ప్రారంభించి శుక్రవారం విశేష హోమ పూర్ణాహుతితో కార్యక్రమం ముగిసిందని తెలిపారు. స్థలదాత బోత్స రమేష్ విగ్రహ దాత కర్రి దాలి నాయుడు, షిరిడీసాయి ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ ఆలయ ప్రతిష్ట మహోత్సవంలో భాగంగా యువతను ప్రోత్సహించేందుకు వాలీబాల్ పోటీలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. భరతనాట్యం, పలు సాంస్కృతిక కార్యక్రమాలు, కోలాటం, తదితర కార్య క్రమాలు చేపట్టడం జరిగిందని తెలిపారు. ప్రతిష్ట అనంతరం రుద్రకోటేశ్వర శర్మకు గ్రామ పురో హితులకు, రుత్వికులుకు దుశ్శాలువలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలలు స్వీకరించారు. కార్యక్రమంలో షిరిడీసాయి ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు, గ్రామ పెద్దలు, భక్తులు, రుద్రకోటేశ్వరశర్మశిష్య బృందం 15 మంది రుత్వికులు పాల్గొన్నారు.

## వైసీపీ కార్యకర్త రవిని పరామర్శించిన జనా ప్రసాద్



**నెల్లిమర్ల, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త :** నగర పంచాయితీ పరిధిలోని 14వ వార్డు గాంధీనగర్ కాలనీకి చెందిన వైసిపి క్రియాశీలక కార్యకర్త వరదా రవిని రాష్ట్ర విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ జనా ప్రసాద్ శుక్రవారం పరామర్శ చేశారు. రవి గత కొద్ది రోజులుగా తీవ్ర అనారోగ్య సమస్యతో బాధపడుతున్నాడు. ఈ విషయం తెలుసుకున్న ప్రసాద్ ఆయన ఇంటికి వెళ్లి ఆయన ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. అనారోగ్యం నుంచి వేగంగా కోలుకోవాలని, వైద్యుల సూచనలు పాటించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో జనా ప్రసాద్‌తో పాటు వైసిపి నాయకుడు కాళ్ల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## తప్పుడు వార్తలను తిప్పి కొట్టండి



**విజయనగరం, ఫిబ్రవరి 24 (ప్రభాత వార్త) :** ఈనాడు పత్రిక తన విశ్వస నీయతను ఏనాడో కోల్పోయిందని రాష్ట్ర శాసనసభ ఉపసభాపతి కోలగట్ల వీరభద్ర స్వామి అన్నారు. శుక్రవారం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ విజయ నగరం నియోజకవర్గం ఆధ్వర్యంలో ఫూల్ బాగ్ జంక్షన్ వద్ద పార్టీ నాయకులు, కార్యకర్తలు, పార్టీ ప్రజా ప్రతినిధులు ఈనాడు దినపత్రికలను దగ్ధం చేశారు. కుల పిచ్చి రాతలు, పచ్చరాతల రామోజీ డౌన్ డౌన్, ఈనాడును బహిష్కరించండి, తప్పుడు వార్తలను తిప్పి కొట్టండి అని పార్టీ నాయకులు, కార్యకర్తల నినాదాలతో ఆ ప్రాంతం మారుమ్రోగింది. ఈనాడు దినపత్రికల దగ్ధం అనంతరం డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి మీడియాతో మాట్లాడుతూ తన ఉనికిని కాపాడుకునేందుకు, గత 44 నెలలుగా ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి విప్లవాత్మక సంస్కరణలతో ప్రజా రంజక పాలన చేస్తూ ఉంటే, ప్రజలలో చర్చ జరగకుండా అడ్డుకుందేందుకు ఎప్పటికప్పుడు ఈనాడు కుట్రలు చేస్తోందన్నారు. పత్రికా రంగంలో ఈనాడుకు ఒకానొక సమయంలో సముచితమైన విలువ ఉండేదని, పత్రికా అధినేత రామోజీరావు ప్రవర్తన, పనితీరు, పేపర్లో వస్తున్న అవాస్తవ వార్తలను ప్రజలు విసిగించుకునే పరిస్థితి రావడంతో రామోజీరావుతో పాటు ఈనాడు పత్రికకు కూడా ప్రజలలో విలువ తగ్గిపోయిందన్నారు. ఈనాడు చదువుతున్న పాఠకుల సంఖ్య తగ్గుతున్న నేపథ్యంలో, ఏదో విధంగా పాఠకుల సంఖ్య పెంచుకోవాలని, తప్పుడు రాతలు రాస్తూ, బ్యానర్ హెడ్డింగులు పెడుతూ ప్రభుత్వాన్ని అప్రతిష్టపాలు చేసే విధంగా కుట్రలు చేస్తున్నారన్నారు. రామోజీరావు ఒక నేర పరిశోధనా సంస్థ అయినట్టుగా, రానున్న రోజులలో పోలీస్, సిబిఐ, న్యాయవ్యవస్థలు ఏమైతే నిర్ణయాలు తీసుకుంటాయో, ఈయనకు ముందుగానే తెలిసినట్టు తన పత్రికలో తప్పుడు రాతలు రాయడాన్ని యావత్తు ఆంధ్రప్రదేశ్ ప్రజానీకంతో పాటు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కూడా వ్యతిరేకిస్తోందన్నారు. తప్పుడు వ్రాతలకు నిరసనగా ఈనాడు పత్రిక, రాతలు రాసే అర్హతను కూడా కోల్పోయిందని, పేపర్ను బహిష్కరించండి అంటూ పార్టీ ఇచ్చిన పిలుపు మేరకు నేడు నిరసన తెలియజేయడం జరిగిందన్నారు. గతంలో పత్రిక రంగంలో పేపర్లు తక్కువగా ఉన్న రోజుల్లో ఈనాడు ఏవైనా రాస్తే అది వాస్తవం అనుకుండేవారిని, నేడు అనేక పత్రికలు, సాటిలైట్ ఛానల్స్, సోషల్ మీడియా వచ్చిందన్నారు. ప్రజలు వాస్తవాలు తీసుకునే పరిస్థితి కూడా నెలకొందన్నారు. ఇటువంటి తప్పుడు రాతలు ఎవరు ఆమోదించరని తెలిసిన, ప్రజలలో చైతన్యం తెచ్చేందుకు ఈ నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో నగర మేయర్ వెంపటాపు విజయలక్ష్మి, నగర పార్టీ, మండల పార్టీ అధ్యక్షులు ఆశ పు వేణు, నడిపేన శ్రీనివాసరావు, పార్టీ జేఏఎస్ కన్వీనర్లు సంఘం రెడ్డి బంగారు నాయుడు, ముద్దాడ మధు, విజయనగరం జడ్పిటిసి సబ్యులు కేల్ల శ్రీనివాసరావు, మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు మామిడి అప్పలనాయుడు, జొన్నవలస పిఏసిఎస్ అధ్యక్షులు కెల్ల త్రినాథ్, జోనల్ ఇన్‌ఛార్జులు ముచ్చు శ్రీనివాసరావు, అల్లు చాణక్య, గుజ్జల నారాయణరావు, బొద్దాన అప్పారావు, బోడసింగి ఈశ్వరరావు, బాల బ్రహ్మరెడ్డి, ఎవర్న కుమారస్వామి, కార్పొరేటర్లు మారోజు శ్రీనివాసరావు, బండారు ఆనంద్, వజ్రపు సత్య గౌరీ, పార్టీ నాయకులు ఇస్సరపు రామకృష్ణ, బుంగ భానుమూర్తితో పాటు పెద్ద సంఖ్యలో పార్టీ నాయకులు, యువజన విభాగం నాయకులు పాల్గొన్నారు.

## అదానీ అవినీతి బాగోతంపై దర్యాప్తు చేయాలి




**విజయనగరం టౌన్, ఫిబ్రవరి 24 (ప్రభాత వార్త) :** అదానీ బాగోతంపై కేంద్రం దర్యాప్తు చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు రెడ్డి శంకరరావు డిమాండ్ చేశారు. కేంద్ర బడ్జెట్‌కు వ్యతిరేకంగా కలెక్టరేట్ వద్ద సిపిఎం ఆధ్వర్యాన ధర్నా చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశాన్ని కుదిపేసిన హిడెన్ బర్గ్ రిపోర్టు ప్రకారం లక్షల కోట్ల రూపాయలు అదానీకి మోడీ, బిజెపి ప్రభుత్వం అప్పనంగా కట్ట బెట్టిందని, నేడు అదానీ షేర్లు పడిపోయిన ఫలితంగా ఎల్ఐసి, స్టేట్ బ్యాంక్, ఇతర ఆర్థిక సంస్థల్లో ప్రజా ధనానికి నష్ట మొచ్చిందని తెలిపారు. అదానీని అరెస్టు చేసి ప్రజాధనాన్ని వసూలు చేయాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు జగన్మోహన్, బి.రమణ, ఆనంద్, పుణ్యవతి, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి సురేష్, త్రినాథ్, తదితరులు పాల్గొన్నారు.

## నేడు గృహ సారధులు, సచివాలయ కన్వీనర్లకు శిక్షణ

**వంగర ఫిబ్రవరి 24 (ప్రభాత వార్త) :** 'మా నమ్మకం నువ్వే జగన్ అన్న' సచివాలయ కన్వీనర్లు, గ్రామ గృహసారధులు శిక్షణ కార్యక్రమం శనివారం మధ్యాహ్నం 3 గంటలకు జరగనున్నట్లు ఎంపిపీ సురేష్ ముఖర్జీ తెలియజేశారు. రాజాం అసెంబ్లీ నియోజకవర్గం, వంగర మండలం మద్దువలస ఉరితోటలో జరపతల పెట్టారన్నారు. ఈ కార్యక్రమానికి జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను) విజయనగరం పార్లమెంట్ సభ్యులు బెల్లాన చంద్రశేఖర్ (పెదబాబు) రాజాం ఎమ్మెల్యే కంబాల జోగులు, ఎమ్మెల్సీ పాలవలస విక్రాంత్ ఎంపీపీ సురేష్ ముఖర్జీ, జెడ్పీటీసీ ప్రతినిధి కరణం సుదర్శనరావు, మండల ముఖ్య నాయకులు పాల్గొనున్నారన్నారు.

## బ్యాంకు లింకేజీతో మహిళలు ఆర్థికాభివృద్ధి



**కురుపాం, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త :** బ్యాంకు లింకేజీతో మహిళలు ఆర్థికంగా అభివృద్ధి పొందవచ్చనని ఆర్‌డిఎ పీడి పి.కిరణ్‌కుమార్ అన్నారు. మండలంలో ఆర్.కె.బాయ్ గ్రామాన్ని శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా మహిళా సంఘాల సభ్యులతో సమావేశం ఏర్పాటు చేసి సంఘాలు తీసుకున్న అప్పులు, సంఘం ఏర్పాటు చేసినప్పుడు వారి పొదుపు, అప్పటి ఆర్థిక స్థితి, ఇప్పుడు వారి ఆర్థిక పరిస్థితి సభ్యులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారి జీవనోపాధికి సంబంధించిన యూనిట్స్ సందర్శించి చింతపండు నిల్వపై అడిగి తెలుసుకుని తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపిఎంఈ వి.కిశోర్, సీసీలు, సచివాలయ సిబ్బంది, విఒఎలు మహిళా సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## శివాలయ ఆలయ ప్రతిష్టలో పాల్గొన్న ఎమ్మెల్యే బొత్స



**గంట్యాడ, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త :** మండలంలోని మధుపాడ గ్రామం లో నూతనంగా నిర్మించిన శివాలయం విగ్రహాప్రతిష్ట కార్యక్రమంలో గజపతి నగరం ఎమ్మెల్యే బొత్స అప్పల నర్సయ్య ముఖ్య అతిథిగా పాల్గొ న్నారు. ఈ సందర్భంగా వేద పండితులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మెరుగైన విద్యను అందించాలి : డిఇఓ



**సంతకవిటి, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త :** ప్రభుత్వ పాఠశాల అయినా బొద్దూరు సీతారాంపురం సంతకవిటి హైస్కూల్ డీఈవో బి.లింగేశ్వర్ రెడ్డి శుక్రవారం సందర్శించారు. పిల్లలకు మెరుగైన విద్యను అందించాలన్నారు. సీతారాంపురం హైస్కూల్లో సోషల్ మాస్టారు పనితీరును మార్చుకోవాలని హెచ్చరించారు. పదవ తరగతి విద్యార్థులకు ఉన్నతమైన విద్యను అందించి వారికి ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. పదోతరగతి పరీక్షల్లో నూటికి నూరు శాతం ఉత్తీర్ణులు సాధించాలన్నారు. పిల్లలకు డిక్షనరీ పదాలను గుర్తించేటట్లు చూడాలన్నారు. విద్యార్థులకు ఇచ్చిన ట్యాప్‌లను సక్రంగా వాడాలని సూచించారు. వాసుదేవపట్నం కేజీబీవీ పాఠశాలను సందర్శించారు. విద్యార్థులకు భోజనం వసతి సక్రంగా ఉండేటట్లు చూడాలన్నారు. భోజనం, వసతి సౌకర్యాలపై ఆరా తీశారు. పిల్లలకి మెరుగైన విద్యను అందించాలని సూచించారు.

# మేయర్ సేవలు భేష్

5వ పేజీ తరువాయి

నేనున్నానంటూ ముందుకు వచ్చే నాయకుడిగా ఎదిగారు గొలగాని శ్రీనివాస్. వార్డులో అతనే కార్పొరేటర్ అన్నట్లుగా పేరు తెచ్చుకున్నారు. కార్పొరేషన్ ఎన్నికల్లో పోటీ చేయాలనుకున్న ఆయనకు ఆ వార్డులో మహిళకు రిజర్వ్ చేయడంతో తన సతీమణి గొలగాని హరివెంకటకుమారిని ఎన్నికల బరిలోకి దింపారు. జీవీయంసీ పరిధిలోనే 98 వార్డుల్లో అత్యధిక మెజారిటీతో ఆమె గెలుపొంది అందరి అంచనాలను తలకిందులు చేసి ఆనాట్యంగా 4850 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు. గొలగాని శ్రీనివాస్ భార్యగా రాజకీయ ప్రవేశం చేసిన ఆమెకు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి మేయర్ పదవి బాధ్యతలను కట్టబెట్టారు. ముఖ్యమంత్రి ఇచ్చిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలనే దృఢసంకల్పంతో ఆమె ప్రజా సేవే తన జీవితాశయంగా, నగర అభివృద్ధే ఆమె లక్ష్యంగా ముందుకు సాగుతూ మేయర్ సేవలు భేష్ అనే విధంగా అలుపెరగని నాయకురాలుగా ప్రజల మన్ననలను పొందుతున్నారు.

**పర్యావరణాన్ని కాపాడాలనే ఆలోచనతో...**

మేయర్‌గా బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి పర్యావరణాన్ని కాపాడాలని ప్రతి సోమవారం మేయర్ క్యాంపు ఆఫీసు నుంచి జీవీయంసీ ఆఫీసుకు పబ్లిక్ ట్రాన్స్‌పోర్ట్ (ఆర్టీసీ బస్సు)లో వెళ్తున్నారు. విశాఖపట్నం లాంటి మహానగరం మరో ఢిల్లీ లాంటి కాలుష్య నగరం అవ్వ కూడదని వారంలో ఏదో ఒకరోజు పబ్లిక్ ట్రాన్స్‌పోర్ట్‌లో వెళ్తున్నానని, ప్రతి ఒక్కరు ఇదే విధంగా వారంలో ఏదో ఒకరోజు పబ్లిక్ ట్రాన్స్ పోర్ట్‌లో ప్రయాణించాలని దీని ముఖ్య ఉద్దేశ మన్నారు.

**వివాదాలు లేకుండా ప్రతిపక్షాన్ని సమర్థవంతంగా...**

ఆంధ్రప్రదేశ్‌లోనే గ్రేటర్ విశాఖపట్నం అతి పెద్ద కార్పొరేషన్, అంతటి మున్సిపల్ కార్పొరేషన్‌లో అధికార పక్షంలో 63 స్థానాలు కార్పొరేటర్లు ఉంటే ... ప్రతిపక్షం కార్పొరేటర్లు 35 మంది కార్పొరేటర్లు ఉన్నారు. అయితే మేయర్ సునాయాసంగా ప్రతిపక్షాన్ని సమర్థవంతంగా ఎదురుకుని ముందుకు వెళ్ళి సుస్థిర పాలన అందిస్తున్నారు.

**స్వచ్ఛ సర్వేక్షణలో దేశ వ్యాప్తంగా 4వ ర్యాంక్ ..**

ప్రజారోగ్యశాఖ విభాగం ద్వారా స్వచ్ఛసర్వేక్షణలో దేశ వ్యాప్తంగా నిర్వహించిన సర్వేలో మేయర్‌గా మొదటి సంవత్సరంలో ఉన్నప్పుడు 9వ ర్యాంక్ సాధించగా .. అదేవిధంగా స్వచ్ఛసర్వేక్షణలో దేశ వ్యాప్తంగా నేడు 4వ ర్యాంక్ దక్కించుకొని అందరి నోట మేయర్ భేష్ అనిపించుకున్నారు.

**కమిషనర్‌తో వార్డుల్లో పర్యటన..**

నగరంలో ఉన్న 98 వార్డులో వారానికి మూడు రోజులు కమిషనర్‌తో పాటు వార్డుల్లో పర్యటించి సమస్యలు పరిష్కారించే దిశగా ముందుకు వెళ్తున్నారు. ప్రధానంగా మౌళిక సదుపాయాలు కల్పించేందుకు కృషి చేస్తున్నారు. ప్రతి వార్డులోను అర్బన్ హెల్త్ సెంటర్లు ఏర్పాటు చేసి ప్రజలకు మెరుగైన వైద్యం అందిస్తున్నారు. నాడు-నేడు పథకం ద్వారా నగరంలో ఉన్న 147 పాఠశాలలు అభివృద్ధి పథంలో తీర్చిదిద్దారు. ప్రతిరోజు మేయర్ ఇంటి వద్ద ఉదయం 7 గంటల నుంచి ప్రజలతో మమేకమై సమస్యలను తెలుసుకుని పరిష్కారించే దిశగా వారి కష్టాలకు తోడుగా ఉంటున్నారు. అదేవిధంగా రహదారులు, కాలువలు, డ్రైన్లు, సామాజిక భవనాలు వంటి పనులు వేగవంతంగా పూర్తి చేయిస్తున్నారు.

**ఆరిలోవ అభివృద్ధికి మేయర్ భర్త శ్రీనివాస్ కీలకం ..**

వైఎస్ఆర్‌పార్టీ ఆవిర్భావం నుంచి ప్రజలకు సేవలు అందిస్తున్న గొలగాని శ్రీనివాస్.. ఆరిలోవ అభివృద్ధికి కీలక పాత్ర పోషిస్తున్నారు. ఆరిలోవ ప్రాంత వాసులు కల రైతుబజార్ నిర్మాణంలోగాని, తోటగరువు ప్రాంతంలో జూనియర్ కళాశాల మంజూరు చేయడంలో ఆయన కృషి కీలకం అని చెప్పవచ్చు. అదేవిధంగా హెల్త్‌సిటీ ప్రాంగణంలో క్రీడాకారుల కొరకు మైదానం చుట్టు 50 లక్షల వ్యయంతో భారీ గోడ నిర్మాణం చేపట్టేందుకు ప్రణాళిక సిద్ధం చేశారు. పార్టీ అధిష్టానంలో ఆయన కీలక వ్యక్తిగా ఎదిగారు. పార్టీలో అందరితో కూడా సత్ సంబంధాలు కలిగినట్టువంటి వ్యక్తి శ్రీనివాస్ అని చెప్పడంలో సందేహమే లేదు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి, విజయసాయిరెడ్డి, వైవి సుబ్బారెడ్డి నుంచి ప్రశంసలు పొందినట్టు వంటి వ్యక్తి గొలగాని శ్రీనివాస్.

# మంత్రి గుడివాడను కలిసిన విశాఖ జిల్లా ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ బోని

విశాఖపట్నం, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త



పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్‌ని విశాఖ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షునిగా నియమితులైన బోని శివరామకృష్ణ శుక్రవారం ఉదయం మర్యాదపూర్వకంగా ఎయిర్‌పోర్టులో కలిశారు. ఆసందర్భంగా మంత్రి గుడివాడ అమర్నాథ్ శివరామకృష్ణను అభినందించారు.

# రైతుల సంక్షేమమే ప్రధాని మోడీ ఆశయం

## రైతులతో ముఖా ముఖీ కార్యక్రమం



విశాఖపట్నం, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త

రైతు సంక్షేమమే ప్రధాని మోడీ ఆశయం పకొలపాటి రవిరాజు భారతీయ జనతా పార్టీకిసాన్ మోర్చా ఉత్తరాంధ్ర ఇంచార్జ్ ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి యోజన పథకం నాలుగు సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా పద్మనాభ మండలం బిజెపి కార్యాలయంలో ఆవరణలో రైతులతో ముఖ ముఖి కార్యక్రమంలో పాల్గొన్న రవిరాజు ప్రసంగిస్తూ రైతు సంక్షేమమే ప్రధాని ఆశయం అన్నారు. నాలుగు సంవత్సరాలుగా అన్నదాత ఖాతాలోకి 13వ విడత ఆరువేల రూపాయలు చొప్పున దళారీ వ్యవస్థ అడ్డుకట్టవేసి రైతులను ఆదుకుంటున్నారని అన్నారు. ఈ సందర్భంగా రైతులకు శాలువా కప్పి సన్మానించారు. కార్యక్రమంలో బిజెపి పద్మనాభ మండలం అధ్యక్షులు రెడ్డిపల్లి శ్రీనివాసరావు, ఏపీ రాష్ట్ర వైద్య విభాగ కన్వీనర్ రూపాకుల రవికుమార్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఉప్పాడ అప్పారావు, మండల ప్రధాన కార్యదర్శి పాలూరి కృష్ణారావు ఉత్తరాంధ్ర సోషల్ మీడియా కన్వీనర్ పివి ప్రసాద్‌పట్నాయక్, పేరాబత్తుల పాలక ప్రకాష్, గుడివాడ నరసింహులు గెడ్డ అప్పలనాయుడు పి శ్రీను, జి.సూర్యనారాయణ, అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

# భక్తిని పెంచిన భక్తరామదాసు జయంతి ఉత్సవం

జగదాంబ, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త



మద్దిలపాలెంలోగల కళాభారతి ఆడిటోరియం లో ఈనెల 23 నుంచి త్యాగరాజ ఆరాధన ట్రస్టు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న భక్తరామదాసు జయంతి ఉత్సవం భక్తిని పెంచింది.ఈ సందర్భంగా అనేక మంది కళాకారులచే రామదాసు కీర్తనల గోష్టిగానం ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమానికి సహకార వాయిద్యాలను వేదవతిగణేష్ వయొలిన్, కె.విజ్ఞ్ వయొలిన్, ఎం.ఏడుకొండలు మృదంగం, ఎం.రమేష్ మృదంగంలో సహకరిస్తారు.

# ఆల్ -న్యూ బిఎండబ్ల్యు 11 భారతదేశంలో విడుదలైంది

విశాఖపట్నం, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త

బిఎండబ్ల్యు ఇండియా ఆల్-న్యూ బిఎండబ్ల్యు ఎక్స్1 స్పోర్ట్స్ యాక్టివిటీ వెహికల్ పెట్రోల్,డీజిల్ వేరియంట్లలో దేశంలో విడుదల చేసింది. స్థానికంగా బిఎండబ్ల్యు గ్రూప్ ప్లాంట్ చెన్నైలో ఉత్పత్తి చేసిన ఈ కారు డీలర్‌షిప్ నెట్‌వర్క్‌లో షాప్.బిఎండబ్ల్యు.ఇన్ ద్వారా బుకింగ్ లకు అందుబాటులో ఉంది ఈ డ్రైవ్ 18డి ఎం స్పోర్ట్ డెలివరీలు మార్చి నుండి బిఎండబ్ల్యు డ్రైవ్ 18ఐ ఇంటు లైన్ జూన్ నుండి ప్రారంభమవుతాయి. ఆధునాతన వాతావరణ, అవుట్‌గోయింగ్ మోడల్ తో పోల్చితే ప్రామాణిక పరికరాల విస్తృత ఎంపిక లోతుగా పొందవచ్చు. బిఎండబ్ల్యు గ్రూప్ ఇండియా ప్రెసిడెంట్ విక్రమ్ పవాహ్ మాట్లాడుతూ దాని విభాగంలో బెస్ట్ సెల్లర్‌గా కొనసాగుతుందని పేర్కొన్నారు. బిఎండబ్ల్యు 11 స్పోర్టీ మరియు మరింత ఆధునిక రూపాన్ని అందజేస్తుంది. బిఎండబ్ల్యు 11 కొత్తదనంతో పాటు విలక్షణమైన ముద్రను వేస్తుందని ఒక ప్రకటన లో తెలిపారు.

# నిరుపేదలకు ఆర్థిక సాయం

అగనంపూడి, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త



అప్పికొండపాలెం నివాసి సర్వసాత చారిటబుల్ ట్రస్టు ఫౌండర్ నాయుడు జనాల చిన్న రామస్వామి మరణించగా, ఫౌండర్ దారుడు మరణించిన ట్రస్టు ఆనవాయితీగా దహనసంస్కారం ఖర్చుల నిమిత్తం రూ.2000లు ఇచ్చి దానిలో భాగంగా ఆర్థిక సహాయం, 25 కేజీల బియ్యం, పప్పు, నూనె, వంటదార తదితర నిత్యావసర వస్తువులు ఆర్థిక ఇబ్బందులు పడుతున్న రామస్వామి భార్యకు గాను పెద్దల చేతిమీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు ప్రతినిధులు గుడే సుబ్బ గజేంద్రరావు, పట్టారామ అప్పారావు, శిరంశెట్టి గోవిందరావు, లక్కరాజు రాము, దానబల అప్పలనాయుడు పాల్గొన్నారు.

# శ్రీలక్ష్మిగణపతి, సహిత శ్రీవల్లీదేవసేన సమేత సుబ్రమణ్యస్వామి విగ్రహ ప్రతిష్ఠ

## ముఖ్యఅతిధిగా ఎంపీ ఎంవివి సత్యనారాయణ



విశాఖపట్నం, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త

శృంగవరపుకోట నియోజక వర్గం శృంగవరపుకోట మండలంలో శ్రీ లక్ష్మి గణపతి, సహిత శ్రీ వళ్ళీ దేవసేన సమేత సుబ్రమణ్యస్వామి సహిత శ్రీ సత్యనారాయణమూర్తి స్వామివార్ల విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా ఎమ్మెల్సీ ఇందుకూరి రఘు రాజు, ప్రత్యేక ఆహ్వానితులుగా ఎంపీ ఎంవివి సత్యనారాయణ కుటుంబ సమేతంగా పాల్గొని శ్రీ స్వామివారికి విశేష పూజలు నిర్వహించారు. యలమంచిలి నియోజకవర్గం పరిశీలకులు, వైఎస్ఆర్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి రొంగలి జగన్నాథం ఊరు పెద్దలు, కార్యకర్తలు, అధిక సంఖ్యలో భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# కృష్ణా ప్రభుత్వ కళాశాల క్రికెట్ జట్టును అభినందించిన ప్రిన్సిపల్ విజయబాబు



విశాఖపట్నం, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త

కృష్ణా కళాశాల ప్రిన్సిపాల్ ద హిందూ ఫ్యూచర్ ఇండియా క్లబ్ ఇన్ అసోసియేషన్ విత విజ్ఞాన్ జ్యోతి ఇనిసిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ ఆళ్వార్దాను స్టేడియం టి 10 గత నాలుగు దినములుగా నిర్వహించారు. 16 కళాశాల నుంచి పురుషులు, క్రికెట్ టీములు తపడినవి ఈ టోర్నమెర్ నందు డాక్టర్ విఎస్ కృష్ణా ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు పాల్గొని బెస్ట్ బ్యాట్స్మెన్‌గా నిలిచారు. మొత్తము మూడు బహుమతులు సాదించి డా.వి సంధ్యారాణి, ఫిజికల్ ఎడ్యుకేషన్‌కు అభినందన సభను నిర్వహించారు. కళాశాల వ్యాయామ కమిటీ సభ్యులు జి అరుణ్‌కుమార్ డాక్టర్ సిహెచ్ అనురాధ పాల్గొని క్రీడాకారులకు అభినందనలు తెలిపారు.

# రోడ్డు ప్రమాదాలపై అవగాహన కల్పించాలి

## జిల్లా కలెక్టర్ రవిపట్టణ్‌శెట్టి

అనకాపల్లి, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త



రోడ్డు ప్రమాదాలు జరగకుండా నిబధనలను గురించి తెలియచేస్తూ అదరికీ అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ రవిపట్టణ్‌శెట్టి అధికా రులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన రహదారి భద్రతా కమిటి సమావేశంలో ఆయన జిల్లాపోలీస్ సూపరింటెండెంట్ గౌతమీశాలితో కలిసి మాట్లాడారు. ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్న అన్ని ప్రదేశాలలో హెచ్చరిక బోర్డులు, నిరోధకాలు ఏర్పాటు చేయాలన్నారు. ప్రభుత్వ పరంగా నిర్వహించే సమావేశాలలో స్వయం సహాయక మహిళలు, లబ్దిదారులకు రోడ్డుప్రమాదాలు జరగకుండా ఎలా నడుచుకోవాలో తెలియచేయాలన్నారు. డిఆర్డీఎ,వైద్యశాఖ, కళాశాల విద్యార్థులకు క్షుణ్ణమైన అవగాహన కలిగించాలన్నారు. ప్రతి ఒక్కరూ హెల్మెట్, సీట్‌బెల్ట్ తప్పక ధరిస్తేకలిగే లాభాలను తెలియచేయకపోతే, వచ్చేనష్టాలను గురించి తెలియచేయాలన్నారు. పెందుర్తి అనకాపల్లిఆరు లైన్ల జాతీయరహదారి పనులను వేగంగా పూర్తిచేయాలన్నారు. జిల్లాలో రోడ్లను సౌకర్యవంతంగా మరమ్మత్తులు చేయాలని ఆర్ అండ్ బి ఆధికారులను ఆదేశించారు. ఇప్పటికే గుర్తించిన 39 ప్రమాదావకాశం గల ప్రాంతాలను పోలీసు, రవాణా, ఆర్ అండ్ బి జాతీయ రహదారుల అధికారులు ఉమ్మడిగా సందర్శించి తగినజాగ్రత్తలు చేపట్టాలన్నారు. జాతీయ రహదారిపై కొన్నిప్రదేశాలలో అనుమతి లేకుండా గ్రిల్స్ తొలగిస్తున్నట్టు ఎన్‌హెచ్ అధికారులు కలెక్టర్ దృష్టికి తీసుకురాగా అటువంటి అతిక్రమనలను వెంటనే తన దృష్టికి తీసుకురావాలని చెప్పారు. తాళ్ళపాలెం కశింకోట రోడ్డులలో తక్షణం నిరోధకాలు (స్టాపర్స్) ఏర్పాటు చేయాలని ఆదేశించారు. వివిధ సంస్థల ద్వారా సమకూరే సామాజిక భాధ్యతా నిధుల నుండి 50 స్టాపర్స్ఏర్పాటు చేయాలన్నారు. జిల్లాలో ఉన్న పంచాయతీరాజ్‌రోడ్లను కూడా అభివృద్ధిచేయాలని పిటిఆర్, ఎస్ఇని ఆదేశించారు. ఆర్టీసి బస్సులను నియమిత స్థలాలలో మాత్రమే నిలపాలని, ఆ విషయమై ప్రయాణికులకు అవగాహన కల్పించాలన్నారు. జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ గౌతమిశాలి మాట్లాడుతూ పోలీస్, జిల్లా యంత్రాంగం తీసుకున్న చర్యల వల్ల ప్రమాదాల సంఖ్య తగ్గుముఖం పట్టిందని, మరనాలు కూడా బాగా తగ్గాయని చెప్పారు. ముఖ్యంగా ప్రధాన కూడళ్ళవద్ద రోడ్లను వెడల్పు చేయడం సిగ్నలింగ్ వ్యవస్థనుపటిష్టపరచడంలో అవగాహన కల్పించడం చేస్తున్నట్టు తెలిపారు. వివిధ రోడ్లపై ట్రాఫిక్‌నుపరిశీలిస్తూ ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటున్నట్టు చెప్పారు. పోలీసు సిబ్బంది అధికారులు అప్రమత్తంగా వ్యహరిస్తున్నట్టు చెప్పారు. ఈ సమావేశంలో జిల్లారెవెన్యూ అధికారి పి.వెంకటరమణ,జిల్లా రవాణా అధికారి వీర్రాజు, డిఆర్డీఎ పిడి లక్ష్మీపతి, డిఎం అండ్ హెచ్ఒ డాక్టర్ హేమంత్, పరిశ్రమల శాఖ జిఎం శ్రీధర్, ఆర్ అండ్‌బి ఇఇ రమేష్, ఇఇ పిఆర్‌శ్రీనివాసరావు, జాతీయ రహదారులు అధికారులు పోలీసు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రోగులకు స్టోమాపై అవగాహన అవసరం

## ఒమేగ మేనేజింగ్ డైరెక్టర్ డా॥ బి.రవిశంకర్

ఆరిలోవ, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త




రోగులకు స్తోమా పట్ల అవగాహన అవసరమని ఒమేగ హాస్పటల్స్ మేనేజింగ్ డైరెక్టర్ డా॥ బి. రవిశంకర్ తెలిపారు. ఈమేరకు శుక్రవారం ఆరిలోవ హెల్త్‌సిటీ ప్రాంగణంలో ఉన్న ఒమేగా ఆసుపత్రిలో స్టోమాపై సంరక్షణ, అవగాహన కోసం ప్రత్యేక విభాగాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా విలేఖర్ల సమావేశంలో డా॥ బి. రవిశంకర్ మాట్లాడుతూ కోలోస్టోమి, ఇలియోస్టోమి వంటి శాస్త్ర చికిత్సలు జరుపుకున్న క్యాన్సర్, ఇతర రోగగ్రస్తులకు స్టోమా బ్యాగులపై మలమూత్ర విసర్జన కోసం ఆధారపడవల్సి ఉంటుందన్నారు. అయితే రోగులకు స్టోమాపట్ల తగిన అవగాహన లేకపోవడం వలన దీని వినియోగించుకోక పోవడంతో చాలా మంది ప్రాణాలు కోల్పోతున్నారన్నారు. ఈ బ్యాగులు పై అవగాహన, అపోహల తొలగింపుతో పాటు ఈ బ్యాగులు నిర్వహణ విషయమై ఒమెగా హాస్పటల్స్ వారానికి ఒక రోజు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు వైద్య శిబిరం నిర్వహణకు శ్రీకారం చుట్టారన్నారు. ఈ సమావేశంలో హాస్పటల్స్ జిఎం డా॥ కె.వి. సుబ్రమణేశ్వరరావు, డా॥ కె. విజయ్‌కుమార్, డా॥ వి.కళ్యాణ్, కోలోప్లాస్టిక్ క్లినికల్ మేనేజర్ డా॥ రఘు హాజరయ్యారు.

# లైఫ్‌స్టైల్ తాజా సమ్మర్ కలెక్షన్ విడుదల

విశాఖపట్నం, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త

లైఫ్‌స్టైల్ లేటెస్ట్ ట్రెండ్‌ల కోసం భారతదేశంలోని ప్రముఖ ఫ్యాషన్ హౌస్, స్టైలిష్ కొత్త కలెక్షన్ లాంచ్ చేసింది. ఇది మీ సమ్మర్ వార్డ్ రోబ్‌కి సరైన ఎంపికగా మారుతుంది. రంగులులేదా పాస్టెల్ టోన్‌లను ధరించడానికి వేసవి వసంతకాలం అనువైన కాలం అక్కడ ఉన్న అధునాతన మహిళందరికీ అల్లం మృదువైన ప్యాలెట్‌లలో పాప్ రంగు సూచనతో చిక్ సిల్హౌట్‌లను కలిగి ఉంది. బూట్‌కట్ కోఆర్డ్ సెట్‌లు స్నేహితులతో బ్రంచ్ ఔటింగ కోసం సరైన ఎంపికను చేస్తాయి. బకెట్ లిస్ట్ చేయబడిన బీచ్ హాలిడే కోసం మీరు క్రమబద్ధీకరించిన బహుళ రంగు ప్రింట్‌లలో షిఫ్ట్, కార్సెట్ డ్రెస్‌లు కూడా ఉన్నాయి. బోల్డ్ అబ్‌స్ట్రాక్ట్ స్ట్రైప్‌లో ఫుచ్‌సియా పింక్ బ్రైట్ బ్లూ కలర్ కాంబోలు అప్రయత్నంగా స్టైలిష్ ఇంప్రెషన్‌ను అందించే వన్ షోల్డర్‌లతో కూడిన కోఆర్డ్‌సెట్‌లు ఉన్నాయని ఆ సంస్థ ప్రతినిధులు చెప్పారు.

# మౌంటెన్ డ్యూ నూతన ప్రచారం చిత్రం విడుదల

విశాఖపట్నం, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త

తమకెదురైన ప్రతి సావాల్‌నూ అధిగమించేలా మౌంటెన్ డ్యూ నేడు తమ ఉత్సాహపూరితమైన వేసవి ప్రచారాన్ని సూపర్‌స్టార్ బ్రాండ్ అంబాసిడర్ మహేష్‌బాబుతో ప్రారంభించింది. ఆకట్టుకునే రీతిలో ఉద్విగ్నభరితంగా తీర్చిదిద్దిన ఈ చిత్రం మౌంఎటన్ డ్యూ సిద్ధాంతం అయిన దర్ కే ఆగే జీత్ హై ను కలిగి ఉంటుందని పెప్సీ కో ఇండియా మౌంటెన్ డ్యూ, కేటగిరి డైరెక్టర్ వినీత్ శర్మ చెప్పారు. స్ఫూర్తిదాయక కథనం ఉత్సాహపూరితమైన స్టంట్స్ కలిగిన ఈ నూతన టీవీసీ మౌంటెన్ డ్యూ సిద్ధాంత అయిన సవాళ్లుఎదురైతే జీవితంలో విజయం సాదించాలనే సిద్ధాంతం ముందుకు తీసుకువస్తుందన్నారు. గతంలో ఎన్నడూ చూడని రీతిలో ఓ కార్గో విమానం నుంచి ఫ్రీఫాల్ స్టంట్ చేస్తాడని చెప్పారు.

# ప్రగతిపథంలో ఆంధ్ర విశ్వవిద్యాలయం

5వ పేజీ తరువాయి

నుంచి దినదిన ప్రవర్ధమానమవుతూ... ఇంతింతై.. వటుడింతై అన్న చందంగా ఉత్తరాంధ్ర జిల్లాల్లోనే కాక కోస్తా జిల్లాల అంతటా విద్యాబీజాలను నాటిన ఘనత ఆంధ్ర విశ్వవిద్యాలయానిది. ఏడాది కాలంగా విశేష ప్రగతిని సాధించింది. పెద్దఎత్తున ఆవిష్కరణలకు ప్రోత్సాహం అందిస్తూ, పలు దిగ్గజ టెక్ కంపెనీలకు కేంద్రంగా మారుతోంది. విదేశీ విద్యార్థుల సంఖ్య వెయ్యి మార్కు దాటిందంటే విశ్వవిద్యాలయం విద్యాప్రగతి ఎంతలా విస్తరించిందో గ్రహించవచ్చు. ఇది కేవలం వైస్‌ఛాన్సలర్ పి.వి.జి.డి.ప్రసాదరెడ్డి ముందస్తు చూపనే చెప్పవచ్చు. ఒక విద్యా విజన్‌తో ప్రసాదరెడ్డి విశ్వవిద్యాలయాన్ని అంతర్జాతీయ స్థాయిలో ముందడుగు వేయిస్తున్నారు.

**విశేష గుర్తింపు..!**

ప్రపంచ ఐటి దిగ్గజాల్లో ఒకటైన ఇన్ఫోసిస్ అధినేత ఎన్.ఆర్.నారాయణమూర్తి ఏయూ పూర్వ విద్యార్థుల సమ్మేళనానికి హాజరయ్యారు. అంతేకాదు ఆయనచేత పలు అభివృద్ధి కార్యక్రమాలను కూడా ప్రారంభింపజేశారు. ఏయూ పరిధిలో టెక్నాలజీ ఇన్నోవేషన్ హబ్ ద్వారా జరుగుతున్న భవిష్యత్ కార్యక్రమాలను పరిశీలించి, విద్యార్థినీ విద్యార్థుల కలల సాకారం చేసే వినూత్న భావనలను పరిశీలించి వారితో మమేకమయ్యారు. అంతేకాకుండా 2020లో ఎన్ఇపిలో భాగంగా విశ్వవిద్యాలయం పరిధిలోని 230 అనుబంధ కళాశాలల విద్యార్థినీ, విద్యార్థులకు స్థానిక పరిశ్రమలతో అనుసంధానం చేసే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. మరోవైపు పలు విదేశీ విశ్వవిద్యాలయాలతో ఎంఓయూలు కుదుర్చుకున్నారు. వాటిలో ఐర్లాండ్, జపాన్, నెదర్లాండ్స్, ఆస్ట్రేలియా, అమెరికా వంటి దేశాలలోని ప్రపంచ ప్రఖ్యాత విశ్వవిద్యాలయాలు ఉన్నాయి. ఏయూ పూర్వ విద్యార్థుల్లో నైపుణ్యాన్ని పెంచే దిశగా తీసున్న చర్యలు మంచి ఫలితాలనే ఇస్తున్నాయి. పలు ప్రతిష్టాత్మక పారిశ్రామిక సంస్థలు ద్వారా ఏయూలో చైర్‌ప్రొఫెసర్లు ఏర్పాటుకు శ్రీకారం చుట్టారు. తద్వారా విద్యార్థినీ, విద్యార్థుల్లో నైపుణ్యాన్ని పెంపొందింపజేసేందుకు కార్యాచరణ సిద్ధం చేశారు. కుమార్ రాజా, సింబయో సిస్ టెక్ సంస్థ, ఎంఎపి వెన్యూస్ సంస్థ, లీ ఫార్మా సంస్థ, పల్స్ సంస్థ తదితర సంస్థలతో ఈ అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నారు.

**విదేశీ విద్యార్థుల నెలవు..!**

భారతదేశం నుంచి ప్రతీ ఏడాది లక్షలాదిమంది విద్యార్థినీ, విద్యార్థులు విద్య కోసం ప్రపంచంలోని పలు దేశాలకు వెళుతున్నారు. ఇందుకు భిన్నంగా ప్రపంచంలోని పలు దేశాల నుంచి లక్షలాది మంది విద్యార్థులు భారతదేశంలోని విశ్వవిద్యాలయాలకు వచ్చేవిధంగా ఆంధ్ర విశ్వవిద్యాలయం శ్రీకారం చుట్టింది. ఈ విశ్వవిద్యాలయంలో ప్రపంచంలోని 50కి పైగా దేశాలకు చెందిన విద్యార్థినీ, విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు. ఈ సంఖ్య ప్రతీ ఏడాది విశేష రీతిలో పెరుగుతోంది. ఈ సంఖ్య ఇప్పటికే వెయ్యి మార్కు దాటింది. ఆ విద్యార్థినీ, విద్యార్థులందరూ ఉన్నత విద్యనే అభ్యసిస్తున్నారు. ఆఫ్ఘనిస్తాన్, ఇరాక్, జాంబియా, టాంజానియా, సిరియా, సూడాన్, అంగోలా, సోమాలియా, బంగ్లాదేశ్, నేపాల్, కెన్యా, దక్షిణాఫ్రికా, వియత్నాం, ఇజిప్ట్, పాలస్తీనా తదితర దేశాలకు చెందిన విద్యార్థులు ఇంజనీరింగ్ విద్యతో పాటు ఎంబిఎ, వాణిజ్య శాస్త్రం, న్యాయశాస్త్రం, భౌతిక విద్య, ఆంథ్రోపాలజీ, అర్థశాస్త్రం మొదలైన విభాగాల్లో విద్యను అభ్యసిస్తున్నారు. విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ఆచార్య ప్రసాద్‌రెడ్డి తన మార్కు పాలనతో అంతర్జాతీయ అనుసంధాన వేదికగా విశ్వవిద్యాలయాన్ని తీర్చిదిద్దారు.

**పలు సంస్థల ఆవిష్కరణ :**

నూతన పరిశోధనలు, ఆవిష్కరణలు ధ్యేయంగా విశ్వవిద్యాలయంలోని పలు సంస్థలు కార్యకలాపాలను కొనసాగిస్తున్నాయి. ఇందుకు అనుకూలంగా నూతనంగా పలు సంస్థలను ఏర్పాటు చేయడం జరిగింది. అవంతీ ఫీడ్స్ సంస్థ సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్‌ను ఏర్పాటు చేయడం జరిగింది. సుమారు 11 కోట్ల వ్యయంతో రెండు సంస్థలకు ఉపయుక్తంగా మత్స్య అనుబంధ రంగాలకు అవసరమైన నైపుణ్య శిక్షణ, పరిశోధన నిమిత్తం చర్యలు తీసుకోవడం జరిగింది. ప్రముఖ ఫార్మా, పారిశ్రామిక సంస్థ రాంకీ ఎలిమెంట్ విశాఖ ఫార్మా సంస్థతో ఏయూ సంయుక్తంగా ఒక జాయింట్ వెంచర్ కంపెనీని స్థాపించింది. సిరిపురం కూడలిని ఆనుకుని ఫార్మా పరీక్షా, ఇంక్యూబేషన్ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. విశాఖ స్టీల్‌ప్లాంట్ సహకారంతో ఏయూ హ్యూమన్ జెనెటిక్స్ విభాగంలో వైద్య జెనెటిక్స్ పరిశోధన ప్రయోగశాలను ఏర్పాటు చేశారు. ఏయూ పూర్వ విద్యార్థి రవికిరణ్ స్థాపించిన టీకాబ్స్-ఇ సంస్థ ఇటీవల ఏయూలో జీవశాస్త్రం విభాగం వేదికగా జీవశాస్త్ర పరిశోధనలకు శ్రీకారం చుట్టారు. పూర్వ విద్యార్థి అమల్‌రాజా 3 కోట్ల ఖర్చుతో కోడ్ టెక్నాలజీ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఇప్పటికే 72 సంస్థలు తమ సేవలను ఏయూలో స్టార్టప్, ఇంక్యూబేషన్ కేంద్రాలను ప్రారంభించారు.

**వసతి గృహాలకు మహర్దశ!**

రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న నాడు-నేడు కార్యక్రమం సహకారంతో ఆంధ్ర విశ్వవిద్యాలయం వసతి గృహాలను అభివృద్ధి చేసింది. నాగార్జున వసతి గృహాన్ని 75 లక్షల రూపాయలతో అత్యంత ఆధునికంగా తీర్చిదిద్దారు. శాతవాహన వసతిగృహానికి కోటి 80 లక్షల రూపాయలతో అభివృద్ధి చేశారు. ఫార్మాసీ విద్యార్థుల కోసం కోటి 90 లక్షల రూపాయలతో ప్రత్యేకంగా వసతిగృహాన్ని నిర్మించారు. 12 లక్షల రూపాయలతో ఎంవిపి కాలనీలో విదేశీ విద్యార్థుల వసతిగృహాన్ని అభివృద్ధి చేశారు. 4 కోట్ల 50 లక్షల రూపాయలతో ఇంజనీరింగ్ విద్యార్థుల కోసం నూతన వసతిగృహాన్ని నిర్మించారు. అంతేకాదు.. విద్యార్థినీ, విద్యార్థులకు శారీరక ఉల్లాసం కోసం కూడా దృష్టిపెట్టారు. ఇందుకోసం 72 ఎకరాల భూమిని క్రీడా మైదానాలుగా తీర్చిదిద్దారు. డాక్టర్ ఏసుపాదం, యు.రామకృష్ణరాజు ఆర్థిక సహకారంతో ఈ క్రీడా మైదానాలను అభివృద్ధి చేయడం జరిగింది.

# ఎంపిటిసి సత్యవతిని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద్



అనకాపల్లి, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త

అనకాపల్లి మండలం, కుండ్రం గ్రామంలో ఇటీవల అనారోగ్యానికి గురైన కుండ్రం ఎంపిటిసి జెట్టి సత్యవతిని మాజీ శాసనసభ్యులు, నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జి పీలా గోవింద సత్యనారాయణ శుక్రవారం ఆమె ఇంటికి వెళ్ళి పరామర్శించారు. ఈ సందర్భం:గా వారి యోగక్షేమాలు అడిగి తెల్సుకున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నందారపు సూరిబాబు, లక్ష్మి, మాజీ సర్పంచ్, రాష్ట్ర తెలుగు మహిళ మీడియా కో ఆర్డినేటర్ సేనాపతి స్వరూపా, మండల తెలుగు యువత అధ్యక్షుడు ఎంఎస్ఎన్ (మరపురెడ్డి సత్యనారాయణ) గంటా సత్యరామకృష్ణ, కరణం కోటి ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# విశాఖలో ఎలయన్స్‌క్లబ్ అంతర్జాతీయ సదస్సు

## -విశిష్ట సేవలందించిన వారికి అవార్డులతో సత్కారం

## -సదస్సుకు హాజరుకానున్న 300 మంది ప్రతినిధులు

జగదాంబ, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త




ఎలయన్స్ క్లబ్ అంతర్జాతీయ సదస్సును ఈనెల 25, 26 తేదీల్లో మహానగర విశాఖలో నిర్వహించనున్నట్టు అంతర్జా తీయ స్థాయి వ్యవస్థాపకులు బి.తిరుపతిరాజు, ప్రస్తుత అంతర్జాతీయ స్థాయి అధ్యక్షులు విఎం.రావులు తెలిపారు. మద్దిలపాలెంలో గల కాకతీయ కన్వెనషన్ హాల్లో నిర్వహించిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ శుక్రవారం ఉదయం ఎలయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్‌లకు ట్రయినింగ్ ప్రోగ్రామ్‌ను ఏర్పాటు చేశామని, 25వ తేదీ శనివారం ఉదయం పది గంటలకు వుడా చిల్డ్రన్స్ ఎరీనాలో ఎలయన్స్ డిస్ట్రిక్ట్ కన్వెన్సన్, మధ్యాహ్నం 3 గంటలకు ఇదే వేదికపై ఎలయన్స్ అంతర్జాతీయస్థాయి సదస్సు జరుగుతుందన్నారు. వివిధ దేశాలకు, వివిధ రాష్ట్రాలకు చెందిన 300 మంది ఎలయన్స్ ప్రతినిధులు నేపాల్, బంగ్లాదేశ్, శ్రీలంక, ఫిలిప్పీన్స్ నుంచి ప్రతినిధులు ఈ సదస్సులో పాల్గొంటున్నారని తెలిపారు. వివిధ హోదాలలో, వివిధ స్థాయిలలోవారి వారి ప్రాంతాలలో సంస్థ తరుపున మంచి సేవా కార్యక్రమాలు, స్నేహభావం నిర్వహించి, విశిష్ట సేవలు అందించిన వారిని అవార్డులతో ఘనంగా సత్కరించి గుర్తించడం జరుగుతుందన్నారు. ముఖ్యంగా 26వ తేదీ ఆదివారం ఉదయం 8 గంటలకు బీచ్‌రోడ్డు వైఎంసిఎ నుండి కాళీమాత గుడి వరకు వివిధ రాష్ట్రాలు, వివిధ దేశాల ప్రతినిధులతో వారి వారి సంస్కృతి సాంప్రదాయాలు ప్రతిబింబించే విధంగా, వారి సాంప్రదాయాలు వెల్లివిరిసేవిధంగా శోభాయాత్రను చేపడతామని తెలిపారు. ఎలయన్స్ అంతర్జాతీయ సదస్సులో భాగంగా నిర్వహిస్తున్న ఈ శోభాయాత్ర ప్రత్యేకతను చాటుకుంటుందన్నారు.గత 14 ఏళ్ళలో ఇటువంటి కార్యక్రమాన్ని 3వసారి నిర్వహిస్తున్నామన్నారు. ఈ మీడియా సమావేశంలో అంతర్జాతీయ స్థాయి ప్రతినిధులు బి.తిరుపతి రాజు, విఎంరావు, అనూప్ మిట్టల్, బొజ్జమధుసూదన్, డిస్ట్రిక్ట్ గవర్నర్ కె.గాంధీ, మట్టపల్లి విశ్వనాధ్, మీడియా ఇన్‌చార్జి ఎం.వి.రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# సమ్మర్‌సేల్‌తో క్రోమా రాయితీ అమ్మకాలు

జగదాంబ, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త

ఓమ్నీ ఛానల్ ఎలక్ట్రానిక్స్ రిటైలర్, టాటా గ్రూప్‌కు చెందిన క్రోమా తమ అత్యంత ఆసక్తిగా ఎదురుచూస్తున్న సమ్మర్‌సేల్ ను ప్రకటించింది ఇది వినియోగదారులకు విస్తృత ఆఫర్లను హోమ్ అప్లయెన్సస్ పై అందిస్తుంది. విస్తృతశ్రేణి ఎయిర్ కండీషనర్లు,రూమ్ కూలర్లు రిఫ్రిజిరేటర్లు పై 45శాతం వరకూ తగ్గింపును వినియోగదారులు సమ్మర్ సేల్‌లో భాగంగా పొందవచ్చు. క్రోమా ఇప్పుడు విస్తృతశ్రేణి ఎయిర్ కండీషనర్లను ఎంచుకునేందుకు 350కు పైగా ఏసీలు, 450కు పైగా రిఫ్రిజిరేటర్లుఅప్‌గ్రేడ ప్రయోజనాలు క్యాష్‌బ్యాక్ ఆఫర్లు, 18నెలల ఈఎంఐ అవకాశాలతో పొందవచ్చు స్ప్లిట్‌ఏసీలు కేవలం 27,990 రూపాయల నుంచి ప్రారంభమైతే రూమ్‌కూలర్ 5,990 రూపాయలు రిఫ్రిజిరేటర్లు 21,990 రూపాయలుతో ప్రారంభమవుతాయని ఆ సంస్థ ప్రతినిధి చెప్పారు.

## వైశ్యరాజు జ్యూయలర్స్ నూతన షోరూమ్ తగరపువలసలో ప్రారంభం



భీమునిపట్నం, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త

తగరపువలసలో వినూత్నమైన బంగారు ఆభరణాలను అందించే వైశ్యరాజు జ్యూయలర్స్ 7వ షోరూమ్‌ను విశాఖ పార్లమెంట్ సభ్యులు ఎం.వి.వి.సత్యనారాయణ రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించారు. 1వ వార్డు కార్పొరేటర్ (జివిఎంసి) అక్కరమాని పద్మావతి, 2వ వార్డు కార్పొరేటర్ (జివిఎంసి), గాడు చిన్నికుమారి లక్ష్మీ జ్యోతి ప్రజ్వలనలో పాల్గొన్నారు. ప్రథమ కొనుగోలును ఎంవివి బిల్డర్స్ అండ్ ఎస్టేట్స్ విశాఖపట్నం జామి భోజరాజు చేశారు. ప్రారంభోత్సవ ఆఫర్‌గా బంగారు ఆభరణాల మార్పిడిపై తరుగు 6%కే అన్ని రకాల బంగారు ఆభరణాలను పొందవచ్చు నని, అలాగే ప్రతి కొనుగోలుపై ఒక బహుమతిని పొందగలరని వైశ్యరాజు జ్యూయలర్స్ మేనేజింగ్ డైరెక్టర్ వైశ్యరాజు భద్రగిరి రాజు తెలిపారు. ఈ ఆఫర్‌ను ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైశ్యరాజు జ్యూయలర్స్ డైరెక్టర్ వైశ్యరాజు ఫల్గుణరాజు, డైరెక్టర్లు వైశ్యరాజు నరేష్‌రాజు, వైశ్యరాజు కిరణ్‌కుమార్‌రాజుతో పాటు జగ్గుపిల్లి సూరిబాబు, 3వవార్డు కార్పొరేటర్ గంటా అప్పలకొండ, గంటా నూకరాజు, అక్కరమాని రామునాయుడు కష్టమర్లు పాల్గొన్నారు.



## జనసేన పార్టీలోకి పలువురు చేరిక



పాడేరు/జి.మాడుగుల, ఫిబ్రవరి24,ప్రభాతవార్త

అల్లూరి జిల్లా పాడేరు జనసేనపార్టీ కార్యాలయంలో జరిగిన జనసేనపార్టీ సమావేశంలో వివిధ మండల నాయ కులు హాజరయ్యారు. ఈ సందర్భంగా అరకు పార్లమెంట్ జనసేనపార్టీ ఇన్‌చార్జ్ డా.గంగులయ్య మాట్లాడుతూ ప్రస్తుత రాజకీయాలు గిరిజన యువత క్షుణ్ణంగా గమనిస్తోందని కుల పెద్దలుగా చలామణి అవుతున్నా కొందరు చేసే కులరాజకీయలు, అవినీతి అవకాశవాద రాజకీయాలు నమ్మేస్థితిలో లేరన్నారు. యువతకు కావాల్సింది సుస్థిర అభివృద్ధి కానీ ఇలా మాట తప్పే మడమ తిప్పే రాజకీయాలు కాదని అందుకే గిరిజన జనసేనపార్టీకి రోజురోజుకి ఆదరిస్తున్నారని గంగులయ్య అన్నారు. రానున్న భవిష్యత్‌లో గొప్ప నిజాయితీ రాజకీయ శక్తిగా జనసేన పార్టీ అవతరించనుందని ఆయన తెలిపారు. గూడెం మండలం నాయకులు కిల్లో రాజు మాట్లాడుతూ గిరిజన యువతలో మార్పు వస్తోందని హామీల పేరున ఇచ్చే ప్రతి ఉచిత పథకానికి ప్రజల నిధులే పెట్టి బడిగా పెడుతున్నారు. అది చూసి నమ్మినంతవరకు గిరిజన ప్రాంతాల్లో అభివృద్ధిని చూడలేమని ఎన్నో వ్యయప్రయాసలకోర్చి చదివించిన గిరిజన తల్లిదండ్రులు తమ బిడ్డల భవిష్యత్ కోసం ఒక మంచి భవిష్యత్‌ను ఎంచుకోలేక స్పందించి ఎంతో బాధపడుతుంటానని తమ కుటుంబాన్ని తామే మార్పు దిశగా ఆలోచన చేసేలా యువత జనసేనపార్టీ సిద్ధాంతాలను తెలియజేయాలని అన్నారు. జనసేనపార్టీ సిద్ధాం తాలు ఆశయాలు లక్ష్యాలు నచ్చి చింతపల్లి మండలం బెన్నవరం పంచాయితీ పోతురాజు గుమ్మలు, జీలుగు మెట్ట, గొందిపాకలు పంచాయితీ వనం నుంచి యువత శుక్రవారం జనసేనపార్టీ ఇన్‌చార్జ్ డా.గంగులయ్య సమక్షంలో కలిశారు. దీంతో పార్టీ కండువా కప్పి గంగులయ్య వారిని పార్టీ లోకి ఆహ్వా నించారు. ఈ చేరికలో ప్రధాన భూమిక పోషించిన కొర్ర భాస్కరరావుకు అభినందిస్తూ చేసిన జర్ర సింహాచలం, గోమాంగి ఆనంద్, లోత చంటి, లక్ష్మణ్, సీదారి కొండలరావు, వంతల సూరిబాబు అభినం దనలు తెలియజేశారు. ఈ సమావేశంలో పాడేరు మండల అధ్యక్షులు, నందోలి మురళి కృష్ణ, కొర్ర కమల్ హాసన్, అశోక్, సంతోష్, ఈశ్వరరావు, బాబూరావు, బాలకృష్ణ, జి.మాడుగుల మండల అధ్య క్షులు మసాడి భీమన్న, వెంకటరమణ, రాజేష్, చింతపల్లి మండల నాయకులు పునిత్, గూడెం నాయకులు కిల్లో రాజు ముర్ల అప్పన్న, లోత నరసింగరావు తదితర జనసైనికులు పాల్గొన్నారు.

## జూనోటిక్ వ్యాధిపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం

ముంచంగిపుట్టు ఫిబ్రవరి 24 ప్రభాతవార్త



జూనోటిక్, పశువుల నుంచి మనుషులకు సంక్రమించే వ్యాధులు, ఆంత్రాక్స్ రాబిస్, బ్రసెల్ల వంటి వ్యాధులపై శుక్రవారం ముంచంగిపుట్టు ప్రభుత్వ గిరిజన సంక్షేమ పాఠశాలలో 8, 9వ తరగతి విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగిందని ముంచింగిపుట్టు మండల పశువైద్యాధికారి భాస్కరరావు తెలిపారు. అంతేకాకుండా విద్యార్థులకు వ్యాధుల పట్ల అవగాహన కల్పిస్తూ అందుకు సంబంధించి క్విజ్ కాంపిటేషన్ నిర్వహించి, రెండవ తృతీయ బహుమతులు అందించడం జరిగిందని ఆయన అన్నారు. విద్యార్థులంతా పశువుల నుండి మానవులకు సంక్రమించే వ్యాధుల పట్ల అవగాహన కలిగి ఉండి వారి వారి గ్రామాల్లో ప్రత్యేక గ్రామ సమావేశాలు ఏర్పాటు చేసి ప్రజలకు అవగాహన కల్పించాలని ఆయన విద్యార్థులను కోరారు. అదే విధంగా గ్రామాల్లో పాడి రైతులు సైతం వ్యాధుల పట్ల అవగాహన కలిగి ఉండి మూగజీవాలకు వ్యాధులు సంక్రమించకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని అందుకు ఎప్పటికప్పుడు పశువైద్యాధికారిని గాని సిబ్బందిని గాని సంప్రదించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పశు వైద్య సిబ్బంది తోపాటు పాఠశాల ప్రధానోపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## 150 మేకలు, గొర్రెలకు పీ.పీ ఆర్.టీకాలు

### ముంచంగిపుట్టు పశు వైద్యాధికారి భాస్కరరావు



ముంచంగిపుట్టు ఫిబ్రవరి 24 ప్రభాతవార్త

మండలంలో సరియాపల్లి, శోబల్డా, మాకవరం, చినసరియాపల్లి గ్రామాల్లో శుక్రవారం ప్రత్యేక పశు వైద్య శిబిరం నిర్వహించి సుమారు 150 మూగజీవాలైన గొర్రెలు మేకలకు పిపిఆర్ టీకాలు వేయడం జరిగిందని ముంచంగిపుట్టు పశు వైద్యాధికారి భాస్కరరావు తెలిపారు. అదేవిధంగా ఆయా గ్రామాల్లో పశు విజ్ఞాన బడి కార్యక్రమం నిర్వహించి గిరిజన పాడి రైతులు జీవాల పెంపకంపై తీసుకోవలసిన జాగ్రత్తలను వారికి వివరించడం జరిగిందని ఆయన తెలిపారు. అదేవిధంగా జీవాల పెంపకంలో రైతులు పూర్తిస్థాయి అవగాహన కలిగి ఉండాలని అప్పుడే గిరిజన రైతులు ఆర్థికంగా ఎదుగుతారని అంతేకాకుండా పాడి పరిశ్రమపై అవగాహన పెంచుకొని గ్రామాల్లో పాడి పరిశ్రమలను అభివృద్ధి చేసుకొని మంచి ఆర్థిక లాభాలు పొందాలని ఆయన సూచించారు. అదేవిధంగా జీవాలకు పాడి పశువులకు సంక్రమించే వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉంటూ ఎప్పటికప్పుడు వాటిని పరిశీలించి వ్యాధుల బారిన పడకుండా రైతులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని అందుకు అవసరమైన సలహాలు సూచనలను పశువైద్యాధికారిని గాని సిబ్బందిని గాని సంప్రదించి తెలుసుకోవాలని ఆయన అన్నారు. అంతేకాకుండా గ్రామాల్లో పశువులకు గాని జీవాలకు గాని ఎటువంటి వ్యాధులు ప్రబలిన వెంటనే తమకు సమాచారం అందించాలని వెంటనే గ్రామాల్లో ప్రత్యేక వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి వ్యాధులు ఉధృతం కాకుండా చర్యలు చేపట్టడం జరుగుతుందని ఆయన అన్నారు. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం పాడి రైతుల కోసం మూగజీవాల ఆరోగ్య పరిరక్షణ కోసం ప్రత్యేక అంబులెన్స్‌ను ఏర్పాటు చేయడం జరిగిందని వాటిని గిరిజన పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఎటువంటి సమస్యలు ఉన్న దగ్గర్లో ఉన్న ఆయా సచివాలయ పశు వైద్య సిబ్బందికి సమాచారం అందించాలని ఆయన రైతులను కోరారు. ఈ కార్యక్రమంలో సచివాలయం, పశు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## యుటిఎఫ్ ముంచంగిపుట్ మండల నూతన కార్యవర్గం ఎన్నిక

ముంచంగిపుట్టు, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త



ముంచింగిపుట్ మండల యుటిఎఫ్ అధ్యక్షులు ఆర్.పుండరీ ఆధ్వర్యంలో స్థానిక డా.బి.ఆర్. అంబేద్కర్ సామాజిక విజ్ఞాన కేంద్రంలో మండల మహాసభ సమావేశం నిర్వహించారు. అనంతరం మండల నూతన కార్యవర్గ ఎన్నిక నిర్వహించడం జరిగిందని ఈ ఎన్నిక కార్యక్రమ నిర్వహణకు అధికారిగా యుటిఎఫ్ అల్లూరి సీతారామరాజు జిల్లా ప్రధాన కార్యదర్శి వరబారికి మహేశ్వరరావు, ఎన్నికల పరిశీలకునిగా జిల్లా కార్యదర్శి మోస్యా ధర్మారావు హాజరై మండల ఎన్నికలను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా విచ్చేసిన జిల్లా ప్రధాన కార్యదర్శి మహేశ్వరరావు మాట్లాడుతూ గిరిజన ప్రాంతంలో పాఠశాలలు మూసివేయడం తగదని, సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలని, ఓపియస్ అమలు చేయాలని, ప్రతి నెల ఒకటో తేదీన ఉద్యోగ ఉపాధ్యాయులకు జీతాలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం మండల నూతన కార్యవర్గం ఎన్నిక నిర్వహించారు. గౌరవ అధ్యక్షులుగా కోడాలక్ష్మి, అధ్యక్షులుగా కిముడు రాజు, ప్రధాన కార్యదర్శిగా సీసా గోపి, కోశాధికారిగా అల్లంగి ధను పతి, మహిళా కన్వీనర్‌గా ఎల్ నవీనా, ఆడిటర్‌గా కే.దాసయ్య, జిల్లా కౌన్సిలర్లుగా ఆర్.పుండరీ, పి.నీలకంఠం, ఎం.ధర్మారావు, బి.త్రినాథ్, సిహెచ్. తోయజాక్షి కార్యదర్శులుగా ఎస్.వెంకటలక్ష్మి సిహెచ్ శరణి, మైపల్లి రాజు, సిహెచ్ దయానిధి, కే గణపతి, ఎస్ రామకృష్ణ, జి. సతీష్ తదితరులు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కిముడు రాజు, సీసా గోపి మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కొరకు అధికారులతో మాట్లాడి తక్షణం ఉపాధ్యాయులకు తగు న్యాయం జరిగేలా కృషి చేస్తామని అన్నారు. మండల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## 25న ఎమ్మెల్సీ అభ్యర్థి సీతంరాజు సుధాకర్‌కి మద్దతుగా ఎన్నికల ప్రచార కార్యక్రమం



ముంచంగిపుట్టు, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త

శనివారం 25న ముంచంగిపుట్టు మండల కేంద్రం పార్టీ కార్యాలయంలో ఉదయం 10గం.కు ఉత్తరాంధ్ర పట్టభద్రుల వైసిపి ఎమ్మెల్సీ అభ్యర్థి సీతంరాజు సుధాకర్‌కి మద్దతుగా ఎన్నికల ప్రచార కార్యక్రమం ఘనంగా నిర్వహించుటకు చెట్టి ఫాల్గుణ (అరకు) శాసనసభ్యులు ఆదేశాల మేరకు అత్యవసర సమావేశం ఏర్పాటు చేసి ఎవరైతే ఓటు వేయడానికి అర్హులైన వారు ఉన్నారో వారి లిస్టును పంచాయితీల వారీగా అందివ్వడం ఇవ్వడం జరుగుతుందని అందుకుగాను వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకులు, పార్టీ సీనియర్ కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు, ఎంపీపీ, వైస్ ఎంపీపీ, సర్పంచులు, ఎంపీటీసీలు, వివిధ శాఖల డైరెక్టర్లు, సచివాలయం కన్వీనర్స్, సోషల్ మీడియా ప్రతినిధులు, తప్పక హాజరవ్వాలని తెలియజేసుకుంటున్నామని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పాంగి మల్లికార్జున అన్నారు.

## ఫ్యామిలీ గ్లోరీ కార్యక్రమం

యలమంచిలి, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త



యలమంచిలి పట్టణంలో శ్రీ చైతన్య ఇంగ్లీష్ మీడియం పాఠశాల నందు స్మార్ట్ లివింగ్ ప్రోగ్రాంలో భాగంగా శుక్రవారం ఫ్యామిలీ గ్లోరీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఎనిమిది తొమ్మిది తరగతుల విద్యార్థులు తల్లిదండ్రులను వారి పిల్లలు మన సంస్కృతిలో భాగంగా వారికి పాదాభివందనం చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ రిషికేశ్ దాస్ మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమం ద్వారా కనుమరుగవుతున్న మానవ సంబంధాలు పెద్దలు పట్ల గౌరవ మర్యాదలు మరలా తిరిగి పునర్ నిర్మించడం కోసం జరుగుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమానికి ఏజీఎం సురేష్ ఆర్ఐ రమణ ఏసిఓ వెంకట రమణ డీన్ దత్తు, అసిస్టెంట్ లోవేశ్వరరావు ఏవో ప్రకాష్, పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

## వీధుల్లో కుక్కలు స్వైర విహారం



యలమంచిలి, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త

యలమంచిలి పట్టణంలో వీధుల్లో కుక్కలు స్వైర విహారం చేస్తున్నాయి. పట్టణంలోని ప్రధానంగా స్కూల్లో ఆవరణ దగ్గర, వీధుల్లో వీధి కుక్కలు ఎక్కువగా ఉండటంతో స్కూల్ పిల్లలు నడిచి వెళ్లే బాటసారులు చాలా ఇబ్బం దులు గురవుతున్నారు. కుక్కలు గుంపులు గుంపులుగా ఉండటంతో స్కూల్‌కి వెళ్లే విద్యార్థులు భయం భయంగా వెళ్ళవలసిన పరిస్థితి ఏర్పడింది. వీధుల్లో కుక్కలు ఎక్కువగా ఉండటంతో కనీసం మున్సిపాలిటీ అధికారులు వీటిని కట్టడం చేయడంలో విఫలమవుతున్నారు. ఎవరికి ఎటువంటి ప్రమాదం జరగకుండా వీధి కుక్కలను కట్టడి చేయాలని పట్టణ ప్రజలు కోరుకుంటున్నారు.

### వైఎస్సార్ పార్టీ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి

## సీతంరాజు సుధాకర్ గెలుపుకు జోరుగా ప్రచారం

పద్మనాభం ఫిబ్రవరి 24 ప్రభాతవార్త



విశాఖపట్నం జిల్లా పద్మనాభం మండలంలో వైఎస్ఆర్ పార్టీ పట్టభద్రులు ఎమ్మెల్సీ అభ్యర్థి సీతమ్‌రాజు సుధాకర్ గెలుపు కోసం పద్మనాభం ఎంపీపీ కే.రాంబాబు మండలంలో ఉన్న ప్రతి జడ్పీ హైస్కూల్‌కు వెళ్లి ప్రతి ఒక్క ఉపాధ్యాయుని కలిసి ఎమ్మెల్సీ అభ్యర్థి సీతారామరాజు సుధాకర్‌కు ఓటు వేసి గెలిపించాలని ప్రార్థించారు. సమస్యలను పరిష్కరించుటలో ఎమ్మెల్సీ అభ్యర్థి ముందంజలో ఉంటారని సీఎం జగన్మోహన్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను తెలుపుతూ ప్రతి ఒక్కరూ సహకరించాలని అభ్యర్థించారు. ఎంపీపీ కే.రాంబాబు వెంట విలాస్కాన్‌పాలెం ఎంపిటిసి బోని సన్యాసి నాయుడు పార్టీ నాయకులు కార్యకర్తలు ఎమ్మెల్సీ అభ్యర్థి గెలుపు కోసం ప్రచారం చేశారు.

## పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థి కోరెడ్ల రమాప్రభ జోరుగా ప్రచారం

పద్మనాభం ఫిబ్రవరి 24 ప్రభాతవార్త



విశాఖపట్నం జిల్లా పద్మనాభం మండలం పద్మనాభంలో ఉన్న హైస్కూల్లో శుక్రవారం పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థి కోరెడ్ల రమాప్రభ జోరుగా ప్రచారం చేశారు. దీనిలో భాగంగా పద్మనాభం మండలం రేవుడి గ్రామంలో రాష్ట్ర ఐఈఆర్‌టి కన్వీనర్ ఉపాధ్యాయుడు హంస రాజ్‌కుమార్ సంఘం ఉపాధ్యాయులందరూ మద్దతు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామని పిడిఎఫ్ అభ్యర్థి రమాప్రభకు తెలిపారు. ఈ సందర్భంగా రమాప్రభ మాట్లాడుతూ ఈ ఎన్నికల్లో మీ అందరి సహకారంతో మొదటి ప్రాధాన్యత ఓటును వేసి గెలిపించాలని కోరారు. అనంతరం భీమిలి మండలం మద్దిపేట గ్రామంలో ఉన్న హైస్కూల్‌కి వెళ్లారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఆర్ఎస్ఎన్ మూర్తి పాల్గొన్నారు.

## మంచినీటికి వెతలు



పాడేరు, ఫిబ్రవరి24,ప్రభాతవార్త

అల్లూరి జిల్లా కేంద్రంలో మంచినీటి వెతలు వర్ణనాతీతంగా చెప్పవచ్చు. పాడేరు డివిజన్ కేంద్రంగా ఉన్నప్పుడే మంచినీటి కోసం మహిళలు గంటలు తరబడి వేచి చూసేవారు. ఇప్పుడు పాడేరు అల్లూరి సీతారామరాజు జిల్లా కేంద్రంగా ఏర్పడ్డాక చుక్క నీటి కోసం చంటి పిల్లలతో పబ్లిక్ కుళాయిలు వద్ద పడిగాపులు కాయాల్సిన దుస్థితి నెలకొంది. 15 రోజులకు ఒక్కమారు కుళాయి వస్తుందని, ఆ కొద్దిపాటి నీటిని సర్దుబాటు చేసుకోవాల్సిన దుస్థితి నెలకొందని, అధికారులకు, పాలకులకు ఎన్నిమార్లు చెప్పినా ప్రయోజనం లేదని లోచలిపుట్టులో మహిళలు ఆవేదన వ్యక్తంచేశారు. అదే సమయంలో జిల్లా కలెక్టర్, ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి, జిల్లా స్థాయి, డివిజన్ స్థాయి అధికారులు పాడేరు కేంద్రంగా ఉండి మంచినీటి వెతలపై చోద్యం చూస్తున్నారు అంటే మారుమూల గ్రామాల పరిస్థితి ఏవిధంగా ఉంటుందో పేరెన్నికగన్న అధికారులే చెప్పాల్సి ఉంది.

## ప్రేమించిన యువకుడు మోసం చేయడంతో యువతి ఆత్మహత్య

గూడెంకొత్తవీధి ఫిబ్రవరి 24 ప్రభాతవార్త

గూడెంకొత్తవీధి మండలం పెదవలస పంచాయితీ రంపుల గ్రామంలో ప్రేమించి పెళ్లి చేసుకుంటానని నమ్మించి మోసం చేయడంతో మనస్థాపానికి గురై సద్ద సత్యశ్రీ(23) అనే యువతి ఉరి వేసుకుని ఆత్మహత్య వివరాల్లోకి వెళితే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి చెందిన కంకిపాటి గిరి ప్రసాద్ దత్తపుత్రిక నిన్న సాయంత్రం 6:30గం.కు ఎవరు లేని సమయంలో సద్ద సత్యశ్రీ(23) ఉరి వేసుకుని బలవన్మరణానికి పాల్పడింది. తల్లిదండ్రులు కోల్పోవడంతో కంకిపాటి గిరిప్రసాద్ ఇంట్లో దత్తపుత్రికగా ఉండేది ఆ క్రమంలో చుట్టుబంధ గ్రామానికి చెందిన దుచ్చడి సాగర్ అనే యువకుడు తనను ప్రేమించి పెళ్లి చేసుకుంటానని నమ్మించి వేరే అమ్మాయిని పెళ్లి చేసుకుంటున్నాడని తెలుసుకుని ఆమె తీవ్ర మనస్థాపానికి గురై నమ్మిన వాళ్లందరూ మోసం చేయడంతో నేను బలవన్మరణానికి పాల్పడుతున్నట్లు నా చావుతోనైనా న్యాయం జరగాలని సూసైడ్ నోట్లో రాసి ఉంది. ఇది గమనించిన గ్రామ స్తులు చింతపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అప్పటికే ఆమె మరణించినట్లు వైద్యులు నిర్ధారించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపడుతున్నామని గూడెంకొత్తవీధి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ అశోక్ కుమార్, సబ్ ఇన్‌స్పెక్టర్ అప్పలసూరి తెలిపారు. శవ పంచనామ అనంతరం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు.

## జాతర ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఎస్.పి సతీష్ కుమార్

మోతుగూడెం, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త



సోమవారం జరిగే మన్యం కొండ (బడా యాత్ర) జాతర ఏర్పాట్లును అల్లూరి సీతారామరాజు జిల్లా ఎస్పి సతీష్ కుమార్ సీలేరు నది ఒడ్డున వున్నా ఫెర్రీ పాయింట్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా సీలేరు నదిని దాటి ఒడిస్సా పోల్లూరు ఒడ్డుకు చేరుకున్నారు. అక్కడ వున్నా మోటు పోలీసు స్టేషన్‌కు చెందిన సబ్ ఇన్‌స్పెక్టర్ లక్ష్మా, పంచాయితీ సెక్రటరీ శ్రీనివాస్ రెడ్డి, మన్యం కొండ జాతర కమిటీ అధ్యక్షులు భగవాన్ మహంతీని కలిశారు. జాతరకు ఎంత మంది భక్తులు వస్తారు వారికి ఏ విధమైన భద్రతా ఏర్పాట్లను కల్పిస్తున్నారు అని అడిగి తెలుసుకున్నారు. భక్తులు సీలేరు నది దాటడానికి ఒడిషా ప్రభుత్వం ఏర్పాటు చేసిన తాత్కాలిక ఫ్లోటింగ్ జెట్టి బ్రిడ్జిని పరిశీలించారు. ఎంత మంది భక్తులు ఈ బ్రిడ్జి మీద నడిస్తే ప్రమాదం జరగకుండా ఉంటుందని ఒడిషా రెవెన్యూ అధికారులను అడిగారు. నూట ఎనభై మంది భక్తులు ఈ బ్రిడ్జీ మీద ఎక్కడానికి వీలుగా ఉంటుందని తెలిపారన్నారు. అలాగే అమ్మవారికి మంగళ స్నానం జరిపించే పొల్లూరు జలపాతాన్ని కూడా సందర్శించారు. అక్కడ పనులను పర్యవేక్షించారు. స్థానిక విలేకరులతో మాట్లాడుతూ భక్తుల భద్రతకు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నాలుగు వందల మంది పోలీస్ సిబ్బందిని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా జాతర కమిటీ సభ్యులు పొల్లూరు శివాల యంలో ఎస్.పి, ఏఎస్పి, ఎస్పైలకు శాలువాల కప్పి సత్కరించారు. కార్యక్రమాన్ని విజయవంతంగా జరిగేలా చూడమని కోరారు. ఈ కార్యక్రమంలో ఎఎస్.పి. కేవి మహేశ్వరరెడ్డి మోతుగూడెం సబ్ ఇన్‌స్పెక్టర్ వాసంశెట్టి సత్తిబాబు ఎ.ఎస్.ఐ పట్టాభిరామయ్య పోలీస్ సిబ్బంది జాతర కమిటీ సభ్యులు మల్లికార్జున వరప్రసాద్ చింతా వికాస్ మద్దు శివరామకృష్ణ, శిరగం కామేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

## జీకేవీధి పోలీస్ క్వార్టర్స్ ప్రారంభం

### మహిళా పోలీసులకు ప్రశంసపత్రాలు, దివ్యాంగులకు బస్సు పాసులు అందజేసిన అల్లూరి జిల్లా ఎస్పీ సతీష్ కుమార్



గూడెంకొత్తవీధి ఫిబ్రవరి 24 ప్రభాతవార్త

గూడెంకొత్తవీధి మండల కేంద్రంలో గల పోలీస్ స్టేషన్‌లో నూతనంగా నిర్మించిన పోలీసు క్వార్టర్స్‌ను అల్లూరి జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎస్పీ సతీష్ కుమార్ మాట్లాడుతూ పోలీసు సిబ్బంది కుటుంబ సభ్యుల ఇబ్బందులను గుర్తించి పోలీసు డిపార్ట్‌మెంట్ నిధుల నుండి నూతనంగా క్వాటర్స్ నిర్మాణం చేపట్టడం జరిగిందని అన్నారు. మండలంలో మారుమూల ప్రాంతాలలో ఉన్నటువంటి అనేక సమస్యలను పరిష్కారానికి ప్రతి కేసును సవాలుగా తీసుకొని కొద్ది రోజులకే కేసుల పురోగతిని సాధించడంలో, సంఘ విద్రోహసక్తులకు అడ్డుకట్ట వేయడంలో, చింతపల్లి ఏఎస్పీ ప్రతాప్ శివకిషోర్ నేతృత్వంలో గూడెంకొత్తవీధి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ అశోక్ కుమార్, సబ్ ఇన్‌స్పెక్టర్ అప్పలసూరి, సీలేరు సబ్ ఇన్‌స్పెక్టర్ రామకృష్ణ, ఎంతగానో కృషి చేస్తున్నారని అభినందించారు. విధి నిరహణలో సిఆర్పిఎఫ్ సిబ్బంది ఎంతో చురుకుగా విధులు నిర్వహిస్తూ ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ప్రణాళికబద్ధంగా ముందస్తు చర్యలతో విధులు నిర్వహిస్తున్నారని శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా కీలకంగా వీధులను నిర్వహిస్తున్నారని అందుకు సహకరిస్తున్న 234 బెటాలియన్ ఎఫ్ కంపెనీ కమాండెంట్ బీరేంద్రకుమార్ పాత్ర ఎంతో కీలకమని అభినందించారు. మావోయిస్టు ప్రభావిత ప్రాంతాలైన మారుమూల గ్రామాలలో గిరిజనులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు దూరంగా ఉండాలంటూ ఎప్పటికప్పుడు మారుమూల గిరిజన ప్రాంత ప్రజల పరిస్థితులు అధ్యాయనం చేయడంలో సమస్యల పరిష్కారానికి కృషి చేయడంలో మహిళా పోలీసులు పాత్ర అమోఘమని కొనియాడారు. గతంలో ఎప్పుడు లేని విధంగా మెగా సదరం క్యాంప్ నిర్వహణలో పోలీసులతోపాటు మహిళా పోలీసుల ప్రాధాన్యత ఎంతో ఉందని అన్నారు. అనంతరం విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన పోలీసులకు, మహిళా పోలీసులకు ప్రశంస పత్రాలు, దివ్యాంగులకు బస్సు పాసులు అందజేశారు. ఈ కార్యక్రమంలో చింతపల్లి ఏఎస్పీ ప్రతాప్ శివ కిషోర్, గూడెంకొత్తవీధి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ అశోక్ కుమార్, సిఆర్పిఎఫ్ 234ఎప్ కంపెనీ బెటాలియన్ కమాండెంట్ బీరేంద్రకుమార్, సబ్‌ఇన్‌స్పెక్టర్ అప్పలసూరి, సిఆర్పిఎఫ్ సిబ్బంది, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## పెట్రోల్ బంకులలో తనిఖీలు నిర్వహించిన తహశీల్దార్ రాజ్‌కుమార్

### పెట్రోలు, డీజీలు విక్రయాలలో తప్పిదాలు జరిగితే చర్యలు తప్పవు

గూడెంకొత్తవీధి ఫిబ్రవరి 24 ప్రభాతవార్త



గూడెంకొత్తవీధి మండల కేంద్రంలో జాయింట్ కలెక్టర్ ఆదేశాల మేరకు గిరిజన సహకార సంస్థ నిర్వహిస్తున్న పెట్రోల్ బంకులను గూడెంకొత్తవీధి తహశీల్దార్ రాజకుమార్ శుక్రవారం తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా సిబ్బందితో మాట్లాడుతూ పెట్రోల్ డీజిల్ విక్రయాలలో ఎటువంటి తప్పిదాలు జరిగిన చర్యలు తప్పవని అన్నారు. పెట్రోల్ డీజీలు నాణ్యత లోపించడం సాంకేతిక సమస్యలు లేకుండా సిబ్బంది చొరవ చూపాలని సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గిరిజన సహ కార సంస్థ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శాసనమండలి సభ్యుడిగా నియమితులైన కోలా గురువులుని సత్కరించిన రాష్ట్ర పంచాయితీ రాజ్ ఛాంబర్ ఉపాధ్యక్షుడు మాజీ సర్పంచ్ చింతకాయల ముత్యాలు



పరవాడ, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త

విధేయతకు పట్టం కట్టిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగనన్న సామాన్య మధ్యతరగతి కుటుంబంలో జన్మించిన మత్స్యకార సామాజిక వర్గానికి చెందిన రాష్ట్ర మత్స్యకార కార్పొరేషన్ చైర్మన్ కోలా గురువులుని ఆంధ్రప్రదేశ్ శాసనమండలి సభ్యులుగా అవకాశం కల్పించిన శుభ సందర్భంగా విశాఖపట్నం కోలా గురువులు స్వగృహం నందు రాష్ట్ర పంచాయితీ రాజ్ ఛాంబర్ ఉపాధ్యక్షుడు మాజీ సర్పంచ్ చింతకాయల ముత్యాలు, మాజీ ఎంపిటీసి చింతకాయల అమ్మోరు, మాజీ ఉప సర్పంచ్ మెరిగి చంద్రరావు సురాడ పెంటరావు తదితర నాయుకులు మర్యాద పూర్వకంగా కలిసి దుశ్శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

## యువకుడు అదృశ్యంపై కేసు నమోదు



ఆనందపురం ఫిబ్రవరి 24 ప్రభాతవార్త

ఆనందపురం మండలం గంభీరం గ్రామపంచాయితీ, బోయపాలెం గ్రామంలో నివాసముంటున్న వెంపాడ పవన్‌కుమార్(23) అవంతి కాలేజీలో ద్వితీయ సంవత్సరం ఇంజనీరింగ్ చదువుతున్నాడు. ఎప్పటిలాగే మంగళవారం కాలేజీకి వెళ్లి వెళ్లాడు. అప్పటి నుండి ఇంటికి చేరుకోలేదు. కుటుంబీకులు అన్నిచోట్ల స్నేహితులు వద్ద వాకప్ చేయగా రాలేదని సమాచారం ఇచ్చారు. ఈ మేరకు తండ్రి రామచంద్ర రెడ్డి ఫిర్యాదు మేరకు ఎస్ ఎస్ శ్యామ్ సుందర్ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## ప్రాథమిక పాఠశాలలను సందర్శించిన మండల విద్యాశాఖాధికారిణి



భీమునిపట్నం, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త

భీమునిపట్నం మండల విద్యాశాఖాధికారిణి కె.ఎ. బాలామణి మజ్జిపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలను సందర్శించారు. ప్రాథమిక పాఠశాలలోని మూడు, నాలుగు, ఐదు తరగతులు మజ్జిపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మెర్జింగ్ అయిన సందర్భంగా అక్కడ సదుపాయాలను అడిగి తెలుసుకున్నారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులను వివిధ పాఠ్యాంశాలపై ప్రశ్నించారు. విద్యార్థుల సమాధానాలు సంతృప్తికరంగా ఉండడంతో ఏప్రిల్ నెలలో జరగబోయే పబ్లిక్ పరీక్షలకు ఇంకా బాగా ప్రిపేర్ అవ్వాలని సూచించారు. పబ్లిక్ పరీక్షలు ఎలా ప్రిపేర్ అవ్వాలో, ఎలా ప్రణాళికలు వేసుకోవాలో తెలియజేశారు. వారికి ప్రేరణ కలిగేలా మాట్లాడారు. ఉపాధ్యాయుల సమక్షంలో పాఠ్యాంశాలలో ఎటువంటి అనుమానాలు ఉన్న వాటిని వెంటనే నివృత్తి చేసుకోవాలని తెలియజేశారు. నాడు నేడు పనులను సమీక్షించారు. విద్యార్థులకు సరిపడా కూర్చునే బల్లలు ఉన్నాయా లేవా అని అడిగి తెలుసుకున్నారు. ఉపాధ్యాయుల డైరీలు, పాఠ్య ప్రణాళికలు పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు. అలాగే ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులు చక్కగా చదవడం రాయడం చేస్తున్నారని ఉపాధ్యాయులను అభినందించారు. అలాగే డిక్షనరీ ఉపయోగించడం నేర్పించాలని, అవసరమైన విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించాలని తెలియజేశారు. ఎప్పటికప్పుడు విద్యార్థుల నోటు పుస్తకాలు, వర్క్ బుక్స్ సరిదిద్దాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఉషారాణి, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వి.చిన్నమ్మలు ఉపాధ్యాయులు బాలాజీ, సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## వ్యాసరచన, డిబేటింగ్ పోటీలు ఆహ్వానం

భీమునిపట్నం, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త

సైన్స్ డే సందర్భంగా స్థానిక ఆదర్శ హిందీ ప్రేమ మండలి ఆధ్వర్యంలో విద్యార్థులకు వ్యాసరచన, డిబేటింగ్ పోటీలు తెలుగు, హిందీ భాషల్లో వేరువేరుగా 28న నిర్వహిస్తున్నట్లు మండలి అధ్యక్షుడు కె.ఎస్.ఆర్.కృష్ణారావు తెలిపారు. స్థానిక నెహ్రూ జీవీఎంసీ హైస్కూల్ 26న ఉదయం 10 గంటల నుంచి 11 వరకు భారతరత్న డాక్టర్ సి.వి.రామన్ జీవిత విశేషాలపై వ్యాసరచన పోటీలు, 11 నుంచి ఐదు నిమిషాలు వ్యవధిలో డిబేటింగ్ పోటీలు నిర్వహించనున్నారు. ఒక్కొక్క విభాగం నుంచి ముగ్గురు విజేతలను ఎంపిక చేసి సైన్స్‌డే రోజు బహుమతులు అందించనున్నారు.

## పాత చలానాల వసూలుపై దృష్టిపెట్టిన పోలీసులు

నర్సీపట్నం ఫిబ్రవరి 24 ప్రభాతవార్త



నర్సీపట్నం టౌన్ పోలీస్ స్టేషన్ సిబ్బంది పెండింగ్లో ఉన్న పాత చలానాల వసూలుపై దృష్టి సారించారు. చలానాలు పెండింగ్లో ఉన్నాయన్న విషయం గ్రహించిన టౌన్ సీఐ గణేష్ ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేశారు. షాపింగ్ మాల్స్ వద్ద పార్కింగ్ చేసిన వాహనాలను చేసిన నేపథ్యంలో అత్యధిక వాహన చోదకులు చలానాలు కట్టాల్సిన విషయం బయటపడింది.

## చోడవరం కోర్టు అదనపు జ్యుడీషియల్ జడ్జిగా స్వర్ణ



చోడవరం ఫిబ్రవరి 24 ప్రభాతవార్త

చోడవరం కోర్టు అదనపు జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్‌గా జి స్వర్ణ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఈమె కాకినాడ నుంచి ఇక్కడకు వచ్చారు. ఇంతకుముందు ఈమె ప్రభుత్వ న్యాయవాదిగా పని చేస్తూ మెజిస్ట్రేట్ పరీక్షల్లో ఉత్తీర్ణులై చోడవరం కోర్టుకు అదనపు జ్యూడిషియల్ మేజిస్ట్రేట్‌గా నియామకం అయ్యారు. దీంతో శుక్రవారం మేజిస్ట్రేట్ బాధ్యతలు స్వీకరించారు.

25-02Pg5EX HN:Layout 1 2/25/23 12:20 AM Page 1



# పాక్ అఫ్ఘాన్ తోర్ఖామ్ సరిహద్దుమూసివేత
## వందలాదిగా నిలిచిపోయిన రవాణా ట్రక్కులు



**ఇస్లామాబాద్, ఫిబ్రవరి 24:** పాకిస్థాన్ అఫ్గనిస్తాన్ దేశాలమధ్య పరిహద్దుగా ఉన్న తోర్ఖామ్ చెక్‌పోస్టును గడచిన ఐదు రోజులుగా మూసివేయడంతో ఎగుమతిదారులు తీవ్ర నష్టాలను ఎదుర్కొంటున్నారు. సరిహద్దు వివాదాల ఉద్రిక్తతల నేపథ్యంలో పాకిస్థాన్ గడచిన ఐదురోజులుగా ఈ చెక్‌పోస్టును మూసివేసింది. దీనితో సుమారు ఏడువేలకుపైగా ట్రక్కులు అఫ్ఘన్‌సరిహద్దు మీదుగా వెళ్లలేక నిలిచిపోయాయి. ఫలితంగా కోడిగుడ్లు, ఇతర పౌల్ట్రీ ఉత్పత్తులతోపాటు పండ్ల రసాలు, కూరగాయలు, పండ్లు వంటివి మొత్తం ట్రక్కుల్లోనే నిలిచిపోవడంతో ఇవన్నీ కూడా చెడిపోయే ప్రమాదం ఉందని ఎగుమతిదారుల సమాఖ్య ఆరోపిస్తోంది. పాకిస్థాన్‌ప్రభుత్వం సరిహద్దు క్రాస్‌పాయింట్‌ను మూసివేయడంవల్లనే ఉత్పత్తుల రవాణాకు తీవ్ర ఆటంకం ఏర్పడిందని వాణిజ్య వర్తకసంఘాలు ఆరోపించాయి. ఒపక్క ఆఫ్ఘన్ వైపున ఉన్న సరిహద్దు పాయింట్‌ను ప్రారంభించినా పాకిస్థాన్ అధికారులు మాత్రం తమవైపు క్రాస్‌పాయింట్‌ను ప్రారంభిం చలేదని వర్తకలు ఆరోపిస్తున్నారు. రెండుదేశాలమధ్య ఒకపర్యాయం చర్చలు జరిగిన తర్వాతమాత్రమే ప్రారం భించ నున్నట్లు అదికారులు చెపుతున్నారు. ఇస్హాద్ మమంద్ మాట్లాడుతూ ఆఫ్ఘన్‌వైపునుంచి మాకు ఎలాంటి సమాచారం లేదని, వారివైపు సరిహద్దును ఎందుకు మూసివేసారన్నది చెప్పడంలేదని అన్నారు. ఆదివారం మూసివేసిన చెక్‌పోస్టు మళ్లీ ఎందుకు తిరిగి తెరిచారు వీటివెనుక కారణాలను కూడా తెలియేయాల్సి ఉందన్నారు. సరిహద్దుప్రోటోకాల్ ప్రకారం రెండువైపులా సమావేశం జరిగిన తర్వాత మాత్రమే ఎలాంటి చర్యలయినా చేపట్టాల్సి ఉంది. అయితే ఏకపక్షంగా ఆఫ్ఘన్ తమ సరిహద్దుమూసివేసి మళ్లీ తెరుస్తున్నారని పాక్ ఆరోపిస్తోంది. భవిష్యత్తులోకూడా పరస్పరం ఆమోదయోగ్యమైన ఒక నిర్ణయానికి రావాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. తోర్ఖాం సరిహద్దును ప్రారంబి స్తున్నారన్న సమాచారంతో వందలాదిమంది అఫ్ఘన్ జాతీయులు మహిళలు చిన్నపిల్లలతో భారీ సంఖ్యలో అక్కడకు చేరుకున్నారు. కానీ తీరా తెరవడం లేదని తెలిసి ఎంతో నిరాశకు గురయ్యారు. ప్రస్తుతం ఆఫ్ఘనిస్తాన్‌లో ఆహార కొరతను ఎదుర్కొంటున్నారు. గోదాముల్లోనే తాత్కాలిక వసతులు ఏర్పాటుచేసుకుంటున్నారు. బ్రిటిష్ కాలం నాటి రైల్వే సొరంగాల్లో మరికొందరు తలదాచుకుంటున్నారు. ఎలాంటి వసతులు లేవు. స్థానిక స్వచ్ఛంద సంస్థ వారికి ఆహారం, దుస్తులు, మందులు ఇస్తోంది. ఇలాంటి వాతావరణంలో మహిళలు పూర్తి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సుదీర్ఘ కాలంపాటు అత్యంత రద్దీ అయిన ఈ సరిహద్దును మూసివేయడంవల్ల ద్వైపాక్షిక వాణిజ్యానికి గండిపడుతోంది. వందలాదిగా లోడ్ అయిన ట్రక్కులు రెండువైపులా నిలిచిపోయాయి. చికెన్; చేపల డీలర్లు మాట్లాడుతూ తమ లారీలను తాము వెనక్కి పెషావర్‌కు తీసుకుపోయామని, ఈ జాప్యం వల్ల అవిచెడిపోయేప్రమాదం ఉందన్నారు. కూరగాయలు, తాజా పండ్లు, బియ్యం, చక్కెర ఇతర ఉత్పత్తులు ఉన్న ట్రక్కులు రోడ్ పక్కనే నిలిపివేసారు. షాగాయ్ సరిహద్దు పాయింట్‌నుంచి 20 కిలోమీటర్లమేర ట్రక్కులునిలిచిపోయాయని చెపుతున్నారు. ఆఫ్ఘన్ రాజధాని కాబూల్‌కు డెలివరీ చేయాల్సిన ఉత్పత్తులు రవాణా ఆటంకంతో విపరీత జాప్యం జరిగిన తమకు ఎంతో నష్టం వాటిల్లుతున్నదని ట్రక్కు యజమానులు చెపుతున్నారు. కొందరయితే ట్రక్కుల్లోని ఉత్పత్తులను దోపిడీచేసుకుని తరలించుకు పోతున్నారని, తామేమీ చేయలేకపోతున్నట్లు వాపోయారు. గడచిన ఐదురోజులుగా నిలిచిపోవడంవల్ల, సరిహద్దును మూసివేయడంవల్ల రెండువైపులా వ్యాపారులకు సుమారు ఐదొందల కోట్లు నష్టం వచ్చి ఉంటుందని కస్టమ్స్ ఏజెంట్, కోల్ డీలర్ ఇబ్లాన్ ఆలీ చెప్పారు. ఇలాంటి సమస్యలు ద్వైపాక్షిక వాణిజ్యాన్ని దెబ్బ తీస్తాయని ఆయన అన్నారు.

# ప్రపంచ బ్యాంకు అధ్యక్షుడిగా భారతీయుడు



## మాస్టర్‌కార్డ్ అజయ్‌బంగా నియామకం
### నామినేట్ చేసిన అమెరికా అధ్యక్షుడు జోబైడెన్

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 24:** భారతీయుల ఖ్యాతి ఖండాంతరాలు దాటింది. ప్రపంచంలోనే మేటి సంస్థలకు పలువురు భారతీయులు సారథ్యం వహిస్తున్నారు. తాజాగా, మరో భారతీయుడు ప్రతిష్టాత్మక పదవికి అడుగు దూరంలో ఉన్నాడు. భారత సంతతికి చెందిన వ్యాపారవేత్త అజయ్ బంగాను ప్రపంచబ్యాంకు అధ్యక్ష పదవికి నామినేట్ చేస్తున్నట్లు అమెరికా అధ్యక్షుడు జోబైడెన్ ప్రకటించారు. బంగా నామినేషన్‌కు ప్రపంచ బ్యాంకు డైరెక్టర్లబోర్డు ఆమోద ముద్ర వేయడం తరువాయి. అన్నీ అనుకున్నట్లు సాగితే ప్రపంచ బ్యాంకు అధ్యక్ష పదవిని చేపట్టిన తొలి భారతీయ అమెరికన్‌గా సిక్కు అమెరికన్‌గా బంగా చరిత్ర సృష్టిస్తారు. 63 ఏళ్ల బంగా ప్రస్తుతం జనరల్ అట్లాంటిక్ కంపెనీ వైస్ చైర్మన్‌గా ఉన్నారు. గతంలో మాస్టర్‌కార్డ్ అధ్యక్షుడిగా, సిఇఒగా విధులు నిర్వర్తించారు. 2016లో భారత ప్రభుత్వం నుంచి పద్మశ్రీ పురస్కారం అందుకున్నారు.

అత్యంత కీలకమైన ప్రస్తుత తరుణంలో ప్రపంచ బ్యాంకును ముందుండి నడిపించగల సామర్థ్యం బంగాకు ఉందని బైడెన్ విశ్వాసం వ్యక్తం చేయడం గమనార్హం. మూడు దశాబ్దాల పాటు పలు అంతర్జాతీయ సంస్థలను విజయవంతంగా నడిపించిన అనుభవం ఆయన సొంతమని అమెరికా అధ్యక్షుడు తన ప్రకటనలో పేర్కొన్నారు. పర్యావరణ మార్పుల అంశం సహా ప్రపంచం ముందున్న ప్రస్తుత అన్ని సవాళ్లను బంగా సమర్థంగా ఎదుర్కోగలరని ఆశాభావం వ్యక్తం చేశారు. అమెరికా ఉపాధ్యక్షురాలు కమలా హారిస్‌తో ఆయన గతంలో సన్నిహితంగా పనిచేశారు. తాను పదవి నుంచి త్వరలోనే తప్పుకుంటానని ప్రపంచ బ్యాంకు ప్రస్తుత అధ్యక్షుడు డేవిడ్ మాల్పస్ ఇటీవల ప్రకటించిన సంగతి తెలిసిందే. వాస్తవానికి 2024 చివరకు ఆయన పదవీకాలం ఉండగా దాదాపు రెండేళ్ల ముందు తప్పుకుంటున్నారు. దీంతో కొత్త అధ్యక్షుడి ఎంపిక అనివార్యమయింది. అధ్యక్ష పదవికి నామినేషన్ ప్రక్రియ మార్చి 29 వరకు కొనసాగుతోంది. అనంతరం బోర్డులోని డైరెక్టర్లు ఎవరివైపు మొగ్గుచూపితే వారే అధ్యక్షుడవుతారు.

సాధారణంగా ప్రపంచ బ్యాంకు అధ్యక్షుడు అమెరికన్, ఐఎంఎఫ్‌చీఫ్‌గా యూరోపియన్లే కొనసాగుతారు. అయితే మొదటిసారి అమెరికాయేతర వ్యక్తి నామినేట్ కావడం విశేషం. ప్రపంచ బ్యాంకులో అమెరికా అధిక వాటాలను కలిగి ఉంది. బైడెన్ యంత్రాంగంలోని ఓ సీనియర్ అధికారి మాట్లాడుతూ మాస్టర్ కార్డు, జనరల్ అట్లాంటిక్ సంస్థలో వాతావరణ మార్పులను ఎదుర్కోవడం, హరిత పరివర్తనసుశక్తివంతం చేయడంలో సహకరించేలా ప్రైవేట్ మూలధనాన్ని సమీకరించడానికి అజయ్‌ప్రాధాన్యతనిచ్చాడు. ఇవి ప్రపంచ బ్యాంకులో రాబోయే సంవత్సరాల్లో అతని సామర్థ్యాన్ని నడిపించే అనుభవాలు, ప్రాధాన్యతలు అని వ్యాఖ్యానించారు.

## ఫిలడెల్ఫియా స్కూలువద్ద కాల్పులు ఏడుగురికి తీవ్ర గాయాలు

**ఫిలడెల్ఫియా,ఫిబ్రవరి 24:** ఫిలడెల్ఫియా స్కూలులో జరిగిన కాల్పుల్లో ఏడుగురికి తీవ్రగాయాలయ్యాయి. వారిలో రెండేళ్ల చిన్నారి కూడా ఉంది. మరో ఐదుగురు పిన్నవయస్కులే ఉన్నట్లు తేలింది. సాయంత్రం ఆరుగంటల తర్వాత స్ట్రాబెర్రి మాన్సన్ పరిసరాల్లోనే ఈ కాల్పుల శబ్దం వినిపించిందని పోలీసులు తెలిపారు. తీవ్రంగా గాయపడిన వారిలో రెండేళ్లచిన్నారిపరిస్థితి స్థిరంగా ఉందని చెపుతున్నారు. ఐదుగురు బాలురు కూడా తీవ్రంగా గాయపడ్డారు. వారందరినీ ఆసుపత్రిలోచేర్చారు. 31 ఏళ్ల మహిళ కూడా వీరిలో ఉందని పోలీసులు తెలిపారు. కాల్పులుజరపడానికి గల కారణాలు మాత్రం తెలియడంలేదు. ఫిలడెల్ఫియా స్కూలుబోర్డు అధ్యక్షుడు రెగినాల్డ్ స్ట్రీటర్ మాట్లాడుతూ స్కూలు బయట కాల్పులుజరిగాయని, ఎలిమెంటరీ స్కూలు సమీపంలో ఈసంఘటన జరిగిందని స్కూలు పూర్తయిన తర్వాతనే కాల్పులుజరిగాయని ఆయన వివరణ ఇచ్చారు.

## ఇండోనేసియా రేవులో తొలిసారి సబ్‌మెరైన్ నిలిపిన భారత్!



**జకర్తా, ఫిబ్రవరి 24:** దక్షిణ చైనా సముద్రంపై పెత్తనం కోసం ప్రపంచ దేశాలతో చైనా వివాదం ముదురుతున్న సమయంలో కీలక పరిణామాలు చోటు చేసుకొన్నాయి. ఆసియా దేశాలతో సంబంధాలను భారత్ బలోపేతం చేసుకుంటోంది. భారత్‌కు చెందిన ఓ సబ్‌మెరైన్ తొలిసారి ఇండోనేషియాలోని రేవులో లంగరేసింది. దాదాపు 3వేల టన్నుల బరువైన 'ఐఎన్‌ఎస్ సింధుకేసరి' సుందా జలసంధి మీదుగా జకర్తా చేరుకొంది. భారత యుద్ధ నౌకలు, ఇండోనేషియా, ఇతర ఆసియా దేశాలను తరచూ సందర్శిస్తుంటాయి. కానీ ఒక సబ్‌మెరైన్‌ను భారత జల సరిహద్దులకు దూరంగా మోహరించడం ఇదే మొదటిసారని నౌకాదళ సీనియర్ అధికారులు వెల్లడించారు. భారతన-ఇండోనేషియా యేటా రెండు సార్లు సంయుక్తంగా గస్తీ నిర్వహిస్తాయి. గతేడాది డిసెంబర్‌లో కూడా వీటిని నిర్వహించాయి. ఇరు దేశాలు వ్యూహాత్మక, రక్షణ సంబంధాలను బలోపేతం చేసుకొంటున్నాయి. ఈ క్రమంలోనే 2018లో రక్షణ సహకార ఒప్పందంపై సంతకాలు చేశాయి. 2018లో ఐఎన్‌ఎస్ సింధు కేసరికి రూ.1,197 కోట్లు వెచ్చించి రష్యాలో పలు అత్యాధునిక సౌకర్యాలను కల్పించి జీవితకాలం పొడిగించేందుకు చర్యలు తీసుకొన్నారు. దీంతో పాటు మరో నాలుగు సింధుఘోష్ శ్రేణి, హెచ్‌డి డబ్ల్యూ శ్రేణి సబ్‌మెరైన్లలో కూడా ఇటువంటి చర్యలు చేపట్టారు. చైనా వేధింపులకు ప్రధాన బాధిత దేశాల్లో ఫిలిప్పీన్స్ కూడా ఒకటి. ఈ దేశానికి చెందిన 21 మంది సైనిక సిబ్బంధికి ఇటీవలే నాగ్‌పుర్‌లో బ్రహ్మోస్ తయారీపై భారత్ శిక్షణ ఇచ్చింది. సముద్ర తీరాల్లో మోహరించే యాంటీషిప్ శ్రేణి బ్రహ్మోస్‌ను త్వరలోనే ఫిలిప్పీన్స్‌కు భారత్ సరఫరా చేయనుంది.

## జోయలుక్కాస్‌పై ఎన్‌ఫోర్స్‌మెంట్ దాడులు




**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 24:** కేరళ కేంద్రంగా దేశవ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో బంగారు ఆభరణాల వ్యాపారం నిర్వహిస్తున్న ప్రముఖ సంస్థ జోయలుక్కాస్‌పై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అదికారులు దాడులునిర్వహించారు. పశ్చిమాసియా దేశాలు, భారత్‌లలో అనేక బంగారు ఆభరణాల షోరూమ్‌లను నిర్వహిస్తున్న ఈ సంస్థ ఇటీవలే జారీచేసిన 2300 కోట్ల ఐపిఒనును ఉపసంహరించుకుంటున్నట్లుప్రకటించింది. కేరళ త్రిశూర్‌కేంద్రంగా ఉన్న ఈ చైన్‌షోరూమ్‌లలో అనేక చోట్ల సోదాలునిర్వమించింది. విదేశీ కరెన్సీ నిర్వహణ చట్టం ఉల్లంఘనకు పాల్పడిందన్న ఆరోపణలపైనే ఈ దాడులుజరిగాయి. అంతేకాకుండా దుబాయికి హవాలా సాయంతో నిధులు బదలీచేసిందని అభియోగాలున్నాయి. ఈ జ్యుయెలరీ మార్ట్ ఉన్న ఐదు ప్రాంతాల్లో దాడులునిర్వహించింది. వాటిలో కంపెనీ సిఎండి 50వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో శోభా సిటీలో ఉన్న నివాసాన్ని కూడా సోదాచేసారు. మొత్తం 300 కోట్లకుపైబడిన హవాలా లావాదేవీలను గుర్తించినట్లు తేలింది. ఇందుకుసంబంధించి 305 కోట్ల విలువైన ఆస్తులు ఇతరపత్రాలను జప్తు చేసింది. డాక్యుమెంట్లు, ఎలక్ట్రానిక్, కంప్యూటర్ ఫరికరాలు మొత్తం స్వాధీనంచేసుకున్నారు. అంతేకాకుండా సేకరించిన ఆధారాలను ఇంటరాగేషన్‌కు ముందు పరిశీలనచేసినట్లు తేలింది. ఈవారంలోనే జోయాలుక్కాస్ తన 2300 కోట్ల ఐపిఒను విత్‌డ్రాచేసుకుంది. సెబీ వెబ్‌సైట్‌లో ఇందుకు సంబంధించిన వివరాలుకూడా వచ్చాయి. తన ఆర్థికఫలితాలను ప్రకటించేముందు కొన్ని సవరణలు, మార్పులు, పునఃపరిశీనలలుచేయాల్సి ఉందని స్టాక్‌మార్కెట్‌లో లిస్టింగ్‌కు ముందు సమగ్రపరిశీలన అవసరమని జోయాలుక్కాస్ సిఇఒ బేబీజార్జ్ చెప్పారు. ఐపిఒకు మళ్లీ దరఖాస్తుచేయాలనే ముందు ఉపసంహరించామని తెలిపారు. మార్కెట్ స్థితిగతులకు అనుగుణంగా ముందుకుపోతామని సిఇఒ చెప్పారు. 2022లో కంపెనీ తన డిఆర్‌హెచ్‌పిని దాఖలుచేసింది. పబ్లిక్ ఇష్యూద్వారా నిధులుసేకరించనున్నట్లు వాటిలో పొందుపరిచింది. 2022 మార్చి ముసాయిదా వివరాలప్రకారం కంపెనీ ఐపిఒ కొన్ని రుణాలను చెల్లించడంతోపాటు కొత్తస్టోర్లను తెరిచేందుకు వినియోగిస్తారు. దేశంలో మొత్తం 68 నగరాల్లో 85 షోరూంలు నిర్వహిస్తున్న ఇపుడు ఇడి నజర్‌పడింది.

## ప్రపంచదేశాల్లో పెరుగుతున్న కరోనా మరణాలు
### 68 లక్షలకు చేరువగా వైరస్ మృతులు
### 67.93 కోట్లకుపెరిగిన కరోనా బాధితులు

జెనీవా,ఫిబ్రవరి 24: ప్రపంచదేశాల్లో కరోనా కేసులు రోజురోజుకూ పెరుగుతున్నాయి. చిన్నదేశాల్లో ఈకొత్తకేసులతో మరింత కలవరం వ్యక్తం అవుతోంది. ప్రపంచ వ్యాప్తంగా శుక్రవారం నాటికి మొత్తం 67.93 కోట్లమందికికరోనాసోకి 67.96 లక్షలమంది చనిపోయారు. మరో 40,447 మందిపరిస్థితి విషమంగా ఉంది. రికవరీలు 65.21కోట్లవరకూ రికవరీలుంటే మరో 2.04 కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 24.60 కోట్లమందికి కరోనాసోకి వారిలో 20.15 లక్షలమంది చనిపోయారు. మరో 6492 మంది పరిస్థితి విషమించింది. రికవరీలు 24.17 కోట్లకుపైగా నమోదుకాగా 23.88 లక్షలమంది ఇప్పటికీ ఆసుపత్రుల్కోలనే కొనసాగుతున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 12.44 కోట్లమందికి కరోనాసోకి వారిలో 16.09 లక్షలమందిచనిపోయారు. మరో 7591 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 11.96కోట్లకుపైగా నమోదుకాగా మరో 31.80 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం కరోనా బాధితులు 21.41 కోట్లకుపైగా నమోదుకాగా వారిలో 15.35 లక్షలమందిచనిపోయారు. మరో 15,557 మందిపరిస్థితి ఆందోళనకరంగా ఉంది. రికవరీలు 19.87కోట్లకుపైగా ఉన్నాయి. వీరుకాకుండా మరో 1.38 కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో 6.79 కోట్లమందికి కరోనాసోకి వారిలో 13.50 లక్షలమందిచనిపోయారు.మరో 10,196 మందిపరిస్థితి ఆందోలనగా ఉంది. రికవరీలు 6.62 కోట్లమందికి కరోనాసోకి వారిలో 4.02 లక్షలమంది ఇప్పటికీ ప్రాణాలపై ఆశతో ఆసుపత్రుల్లోనే కొనసాగుతున్నారు. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.279 కోట్లమందికికరోనాసోకి 2,58,576 మందిచనిపోయారు. రికవరీలు 1.20 కోట్లకుపైగా ఉన్నాయి. మరో 4,57,754మందిపరిస్థితి ఆందోళనకరంగా ఉంది. 19 ద్వీపకల్పదేశాల్లో మొత్తం 1.40 కోట్లమందికి కరోనాసోకి వారిలో 26,.076 మందిచనిపోయారు. రికవరీలు 1.38 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1,34,831 మంది పరిస్థితి ఆందోళనకరంగా ఉంది.

## ఉక్రెయిన్, రష్యా వార్
### భారత్, చైనా ఓటింగ్‌కు గైర్హాజర్

**మాస్కో, ఫిబ్రవరి 24:** రష్యా-ఉక్రెయిన్ యుద్ధంపై భారత్ తన వైఖరిని మరోసారి చాటుకుంది. శాంతికి దౌత్యం మాత్రమే ఆచరణీయమైన మార్గమని పేర్కొంది. ఉక్రెయిన్‌లో శత్రుత్వానికి ముగింపు పలకాలని, తన బలగాలను ఉపసంహరించుకోవాలని ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ (యుఎన్‌జిఎ)లో తీర్మానం ప్రవేశపెట్టారు. అయితే ఈ తీర్మాన ఓటింగ్‌కు భారత్ దూరంగా ఉంది. కాగా చారిత్రక ఓటింగ్‌లో, తీర్మానానికి అనుకూలంగా 141 మంది ఓటు వేశారు. భారత్, చైనా సహా 32 దేశాలు ఓటింగ్‌కు గైర్హాజరయ్యారు. ఏడు దేశాలు తీర్మానానికి వ్యతిరేకంగా ఓటు వేశాయి. ఉక్రెయిన్‌లో సమగ్రమైన, న్యాయమైన, శాశ్వతమైన శాంతిని చేరుకోవాలని అసెంబ్లీ మాస్కోను కోరింది. 193 మంది సభ్యుల జనరలన అసెంబ్లీ ఉక్రెయిన్, దాని మద్దతు దేశాలు ఈ ముసాయిదా తీర్మానాన్ని తీసుకొచ్చాయి. భారత్ బహుపాక్షికతకు స్థిరంగా కట్టుబడి ఉంది. యుఎన్ చార్టర్ యొక్క సూత్రాలను సమర్థిస్తుంది. మేము ఎల్లప్పుడూ చర్చలు, దౌత్యం మాత్రమే ఆచరణీయమైన మార్గంగా భావిస్తాం. ఈ రోజు తీర్మానం పేర్కొన్న లక్ష్యాన్ని మేము గమనించాము. అయితే మన లక్ష్యాన్ని చేరుకోవడంలో దాని స్వాభావిక పరిమితులను పరిగణనలోకి తీసుకుంటాము. శాశ్వత శాంతిని సాధించాలనే లక్ష్యంతో మేము దూరంగా ఉండవలసి ఉంటుంది అని భారత ప్రతినిధి కాంబోజ్ చెప్పారు. ' మానవుల ప్రాణాలను పణంగా పెట్టి ఎటువంటి పరిష్కారమూ రాదని మేము నిరంతరం వాదిస్తున్నాము. ఈ నేపథ్యంలో ఇది యుద్ధ యుగం కాదన్న మన ప్రధాని ప్రకటన పునరుద్ఘాటిస్తుంది. శత్రుత్వం, హింసను పెంచడం ఎవరికీ ప్రయోజనం కలిగించదు' అని చెప్పారు. సాయుధ పోరాటాల పరిస్థితులలో పౌరులు, పౌర మౌలిక సదుపాయాలు లక్ష్యంగా ఉండకుండా చూసేందుకు అంతర్జాతీయ సూత్రాలు, న్యాయశాస్త్రం సంఘర్షణలో పక్షాలపై బాధ్యత వహిస్తుందని కాంబోజ్ తెలిపారు. ఉక్రెయిన్ వివాదానికి సంబంధించి భారతదేశం అనుసరిస్తున్న విధానం ప్రజల కేంద్రంగా కొనసాగుతుందని ఆమె అన్నారు. భారతదేశం ఉక్రెయిన్‌కు మానవతా సహాయం, గ్లోబల్ సౌత్‌లోని పొరుగువారిలో ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న కొందరికి ఆర్థిక సహాయం రెండింటినీ అందిస్తోందన్నారు. ఉక్రేనియన్ ప్రెసిడెంట్ వోలోడిమిర్ జెలెన్స్కీ అధ్యక్ష కార్యాలయ అధిపతి ఆండ్రీ యెర్మాక్, భారతదేశ జాతీయ భద్రతా సలహాదారుతో ఐక్యరాజ్యసమితి తీర్మానం గురించి మాట్లాడారు. తమ తీర్మానానికి మద్దతు ఇవ్వాలని కోరారు. కానీ భారత్ జాతీయ ప్రయోజనాల దృష్ట్యా ఈ ఓటింగ్‌కు దూరంగా ఉంది. భారత్, రష్యాకు ఎప్పటి నుంచి మంచి సత్సంబంధాలు ఉన్నాయి.

## ఛత్తీస్‌గఢ్‌లో ఘోర రోడ్డు ప్రమాదం
### 11 మంది మృతి
### 10 మందికిపైగా గాయాలు

**రాయ్‌పూర్, ఫిబ్రవరి 24:** ఛత్తీస్‌గఢ్ బలోదా బజార్ జిల్లా ఖమారియా గ్రామం సమీపంలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ట్రక్కు, పికప్ వాహనం ఢీకొన్న ఘటనలో 11 మంది చనిపోయారు. మరో 10 మందికిపైగా గాయపడ్డారు. మృతుల్లో నలుగురు చిన్నారులు కూడా ఉన్నారు. స్థానికుల సాయంతో వీరిని ఆసుపత్రికి తరలించినట్లు అధికారులు తెలిపారు. వైద్యుల సిఫార్సు మేరకు క్షతగాత్రుల్లో కొందరిని రాయ్‌పూర్ ఆసుపత్రికి తీసుకెళ్లినట్లు చెప్పారు. ఇది భటపరా రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో గురువారం అర్ధరాత్రి లారీ, పికప్ వాహనం ఢీకొన్నాయి. విషయం తెలిసిన వెంటనే పోలీసులు సంఘటనా స్థలానికి చేరకుని క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించారు. పికప్ వాహనంలో ఉన్నవాంతా ఓ ఫంక్షన్‌కు వెళ్లి తిరిగివస్తుండగా ఈ ప్రమాదం జరిగింది. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. ఈ ఘటనపై ఛత్తీస్‌గఢ్ సిఎం భూపేశ్ బఘేల్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు. బాధిత కుటుంబాలకు అవసరమైన సాయం అందించాలని సూచించారు. రెండు వారాల క్రితం కంకేర్ జిల్లాలో కూడా ఇలాంటి ఘటనే జరిగింది. స్కూల్ పిల్లలతో వెళ్తున్న ఆటోను ట్రక్కు ఢీకొట్టింది. ఈ దుర్ఘటనలో ఏడుగురు చిన్నారులు ప్రాణాలు కోల్పోయారు. మరొక చిన్నారితో పాటు ఆటో డ్రైవర్‌కు తీవ్రగాయాలయ్యాయి.

## తొలిమహిళా రాష్ట్రపతి ప్రతిభాసింగ్ భర్త కన్నుమూత

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 24:** భారత తొలి మహిళా రాష్ట్రపతి ప్రతిభా పాటిల్‌భర్త దేవీసింగ్ షెకావత్‌కన్నుమైసారు. ఆయన వయసు 89 సంవత్సరాలు, రెండురోజులక్రితం ఆయన గుండెపోటుకు గురయ్యారు. దీనితో ఆయనను పూణెలోని కెఇఎం ఆసుపత్రిలో చేర్చారు. ఆసుపత్రిలోచికిత్స పొందుతూ ఆయన ఈ ఉదయం 9.30 గంటలకు తుదిశ్వాస విడిచారు. ఈ రోజు సాయంత్రం ఆరు గంటలకు పూణెలో ఆయన అంత్యక్రియలను నిర్వహించనున్నారు.



దేవీసింగ్ షెకావత్ ఎమ్మెల్యేగా కూడా చేసారు. అమ్రావతి నియోజకవర్గంనుంచి 1985లో ఎమల్యేగా గెలిచారు. ఆయన గొప్ప విద్యావేత్తకూడా. 1972లో ముంబయి యూనివర్సిటీనుంచి ఆయన పిహెచ్‌డిచేసారు. అమ్రావతి తొలిమేయర్‌గాకూడా ఆయన పనిచేసారు. భారత దేశ తొలి జెంటిల్మన్(మహిళా రాష్ట్రపతి భర్త)గా ఆయన రికార్డుల్లోకి వచ్చారు. ఆయన మృతిపట్ల రాజకీయ ప్రముఖులు సంతాపాన్ని ప్రకటిస్తున్నారు.



## ఈశాన్య భారత్‌ను కాంగ్రెస్ ఎటిఎంలా వాడుకొంది ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 24:** ఈశాన్య భారత్‌లోని రాష్ట్రాలను కాంగ్రెస్ పార్టీ ఎటిఎంలా వాడుకొందని, అదే బిజెపి మాత్రం అక్కడి 8 రాష్ట్రాలను అష్టలక్ష్మిలా చూస్తోందని ప్రధాని నరేంద్ర మోడీ అన్నారు. తాము ఆ ప్రాంతాల అభివృద్ధికి కృషి చేస్తున్నామన్నారు. ఆయన నాగాలాండ్‌లోని దిమాపూర్‌లో నిర్వహించిన ఎన్నికల సభలో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో శాంతి కోసం బిజెపి చేసిన కృషి ఫలితంగానే ఇప్పుడు రాష్ట్రంలో 1958 ఆర్మ్‌డు ఫోర్సెస్ చట్టాన్ని తొలగించామని వెల్లడించారు. మీ ప్రజలను మీరు నమ్మకపోతే దేశాన్ని పాలించలేరు. వారి సమస్యలను గౌరవించి పరిష్కరించాలి. మొదట్లో ఈశాన్య భారతంలో వేర్పాటు రాజకీయాలు జరిగేవి. మేము వాటిని పాలన ఆధారంగా జరిగేలా నిర్ణయించాం. బిజెపి మతం లేదా ప్రాంతం ఆధారంగా ప్రజలపై వివక్ష చూపదు అని ప్రధాని పేర్కొన్నారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్న సమయంలో కేవలం రాజకీయ అస్థిరత్వం మాత్రమే నాగాలాండ్‌లో ఉండేదని ప్రధాని అన్నారు. ఢిల్లీ నుంచి రిమోట్ కంట్రోల్ ద్వారా ఈశాన్య భారత్‌ను పాలించేవారని ఎద్దేవా చేశారు. ఈ ప్రాంతం అభివృద్ధికి కేటాయించిన నిధులను కాంగ్రెస్ హయాంలో మళ్లించేవారని విమర్శించారు. ఢిల్లీ నుంచి దిమాపూర్ వరకు వారసత్వ రాజకీయాలకే ప్రాధాన్యమిచ్చేవారని, బిజెపి నేతృత్వంలోని ఎన్‌డిఎ ప్రభుత్వం మాత్రం ఈ రాష్ట్రానికి శాంతి, పురోగతి, శ్రేయస్సే లక్ష్యంగా పనిచేస్తోందని మోడీ వెల్లడించారు. సాంకేతికతను వినియోగించుకుని బిజెపి ప్రభుత్వం అవినీతికి కళ్లెం వేసిందన్నారు. దీనిలో భాగంనే ఢిల్లీ నుంచి వచ్చే సొమ్ము నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లోనే జమ అవుతుందన్నారు.

## గుజరాత్ అమృత్‌కాల్ బడ్జెట్
### 916.87 కోట్ల మిగులుతో రాష్ట్ర బడ్జెట్

**గాంధీనగర్,ఫిబ్రవరి 24:** గుజరాత్‌ప్రభుత్వం 3.01 లక్షలకోట్ల బడ్జెట్‌ను ప్రతిపాదించింది. 2023:24 సంవత్సరానికి సంబంధించి కొత్త కొత్త ప్రాజెక్టులు కూడా బడ్జెట్‌లోప్రకటించింది. 2022 ఎన్నికల్లో ఇచ్చిన హామీలకు అనుగుణంగానే బిజెపి ప్రభుత్వం తమ బడ్జెట్‌ను రూపొందించినట్లుప్రకటించింది. గుజరాత్ ఆర్థిక మంత్రి కనుదేశాయి రాష్ట్ర అసెంబ్లీలో శుక్రవారం బడ్జెట్‌నుప్రవేవపెట్టారు. ముఖ్యమంత్రి భూపేంద్రపటేల్ ఆధ్వర్యంలో మొట్టమొదటి బిజెపి ప్రభుత్వ బడ్జెట్‌గా ప్రభుత్వం ప్రకటించింది. గత ఏడాది డిసెంబరులోనే వెల్లువలాంటి అసెంబ్లీ ఎన్నికల అనంతరం కాషాయదళంనుంచి భూపేంద్రపటేల్‌ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించారు. ప్రధాన మంత్రి జన్ ఆరోగ్య పథకం కింద బీమా కవరేజిని ఐదునుంచి పదిలక్షలకు పెంచింది. అంతేకాకుండా ఉజ్వల స్కీం లబ్దిదారులకు ఏడాదికి రెండు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇవ్వనున్నట్లు వెల్లడించింది. 916.87 కోట్ల మిగులుతో బడ్జెట్‌ను ఆర్థిక మంత్రి ప్రవేశపెట్టారు. వచ్చే 25 ఏళ్ల వరకూ రాష్ట్ర అభివృద్ధిని దృష్టిలోపెట్టుకుని ఈ అమృత్‌కాల్ బడ్జెట్‌ను ప్రతిపాదించినట్లు తెలిపారు. మొత్తం రాష్ట్ర బడ్జెట్ 3,01,021 కోట్లుగా ఉన్నట్లు ఆయన తెలిపారు. బడ్జెట్‌కేటాయింపులు ముందు సంవత్సరం కంటే 23.38 శాతం అదనపు కేటాయింపులు ఉన్నట్లు తేలింది. రాష్ట్ర స్థూలు తృత్తిని 42 లక్షలకోట్లవరకూ పెరుగుతుందని ప్రభుత్వం అంచనావేసింది. ఎలాంటి కొత్త పన్నులను బడ్జెట్‌లోప్రతిపాదించలేదు. కరోనా మహమ్మారికాలంలోసమాంలోని వివిధ వర్గాలకు వెయ్యికోట్లవరకూ పన్నులు తగ్గించడంద్వారా అనేక ప్రయోజనాలు కల్పించినట్లు ఆర్థిక మంత్రి వివరించారు. రాష్ట్రంలో రానున్న ఐదేళ్లకు మౌలికవసరుల వృద్ధికోసం ఐదు లక్షలకోట్లవరకూ వ్యయం చేయనున్నట్లు వెల్లడించారు. రాష్ట్రంలో ఐదు రాష్ట్ర హైవేలను 1500 కోట్లతో హైస్పీడ్ కారిడార్లుగా అభివృద్ధిచేస్తామని ప్రకటించారు. అంతేకాకుండా ప్రతి జిల్లాలోను క్రీడా కాంప్లెక్స్‌లు ఏర్పాటుచేస్తామని, తాలూకా, రాష్ట్రస్థాయిలో కూడా వీటిని నిర్మించనున్నట్లు తెలిపారు. 1066 కోట్లతో ప్రధానమంత్రి ఆవాస్‌యోజన కింద వచ్చే ఏడాది పక్కాగృహాలునిర్మించనున్నట్లు తెలిపారు.



## ఒక్కరోజులో కరోనా కేసులు 169, మృతి ఒకరు
### దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,46,85,619

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,ఫిబ్రవరి24:భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 169 కేసులు నమోదయ్యాయి. మృతి ఒక్కరు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,85,619కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,52,839 మంది కోలుకోగా 2016 మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,764కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,37,485కి చేరగా,79,88,933 మంది వరకు కోలుకున్నారు.

# చైతూ 'కస్టడీ' షూటింగ్ కంప్లీట్

అక్కినేని నాగచైతన్య,, వెంకట్ ప్రభు క్రేజీ కాంబినేషన్‌లో రూపొందుతున్న తెలుగు, తమిళ చిత్రం కస్టడీ.. శ్రీనివాస సిల్వర్ స్క్రీన్ బ్యానర్‌పై శ్రీనివాస చిట్టూరి ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు ఈచిత్రం షూటింగ్ శుక్రవారంతో పూర్తయింది.. దీనికి సంబంధించి వీడియోను టీం విడుదల చేసింది.. దర్శకుడు వెంకట్ ప్రభు కట్ చెప్పి. చైతు మా కస్టడీ నుంచి ఇక నీకు విడుదల' అని చెప్పగా,, మీ అందరినీ మే 12న కస్టడీలోకి తీసుకుంటా..థియేటర్‌లో కలుద్దాం..అంటూ



నాగచైతన్య , కృతిశెట్టి చెప్పటం ఆకట్టుకుంది..కస్టడీ కి సంబంధించి ప్రతి అప్‌డేట్‌కు మంచి స్పందన వచ్చింది. ఇప్పటికే విడుదలైన గ్లింప్స్ తోపాటు నాగచైతన్య కృతిశెట్టి ఫస్ట్‌లుక్ పోస్టర్లుకు భారీస్పందన వచ్చింది. ఈచిత్రంలో అరవింద్‌స్వామి విలన్‌గా నటిస్తున్నారు. ప్రియమణి పవర్‌ఫుల్ పాత్రలో నటిస్తున్నారు. సంపత్‌రాజ్, శరత్‌కుమార్, ప్రేమ్‌జీ, వెన్నెల కిశోర్, ప్రేమివిశ్వనాథ్ తదితరులు కీలకపాత్రల్లో నటిస్తున్నారు. నాగచైతన్య కెరీర్‌లోనే అత్యంత ఖరీదైన చిత్రాల్లో కస్టడీ ఒకటి కాబోతోంది. ఇళయరాజా, యువన్ శంకర్ రాజా కలిసి సంగీతం అందిస్తున్నారు..

# 'అంతిమ తీర్పు' టైటిల్ లాంచ్

శ్రీ సిద్ధి వినాయక మూవీ మేకర్స్ బ్యానర్‌పై సాయిధన్సిక, అమిత్ తివారి ప్రధాన పాత్రల్లో నటిస్తున్న చిత్రం అంతిమ తీర్పు. ఈచిత్రానికి ఏ అభిరామ్ దర్శకత్వం వహిస్తున్నారు.. డి.రాజేశ్వరరావు ఈసినిమాను నిర్మిస్తున్నారు. తాజాగా ఈచిత్రం యూనిట్ టైటిల్‌ను లాంచ్ చేసింది.. ఈసందర్భంగా అమిత్ తివారి మాట్లాడుతూ, షూటింగ్ చాలా హెల్దీగా జరిగిందన్నారు. మంచి సినిమాను చేశామనే సంతృప్తి ఉందన్నారు. సాయిధన్సిక మాట్లాడుతూ, ఇందులో నటీ



నటులు అందరూ మంచి క్యారెక్టర్లు చేశారన్నారు. మంచి కథతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నామని అన్నారు. దర్శకుడు అభిరామ్ మాట్లాడుతూ, ఈసినిమా ఒక విలేజ్ బ్యాక్‌డ్రాప్‌లో జరుగుతుందన్నారు. సాయిధన్సిక అద్భుతంగా నటించిందని అన్నారు. నిర్మాత నాగేశ్వరరావుగారు మంచి సపోర్ట్ చేశారన్నారు. త్వరలో ఈచిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతోందన్నారు


# 'అవసరానికో అబద్ధం'



మనిషి జీవితంలో మనిజానికి ఎంత ఇంపార్టెన్స్ ఉందో అబద్ధానికి కూడ అంతే ఇంపార్టెన్స్ ఉందని చెప్పే సందేశాత్మక చిత్రం 'అవసరానికో అబద్ధం'... శ్రీమతి ఝాన్సీ, శ్రీకృష్ణమూర్తి సమర్పణలో గ్లోబల్ ఎంపవర్ బ్రాడ్ కాస్టింగ్ ప్రై.లి. పతాకంపై త్రిగున్, రుబాల్ షేక్ రావత్ జంటగా ఆయాన్ బొమ్మాళిని దర్శకుడిగా పరిచయం చేస్తూ డాక్టర్ జగదీష్ యలమంచిలి నిర్మిస్తున్నారు. ఈచిత్రం పూజా కార్యక్రమాలు శుక్రవారం హైదరాబాద్‌లోని రామానాయుడు స్టూడియోస్ లో వైభవంగా ప్రారంభమయ్యాయి.. ఈ కార్యక్రమానికి సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి తలసాని శ్రీనివాస యాదవ్, ప్రముఖ నిర్మాత దిల్‌రాజు, తెలుగు నిర్మాతల మండలి అధ్యక్షుడు దామోదర ప్రసాద్, నిర్మాత సురేష్‌బాబు, తెలంగాణ పోలీస్‌హౌసింగ్ కార్పొరేషన్ దామోదర్ కోలేటి, చిత్ర నిర్మాత తమ్ముడు యలమంచిలి, జగదీష్, విజయవాడ తూర్పు వైకాపా ఇన్‌చార్జి దేవినేని అవినాష్, ఎపి భాజపా సెక్రటరీ నాగభూషణం పాతూరి, భాజపా నేషనల్ ఫైనాన్షియల్ స్పోక్స్ పర్సన్ లంకా దినకర్, రమేష్ యలమంచిలి, దుర్గ, సోమయాజుతదితరులు పాల్గొన్నారు. తొలి సన్నివేశానికి నిర్మాత దిల్‌రాజు క్లాప్ ఇచ్చారు. దామోదరప్రసాద్ కెమెరా స్విచ్చాన్ చేశారు. నిర్మాత డి.సురేష్‌బాబు గౌరవ దర్శకత్వం వహించారు. నిర్మాత డాక్టర్ జగదీష్ బాబు యలమంచిలి మాట్లాడుతూ, ఈచిత్రం అందరికీ కచ్చితంగా నచ్చుతుందని అన్నారు. హీరోయిన్ రుబాల్ షేక్ రావత్ తదితరులు మాట్లాడారు.

# నా లక్ష్యం నెరవేరుతోంది: వరంగల్ శ్రీనివాస్

నా కెరీర్‌లో మరో మైలురాయి 'తారకాసురుడు' మూవీ అని పాటల రచయిత, గాయకుడు, నటుడు వరంగల్ శ్రీనివాస్ అన్నారు.. ఈచిత్రంతో ఆయన సంగీత దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. ఈసందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. దర్శకరత్న దాసరి నారాయణరావు గారి ప్రోత్సాహంతో ఇండస్ట్రీలోకి వచ్చానని తెలిపారు. నన్ను గుర్తించి సినీరచయితగా నాకు తొలి అవకాశం ఇచ్చారన్నారు. వీడు నా బిడ్డ.. అని దాసరి అనేవారని అన్నారు. దర్శకుడు వి.సముద్ర కూడ దాసరి శిష్యులే అన్నారు. తాజాగా వి. సముద్ర దర్శకత్వంలో తెరకెక్కుతున్న తారకాసురుడు ఈచిత్రంతో ఆయన నన్ను సంగీత దర్శకుడిగా పరిచయం చేస్తున్నారని తెలిపారు. పల్లెటూళ్లలో ఎన్నో పాటలు వినేవాడినని, వాళ్లు సంగీతం నేర్చుకోకపోయినా అద్భుతంగా పాడతారన్నారు.



ఆశ్రమంలో తాను అమ్మ పాట ఒడిలో పెరిగానని అన్నారు. అలా నన్ను సంగీత దర్శకుడ్ని చేసింది కూడ అమ్మ పాటే అన్నారు. ఈ విషయాన్ని గర్వంగా చెప్పుకుంటానని పేర్కొన్నారు. ఏడో తరగతిలోనే సొంతగా పాట రాశానని, మాది వరంగల్ జిల్లా ఆత్మకూరు మండలం తక్కెళ్లపాడు గ్రామం అన్నారు. తెలుగు మాత్రమే కాకుండా ఇతర భాషల్లో కూడ ప్రావీణ్యం ఉందన్నారు. రానున్న జనరేషన్ వాళ్లకు కూడ నచ్చేలా నా బాణీలను సిద్ధం చేసుకోవటం నాకు అలవాటని, ఇక గతంలో తాను చేసిన ఉద్యమం పాటలు కూడ నాకు మంచి పేరు తెచ్చిపెట్టాయన్నారు. ఈసినిమా పాటలు కూడ మంచి హిట్ అవుతాయనే నమ్మకం ఉందన్నారు.




# శ్రీసింహా 'భాగ్ సాలే' ముచ్చట్లు

యువహీరో శ్రీసింహా వినూత్న కథలతో తెలుగు ఇండస్ట్రీలో తనదైన ముద్ర వేస్తున్న సంగతి తెలిసిందే. తాజాగా ఆయన పుట్టినరోజు పురస్కరించుకుని 'భాగ్ సాలే' మూవీ టీం స్పెషల్ పోస్టర్‌ను విడుదల చేసింది.. ప్రణీత్ సాయి దర్శకత్వంలో క్రైమ్ కామెడీగా తెరకెక్కుతున్న ఈచిత్రాన్ని వేదాన్ష్ క్రియేటివ్ వర్క్స్ బ్యానర్‌పై బిగ్‌బెన్,సినీ వ్యాలీ మూవీస్‌తో అసోసియేషన్‌తో అర్జున్ దాస్యన్, యష్. రంగినేని, కళ్యాణ్ సింగనమల నిర్మిస్తున్నారు. అనుకున్నది సాధించాల



నుకునే ఒక యువకుడి పాత్ర చుట్టూ తిరిగే ఈ కథ అద్యంతం థ్రిల్లింగ్‌గా ఉంటుంది. రాజీవ్ కనకాల, వైవా హర్ష, సత్య, సుదర్శన్, వర్షిణి తదితరులు నటించారు.. ఈచిత్రానికి కాలభైరవ సంగీతం అందిస్తున్నారు. చిత్రీకరణ పూర్తిచేసుకున్న ఈచిత్రం ప్రస్తుతం నిర్మాణానంతర కార్యక్రమాలు జరుపుకుంటూ విడుదలకు సిద్ధంగా ఉంది. శ్రీసింహా కోడూరికి జంటగా నేహాసోలంకి నటిస్తున్నారు.

# 'శబ్దం'లో హీరోయిన్‌గా లక్ష్మీమీనన్



డాషింగ్ హీరో ఆదిపినిశెట్టి మరో ఎక్సయిటింగ్ ప్రాజెక్టుతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు.. వైశాలి సూపర్‌హిట్ తర్వాత దర్శకుడు అరివళగన్‌తో కలిసి ఆది పినిశెట్టి చేస్తున్న చిత్రం శబ్దం. 7జి ఫిల్మ్స్, శివ, అల్ఫా ఫ్రేమ్స్ కలిసి ఈ చిత్రాన్ని నిర్మంచనుండగా, ఎస్.భాను ప్రియ శివ సహనిర్మాతగా వ్యవహరిస్తున్నారు. ద్విభాషా చిత్రంగా తెలుగు, తమిళ భాషల్లో ఏకకాలంలో రూపొందుతోంది.. ఈచిత్రంలో హీరోయిన్‌గా లక్ష్మీమీన్‌ను ఎంపిక చేసినట్టు మేకర్స్ తెలిపారు. ఈసందర్భంగా లక్ష్మీమీనన్ ఇంటెన్స్ సీరియస్ లుక్‌ను విడుదల చేశారు.. థమన్ సంగీతం అందిస్తున్నారు.

# సెన్సార్ పూర్తిచేసుకున్న 'బలగం'

దిల్‌రాజు ప్రొడక్షన్స్, శిరీష్ సమర్పణలో హర్షిత్‌రెడ్డి, హన్షిత నిర్మిస్తున్న చిత్రం బలగం.. ప్రియదర్శి, కావ్యా కళ్యాణ్‌రామ్, సుధాకర్‌రెడ్డి, మురళీధర్‌గౌడ్ తదితరులు తారాగణంగా నటిస్తున్నారు. వేణు ఎల్లండి దర్శకత్వం వహిస్తున్నారు. ఈసినిమా సెన్సార్ కార్యక్రమాలను పూర్తి చేసుకుంది.. యు సర్టిఫికెట్ అందుకుంది.. తాజాగా మేకర్స్ ప్రకటన చేస్తూ ఈచిత్రాన్ని మార్చి 3



రిలీజ్ చేస్తున్నట్టు తెలిపారు. స్టార్ ప్రొడ్యూసర్ దిల్‌రజు మాట్లాడుతూ, కొత్త కాన్సెప్ట్ సినిమాలను చేస్తూ కొత్త టాలెంట్‌ను ఎంకరేజ్ చేసే ఉద్దేశ్యంతో హర్షిత్, హన్షిత కలిసి దిల్‌రాజు ప్రొడక్షన్స్ ను స్టార్ట్‌చేశారని అన్నారు. అందులో భాగంగా వేణుతో ఈచిత్రాన్ని చేశామన్నారు. మార్చి 3న ప్రేక్షకులముందుకు రాబోతోందన్నారు. తెలంగాణ పల్లెటూరి నేపథ్యంలో సాగే సినిమా అన్నారు. ప్రియదర్శి, కావ్యా కళ్యాణ్‌రామ్‌లు సహా ప్రతి పాత్ర మిమ్మల్ని హంట్ చేస్తుందన్నారు. ఈచిత్రానికి బీమ్స్ సంగీతం అందిస్తున్నారన్నారు. మంచి ఎంటర్‌టైన్‌మెంట్‌తోపాటు ఎమోషన్స్ కూడ ఉంటాయన్నారు. ఈచిత్రం అందరినీ తప్పకుండా నచ్చుతుందని అన్నారు.

# రెజీనా కసాండ్ర 'నేనే నా'!



రెజీనా కసాండ్ర ప్రధాన పాత్రలో 'నిను వీడని నీడను నేనే' ఫేం కార్తీక్ రాజు దర్శకత్వంలో ఆపిల్ ట్రీ స్టూడియోస్ రాజశేఖర్ వర్మ నిర్మించిన చిత్రం నేనే నా... ఈచిత్రం ప్రపంచ వ్యాప్తంగా థియేట్రికల్, నాన్ థియేట్రికల్ రైట్స్ ను ఎస్వీ సినిమాస్ దక్కించుకుంది. రాజశేఖర్ ఇంతకుముందు సూపర్‌హిట్ చిత్రతం జాంబీరెడ్డిని నిర్మించారు.. అన్నివర్గాల ప్రేక్షకుల ఆదరణ పొందే చిత్రాలను అందించటంలో ఎస్వీ సినిమాస్ మంచి గుర్తింపుతెచ్చుకుంది.. సినిమాలను ప్రమోట్ చేయటం, మార్కెట్ చేయటానికి సరైన వ్యూహాలను ప్లాన్ చేయటం , భారీ స్క్రీన్స్ అందించటంలో ఎస్వీ సినిమాస్‌కి ప్రత్యేక ప్రస్తావన ఉంది.. ఎస్వీ సినిమాస్ గోల్డెన్ టచ్ 'నేనే నా' కు విశేషమైన రీచన్ అందిస్తుందని ఆపిల్ ట్రీ స్టూడియోస్ భావిస్తోంది.. ఈచిత్రం 1920 ప్రజెంట్ , రెండు విభిన్న కాలాల నేపత్యంలో సెట్ చేయబడిన ఫాంటసీ- అడ్వెంచర్ థ్రిల్లర్.. రెజీనా కసాండ్ర ఇందులో ఒక పురావస్తు శాస్త్రవేత్త పాత్రను పోషిస్తోంది.. ఆమె కొన్ని ప్రత్యేకమైన పురాతన వస్తువులను వెలికితీసే మిషన్ సమ యంలో మిస్టీరియస్ సంఘటనలకు దారితీస్తుంది.. వెన్నెల కిశోర్, తాగుబోతు రమేష్, అక్షర గౌడ, జయప్రకాష్ తదితరులు కీలకపాత్రల్లో నటిస్తున్నారు. ఈచిత్రానికి సామ్ సిఎస్ సంగీతం అందిస్తున్నారు. సమ్మర్ ట్రీట్‌గా ఈచిత్రాన్ని ప్రేక్షకులకు అందించేందుకు మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు.

# 'బాహుబలి' ప్రభాకర్‌పై భారీ ఫైట్

ఆర్ఆర్ క్రియేషన్స్-పాలిక్ స్టూడియోస్ ప్రొడక్షన్ నెం1 చిత్రం చివరి షెడ్యూల్ షూటింగ్ జరుపకుంటోంది.. బాహుబలి ప్రభాకర్ ప్రధానపాత్రలో నటిస్తుననఆనరు.ఈచిత్రాన్ని పాలిక్ దర్శకత్వం వహిస్తున్నారు. రమేష్ రావుల నిర్మిస్తున్నారు. ఈచిత్రం షూటింగ్ ప్రస్తుతం బూత్ బంగ్లాలో షూటింగ్ జరుపుకుంటోంది.. ఈసందర్భంగా ఆన్ లొకేషన్ ప్రెస్‌మీట్ నిర్వహించారు. బాహుబలి ప్రభాకర్ మాట్లాడూత, ఒక అద్భుతమైన కథతో దర్శకుడు పాలిక్ ఈచిత్రాన్ని తెరకెక్కిస్తున్నారని తెలిపారు. ఇందులో తాను చేస్తున్న పాత్ర చాలా డిఫరెంట్‌గా ఉంటుందన్నారు.



డైలాగులు బాగా కుదిరాయని తెలిపారు. నాపై ఒక డిఫరెంట్ సాంగ్ కూడ పిక్చరైజ్ చేశారని, ఫ్యామిలీ అంతా కలిసి చూసేలా సినిమా ఉంటుందన్నారు. ప్రస్తుతం ఫైట్‌సీన్ షూటింగ్ జరుగుతోందని తెలిపారు. ఈ షెడ్యూల్‌తోషూటింగ్ పూర్తవుతుందన్నారు. దర్శకుడు పాలిక్ మాట్లాడుతూ, దర్శకుడిగా ఇది తనకు 6వ చిత్రమన్నారు. సస్పెన్స్ థ్రిల్లర్‌గా వస్తున్న ఈచిత్రంలో బాహుబలి ప్రభాకర్ ప్రధానపాత్రలో నటిస్తున్నారని తెలిపారు. ఎంతో బిజీగా ఉన్నా ప్రభాకర్ ఎంతో సహకరిస్తున్నారని తెలిపారు. ప్రస్తుతం రవి మాస్టర్ సారధ్యంలో ప్రభాకర్ గారిపై భారీ ఫైట్ బూత్ బంగ్లాలో చిత్రీకరిస్తున్నామని తెలిపారు. ఈషెడ్యూల్ రెండు రోజుల్లో పూర్తవుతుం దన్నారు. మా నిర్మాత రావుల రమేష్ ఎక్కడా రాజీపడకుండా సినిమా రిచ్‌గా రావటానికి సహకరిస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో నిర్మాత రావుల రమేష్, కథా రచయిత వింధ్యరెడ్డి, హీరో వెంకట్, హీరోయిన్ మోహన సిద్ధి మాట్లాడారు.

# యాక్షన్ థ్రిల్లర్ 'గ్రంథాలయం'

వైష్ణవిశ్రీ క్రియేషన్స్ పతాకంపై విన్ను మద్దిపాటి , స్మిరిత రాణి బోర, కాలకేయ ప్రభాకర్, కాశీవిశ్వనాథ్, డాక్టర్ భద్రం, సోనియాచౌదరి నటీనటులుగా సాయిశివన్ జంపాన దర్శకత్వంలో రాబోతున్న చిత్రం గ్రంథాలయం.. ఎస్.వైష్ణవిశ్రీ నిర్మిస్తున్నారు అన్నికార్యక్రమాలు పూర్తిచేసు కుని మార్చి3న విడుదల కానుంది.. ఈసంద˝ర్భంగా ట్రైలర్‌ను ప్రసాద్ ల్యాబ్స్‌లో విడుదల చేశారు. నిర్మాతల మండలి అధ్యక్షుడు దామోదర ప్రసాద్, ప్రముఖ దర్శకుడు బి.గోపాల్ చేతులమీదుగా ట్రైలర్‌ను విడుదల చేశారు. కార్యక్రమంలో నటుడు కాశీవిశ్వనాథ్, చిత్ర దర్శకుడు సాయి శివన్, నిర్మాత అయ్యప్ప అల్లంనేని, చిత్ర హీరో విష్ణు మద్దిపాటి, లైన్ ప్రొడ్యూసర్ మహేష్, ఎడిటర్ గుణశేఖర్, హీరోయిన్ స్మిత రాణి మాట్లాడారు.



## సింహద్వార ప్రతిష్ట కార్యక్రమ

సోంపేట, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త



సోంపేట మండలం ఎర్రముక్కాం గ్రామంలో ఎన్నో ఏళ్లుగా సింహద్వారం నిర్మించాలని తలంపుతో శుక్రవారం గ్రామానికి చెందినను వంటి దాతలు, వివిధ సంఘాలు ప్రజలు విరాళాలతో గ్రామానికి తలమానికంగా నిలిచేలా సింహద్వారాన్ని నిర్మించి గ్రామసంఘ సభ్యులు, ప్రజలు, మహిళల సమక్షంలో సింహద్వార ప్రతిష్ట కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు, సభ్యులు, గ్రామ ప్రజలు, మహిళలు, సింహద్వార నిర్మాణ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## సాగునీటి చెరువులు బాగు చేయాలి

గార, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త

మండలంలోని సాగునీటి చెరువులను అన్యాక్రాంతమవుతున్నాయి. అయితే ప్రస్తుత పరిస్థితులలో రైతులకు సాగునీరు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇప్పటికైనా ఈ రీసర్వేలో అన్యాక్రాంతాలు తొలగించి చెరువులను మినీ రిజర్వాయర్లుగా చేయాలని పలువురు రైతులు కోరుతున్నారు.

## ఎన్నికల కోడ్ ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు

గార, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త

మార్చి నెలలో జరిగే ఎంఎల్‌సి ఎన్నికల దృష్ట్యా ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు ఎన్నికల నియమావళి తప్పనిసరిగా పాటించాలని గార తహశీల్దార్ సనపల సాగర్ అన్నారు. ఒకవేళ ఎవరైనా ఎన్నికల నియమావళిని ఉల్లంఘించినట్లయితే వెంటనే తమకు సమాచారం అందించాలని ఆయన తెలిపారు.

## వైస్ ఎంపీపీ 'లోతుగెడ్డ' చేతుల మీదుగా బోరుబావి భూమిపూజ

కొత్తూరు, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త



పాతపట్నం నియోజకవర్గం కొత్తూరు మండలంలోని మాకవరం గ్రామంలో ఎంపిటిసి నిధులతో ప్రజల దాహార్తిని తీర్చే బోరుబావి భూమిపూజ కార్యక్రమానికి మండల వైస్ ఎంపీపీ పాతపట్నం నియోజకవర్గ నేత లోతుగెడ్డ తులసీ వరప్రసాదరావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నీటి కొరత కారణంగా పస్తున్న వేసవికాలంలో గ్రామస్తుల నీటి కొరకు ఇబ్బంది పడకూడదని తన ఎంపీటీసీ నిధుల నుంచి మాకవరంలో ఎంపీటీసీ చీకటి వీర్రాజు గ్రామస్తుల దాహార్తిని తీర్చడానికి బోరు వేయించడం చాలా సంతోషదాయకమన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ చీకటి వీర్రాజు, సర్పంచ్ గార భాస్కరరావు, పొత్తకంద భీమరాజు, కొండ్రా రాంబాబు, సవిరిగాన కాంతారావు, పొత్తకంద కలవరాజు, సవిరిగాన ధనుంజయ, రేగెటి కన్నయ్యస్వామి, లోతుగెడ్డ ఇందిరరామ్, పడాల వెంకటకృష్ణ, లోతుగెడ్డ ఆనందరావు, ఇస్సై ప్రశాంత్‌కుమార్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజన పథకం శతశాతం స్వీకరించాల్సిందే

ఆమదాలవలస, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త



ప్రభుత్వం అమలు చేస్తున్న మధ్యాహ్న భోజన పథకం రుచి, శుభ్రతతో నూటికి నూరుశాతం స్వీకరించాల్సిందేనని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు డాక్టర్ గొండు సీతారాం అన్నారు. శ్రీకాకుళం జిల్లా పర్యటనలో ఉన్న ఆయన శుక్రవారం ఆమదాలవలస లక్ష్మీనగర్ మున్సిపల్ హైస్కూల్లో ఆకస్మికంగా మధ్యాహ్న పథకాన్ని ఆయన పరిశీలించారు. మొత్తం విద్యార్థుల సంఖ్య ఎంత, ఎంత మంది విద్యార్థులు స్వీకరిస్తున్నారు, ఇంటి నుంచి ఎంత మంది భోజనం తీసుకు వచ్చి స్వీకరిస్తున్నారు, మెనూ అమలు జరుగుతున్న తీరు తెన్నులను, కోడిగుడ్డు, చిక్కీలు నాణ్యతా ప్రమాణాలపై విద్యార్థులు, ఎంఈఓ, రామారావు, ప్రధానోపాధ్యాయిని రమణమ్మను అడిగి తెలుసుకున్నారు. అనంతరం అక్షయపాత్ర సంస్థ అధికారులతో మాట్లాడారు. ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నదీ లేనిదీ ప్రతి తరగతి గదిలో విద్యార్థుల నుంచి వ్యక్తిగతంగా అడిగి తెలుసు కున్నారు. అనంతరం సీతారాం మాట్లాడుతూ పాఠశాలలో తొమ్మిది వందల పైబలుకు విద్యార్థుల్లో ఆరు వందల మంది విద్యార్థులు మాత్రమే భోజన పథకం స్వీకరించి మిగతా వారు ఇంటి నుంచి భోజనం తీసుకు వస్తుండడంపై అసహనం వ్యక్తం చేశారు. బాలల హక్కుల పరిరక్షణలో భాగంగా ప్రభుత్వాలు అమలు చేస్తున్న ఇటువంటి విశిష్ట భోజన పథకం నిర్వీర్యం జరుగుతుండడాన్ని రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సీరియస్‌గా తీసుకుంటుందని అన్నారు. వచ్చే నెలరోజుల్లోగా ఎవరైతే భోజనం చేయ డానికి ఇష్టపడటం లేదన్న విద్యార్థులతోను వారి తల్లిదండ్రులతోను మాట్లాడి శతశాతం విద్యార్థులంతా భోజనం స్వీకరించుకునేటట్లు భోజనం సరఫరా చేస్తున్న సంస్థను బ్లాక్‌లో పెట్టేందుకు సిఫారసు చేయను న్నామని, అలసత్వం వహిస్తున్న అధికారులపై చర్యలకు వెనుకాడేది లేదని అన్నారు. ఈ పర్యటనలో మండల విద్యాశాఖాధికారి రామారావు, చైల్డ్ డెవలప్‌మెంట్ ప్రాజెక్ట్ ఆఫీసర్ బాలామణి, సూపర్‌వైజర్ లక్ష్మీబాయి, సిఆర్‌పిఎఫ్ జిల్లా కన్వీనర్ కొత్తకోట శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## వివాహ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే మరియు పలువురు ప్రముఖ నేతలు

కొత్తూరు, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త



కొత్తూరు మండలం నీలకంఠాపురం గ్రామంలో శుక్రవారం జరిగిన పడాల వారి వివాహ మహోత్సవ శుభకార్యక్రమంలో పాతప ట్నం నియోజకవర్గ శాసనసభ్యురాలు రెడ్డి శాంతి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె నవ వధూ వరులు సోమేష్, కీర్తనలను ఆశీర్వదించారు. అలాగే పడాల వారి వివాహ కార్యక్రమానికి కొత్తూరు వైస్ ఎంపీపీ, పాతపట్నం నియోజకవర్గ నేత లోతుగెడ్డ తులసివరప్రసాదరావు కూడా హాజరై నవ వధూవరులను ఆశీర్వదించారు. పడాల వారి వివాహ కార్యక్రమంలో పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి, కొత్తూరు వైస్ ఎంపిపి లోతుగెడ్డ తులసి వరప్రసాదరావు, జిల్లా గ్రంథాలయ మాజీ అధ్యక్షులు తోట నందకుమార్, తోట కిరణ్‌కుమార్, చింతాడ సత్యం, కొయిలాపు సంజీవరావు, చల్ల ధర్మారావులతో పాటు అనుచరులు, అభిమానులు పాల్గొన్నారు.

## పాతపట్నంలో ప్రారంభమైన ఎంజీఆర్ కార్యాలయం

పాతపట్నం, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త



పాతపట్నం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి కూడలి సమీపంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, ప్రముఖ సామాజికవేత్త మామిడి గోవిందరావు శుక్రవారం ఎంజీఆర్ క్యాంప్ కార్యాలయానికి గృహప్రవేశం చేశారు. శుక్రవారం ఉదయం ప్రత్యేక పూజలు అనంతరం నియోజకవర్గ టీడీపీ శ్రేణులతో, ఎంజీఆర్ అభిమానులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఎంజీఆర్ మాట్లాడుతూ పాతపట్నం నియోజకవర్గ కేంద్రంలో క్యాంపు కార్యాలయం ప్రారంభం అందరికి ఉపయోగపడుతుందని ఆయన అన్నారు. అలాగే నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటానని, ప్రజలకు ఎటువంటి సహాయ సహకారాలు కావాలన్నా తనను సంప్రదిస్తే తప్పకుండా నావంతు సహాయ సహకారాలు ఉంటాయని తెలిపారు. ఎంజీఆర్ బాట పాతపట్నానికి పూలబాట కావాలని తన అభిమానులకు పిలుపునిచ్చారు. ఆయనతో పాటు కుటుంబ సభ్యులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ఎంజీఆర్ యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## హిటాచీ తన ఎయిర్ హోమ్‌సిరీస్ పెద్ద మార్కెట్ వాటానే లక్ష్యం

సరుబుజ్జిలి, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త

భారతదేశంలోని ఎయిర్ కండిషనర్ పరిశ్రమ డిమాండ్‌కు తగ్గట్టు సిద్దమవుతుంది. రాబోయే వేసవి సీజన్‌లో జాన్సన్ కంట్రోల్స్ హిటాచీ ఎయిర్ కండిషనింగ్ భారతదేశ ప్రీమియం ఎయిర్ కండిషనర్ బ్రాండ్ 'హిటాచీ కూలింగ్ అండ్ హీటింగ్' తయారుదారు ఆర్‌ఎసి కేటగిరిలో అమ్మకాలు, మార్కెట్ వాటాపై దృష్టి పెట్టింది. ఈ ఏడాది ప్రథమార్ధంలో 10శాతం కంటే ఎక్కువ మార్కెట్ వాటాను సాధించడంతో పాటు 25 శాతం వృద్ధిని లక్ష్యంగా పెట్టుకుంది. 80కి పైగా ఎక్స్‌క్లూజివ్ బ్రాండ్ షాప్‌లతో హిటాచీ రిటైల్ స్థాయిలో రెండంకెల వృద్ధిని నమోదు చేయాలని లక్ష్యంగా అడుగులు వేస్తుంది. శక్తి సమర్థవంతమైన, సౌకర్యవంతమైన, శుభ్రమైన శీతలీకరణ సాంకేతికలకు కొత్త బెంచ్‌మార్కులను సెట్ చేసే ప్రయత్నంలో జాన్సన్ కంట్రోల్స్ హిటాచీ ఎయిర్ కండిషనింగ్ ఇండియా లిమిటెడ్ భారతదేశంలో పెరుగుతున్న ఫీవర్, వినియోగదారుల కోసం తన విప్లవాత్మక ఎయిర్ హోమ్ సిరీస్ ఉత్పత్తి, డిజైన్ అవార్డు కూడా గెలుచుకుంది.

## మారుతున్న కాలం... మార్కెట్‌లోకి వచ్చేసిన మామిడి

పాతపట్నం, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త



గతంలో ఉగాదికి మామిడి పిందెలు దొరకడమే చాలా కష్టంగా ఉండేది. అలాంటిది ఇప్పుడు పెద్దపెద్ద సైజులో ఉగాదికి నెల రోజుల ముందే మార్కెట్‌లో దొరకడం ఆశ్చర్యపరుస్తున్నాయి. మార్కెట్‌లో దొరికే మామిడి చూసి పలువురు వింతగా చూస్తూ ధర ఎంతైనా కొనుగోలు చేస్తుండడం విశేషం. సహజంగా ఉగాదినాడు నవరుచులతో ఉగాది పచ్చడి చేయడం తెలుగువారి సాంప్రదాయం. అయితేమామిడి చూస్తే నోరు ఊరని వారు ఎవరుంటారు. అందుకే ముందుగానే మామిడి రుచులు ఈ ఏడాది చూడడం విశేషం. ఉగాదినాడు మామిడి పచ్చడి చేయడం ఆనవాయితీ. కాలం మారింది మామిడి రుచులు చూడడం జరుగుతుంది. మార్కెట్‌లో పెద్దింటి శ్రీను కాయగూరల వ్యాపారస్తుడు కొత్త పంటైన మామిడి పంటను దిగుమతి చేయడంతో దీని గూర్చి కొనుగోలుదారులు ఆరా తీస్తుండడం గమనార్హం.

## ప్రతీ సంఘం లెక్కలు సిబ్బందికి తెలిసి ఉండాలి

ఆమదాలవలస, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త



గ్రామీణ ప్రాంతంలో మహిళలతో ఏర్పాటు చేసిన అన్ని సంఘాల లెక్కలు కూడా గ్రామ సంఘం సిబ్బంది అయిన విఓఎలకు తెలిసి ఉండాలని, వారి పుస్తకాల్లో సక్రమంగా నమోదు కాబడాలని, ఈ బాధ్యతను క్లస్టర్ కోఆర్డినేటర్లు సక్రమంగా మానిటరింగ్ చేయాలని వైఎస్సార్ క్రాంతి పదం అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ పైడి కూర్మారావు తెలిపారు. గ్రామసంఘాలు, స్వయంశక్తి సంఘాలు మరియు రైతు ఉత్పత్తిదారుల సంఘాలు కూడా పంచ సూత్రాలు పాటిస్తూ ఎ గ్రేడ్ లోనికి వచ్చేటట్లు చేయాలని సూచించారు. మండల మహిళా సమాఖ్యలో శుక్రవారం అధ్యక్షురాలు తమ్మినేని ధనలక్ష్మి ఆధ్వర్యంలో జరిగిన సిబ్బంది సమీక్షా సమావేశంలో మాట్లాడారు. ప్రతి సంఘం క్రమం తప్పకుండా షెడ్యూలు ప్రకారం సమావేశాలు ఏర్పాటు చేసుకోవడం, మీటింగు జరుగుతున్నప్పుడే అందరి సమక్షంలో లావాదేవీలు జరపడం, పొదుపులు అప్పులు కట్టుకోవడం, పుస్తక నిర్వహణ సక్రమంగా ఉండాలని తెలిపారు. సంఘం సమావేశంలోనే తన సొంత నిధుల నుంచి అవసరమైన సభ్యురాలకు (ఇంటర్నల్ లెండింగ్) పొదుపు అప్పులు ఇచ్చుకోవాలని, తిరిగి వాయిదాల ప్రకారం సంఘం ఖాతాకు తిరిగి జమ చేయించుకోవాలని తెలిపారు. అన్ని సంఘాల లీడర్లతో గ్రామ సంఘం సమావేశంలో ప్రభుత్వం అందిస్తున్న అన్ని పథకాలపై మహిళలకు అర్థమైనట్లు అవగాహన కల్పించవల్సిన బాధ్యత మనందరిపైన ఉన్నట్లు తెలిపారు. బ్యాంకు అప్పుకు వెళ్లే ముందు సంఘం సమావేశమై ఆదాయాభివృద్ధి కార్యక్రమాలకు మాత్రమే మైక్రో క్రెడిట్ తయారు చేసుకుని ప్లాన్ ప్రకారం అందరి ఆమోదంతో అప్పులు వాడుకుని వాయిదా ప్రకారం తిరిగి చెల్లించాలి. సంఘంలో ఏ ఒక్కరు అప్పు కట్టకపోయినా సంఘం మొత్తం బాధ్యత వహించవల్సి ఉంటుందని సభ్యులందరికీ అవగాహన కల్పించవలెనని అన్నారు. ఇలా పంచ సూత్రాలు పాటించిన సంఘాలకు మాత్రమే మీరు నెలవారి చేసినమొబైల్ బుక్ కీపింగ్ ఆధారంగానే గ్రేడింగ్ నిర్ణయించబడుతున్నట్లు వివరించారు. ఇంటర్నల్ లెండింగ్ జరగని సంఘాలకు గ్రేడింగులో మార్కులు రాక వెనుకబడుతున్నట్లు తెలిపారు. కాబట్టి సిబ్బంది అందరూ మీ పరిధిలో గల అన్నిసంఘాలకు కమ్యూనిటీ ఆడిట్ సిఆర్‌పిలతో ఆడిట్ చేయించి అన్ని సంఘాలు కూడా ముందుగా తమ సొంత నిధులను సభ్యుల అవసరం మేరకు సక్రమంగా వినియోగించుకుని ఏ గ్రేడ్‌లోనికి రావాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎల్‌సిఎం హరికృష్ణ, శ్రీనిధి మేనేజర్ ఉదయ్‌తోపాటు అకౌంటెంట్ కళ్యాణి, డేటా ఎంట్రీ ఆపరేటర్ జగదీష్, క్లస్టర్ కోఆర్డినేటర్లతో పాటు విఓఎలు అంతా పాల్గొన్నారు.

## నల్గొండ ఘటనపై న్యాయవాదులు విధులు బహిష్కరణ

కొత్తూరు, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త



ఇటీవల నల్గొండలో న్యాయవాది నారపాటి సురేంద్రపై ప్రతివాద కక్షిదారులు అమానుషంగా దాడి చేసిన ఘటనపై శుక్రవారం కొత్తూరు బార్ అసోసియేషన్ సభ్యులు తీవ్రంగా ఖండిస్తూ ఈ నేపథ్యంలో కోర్టు విధులను బహిష్కరించినట్లు స్థానిక విలేకర్లకు ప్రకటన ద్వారా తెలిపారు. ఈ మేరకు బార్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు ఎం.అప్పారావు, వి.సుధాకర్‌లు మాట్లాడుతూ న్యాయవాదిపై దాడి చేసిన వారిపైకఠిన చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే న్యాయవాదుల రక్షణకు ప్రత్యేక చట్టాలు ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు ఎం.అప్పారావు, ఆర్.ఉమామహేశ్వరరావు, వి.ఫల్గుణరావు, సిహెచ్.రవికిరణ్, జి.ఫల్గుణరావుతో పాటు పలువురు న్యాయవాదులు పాల్గొన్నారు.

## నిఘా నీడలో ప్రయోగ పరీక్షల నిర్వహణకు సిద్ధం

కొత్తూరు, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త



ఈ నెల 26 నుంచి స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు ఇంటర్ ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు మొదటి విడతలో ప్రయోగ ప్రాక్టికల్ పరీక్షలను సిసి కెమెరాల నిఘా నీడలో అధికారుల సూచనల మేరకు అత్యంత పకడ్బందీగా నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ బండారు రవికుమార్ శుక్రవారం స్థానిక విలేకరులకు వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ప్రయోగ ప్రాక్టికల్ పరీక్షలకు ఇంటర్ ద్వితీయ సంవత్సరం ఒకేషనల్ మరియు జనరల్ విద్యార్థులు 250 మంది హాజరవ్వనున్నట్లు తెలిపారు. ఈ ప్రయోగ ప్రాక్టికల్ పరీక్షలకు చీఫ్ సూపరింటెండెంట్‌గా ప్రభుత్వ జూనియర్ కళాశాల కొత్తూరు ప్రిన్సిపాల్ బండారు రవికుమార్ వ్యవహరిస్తున్నట్లు ప్రకటనలో పేర్కొన్నారు.

## చొక్కారవానిపేట దేవాలయంలో ధ్వజస్తంభ శంకుస్థాపన

సంతబొమ్మాళి, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త



సంతబొమ్మాళి మండలం, మరువాడ పంచాయతీ చొక్కారవానిపేటలోని శ్రీరుక్మిణి సత్యభామ రాధా వేణుగోపాలస్వామి దేవాలయం ప్రాంగణంలో ప్రధాన అర్చకులు గణపతి స్వామి ఆధ్వర్యంలో శుక్రవారం ధ్వజస్తంభం శంకుస్థాపన జరిగింది. ఈ కార్యక్రమంలో మొదట కొబ్బరికాయని మేఘవరం ఎంపిటిసి సూరాడ రాజారావు శంకుస్థాపన చేశారు. అలాగేమాజీ వైస్ ఎంపీపీ సూరాడ భీమారావు జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా జ్ఞాన విలక్షణ మాట్లాడుతూ ధర్మంవైపు ఉండాలంటే ధ్వజస్తంభం చాలా ముఖ్యమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో చొక్కారు మల్లేశ్వర రాజులమ్మ, అంబటి తవిటయ్య, ఎర్రమ్మ, కొవిరి కృష్ణారావు, రామకృష్ణ మేస్త్రి, అప్పన్న, డాక్టర్ సతీష్, ఎస్.చిన్నారావు, చిన్న వేలుమయ్య, చిరంజీవి రాజు, తిప్పన అప్పయ్య, అప్పలస్వామి, సిహెచ్.చిన్నారావు, లక్ష్మీదేవి, జ్యోతి కొర్లమ్మ తదితర భక్తులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ

మందస, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త



మందస జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి విద్యార్థులకు 157 ట్యాబ్‌లను మండల విద్యాశాఖాధికారి మర్రిపాటి లక్ష్మణరావు పంపిణీ చేశారు. ట్యాబ్‌లను ఏవిధంగా వినియోగించాలో విద్యార్థులకు సంపూర్ణ అవగాహన ఉపాధ్యాయులు కల్పించాలని ఎంఇఓ కోరారు. విద్యార్థుల్లో పరిపూర్ణంగా కంప్యూటర్ జ్ఞానాన్ని పెంపొందించడానికి ప్రభుత్వం ఏర్పాటు చేసిన ట్యాబ్‌ల పట్ల ఎంఇఓ సంతోషం వ్యక్తం చేసి ఉపాధ్యాయులకు పలు సూచనలు తెలిపారు. మధ్యాహ్న భోజన రికార్డులను పరిశీలించారు. 10వ తరగతి విద్యార్థుల్లో 100 శాతం ఉత్తీర్ణత పెంపొందించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని ప్రధానోపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో లక్ష్మణరావుతో పాటు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పలువురు బాధిత కుటుంబాలకు జనసేన పార్టీ నేతలు పరామర్శ

మెళియాపుట్టి, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త



మెళియాపుట్టి మండలంలోని దీనబంధుపురం గ్రామంలో రెండు రోజుల క్రితం అగ్నిప్రమాదంకు గురైన హరీపురంపు ఇల్లు ప్రమాదవశాత్తు విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల కాలిపోయిన విషయం తెలుసుకుని పాతపట్నం నియోజకవర్గం జనసేన పార్టీ ఇన్‌చార్జ్ గేదెల చైతన్య రామర్శించి వారికి బియ్యం, నిత్యావసరాలు కూడా అందజేశారు. ప్రభుత్వం నుంచి రావల్సిన నష్టపరిహారం అందేలా అధికారులతో మాట్లాడతామని చెప్పారు. అలాగే గత నెల 24వ తేదీన మర్రిపాడు గ్రామంలో రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ లోకొండ భీమారావు రవీంద్రను పరామర్శించి జాడుపల్లి గ్రామంలో ఈ నెల 19న ఎంపీపీ స్కూల్‌లో పిల్లల మధ్యాహ్న భోజన పథకంలో భాగంగా వంట చేస్తున్నప్పుడు ప్రమాదవశాత్తు ఒంటికి నిప్పంటుకున్న మల్లిపెద్ది రామ కుటుంబ సభ్యులను పరామర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మెళియాపుట్టి జనసేన నాయకులు దుక్క బాలరాజు, పిట్ట హరికృష్ణ, పత్రి మణికంఠ, పడాల కార్తీక్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## గృహసారథులతో ఎమ్మెల్సీ దువ్వాడ సమీక్ష

సంతబొమ్మాళి, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త



మండలం పాలతలగం సచివాలయం 2 పరిధిలో గల ఆర్‌హెచ్‌పురం, జగన్నాథపురం గ్రామ పంచాయతీల సర్పంచ్, ఎంపీటిసి, వార్డు మెంబర్లు, సచివాలయ కన్వీనర్లు, గృహసారథులతో శుక్రవారం ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ దువ్వాడ మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ పార్టీ విజయానికి గృహ సారథులు, కన్వీనర్లు ప్రధాన బాధ్యులు కావాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో ఎలాంటి వివక్ష లేకుండా పార్టీలు, కులం, మతం చూడకుండా అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి సిఎం జగన్మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాలు మంజూరు చేస్తున్నారన్నారు. టీడీపీ ఎన్ని కుట్రలు చేసినా 2024 ఎన్నికల్లో వైసీపీ అఖండ విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. సంక్షేమ పాలన అందిస్తున్న జగనన్నకు ప్రజలు మరోసారి ఆశీర్వదించాలన్నారు. అందరం కలిసి పార్టీ విజయం కోసం ఇప్పటి నుంచి కష్టపడి పని చేయాలని ఆయన కార్యకర్తలను, అభిమానులను సూచించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటిసి పాల వసంతరెడ్డి, వైస్ ఎంపీపీలు నక్క భీమారావు, పొందల రామకృష్ణ, పిఏసిఎస్ చైర్మన్ కిల్లి గోవిందరావు, సర్పంచ్ ఎన్ని మన్మధరావు తదితరులు పాల్గొన్నారు.

శ్రీకాకుళం వార్త 25 Glorious years



## కొత్తమ్మతల్లి ఆదాయం రూ.5,37,807లు

కోటబొమ్మాళి, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త



కోటబొమ్మాళిలో వేంచేసియున్న కొత్తమ్మతల్లి దేవస్థానంలోని ధర్మహుండీని లెక్కించగా 82 రోజులకు గాను 5లక్షల 37వేల 807 రూపాయలు సమకూరినట్లు ఆలయ ఈఓ వి.వి.సూర్యనారాయణ ఒక ప్రకటనలో తెలి పారు. ఈ లెక్కింపు కార్యక్రమానికి పాతపట్నం శ్రీనీలవ ఐణిదుర్గ అమ్మవారి ఆలయ కార్యనిర్వాహణాధికారి టి.వాసుదేవరావు పర్యవేక్షణలో జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం పాలక మండలి అధ్యక్షులు బోయిన మాధవి, కృష్ణారావు, ఆలయ ప్రత్యేక ఆహ్వానితులు బాడాన గోవిందరావు, అలాగే కమ్మకట్టు అప్పలరాజు, మాదవరెడ్డి, స్థానిక పోలీసులు, గ్రామస్తులు పాల్గొన్నవారిలో ఉన్నారు.



## ఆక్రమణకు గురైన ఇళ్ల స్థలాలు

కోటబొమ్మాళి, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త

మండలంలోని అక్కయ్యవలస గ్రామంలో సర్వే నెంబరు 40లో గల 10 సెంట్లు స్థలాన్ని ఆక్రమణదారులు ఆక్రమించుకున్నారని వారి నుంచి నా స్థలాన్ని నాకు ఇప్పించమని అదే గ్రామానికి చెందిన దళిత వృద్ధుడు, విశ్రాంత రక్షణశాఖ ఉద్యోగి తిమడాన లచ్చుమయ్య స్థానిక విలేకర్ల వద్ద ఆవేదన వ్యక్తం చేశారు. 2000 సంవత్సరంలో అదేగ్రామానికి చెందిన రావాడ అప్పన్న, రావాడ జోగులు, రావాడ దాలయ్యల వద్ద నుంచి పది సెంట్లు స్థలాన్ని నాలుగు వేల రూపాయలకు పంచాయతీ క్రియచీటి ద్వారా కొనుగోలు చేశాననిఅయితే అదే స్థలంలో రావాడ కరువయ్య కూతురు కుమారుడు, తర్ర సిమ్మయ్య కుటుంబీకులు గృహనిర్మాణం చేసే ప్రయత్నం చేసినప్పుడు గ్రామపెద్దలకు తెలియజేయగా వారిరువురిని పిలిపించి సర్ది చెప్పారన్నారు. ఇప్పుడు అదే స్థలాన్ని ఇతరులకు విక్రయించడానికి ప్రయత్నిస్తున్నారని అన్నారు. దీనిపై టెక్కలి సబ్‌కలెక్టర్‌కు, స్థానిక తహశీల్దార్‌కు ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. సంబంధిత అధికారులు పరిశీలించి తగు న్యాయం చేయాలని ఆయన కోరారు. అలాగే ఈ విషయమై న్యాయవాదుల సలహాలు కూడా తీసుకోవడం జరిగిందన్నారు

## కుంచాలపేట వద్ద ఆటో ప్రమాదంలో పలువురికి గాయాలు

కొత్తూరు, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త

కొత్తూరు మండలం కుంచాలపేట వద్ద శుక్రవారం సాయంత్రం జరిగిన ఆటో ప్రమాదంలో ముగ్గురు గాయాలపాలైన ఘటన చోటు చేసుకుంది. స్థానిక పోలీసులు తెలిపిన సమాచారం మేరకు మండలానికి చెందిన మెట్టూరు బిట్2 పాడలికి చెందిన పెదకోట బుజ్జి తన అమ్మమ్మ స్వగ్రామం కాశీనగర్ వివాహానికి వెళ్లి తిరిగి వచ్చి కొత్తూరు నుంచి మెట్టూరుకు ఆటోలో ప్రయాణిస్తుండగా సరిగ్గా కుంచాలపేట కూడలి వద్దకు వచ్చేసరికి అప్పటికే ఆగి ఉన్న ఆటోను నేను ప్రయాణిస్తున్న ఆటో డ్రైవర్ అజాగ్రత్తగా నిర్లక్ష్యంగా అతివేగంగా హార్న్ కొట్టకుండా ఆటో నడిపి ఆగి ఉన్న ఆటోను గుద్దించడంతో ప్రమాదం జరిగిందని ఫిర్యాదులో పేర్కొన్నారు. జరిగిన ప్రమాదంలో నాతో పాటు బమ్మిడి గ్రామానికి చెందిన గూన బైరాగికి కూడా రక్తగాయాలైనట్లు పోలీసులకిచ్చిన ఫిర్యాదులో తెలిపారు. అలాగే మాతో పాటు మేము ప్రయాణిస్తున్న ఆటో డ్రైవర్‌కు కూడా చిన్న చిన్న రక్త గాయాలైనట్లు తెలిపారు. ప్రమాదం జరిగిన వెంటనే ఆటో డ్రైవర్ తన ఆటోలనే కొత్తూరు సామాజిక ఆరోగ్య కేంద్రానికి తీసుకు రాగా డ్యూటీ డాక్టర్ వైద్య సేవలు అందించారు. ఇదే విషయమై కొత్తూరు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఫిర్యాదుదారు ఫిర్యాదుమేరకు కొత్తూరు పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని జరిగిన విషయంపై సమాచారం సేకరించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు కొత్తూరు ఎస్సై మురపాక గోవింద స్థానిక విలేకర్లకు తెలిపారు.

## లింగాల కుటుంబీకులకు ఎమ్మెల్యే పరామర్శ

పాతపట్నం, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త



పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి శుక్రవారం లింగాల కుటుంబీకులకు పరామర్శించారు. వైసీపీ నేత కాంగ్రెస్‌వాది, మాజీ సైనికోద్యోగి, ప్రముఖ దంత వైద్య నిపుణులు ఇటీవల ఆకస్మిక మరణం పట్ల ఆ కుటుంబాన్ని ఎమ్మెల్యే పరామర్శించి సంతాపం తెలుపుతూ కుటుంబ సభ్యులకు ఓదార్పు చేపట్టారు. అలాగే ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన విశ్రాంతి ఉపాధ్యాయుడు గుంపు అనంతరావు కుటుంబాన్ని పరామర్శించారు.

## ఓపెన్ ఇంటర్‌లో ప్రవేశాలకు ధరఖాస్తులాహ్వానం

పాలకొండ, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త

2022-23 విద్యాసంవత్సరానికి అర్హులైన విద్యార్థులు ఓపెన్ ఇంటర్‌లో ప్రవేశాలకు ధరఖాస్తు చేసుకోవాలని ప్రభుత్వం జూనియర్ కళాశాల బాలురు ప్రిన్సిపాల్ మాచర్ల కుమారస్వామి తెలిపారు. గురువారం ఒక ప్రకటన విడుదల చేస్తూ ఆంధ్రప్రదేశ్ ఓపెన్ స్కూలింగ్ సొసైటీ ఆదేశాల మేరకు పదోతరగతి పాసై ఖాళీగా వున్న విద్యార్థులు ఇంటర్ మొదటి, రెండో సంవత్సరం ఫెయిల్ అయిన విద్యార్థులు ఓపెన్ ఇంటర్‌లో ప్రవేశానికి అర్హులని తెలిపారు. ఈ ప్రవేశాలకు ఈనెల 27వ తేదీ వరకు వుందని అభ్యర్థులు పదోతరగతి పాస్ సర్టిఫికేట్, ఆధార్ కాపీ, 2 పాస్‌పోర్టు ఫోటోలు తీసుకొని కళాశాల ప్రిన్సిపాల్‌ను సంప్రదించాలని ఆయన కోరారు.

## జనావాసాల మధ్య మురికి సాగరాలా..!


(ప్రభాతవార్త-పాలకొండ)



రామేశ్వరం వెళ్లినా శనీశ్వరం వదలదు అన్న చందాన తయారైంది పాలకొండ పరిస్థితి. ఎంతమంది అధికారులు మారినా, ఎన్ని చర్యలు తీసుకున్నా ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందాన కనిపిస్తోంది. పట్టణంలో ఎక్కడ చూసినా అపారిశుద్ధ్యం తాండవిస్తోంది. అరకొర పర్యటనలు, మొక్కుబడి సందర్శన తప్ప కఠిన నిర్ణయాలు తీసుకోలేని అధికారులను ప్రజలు నిందారోపణలు చేస్తున్నారు. క్లీన్ సిటీ కార్యక్రమం చేపడుతున్న నగరపంచాయతీ అది అమలు చేయడంలో విఫలమవుతుందన్న వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి. ఇందుకు నిదర్శనం పాలకొండ నగరపంచాయతీ పరిధిలో నక్కలపేట కాలనీ, పాలకొండ నడిబొడ్డున వున్న కాంప్లెక్స్, ఆంజనేయకాలనీల మధ్య వున్న ఈ మురికి సాగరాలే. జనావాసాల మధ్య ఈ మురికి కూపాలు వుండడంతో స్థానికులు పలు అగచాట్లు పడుతున్నారు. నిత్యం రోగాల బారిన పడి ఆసుపత్రుల పాలవుతున్నారు. నక్కల పేట కాలనీలో ఇళ్లనిర్మాణాలు చేపట్టక ఖాళీగా వున్న ప్రదేశంలో ఈ మురికి నీరు నిల్వ వుండి దోమలు, ఈగలు, పందులు, కుక్కల స్వైరవిహారాలతో పలు ఇబ్బందులకు లోనవుతున్నామని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా ఇళ్లనిర్మాణాల మధ్య డ్రైనేజీ సదుపాయం లేకపోవడంతో వాడుక నీరంతా ఈ ఖాళీ ప్రదేశాల్లో నిల్ల వుండి మురికి కూపాల్లా దర్శనమిస్తున్నాయి. అలాగే పాలకొండ కాంప్లెక్స్ ఆవరణ, ఆంజనేయకాలనీల మధ్య ఈ మురికినీరు నిల్వతో మూసినదిని తలిపించేలా కనిపిస్తుంది. ఇప్పటికే అధికారులు, ప్రజాప్రతినిధులు ఎన్నిమార్లు ఈ ప్రదేశాలను సందర్శించిన ఇంతవరకు చర్యలు తీసుకోకపోవడం కడు శోచనీయం. పేరుకు నగరపంచాయతీ అని పారిశుద్ధ్య నిర్వహణ మాత్రం శూన్యమని పలు ఆరోపణలు వినవస్తున్నాయి. అలాగే పాలథిన్, ప్లాస్టిక్ నిషేదమని చెప్పుకొస్తున్న అధికారులు పట్టణంలో విచ్చలవిడిగా ప్లాస్టిక్‌ను వినియోగిస్తున్నా ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం విచారకరం. పట్టణంలో ప్రతి షాపు తనిఖీలు చేపట్టామని చెప్పడమే తప్ప ఒక్కరిపైనా చర్యలు తీసుకున్న దాఖలాలు లేవని, ఈ కారణంగా ప్రతి ఒక్కరు పాలథిన్ కవర్లు, ప్లాస్టిక్‌ను వినియోగించేందుకుఅ అవకాశం కల్పిస్తున్నారన్న వ్యాఖ్యలు బలంగా విద్యాధికులనుండి వినిపిస్తున్నాయి. శీతాకాలం, వేసవి కాలం కావడం కొంత ఉపశమనం కలుగుతుందని, వర్షాకాలంలో అయితే పట్టణంలో ఎక్కడ అడుగుపెట్టిన మురికమయంగా కనిపిస్తుందన్నది వాస్తవమైన విషయం. వృద్ధులు, చిన్నారులు అధికంగా నివసించే ఇటువంటి ప్రదేశాలను పరిశుభ్రంగా వుంచగలిగితే కొంతమేర రోగాలబారిన పడే అవకాశాలు తగ్గుతాయని పలువురు చెప్పుకుంటున్నారు.

## ఆలిండియా దళితఫోరం జిల్లా అధ్యక్షునిగా మోహన్

పాలకొండ, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త



పార్వతీపురం మన్యం జిల్లా ఆలిండియా దళితఫోరం అధ్యక్షునిగా బత్తిన మోహన్ నియమితులయ్యారు. గత కొంతకాలంగా దళితుల సమస్యలపై పోరాటాలు సాగిస్తున్న మోహన్‌ను నియమించడం పట్ల ఇక్కడ దళిత వర్గాలు హర్షాతిరేకాలు వెల్లడించాయి. అధ్యక్షునిగా ఎన్నికైన బత్తిన మోహన్‌ను డిపిఒ యమ్మల సతీష్, విద్యాకమిటీ చైర్మన్ గురుబిల్లి రవికుమార్‌తో పాటు బహుజన సంఘ నాయకులు, దళిత సంఘాల నాయకులు ఆనందం వ్యక్తం చేశారు. ఈమేరకు మోహన్‌ను పుష్పగుచ్ఛాలతో సన్మానించారు. ఈ సందర్భంగా బత్తిన మోహన్ మాట్లాడుతూ ఆలిండియా దళిత సంఘ జిల్లా అధ్యక్షునిగా చేయడం పట్ల తనకు బాధ్యత మరింత పెరిగిందని, దళిత సమస్యలపై పోరాటానికి ఎల్లపుడు అందుబాటులో వుంటానని తెలిపారు.-



## నాజీర్ కామెంట్‌కు హర్మన్‌ప్రీత్ కౌంటర్!

**కేప్‌టౌన్:** దక్షిణాఫ్రికాలో జరుగుతున్న మహిళా టి20 ప్రపంచకప్‌నుంచి భారత్‌జట్టు గురువారం నిష్క్ర మించింది. కేప్‌టౌన్‌లో జరిగిన సెమీఫైనల్ మొదటిమ్యాచ్‌లో ఐదుపరుగులతేడాతో ఓటమి చవిచూసిన భారత్‌జట్టు రెండోసారి ఫైనల్‌కి చేరే అవకాశం చేజార్చుకుంది. జట్టు విజయానికి 33 బంతుల్లో 41పరుగులుచేయాల్సిన స్థితిలో హర్మన్ ప్రీత్ రనౌట్‌కాగానే అక్కడినుంచి టీమ్ ఒత్తిడికి గురయింది. ఇంగ్లండ్ మాజీ కెప్టెన్ నాజీర్ హుస్సేన్‌మాత్రం హర్మన్‌రనౌట్‌ను స్కూలు పిల్లల తప్పిదంగా వర్ణించాడు. నిర్లక్ష్యంగాపరుగెత్తి బ్యాట్‌ని సరిగా క్రీజులో పెట్టలేక పోయిందని వ్యాఖ్యలు చేసాడు. నాజిర్ హుస్సేన్ వ్యాఖ్యలకి హర్మన్‌ప్రీత్ కౌంటర్ ఇచ్చింది. క్రికెట్‌లో బ్యాటర్లు అలా రనౌటవడం చాలాసార్లు నేను చూసాను. కొన్ని సార్లు క్రీజుదగ్గర బ్యాట్‌స్టక్ అవుతుంటుంది. సెమీస్‌లో నాకు స్టక్ అవడం మా దురదృష్టం. నేను అది స్కూల్‌గర్ల్ తప్పిదంగా భావించడంలేదు. మేం ఇంటర్నేషనల్‌స్థాయిలో మ్యాచ్ ఆడుతున్నాం. ఓవరాల్‌గా ఆరనౌట్ బ్యాట్‌లక్ అంతే అని హర్మన్ ప్రీత్‌చెప్పింది.

## ఆరుకోట్లతో ఆవాస్ ప్రాజెక్టులో కోహ్లీ ఇల్లు కొనుగోలు

**ముంబయి:** టీమిండియా స్టార్ బ్యాటర్‌విరాట్‌కోహ్లీ భారీ ఖర్చుతో ఒక కొత్త ఇల్లుకొన్నాడు. ముంబయి లోని ఆలీబాగ్‌లో ఈ ఇంటిని కొన్నట్లు తెలుస్తోంది. ఇక్కడచేపట్టిన లగ్జరీ బంగ్లాప్రాజెక్టు ఆవాస్ విలేజ్‌లో ఒక ఇంటిని కొన్నాడు. మొత్తం రెండువేల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉన్న ఈ ఇంటిని ఆరుకోట్లకు కోహ్లీ కొనుగోలుచేసినట్లు సమాచారం. ఈ ఇళ్లకు సెలబ్రిటీల్లో మంచి డిమాండ్ ఉన్నట్లు ప్రాజెక్టునిర్వాహకులు చెపుతున్నారు. ఆవాస్ ప్రాజెక్టుకు కేవలం ఐదునిమిషా ల్లోనే మాండ్వాజెట్టికి వెళ్లవచ్చు. ఇక్కడినుంచి స్పీడ్ బోట్లపైముంబయి వెళ్లడానికి కేవలం 15 నిమిషాలు పడుతుందని ఆవాస్ లివింగ్‌ప్రాజెక్టు లీగల్ కన్సల్టెంట్ మహేష్ మాత్రే త ఎలిపారు. ప్రస్తుతం ఆసీస్ టూర్‌వల్ల కోహ్లీ బిజీగా ఉన్నాడని, ఆతని సోదరుడు వికాస కోహ్లీ ఈ ఇంటి రిజిస్ట్రేషన్‌ప్రక్రియ పూర్తిచేసాడని మాత్రే వివరించాడు. స్టాంప్‌డ్యూటీకింద రూ.36 లక్షలు చెల్లించారు.

## సెమీస్ ఓటమిపై హర్మన్‌ప్రీత్ భావోద్వేగం



**కేప్‌టౌన్:** ప్రపంచకప్‌ట్రోఫీని ముద్దాడాలన్న లక్ష్యంతో ధీటుగా ఆడినప్పటికీ సెమీస్ మ్యాచ్ ఓటమి పాలవడంపై భారత మహిళా కెప్టెన్ హర్మన్‌ప్రీత్ తీవ్ర భావోద్వేగానికి లోనయింది. గత ఎడిషన్‌లో రన్నరప్‌గా నిలిచిన భారత్ ఈసారి సెమీస్‌లోనే ఇంటిబాటపట్టింది. ఈక్రమంలోనే హర్మన్ కన్నీటిపర్యంతం అయింది. అక్కడే ఉన్న భారత మాజీ సారథి అంజుమ్‌చోప్రా హర్మన్‌ను అక్కున చేర్చుకుని ఓదార్చింది. ఆత్మీయంగా ఆలింగనం చేసుకుని హర్మన్‌కు ఓదార్పుమాటలు చెప్పింది. ఇందుకుసంబంధించిన దృశ్యాలు ఇపుడు వైరల్ అయ్యాయి.

మ్యాచ్‌ప్రెజెంటేషన్‌సమయంలో సన్‌గ్లాసెస్‌ధరించిన హర్మన్ తన కన్నీటిని మాతృదేశం చూడకూడదన్న లక్ష్యంతోనే వాటిని ధరించినట్లు చెప్పింది. దక్షిణాఫ్రికాలో అండర్19 టీమ్ ప్రపంచకప్ సాధించి ఐసిసి టైటిల్‌గెలిచారు. అదేజోష్‌తో అదేగడ్డపై ట్రోఫీని ముద్దాడాలన్న హర్మన్‌ప్రీత్‌సేన కల కలగానే మిగిలిపోయింది. ఈటోర్నీలో సెమీస్‌కు దూసుకువెళ్లినా పరాజయం తప్పలేదు. కీలక మ్యాచ్‌ముందు కెప్టెన్ కౌర్ అస్వస్థతకు గురయిందన్న వార్త కలవరపెట్టింది. అయినా ఆస్ట్రేలియాను ఎదుర్కొనే క్రమంలో బరిలోకి దిగిన హర్మన్ అద్భుత ఇన్నింగ్స్ 34 బంతుల్లో 52 పరుగులు చేసింది. 173 పరుగుల లక్ష్యఛేదనలో భాగంగా జెమీమారోడ్రిగ్స్ 24 బంతుల్లో 43పరుగులతో చెలరేగింది. హర్మన్ అర్ధశతకంతో మెరిసింది. ఆమె రనౌట్ కావడంతో టీమిండియా అవకాశాలు దెబ్బతిన్నాయి.

## గాయంతో వెళ్లడం ఎంతోబాధగా ఉంది



### ఆస్ట్రేలియా ఓపెనర్ డేవిడ్ వార్నర్

**న్యూఢిల్లీ:** బోర్డర్ గవాస్కర్‌ట్రోఫీలో ఆస్ట్రేలియా టీమ్‌కు వరుస ఎదురుదెబ్బలు తగులుతున్నాయి. వివిధ కారణాలవల్ల ఇప్పటికే ఆరుగురు ఆటగాళ్లు స్వదేశానికి తిరిగి వెళ్లిపోయారు. టీమిండియాతో వరుసగా రెండు టెస్టుల్లో ఓడిన ఆసీస్ మిగిలిన రెండు మ్యాచ్‌ల్లో అయినా రాణించాలని ఉవ్విళ్లూరుతున్నవేళ వ్యక్తిగత కారణాలు,గాయాల బెడద వల్ల వీరుజట్టుకు దూరం అయ్యారు. మిచెల్ స్వెప్సన్ తన తొలి సంతానం చూసుకునేందుకు స్వదేశం వెళ్లిపోగా జోష్‌హేజిల్‌వుడ్ మడమనొప్పి, వార్నర్‌మోచేతిగాయం, మ్యాట్‌రెన్షా మోకాలి గాయంతో ఆసీస్‌కువెళ్లిపోయారు. ఇక తొలిరెండు మ్యాచ్‌ల్లో ఆడే అవకాశం రాని ఆస్టన్ ఆగర్ దేశవాళీక్రికెట్‌పై ఫోకస్‌పెట్టి వెళ్లాడు. ప్యాట్‌కమిన్స్ తన కుటుంబంకోసం సొంతదేశానికి చేరుకున్నాడు.

తన తల్లి ఆరోగ్యం మెరుగుపడని కారణంగా కెప్టెన్ కమిన్స్ మూడో టెస్టుకు దూరం అవుతుండగా స్టీవ్‌స్మిత్ పగ్గాలుచేపట్టే అవకాశం ఉంది. ఈనేపథ్యంలో టీమిండియాతో తొలిరెండు టెస్టుల్లో విఫలమై జట్టుకు దూరం అయిన ఓపెనర్ డేవిడ్ వార్నర్ ఎమోషనల్‌పోస్టుతో అభిమానుల ముందుకువచ్చాడు. గాయం కారణంగా జట్టును వీడటం ఎంతోబాధగా ఉంది. ఇలాంటి చేదుజ్ఞాపకాలను కోరుకోలేదని, నాకు మద్దతిచ్చిన ప్రతి ఒక్క ఫాన్‌కు ధన్యవాదాలని, ఢిల్లీమ్యాచ్‌మేం అనుకున్నటున లసాగలేదని,మిగిలిన రెండుమ్యాచ్‌ల్లో జట్టు పుంజుకుని మెరుగైన ప్రదర్శన చూపుతుందని ఆశిస్తున్నా అంటూ వార్నర్ ఉద్వేగానికి లోనయ్యాడు. టీమిండియాతో నాగ్‌పూర్ టెస్టులో 11 పరుగులుచేసిన వార్నర్, రెండో టెస్టులో 15పరుగులుమాత్రమేచేసాడు. ఢిల్లీ టెస్టుమధ్యలోనే మ్యాచ్‌నుంచి నిష్క్రమించాడు. తర్వాత భార్యాపిల్లలతోకలిసి హుమాయూన్‌సమాధి దర్శించిన వార్నర్ తిరిగి వెళ్లిపోయాడు. ఇన్‌స్టాలో తనఫోటోలు పంచుకుంటూ తనకు అండగా నిలిచిన అందరికీ కృతజ్ఞతలుతెలిపాడు.




## ఆసీస్ ఆల్‌రౌండర్ రీఎంట్రీ

**న్యూఢిల్లీ:** భారత్‌తోమూడో టెస్టు ఆడనున్న పర్యాటక ఆస్ట్రేలియా జట్టులోకి స్టార్ ఆల్‌రౌండర్ కామెరూన్‌గ్రీన్ రీఎంట్రీ ఇస్తున్నాడు. గాయాలపాలయిన ఆతడు పూర్తిస్థాయిలో ఫిట్‌నెస్‌సాధించాడు. ఇండోర్‌లోని హోల్కర్‌స్టేడియంలో మార్చి ఒకటినుంచి మూడోటెస్టుమ్యాచ్‌ప్రారంబం కానుంది. ఇప్పటికే నాగ్‌పూర్,ఢిల్లీ వేదికగాజరిగిన రెండు టెస్టుమ్యాచ్‌ల్లో చిత్తుగా ఓడిపోయిన ఆస్ట్రేలియా టీమ్ నాలుగు టెస్టుల సిరీస్‌లో 0:2తో వెనకబడింది. మూడో టెస్టుకి కెప్టెన్ పాట్‌కమిన్స్, సీనియర్ ఓపెనర్ డేవిడ్ వార్నర్,ఫాస్ట్‌బౌలర్ జోష్ హేజిల్‌వుడ్,స్పిన్నర్ ఆస్టన్ ఆగర్ తదితరులు దూరమయ్యారు. వారు స్వదేశానికి వెళ్లిపోయారు ఈక్రమంలో కామెరూన్‌గ్రీన్ రీఎంట్రీ ఆస్ట్రేలియా టీమ్‌కి గొప్ప ఊరటగా నిలిచింది. భారత్‌ఆసీస్‌మధ్య జరుగుతున్న ఈ బోర్డర్ గావాస్కర్‌ట్రోఫీలో కామెరూన్ గ్రీన్ ఇంకా ఒక్కమ్యాచ్‌కూడా ఆడలేదు. ట్రోఫీ ఆరంభానికిముందే చేతివేలి గాయం కారణంగా ఆతడు మొదట నాగ్‌పూర్‌టెస్టుకు దూరంగా ఉన్నాడు. తర్వాత ఢిల్లీ టెస్టులో ఆడేలా కనిపించినా మ్యాచ్ టైమ్‌కి ఫిట్‌నెస్ సాధించలేకపోయాడు. దాంతో పక్కనపెట్టారు. ఆల్‌రౌండర్ ఇపుడు తాను పూర్తి స్థాయిలోఫిట్‌గా ఉన్నట్లు ప్రకటించాడు. రెండేళ్లనుంచి ఆసీస్ జట్టులో ఆడుతున్న కామెరూన్‌గ్రీన్ ఇప్పటివరకూ 18 టెస్టులు ఆడి 806 పరుగులుచేసాడు. వీటిలో ఆరు అర్ధశతకాలున్నాయి. అలాగే 23 వికెట్లుకూడా ఉన్నాయి. బౌలింగ్‌లో ఆతని అత్యుతమ ప్రదర్శన 5/27కావడం విశేషం.

## హసన్‌ఆలీని కొట్టబోయిన బాబర్ ఆజమ్!



**కరాచి:** పాకిస్థాన్‌ప్రీమియర్‌లీగ్‌లో ఓ సరదా సన్నివేశం జరిగింది. ఈ టోర్నీలో పెషావర్‌టీమ్‌కి కెప్టెన్‌గా బాబర్ ఆజమ్ ఆడుతుండగా ఇస్లామాబాద్ యునైటెడ్ టీమ్‌కి ఫాస్ట్‌బౌలర్ హసన్ ఆలీ ఆడుతున్నాడు. తాజాగా ఈ రెండుజట్లమధ్య జరిగిన మ్యాచ్‌లో హసన్ ఆలీని కొట్టేందుకు బాబర్ అజామ్ సరదాగా ప్రయత్నించాడు. హసన్ ఆలీ బౌలింగ్‌లో బంతిని హిట్‌చేసిన బాబర్ అజామ్ సింగిల్‌కోసం నాన్‌స్ట్రైక్ ఎండ్‌లో పరుగెత్తాడు. అదేసమయంలో అప్పటికే బంతి విసిరిన హసన్ ఆలీ కాలుజారి పిచ్‌మధ్యలో కూర్చుని కనిపించాడు. దాంతో ఆతని వెనుకవైపు పరుగెత్తుకుంటూ వచ్చిన బాబర్ ఆజమ్ బ్యాట్‌ని పైకెత్తి హసన్ ఆలీని కొట్టేలాకనిపించాడు. హసన్‌ఆలీ వేగంగాపైకిలేచి బాబర్ ఆజమ్‌కి అందకుండా పరుగెత్తాడు. దాంతో మైదానంలోని ఆటగాళ్లతోపాటు కామెంట్రీ బాక్స్‌లోని మాజీ క్రికెటర్లుసైతం గట్టిగా నవ్వేసారు. ఈమ్యాచ్‌లో ఫస్ట్ బ్యాటింగ్‌చేసిన పెషావర్‌టీమ్ ఎనిమిది వికెట్ల నష్టానికి 156 పరుగులుచేసింది. కెప్టెన్ బాబర్ ఆజమ్ 58 బంతుల్లో ఏడు ఫోర్లు, ఒక సిక్స్‌తో 75 పరుగులుచేసాడు. కానీ లక్ష్యాన్ని 14.5 ఓవర్లలోనే ఇస్లామాబాద్ టీమ్‌ఛేదించింది. హసన్ ఆలీ నాలుగు ఓవర్లు బౌలింగ్‌చేసి 35 పరుగులిచ్చి మూడు వికెట్లుతీసాడు.

---

## స్పైస్‌జెట్ నికర లాభం రూ.110 కోట్లు

**ముంబై, ఫిబ్రవరి 24:** దేశంలోని బడ్జెట్ విమానయాన సంస్థ స్పైస్‌జెట్ తన డిసెంబర్ త్రైమాసిక ఆర్థిక ఫలితాలను విడుదల చేసింది. ఈ క్రమంలో కంపెనీ మంచి లాభాలను నమోదు చేసింది. ఏకీకృత నికర లాభంలో 160 శాతం పెరిగి రూ.110 కోట్లుగా నమోదైంది. క్రితం యేడాది ఇదే కాలంలో కంపెనీ నికర లాభం కేవలం రూ.42 కోట్లుగా ఉంది. కంపెనీ తన ఫలితాల వివరాలను ప్రకటించడంతో స్పైస్‌జెట్ కంపెనీ షేర్లు 10శాతానికిపైగా లాభపడ్డాయి. ఈ క్రమంలో స్టాక్ 11.72 శాతం మేర పుంజుకొని రూ.39.55 వద్ద ట్రేడవుతోంది. కార్యకలాపాల ద్వారా కంపెనీఆదాయం రూ.2,316.8కోట్లకు చేరుకుంది. కంపెనీ రెండవ త్రైమాసికంలో రూ.1,954 కోట్ల ఆదాయంపై రూ.833 కోట్ల నష్టాన్ని నమోదు చేసింది. తాము నిర్ధేశించుకున్న కార్యాచరణ లక్ష్యాలను అధిగమించామని స్పైస్‌జెట్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ అజయ్ సింగ్ వెల్లడించారు. సాటిలేని పనితీరుతో 2022లో ప్రతి ఒక్క నెలలో అత్యధిక లోడ్ ఫ్యాక్టరీతో కొనసాగినట్లు ఆయన వెల్లడించారు. ప్యాసింజర్, కార్గో వ్యాపారాల్లో బలమైన పనితీరు కారణంగా లాభాలను నమోదు చేయగలిగినట్లు ఈ సందర్భంగా తెలిపారు.




## అదానీ సంక్షోభంతో ఎల్ఐసికి నష్టాలు

**ముంబై, ఫిబ్రవరి 24:** అదానీ గ్రూపు సంక్షోభం కారణంగా ఆ కంపెనీల్లో లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎల్ఐసి) అయితే దాని విలువ రూ.30 వేల కోట్లకు పడిపోయింది. గతేడాది డిసెంబరు నాటికి ఈ పెట్టుబడి విలువ రూ.62,550 కోట్లు ఉండగా, హిండెన్‌బర్గ్ నివేదిక అనంతరం జనవరి 27 నాటికి రూ.56,142 కోట్లకు పడిపోయింది. అప్పటి నుంచి ఏకధాటిగా పడుతూనే ఉంది. మార్కెట్లో లిస్ట్ కాబడిన 10 అదానీ గ్రూపు సంస్థలు 50 శాతాన్ని

పెట్టుబడిగా పెట్టిన ప్రజా ధనం విలువ కోల్పోయింది. మించి నష్టాలు మూటగట్టుకున్నాయి. వికీపీడియా ఆర్టికల్స్‌ని తారుమారు చేశారన్న వార్త రావడంతో మరో రూ.50 వేల కోట్లు కోల్పోవాల్సి వచ్చింది. ఈ పరిస్థితుల్లో ఇప్పటికే ఆ సంస్థలు రూ.11 లక్షల కోట్లకుపైగా నష్టపోగా, పరిస్థితి మరింత దుర్భరంగా తయారవుతోంది. ఎల్ఐసితో పాటు భారతీయ బ్యాంకులు, ఆస్ట్రేలియన్ రిటైర్‌మెంట్ ఫండ్స్‌కు సంబంధించిన ఎక్స్‌పోజర్ ఇప్పుడు మరింత ఆందోళన కలిగిస్తోంది. హిండెన్‌బెర్గ్ ఆరోపణలను ఎదుర్కొవ

భారతీయ జీవన బీమా निगम
LIFE INSURANCE CORPORATION OF INDIA

దాని ఇన్వెస్ట్‌మెంట్ నెగిటివ్‌గా మారింది. పోర్టుల దగ్గర నుంచి పవర్ వరకు ఆ గ్రూపులో ఇప్పటి వరకు రూ.30,127 కోట్లను ఎల్ఐసి ఇన్వెస్ట్ చేసింది. దానికి అదానీ గ్రూప్ ఎన్ని ప్రయత్నాలు చేస్తున్నా మార్కెట్ ఫాల్ మీద ఎటువంటి ప్రభావం చూపలేక పోతున్నాయి. ఆయా కంపెనీల రుణ వ్యవహారాలపై సెబి కూడా దర్యాప్తు జరుపుతోంది. ప్రపంచ ధనవంతుల జాబితాలో టాప్ 3 స్థానం నుంచి గౌతమ్ అదానీ 29కి పడిపోయారు. ఈ భారీ కుదుపు కారణంగా ప్రపంచంలోని మొదటి 5 స్థానాల్లో ఉండాల్సిన భారతీయ సూచీలు కూడా తీవ్ర ఒడుదుడుకులు ఎదుర్కొంటున్నాయి.

## 300 మంది 'శాప్‌ల్యాబ్స్' ఉద్యోగుల కోత

**బెంగళూరు, ఫిబ్రవరి 24:** శాప్ ల్యాబ్స్ భారతదేశ కేంద్రాలలో పని చేస్తున్న సుమారు 300 మంది ఉద్యోగులను తొలగిం చింది. గ్లోబల్ డెలివరీ సెంటర్ మూసివేయడం వల్ల ఈ తొల గింపు జరిగిందని సంస్థ తెలిపింది. ఇందులో ఎక్కువ మంది బెంగళూరు, గురుగావ్ కార్యాలయాల్లో పనిచేసేవారు ఉండడం విశేషం. నివేదికల ప్రకారం, కంపెనీ తొలగించిన ఉద్యోగులలో దాదాపు 10 సంవత్సరాల నుంచి 15 సంవత్సరాల అనుభవం ఉన్నవారు కూడా ఉన్నారు. రిట్రెంచ్ మెంట్ తర్వాత వీరందరికి కంపెనీ మంచి ప్యాకేజీ, ఇతర ప్రయోజనాలను అందిస్తూ మార్గం చూపుతుంది. ఉద్యోగుల తొలగింపు రెండు సంవత్సరాల క్రితం ప్రారంభించిన వ్యూహాత్మకపరివర్తన, ఇది ప్రస్తుతం తొలగింపుకి గురైన ఉద్యోగులపైన తీవ్రప్రభావం చూపుతుంది. కొత్త ఉద్యోగుల నైపుణ్యాలను ఉపయోగించుకోవడానికి కంపెనీ ఈ నిర్ణయం తీసుకుని ఉండవచ్చని కొంతమంది చెబుతున్నారు. గతనెలలో శాప్‌ల్యాబ్స్ యొక్క మాతృసంస్థ సాప్ ప్రపంచవ్యాప్తంగా దాని కోర్ బిజినెస్‌పై దృష్టిపెట్టడానికి తొలగింపులను ప్రకటించింది. దీనివల్ల 3వేల మంది ఉద్యోగులను తొలగించింది. డిసెంబరు 2022తో ముగిసిన నాల్గవ త్రైమాసికంలో కంపెనీ తొలగింపులు ప్రకటించింది.




## వాణిజ్యం

## స్టాక్ సూచీలకు వారం మొత్తం నష్టాలే..

**ముంబై, ఫిబ్రవరి 24:** దేశీయ స్టాక్ మార్కెట్లు ఆరో రోజూ నష్టాలను చవిచూశాయి. శుక్రవారం ఉదయం లాభాలతో ప్రారంభమైన సూచీలు మధ్యాహ్నం తర్వాత పూర్తిగా నష్టాల్లోకి జారుకున్నాయి. అంతర్జాతీయ మార్కెట్లలోని మిశ్రమ సంకేతాలు దేశీయ సూచీలపై ప్రభావం చూపాయి. మెటల్, ప్రభుత్వ రంగ బ్యాంకుల షేర్ల అమ్మకాల ఒత్తిడికి లోనవడంతో సూచీలు నష్టపోయాయి. సెన్సెక్స్ చివరికి 141.87 పాయింట్లు క్షీణించి 59,463.93 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 45.45 పాయింట్లు క్షీణించి 17,465.80 పాయింట్ల వద్ద స్థిరపడింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.82.68 వద్ద నిలిచింది. ఏసియన్ పెయింట్స్, బజాజ్ ఫిన్‌సర్వ్, ఎన్‌టిపిసి, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, రిలయన్స్ ఇండస్ట్రీస్, యాక్సిస్ బ్యాంకు, అల్ట్రాటెక్ సిమెంట్స్, బజాజ్ ఫైనాన్స్, ఇండస్ ఇండ్ బ్యాంకు, టైటాన్ కంపెనీ షేర్లు పుంజుకున్నాయి. ఎంఅండ్ఎం, టాటా స్టీల్, టాటా మోటార్స్, ఎల్అండ్‌టి, మారుతి సుజుకీ, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, హెచ్‌డిఎఫ్‌సి, టెక్ మహీంద్రా, భారతీఎయిర్‌టెల్, ఐటిసి, కోటక్ మహీంద్రా బ్యాంకు వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. మ్యాక్రోటెక్ డెవలపర్స్ ఇంట్రాడేలో రూ.711 వద్ద యేడాది కనిష్టానికిచేరింది. చివరికి 10.59 శాతం నష్టపోయి రూ.720.50 వద్ద నిలిచింది. డెలివరీలో టైగర్ గ్లోబల్ తన వాటాను 2.55 శాతానికి తగ్గించుకుంది. డెలివరీ షేరు శుక్రవారం ఒక శాతం పుంజుకొని రూ.349.15 వద్ద నిలిచింది. అదానీ గ్రూప్ కంపెనీల స్టాక్స్‌లో పతనం శుక్రవారం కూడా కొనసాగింది. అదానీ గ్రీన్, అదానీ టోటల్ గ్యాస్, అదానీ పవర్, అదానీ ట్రాన్స్‌మిషన్ షేర్లు నష్టాలను చవిచూశాయి. అదానీ ఎంటర్‌ప్రైజెస్ షేర్లు అత్యధికంగా 5.11 శాతం క్షీణించింది.




## బోయింగ్ డ్రీమ్ లైనర్ల తయారీకి బ్రేక్!

**వాషింగ్టన్, ఫిబ్రవరి 24:** బోయింగ్ సంస్థ 787 డ్రీమ్ లైనర్ విమానాల తయారీని తాత్కాలికంగా నిలిపివేసింది. కీలక పరికరాల సామర్థ్యాన్ని పరీక్షించేందుకు అదనపు పరీక్షలు నిర్వహించనుంది. ఈ విషయాన్ని అమెరికా ఫెడరల్ ఏవియేషన్ అడ్మినిస్ట్రేషన్ (ఎఫ్ఎఎ) వెల్లడించింది. ఎఫ్ఎఎ ఆ పరికరాల పనితీరుతో సంతృప్తి చెందేవరకు డ్రీమ్ లైనర్ల సరఫరాలు జరగవు. ఇటీవల సరఫరా చేసిన విమానాలకు అవసరమైన మార్పులు చేయడం కోసం ఎఫ్ఎఎ బోయింగ్‌తో కలిసి పనిచేస్తోంది అని ఏజెన్సీ వెల్లడించింది. దీనిపై బోయింగ్ కూడా స్పందించింది. మా సరఫరాదారులు పంపిణీ చేసిన బల్క్ హెడ్ సామర్థ్యం విశ్లేషణలో తప్పు జరిగినట్లు గుర్తించాం. దీంతో సరఫరాలను నిలిపివేశాం. అవసరమైన విశ్లేషణలు, డాక్యుమెంటేషన్ పూర్తి చేసిన తర్వాత వీటిని పునరుద్ధరిస్తాం. ప్రస్తుతం సర్వీసులో ఉన్న విమానాల భద్రతకు ఎటువంటి ఇబ్బంది లేదు. కాకపోతే త్వరలో పూర్తి చేయాల్సిన డెలివరీలు ప్రభావితం అవుతాయి. ఈ యేడాది మా సరఫరా లక్ష్యాల్లో ఎటువంటి మార్పులు చేయడం లేదు అని ఓ ప్రకటనలో వెల్లడించింది. ఈ యేడాది దాదాపు 80 విమానాలను సరఫరా చేసేందుకు సన్నాహాలు చేస్తోంది. ప్రతినెలా ఐదు 787 విమానాలను ఉత్పత్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకొంది.



## ఒకే డెస్క్ స్పేస్‌లో ఇద్దరు ఉద్యోగులు: గూగుల్

**వాషింగ్టన్, ఫిబ్రవరి 24:** టెక్ దిగ్గజం గూగుల్ పలు ఆఫీసులను మూసేస్తోంది. అమెరికాలోని పలు చోట్ల ఉన్న కంపెనీకార్యాలయాలను మూసేసి, ఉద్యోగులను మరోచోట సర్దుబాటుచేస్తోంది. ఇప్పటికే ఉన్న ఆఫీసులలో డెస్క్ స్పేస్ సర్దుబాటు చేసేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. న్యూయార్క్, శాన్‌ఫ్రాన్సిస్కో, సియాటెల్, కాలిఫోర్నియా తదితర నగరాల్లోని కంపెనీ ఉద్యోగులకు అంతర్గత మెమో జారీచేసినట్లు సమాచారం. ఈ మేరకు సిఎన్‌బిసి ఓ నివేదిక వెల్లడించింది. రోజూ ఆఫీసుకు వచ్చి పనిచేసే ఉద్యోగులు ఇకపై తమ డెస్క్ స్పేస్‌ను మరో ఉద్యోగితో పంచుకోవాలని గూగుల్ సూచించింది. ఒకే డెస్క్ స్పేస్‌లో ఇద్దరు ఉద్యోగులు సర్దుకోవాలని ఆదేశించింది. కంపెనీ అనవసరమని భావిస్తున్న పలు ఆఫీసులను మూసేసి, అక్కడ పనిచేస్తున్న ఉద్యోగులను మరోచోట సర్దుబాటు చేస్తోంది. ఇందుకోసం ఆయా ఉద్యోగులు మెమో జారీచేసినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం అద్దె భవనాలలో నడుస్తున్న గూగుల్ కార్యాలయాల్లో కొన్నింటిని ఖాళీ చేయనున్నట్లు గూగుల్ వర్గాలు తెలిపాయి.




## ఒలెక్ట్రా గ్రీన్ టెక్ షేరు రయ్..రయ్..

**ముంబై, ఫిబ్రవరి 24:** యేడాదిలోనే హైడ్రోజన్ బస్సు వాణిజ్యపరంగా ప్రారభించబడుతుందనే వార్తలు ఇన్వెస్టర్లలో జోష్ ఇచ్చాయి. భవిష్యత్తులో ప్రజా రవాణాకు సమర్ధవంతమైన పరిష్కారంగా హైడ్రోజన్ ఆధారిత వాహనాలు వస్తున్నందున కంపెనీ భాగస్వామ్యం వార్తలతో స్టాక్ దాదాపు 18.36 శాతం మేర పెరిగాయి. ఈ క్రమంలో స్టాక్ ధర రూ.476.15 వద్ద మార్కెట్లో ట్రేడవుతోంది. కేవలం శుక్రవారం ఒక్కరోజే ఏకంగా రూ.74 వరకు లాభపడింది. కార్బన్ రహిత ప్రజా రవాణా వ్యవస్థ ఏర్పాటు కోసం కంపెనీ చేస్తున్న ప్రయత్నం భారతదేశ పర్యావరణ లక్ష్యాలకు దోహదపడుతోంది. సాంప్రదాయ ప్రజా రవాణాకు హైడ్రోజన్ బస్సు పూర్తిగా కార్బన్ రహిత ప్రత్యామ్నాయం అని మేఘా ఇంజినీరింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ల అనుబంధ సంస్థ ఒలెక్ట్రా గ్రీన్ టెక్ తెలిపింది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.